ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, ఫిబ్రవరి 19, 2002

11శా. స. VII స. వాల్యూం -- I నంబరు -- 2

శకసంవత్సరము - 1923, మాఘం - 30

*TUESDAY, THE 19th FEBRUARY, 2002*

**11 L.A. VII S. VOL-- I No. - 2**

30 - MAGH , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఏడవ సమావేశము : రెండవ రోజు )

మంగళవారము, ఫిబ్రవరి **19, 2002**

సభ ఉ. **8** గం.**30** ని. లకు సమావేశమైంది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయసూచిక


**1.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**2.** స్వల్పవ్యవధి ప్రశ్నలు

**3.** జీరో అవర్

**4.** ప్రకటన

సభాసమక్షములో ఉంచిన పత్రము గురించి

**5.** గవర్నరు ప్రసంగపై ధన్యవాదప్రతిపాదన

6. గవర్నరు ప్రసంగపై ధన్యవాద ప్రతిపాదనపై చర్చ

7. ముఖ్యమంత్రిగారి ప్రకటన

అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితి గురించి

8. గవర్నరు ప్రసంగంపై ధన్యవాద ప్రతిపాదనపై చర్చ

(కొనసాగింపు)

-------

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## మంగళవారం తేది 19 ఫిబ్రవరి, 2002

( సభ ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైనది. గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ప్రపంచ బ్యాంకు నుండి, ఇతర విదేశీ సంస్థల నుండి పొందిన ఋణములు

ప్రశ్న నెం. 13 (3956)

సర్వశ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి(పులివెందుల), కె.ఆర్. సురేష్‌రెడ్డి(బాలకొండ) , ఎన్.రఘువీరారెడ్డి(మడకసిర), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు) , ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి ( వాయల్పాడు)– గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. గత ఆరు సంవత్సరాలుగా ప్రపంచ బ్యాంకు, ఇతర విదేశీ సంస్థల వనరుల నుండి రుణంగా పొందిన మొత్తమెంత?
ఆ. ఇంతవరకు తిరిగి చెల్లించిన అసలు మొత్తమెంత?
ఇ. అప్పుగా తీసుకున్న మొత్తంపై వడ్డీ రేటు ఎంత?
ఈ . ఇంతవరకూ చెల్లించిన వడ్డీ ఎంత?

**ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :–**

అ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, లేదా ఏదేని ఇతర విదేశీ సంస్థ నుండి నేరుగా అప్పు తీసుకోలేదు. ప్రపంచ బ్యాంకు నుండి ఇతర విదేశీ ఏజెన్సీల నుండి కేంద్ర ప్రభుత్వం మాత్రమే అప్పు తీసుకొని, అదనపు కేంద్ర సహాయ రూపంలో రాష్ట్రాలకు నిధులను బదిలీ చేస్తున్నది (ఎసిఎ). రాష్ట్రానికి 70 శాతం రుణం, 30 శాతం గ్రాంటు దామాషాగా ఎసిఎను అందజేస్తున్నది. 1995–96 నుండి 2001–02 వరకూ (జనవరి వరకూ) వివిధ విదేశీ సహాయ ప్రాజెక్టుల కోసం ఎసిఎ గా అందిన మొత్తం రూ.7,263.06 కోట్లు.
ఆ. రూ.282.98 కోట్లు.

ఇ.

| సంవత్సరం | రుణ అంశంపై వడ్డీ రేటు | మొత్తం ఎసిఎపై అమలులో ఉన్న వడ్డీ రేటు |
|---|---|---|
| 1995–96 | 13.00 శాతం | 9.10 శాతం |
| 1996–97 | 13.00 శాతం | 9.10 శాతం |
| 1997–98 | 13.00 శాతం | 9.10 శాతం |
| 1998–99 | 12.50 శాతం | 8.75 శాతం |
| 1999–2000 | 12.50 శాతం | 8.75 శాతం |
| 2000–2001 | 12.50 శాతం | 8.75 శాతం |
| 2001–2002 | 12.00 శాతం | 8.40 శాతం |

ఈ. రూ. 1345.62 కోట్లు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : – అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం - this conceals the real position. అధ్యక్షా, మొన్న లేటెస్ట్‌గా ఇచ్చిన యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్ 2002–2003 తమరి ప్రభుత్వం ఇచ్చిందే. ఇందులో పేజీ నెం.4లో చూడండి. The overall debt position of the Government stood at Rs.35651 crores at the end of 2001 constituting 26.4 per cent of GSDP. అధ్యక్షా, 1995–96లో మాకున్న లెక్కల ప్రకారం రూ.13,564 కోట్లు రాష్ట్రానికి సంబంధించిన రుణం ఉంటే, 2001–2002 సంవత్సరానికి 40,856 కోట్లు. ఇంతకు ముందు 2000–2001కి రూ.35 వేల కోట్లు అయితే మరి మా వద్ద సమాచారం ప్రకారం 2001–2002కి రూ.40,856 కోట్లు. Let them kindly correct if I am wrong. మరి గడచిన 6 సంవత్సరాలలో రాష్ట్రానికి సంబంధించిన రుణం భారం రూ.27,292 కోట్లు పెరిగిందన్న విషయం అవాస్తవమా?

అధ్యక్షా, ఇప్పుడున్న రుణం కేవలం రూ.40 వేల కోట్లు అయితే 2006–2007 కి అనగా మరొక 4 సంవత్సరాలకు ఈ రుణం రూ.70 వేల కోట్లకు తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందా లేదా? As on today వడ్డీలు కట్టడానికి వీరి వద్ద ఆదాయ వనరులు లేక మళ్లీ కొత్తగా రుణాలు చేసే ప్రయత్నం అవాస్తవమా?

అధ్యక్షా, మొత్తం భారత దేశంలో ఒక్క గుజరాత్ తప్ప, వీరి స్టేట్‌మెంటు ప్రకారమే, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న రుణం - this is equivalent to 29.1% of the GSDP in comparison with other States which is higher than in any other State except Gujarath. అన్న మాట అవాస్తవమా? '' డెట్ ఈక్విటీ రేషియో'' అనగా మనం తెస్తున్న అప్పులు, మనం తయారు చేసుకున్న ఆస్తుల, ప్రకారం చూసినా, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రకారం, 1994–95 సంవత్సరం వరకూ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకూ 'డెట్ ఈక్విటీ రేషియో' 1.03 ఆస్తులు అయితే, 1 డెట్ ఉన్న మాట అవాస్తవమా? ఈవేళ కేవలం 0.6 మాత్రమే ఆస్తులు అయితే ఈ రాష్ట్రం దివాళా తీసింది అని సి.ఎ.జి.గారు అన్నారా లేదా?

కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉండగా టోటల్ రెవెన్యూ రిసీట్స్ 2.6 శాతం మాత్రమే ఉండగా ఈవేళ 14.6 శాతం ఉండటం అవాస్తవమా? కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఆ 5 సంవత్సరాలలో మొత్తం మీద స్టేట్‌కు సంబంధించి రెవెన్యూ రిసీట్స్ రూ.7,600 కోట్లు ఉంటే, గడచిన 6 సంవత్సరాలలో రూ.15,600 కోట్లు ఉన్నాయన్నది అవాస్తవమా? అంటే సాలీనా టాక్సుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేస్తున్న డబ్బు ఆ 5 సంవత్సరాలలో సగటు వసూలు కంటే ఈవేళ రెట్టింపు కంటే పెరిగిన మాట అవాస్తవమా?

ఉ.8.40

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు చాల ప్రశ్నలు అడగటం జరిగింది. ముఖ్యంగా చూసినట్లయితే యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్‌లో గాని, అదే విధంగా ఇప్పుడు ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్ గాని చూసినప్పటికీ, దేంట్లోనూ కూడ డీవియేషన్ లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం ద్వారా వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకొని వచ్చిన అప్పులు గాని, ఓపెన్ మార్కెట్‌లో తీసుకొని వచ్చిన అప్పులు గాని, ప్రావిడెంట్ ఫండ్ ద్వారా గాని తీసుకొని వచ్చిన అప్పులు గాని వారు చెప్పినట్లుగా అన్నీ యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్‌లో పొందుపరచడం జరిగింది. అయితే వారు అడిగిన ప్రశ్న ప్రత్యేకంగా వరల్డ్ బ్యాంక్‌కు సంబంధించినది. దానికి సంబంధించినంతవరకు ఈ సమాధానంలో వివరాలు ఇవ్వడం జరిగింది. 1995–96 నుండి ఇప్పటి వరకు వరల్డ్ బ్యాంకు నుండి తీసుకొని వచ్చిన లోన్స్‌కు సంబంధించినంతవరకు ఆన్సర్ చెప్పడం జరిగింది. అందుచేత దీంట్లో ఏ విధమైన డీవియేషన్ లేదు. యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్‌లో టోటల్ బారోయింగ్స్,

అవుట్‌స్టాడింగ్ లోన్స్ గురించి చెప్పడం జరిగింది - combining all other agencies from which we are getting money by way of borrowings. In the Answer to the question we have mentioned only the borrowings which we have made through the Government of India from World Bank అని చెప్పడం జరిగింది. అందుచేత ఆ డిఫరెన్స్ కనిపిస్తున్నది. దీంట్లో పెద్ద తేడా లేదు. అదే విధంగా గత ఆరు సంవత్సరాల్లో అప్పు పెరిగిందా లేదా అని అడిగారు. దీంట్లో చాల క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. 1995-96 సంవత్సరంలో రు.15164 కోట్లు అవుట్‌స్టాడింగ్ డెట్ ఉంటే, అది 2001-02 సంవత్సరం వచ్చేటప్పటికీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ కలుపుకొని 42556 కోట్లు అయింది. దీంట్లో సెంట్రల్ గవర్నమెంట్ లోన్స్ వచ్చి రు.23,652 కోట్లు, అదే విధంగా మొత్తం డెట్‌లో సెంట్రల్ గవర్నమెంట్ యొక్క షేర్ దాదాపు 55 పర్సెంట్ వరకు ఉంది. అదే విధంగా మార్కెట్ నుండి రు. 10,687 కోట్ల , ప్రావిడెంట్ ఫండ్ నుండి రు.3855 కోట్లు , ఇతర క్యాటగిరీస్ నుండి రు. 4332 కోట్లు తీసుకొని రావడం జరిగింది. ఇవన్నీ కూడ 1990-91 నుండి 2001-02 వరకు ఉన్న అవుట్‌స్టాడింగ్ లోన్స్. 1990-91 లో రు.6815 కోట్ల , 2001-02 సంవత్సరం వచ్చేటప్పటికీ అది 42,556 కోట్ల రూ.లు చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడ చూసినట్లయితే, 1990-91 లో రు.6815 కోట్లు ఉండగా, అది 1994-95 వచ్చేటప్పటికీ రు.13,005 కోట్లకు పెరిగింది. ఆ విధంగానే డెట్ అవుట్‌స్టాడింగ్ యాజ్ పర్ పర్సేంటేజ్ ఆఫ్ జి.ఎస్.డి.పి. చూసినట్లయితే, 1990-91 లో 20.44 పర్సెంట్ ఉంది. అదే విధంగా 2001-02 వచ్చేటప్పటికి అది 28.57 పర్సెంట్ అయింది. ఏ ఒక్క ప్రభుత్వమో ఇలా అప్పులు తీసుకొని రావడం లేదు. దేశంలోని అన్ని రాష్ట్రాలు తీసుకొని వస్తూనే ఉన్నాయి. అప్పులు తీసుకొని వస్తూనే ఉన్నాం, తిరిగి కడుతూనే ఉన్నాం . అందుచేత ఇంటరెస్టు పార్ట్ చూసినట్లయితే, 1994-95 కి రు.1255 కోట్లు మనం పే చేశాం . 2001-02 సంవత్సరం వచ్చేటప్పటికీ రు.4831 కోట్లు ఇంటరెస్టును మనం అవుట్‌స్టాడింగ్ డెట్ మీద మనం పే చేస్తున్నాం . This is also the reason for raising our debt position. ఇంటరెస్టు రేటు చూసినట్లయితే, 1990-91 లో 10 పర్సెంట్ ఉంటే, 1994-95 వచ్చేటప్పటికీ అది 11.3 పర్సెంట్ అయింది. 2001-02 సంవత్సరానికి అది 13.7 శాతం పెరిగింది. ఈ విధంగా ఒక వైపు ఇంటరెస్టు రేటు పెరుగుతూ ఉండటం వల్ల ఇంటరెస్టు పేమెంట్ బర్డన్ కూడ పెరుగుతూ ఉంది. అయితే మనకు ఉన్న కమిట్‌మెంట్స్ , ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, ప్రజల అవసరాలను చూసుకుంటే, మనకు వచ్చే రెవెన్యూ ఏ మాత్రం సరిపోవడం లేదు. అయితే దానిని ట్యాక్సేషన్ ద్వారా కాకుండా, బారోయింగ్స్ ద్వారా తెచ్చుకొని, దానిని ప్రొడక్టివ్ యాక్టివిటీస్‌కు ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతో ఖర్చు పెడుతున్నాం . దాని వల్ల మనకు కొంత ఎకనామిక్ కొరత ఏర్పడింది అని ఈసందర్భంగా మీకు తెలియచేస్తున్నాను.

అందుచేత వరల్డ్ బ్యాంకు నుండి తీసుకొని వచ్చిన అప్పుల్ని 25 స్కీమ్స్‌తో టై అప్ చేసుకొన్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎ.పి. ఫస్ట్ రెఫరల్ హెల్త్ స్కీమ్ ప్రాజెక్టు, ఎ.పి. హెచ్.ఆర్.డి ప్రాజెక్టు, నేషనల్ హైడ్రాలజీ ..........

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నేను అడిగిన క్వశ్చన్స్ స్పెసిఫిక్‌గా ఉన్నాయి. వారిని కూడ స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఇది క్వశ్చన్ అవర్. బడ్జెట్ మీద చర్చ కాదు. You will have to take care of the interest of the House.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, గౌ.సభ్యులు వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకొని వచ్చిన అప్పుల గురించి అడిగారు........

SRI ASADUDDIN OWAISI (Charminar): He is deviating a lot

SRI Y.RAMAKRISHNUDU: I am coming to the point. I am not deviating. .తెచ్చినటువంటి లోన్స్‌ను కేవలం వడ్డీలు కట్టడానికే సరిపోతున్నదా లేదా అని రాజశేఖర్‌రెడ్డిగారు అడిగారా లేదా? దానికి నేను సమాధానం చెపుతున్నాను. వడ్డీలు కట్టడానికి కాదు, 25 స్కీమ్స్‌కు లింక్ అప్ చేసి ఖర్చు పెడుతున్నామని చెప్పబోతున్నాను. I am not deviating anywhere. I remember every question which has been put by the Hon'ble Member. I will rightly give answers to the questions. But to answer the questions, I am taking time. ఈ ప్రభుత్వంలోనే

కాదు, మహానుభావులు ఈ దేశాన్ని పరిపాలించినపుడు ఏ విధంగా అప్పుల పాలు చేశారో చెప్పడానికి కూడ నేను సిద్ధంగా ఉన్నాను. నేనేమి వెనకాడబోను. వారు తెచ్చిన అప్పుల్ని ఏ విధంగా దుర్వినియోగం చేశారో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అందుచేత వారు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెపుతాను. మేము తీసుకొని వచ్చిన అప్పుల్ని వడ్డీలు కట్టడానికి కాకుండా, ప్రజోపయోగకరమైన పథకాల అమలు గురించి ఖర్చు పెడుతున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో తెచ్చిన అప్పుల్ని 25 స్కీమ్స్‌తో టై అప్ చేయడం జరిగింది. దానిని ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని కూడ ఈ సందర్భంగా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఉ.8.50

అందుచేత A.P. Referral Health System Project, A.H.R.D. Project, National Hydrology Project (Ground Water and Surface Water), Industrial Pollution Prevent Project, A.P. III Irrigation Project (SRSP & SRBC), A.P. Hazard Mitigation & Emergency Cyclone Recovery Project, A.P. State High Ways Project, A.P. Economic Restructuring Project, A.P. Power Restructuring Project, DPIP, A.P. Forestry Phase II, DPIP-II, A.P. Participatory Trial Development Project, Srisailam Left Bank Power Project, Srisailam Transmission Project, Simhadri & Vizag Transmission Project, Kothagudam Thermal Power Station, Modernisation of K.C. Canal, A.P. Energy Efficiency Project, A.P. Livelyhood Project, A.P. Urban Services for poor, Centre for Good Governance, Special Education Programme, A.P. Well Project, Green Hyderabad Project and ANTWA (Phase-II). ఈ విధంగా 25 ప్రాజక్ట్‌లు వున్నాయి. మనం తెస్తున్న అప్పులను ప్రతి స్కీమ్‌కు టై అప్ చేయడం జరిగింది. ఆ విధంగా టేకప్ చేసిన ప్రాజక్ట్‌లు మనకు ప్రతిఫలాలను ఇస్తున్నాయి. మనం కొంతవరకు అభివృద్ధి చేయడం జరుగుతోంది అనేది చాలా సుస్పష్టంగా తెలుస్తోంది. అందుచేత మనం తెచ్చిన లోన్ కంపోనెంట్‌ను ప్రతి ఒక్క స్కీమ్‌కు టై అప్ చేయడం జరుగుతోంది. అందుకనే ఈనాడు మన క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గణనీయంగా పెరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మనం తెస్తున్నది వడ్డీలు కట్టడానికే తేవడం కాదు. మనకు వచ్చే టోటల్ టాక్స్ రెవిన్యూస్‌లో 72% అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌కే సరిపోతోంది. ఇంకా మిగిలిన 28%లో డివొల్యూషన్స్ వస్తున్నాయి. వచ్చిన అమౌంట్స్‌తో ఎక్స్‌పెండిచర్ మీట్ అవలేకపోతున్నాము. అందుచేత ఈ ప్రభుత్వమే కాదు, అన్ని ప్రభుత్వాలూ అప్పులు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో ఇంతకు ముందు వుండే రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం కూడా 1956 వ సంవత్సరం నుంచి అప్పులు చేస్తున్న మాట వాస్తవం అనేదాంట్లో అనుమానం లేదు. ఒకటే ఒక పాయింట్ ఏమిటంటే, మనం చేస్తున్న అప్పును సక్రమంగా ఈ స్కీమ్స్‌కు టై అప్ చేస్తున్నామా లేదా అనేది చూసినట్లయితే మనకు తెలిసిపోతుంది.

అలాగే, 'కాగ్' రిపోర్ట్ గురించి చెప్పారు. రెవిన్యూ డెఫిసిట్ గురించి చెప్పారు. రెవిన్యూ డెఫిసిట్ కాని, ఫిస్కల్ డెఫిసిట్ కాని, బారోయింగ్స్ కాని, ఇవన్నీ కూడా యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్‌లోనే పెట్టడం జరిగింది. మేము ఏపీ డీవియేట్ చేయడం లేదు. రాష్ట్రానికి వుండే ఫైనాన్షియల్ పొజిషన్‌ను మీ ముందు వుంచాము. కాని టి.ఆర్.ఎస్. వంటివి తప్ప ఏ పార్టీ కూడా మేము రిలీజ్ చేసిన బుక్ మీద స్పందించలేదు. సంతోషం, రాజశేఖర రెడ్డిగారు అడుగుతున్నారు. ఉన్న ఫిస్కల్ పొజిషన్ మీద క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది.

ఎం.టి.ఎఫ్ విషయంలో, భవిష్యత్తులో ఈ రేట్లు ఏవైతే పెరుగుతున్నాయో - అంటే రెవిన్యూ డెఫిసిట్ కాని, ఫిస్కల్ డెఫిసిట్ కాని, అదే విధంగా డెట్ కూడా పెరిగే స్కోప్ వుంది, పెరుగుతోంది. ఎప్పటికి డెట్ కర్‌టెయిల్ చేయగలుగుతామని ఆలోచిస్తున్నాము. 2006-07 వచ్చేసరికి డెట్ దాదాపు రు.76,000 కోట్లు అవుతుందని మేమే ప్రొజెక్షన్ ఇచ్చాము. ఆయన కొత్తగా చెప్పేది కాదు. మేమే అందులో చూపించాము. ఇప్పుడున్న పరిస్థితులలో ఇంకా బారోయింగ్స్‌కు వెళ్లవలసిన అవకాశం వుంది. మీడియమ్ టెరమ్స్ అండ్ ఫిస్కల్ పాలసీలో చూపించడం జరిగింది. దీంట్లో వేరే విధమైన ఆలోచన లేదు. ఏ విధంగా తెచ్చుకున్న డెట్‌ను ఉపయోగించుకోవాలి, ఏ విధంగా రెవిన్యూస్‌ను పెంచుకోవాలి అనేది ఆలోచిస్తున్నాము.

2005-06 నుంచి ఏ విధంగా డెట్ కర్టెయిల్ చేయాలి అనేది ఆలోచిస్తున్నాము. ప్రతి సంవత్సరమూ రీ-పేమెంట్ జరుగుతోంది , ఎక్కడా డీ-ఫాల్ట్ కాలేదు. ఆర్.బి.ఐ. కు కాని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కాని రీ-పేమెంట్ చేస్తున్నాము, ఎక్కడా డీ-ఫాల్ట్ కాలేదు. ప్రతి సంవత్సరమూ రీ-పేమెంట్‌ను బడ్జెట్‌లో పెట్టుకుంటున్నాము. ఏదైతే రీ-పే చేయాలో అది రీ-పే చేస్తున్నాము. ఈ రోజున ఈ ప్రభుత్వం చేసిన బాకీలే కాదు, గత ప్రభుత్వాలు చేసిన బాకీలు కూడా ఈనాడు డ్యూస్‌కు వచ్చాయి. అవి కూడా రీ-పే చేస్తున్నామని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అందుచేత, రెవిన్యూ రెసీట్స్ కూడా పెరుగుతున్నారు. రాజశేఖర రెడ్డిగారు చెబుతున్నారు, అప్పుడు దాదాపు రు.7,000 కోట్లు వుండేవి ఇప్పుడు దగ్గర దగ్గర రు.13,000 కోట్లకు పెరిగాయి. రెవిన్యూస్ ఇంకా పెరిగాయి, పెరుగుతాయి. రెవిన్యూస్‌ను ఇంకా పెంచాలని ఆలోచన చేస్తున్నాము. ఇక్కడ గమనించవలసిన అవసరం వుంది. దాదాపు 4 సంవత్సరాల నుంచి ట్యాక్సెస్ వేయకుండా 13%, 15% వరకు రెవిన్యూస్ పెంచగలుగుతుంది ఈ ప్రభుత్వం. ఎందుచేతనంటే వున్న రెవిన్యూస్ అన్నీ స్ట్రీమ్‌లైన్ చేసి ఎఫెక్టివ్‌గా రెవిన్యూ కలెక్షన్ చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. అంతకు ముందు బిలో 10% వుండేది ఈ రోజు 15% వరకు కలెక్ట్ చేస్తున్నాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మేము అడిగిన క్వశ్చన్స్‌కు స్పెసిఫిక్‌గా సమాధానాలు వస్తున్నాయి అనుకుంటే, ఇక మమ్మల్ని ఆ దేముడే రక్షించాలి. ఒ.కె., లెట్ ఇట్ బి. బడ్జెట్ రిప్లయ్ వస్తుంది, గంటలకు గంటలు వాయిస్తావు నువ్వు. మేము కాదని అనడం లేదు, స్పెసిఫిక్‌గా జవాబు చెప్పవయ్యా.

శ్రీ వై.రామకృష్ణుడు : నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. మీరు 6,7 క్వశ్చన్స్ అడిగారు. కాంగ్రెస్ హయాంలో రెవిన్యూ రెసీట్స్ రు.7,000/- కోట్లు పైచిలుకు అయ్యాయి, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అవి రు.13,000/- కోట్లకు పెరిగాయనేది చెప్పారు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అది అవునో, కాదో చెబితే సరిపోతుంది.

శ్రీ వై.రామకృష్ణుడు : తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రు.17,000/- కోట్లు అయ్యాయి అంటే సరిపోతుందా, ఎట్లా పెంచామో చెప్పవలసిన అవసరం వుంది. మీరు అడిగిన క్వశ్చన్‌కు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. నేను చెప్పాలనుకుంటే ఇంకా చాలా వుంది. మీరు అడిగిన క్వశ్చన్‌కు సమాధానం చెబుతున్నాను. మీరు రెవిన్యూ రెషీట్స్ పెరిగాయా లేదా అనేది అడిగారు. మేము ఏ విధంగా పెంచుకోగలిగామో మీరు ఏ విధంగా పెంచుకోలేకపోయారో అనేది కూడా చెబుతాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నేను మళ్లీ ఒకసారి మనవి చేస్తున్నాను. క్వశ్చన్ అవర్‌లో the Government has to give a specific and clyster clear answer. క్వశ్చన్ స్పెసిఫిక్‌గా వుండనివ్వండి, ఆన్సర్ స్పెసిఫిక్‌గా రానివ్వండి. మేము

క్వశ్చన్ స్పెసిఫిక్‌గా అడగకపోతే మీరు మమ్మల్ని పాయింట్ అవుట్ చేయాలి. ప్రభుత్వం నుంచి స్పెసిఫిక్‌గా ఆన్సర్ రాకపోతే చెప్పించవలసిన బాధ్యత కూడా మీదే.

చేస్తున్న అప్పుల వల్ల సరియైన పద్ధతులలో ప్రతిఫలం వుంటోంది, దానివల్ల మేము అసెట్స్ క్రియేట్ చేస్తున్నాము, ఆ అసెట్స్‌వల్ల ఆదాయాలు వస్తున్నాయి, ఆ ఆదాయాలతో చేసిన అప్పులు ప్లస్ వడ్డీలు తీర్చే ప్రయత్నాలు చేస్తున్నామని కల్లబొల్లి మాటలు చెప్పే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

నేను ఆస్థాన విద్వాంసుల ఘోష కూడా వింటున్నాను, వినకపోవడం లేదు. గడచిన 7 సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేసిన అప్పులు రు.29,000/- కోట్లు అయితే దీనికి సంబంధించిన ఆస్తులు మొత్తం total capital expenditure both plan and non-plan is about 14,000 crores ఇది చూస్తే, 43% ఆఫ్ ది లోన్. ఇది అవునా, కాదా? అందుగే 'కాగ్' అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా 1.01:1 ఆస్థులు అయితే, 1.0 డెట్ వుంది. కాని తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న ఈ 7 సంవత్సరాలలో అప్పులు 1.0 వున్నాయి, ఆస్థులు 0.3 వుంది. ఆ విధంగా ఆస్థుల కంటే అప్పులు బాగా పెరిగిపోయినపుడు ఈ రాష్ట్రం దివాళా తీసిన రాష్ట్రమని 'కాగ్' పాయింట్ అవుట్ చేసిన విషయం వాస్తవం అవునా కాదా చెప్పండి. స్పెసిఫిక్‌గా అడిగిన దానికి అవునా, కాదా అనేది చెప్పండి.

గడచిన 7 సంవత్సరాలలో అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు రు.7,146/- కోట్లు మటుకు యావరేజ్ యాన్యువల్ రెషీట్స్ వున్నాయి గవర్నమెంటుకు సంబంధించి. గడచిన 7 సంవత్సరాలలో రు.15,442 కోట్లు వున్నాయి అంటే, రెట్టింపు పెరిగాయి. కాని ఆయన అంటున్నారు, కొత్తగా టాక్సలు వసూలు చేయడం లేదని. కొత్త టాక్సలు వేయకుండానే ఎఫెక్టివ్‌గా వసూలు చేసామని అంటున్నారు. దయచేసి గమనించమని కోరుతున్నాను. రాష్ట్ర ఖజానా నిండుకున్నది, డబ్బులు లేవు, కిలో రెండు రూపాయలకు బియ్యం ఇవ్వాలంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో వున్నాము, సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేయలేకపోతున్నాము, రైతులకు రు.50/- లకు కరెంట్ ఇవ్వాలంటే చాలా కష్టంగా వుంది, ఈ 3 కార్యక్రమాలు ఖచ్చితంగా కొనసాగించాలంటే తప్పదు అని 1995-96లో పన్నులు వేసిన విషయం అవాస్తవమా? సంవత్సరానకి రు.3,000 కోట్లు పన్నులు కొత్తగా వేసిన విషయం అవాస్తవమా?
ఉ.9.00

ఈ మూడు వేల కోట్ల రూపాయలు పన్నులు వేసిన తరువాత ఆరు నెలలు తిరగకుండా ఈ మూడు ప్రధాన వాగ్దానాలను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం విస్మరించిన మాట అవాస్తవమా? ఈ రాష్ట్రం మొత్తం భారతదేశంలో it has got a very dubious distinction of being the highest taxed state in the country. Is it correct or not? చెప్పమనండి. ఫిజికల్ డెఫిసిట్ తప్పనడం లేదు. ఉన్నా ఇబ్బంది లేదు. తెచ్చిన అప్పుల మేరకు ఆస్తులు క్రియేట్ చేస్తే బాగుంటుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ కాలనీస్ మొదలయినవి కడితే, తెలుగుదేశం పార్టీ ,అధికారంలోకి వచ్చిన తరువాత వీలయినన్ని ప్రైవేట్ పవర్ ప్రాజెక్టులని ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పి ఐపిపిలు ఏర్పాటు చేసుకొని దోపిడీల్లో భాగస్వామ్యం పొందుతున్న విషయం వాస్తవమా, కాదా?

శ్రీ వై. రామకృష్ణుడుః రాజశేఖరరెడ్డిగారు నాకు నీతులు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చాలా ఉంది. ప్రపంచబ్యాంక్ నుండి లోన్స్ ఎంత తీసుకున్నారో అడిగారు. చెప్పాను. రాష్ట్రం గురించి అడిగారు,

చెప్పాను. ఇప్పుడు ఎన్నో ప్రశ్నలు అడిగారు. దీనికి సంబంధించిన ప్రశ్నలు అడిగారు. ట్యాక్సెస్ గురించి అన్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా ట్యాక్సెస్ వేయలేదు. Is it not a fact?

1995లో వేశారు, 1994లో వేశారు. గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి ట్యాక్సెస్ వేయలేదు. నేషనల్ లెవెల్‌లో పాలసీ నడుస్తుంది...

( అంతరాయం )

డా.యం.వి.మైసూరారెడ్డి (కమలాపురం)ః పాయింట్ ఆఫ్ సజెషన్. ప్రశ్న వచ్చి ప్రపంచబ్యాంక్ నుండి తెచ్చిన అప్పులు, దాని వడ్డీలు,సమస్యలు. గత ఆరు సంవత్సరాల నుండి అప్పు చేశారు. అప్పును సక్రమంగా సద్వినియోగం చేస్తున్నారా, లేదా? మంత్రిగారు ప్రశ్నకు పర్టేన్ అయితే జవాబు వస్తుంది. కావాలంటే మేము సప్లిమెంటరీస్ అడుగుతాము. సమాధానం చెప్పమనండి. మంత్రిగారు సబ్జక్ట్‌ని విస్తృతం చేస్తున్నారు. మొత్తం వారి శాఖకు సంబందించిన డిమాండ్స్ వస్తాయి. అప్పుడు ఇవన్నీ సమస్యలు వస్తాయి. మంత్రిగారు సమాధానం ప్రశ్నకు కట్టుబడి చెప్పమనండి.....

శ్రీ పై. రామకృష్ణుడుః మైసూరారెడ్డిగారి సూచనను నూటికి నూరు శాతం ఫాలో అవుతాను. రాజశేఖరరెడ్డిగారు నాలుగు ప్రశ్నలు అడిగి, ప్రభుత్వం తప్పులు చేస్తుందని స్థిరీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. This Government is in a position to tackle any situation and this Government is also ready to answer anything.

ఎందుచేత అంటేనే నేను చెప్పాను. ఏ విధంగా సద్వినియోగం చేస్తున్నాముఅన్న వివరాలు చెప్పాను. 25 స్కీమ్స్ వరల్డ్‌బ్యాంక్ నుండి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా తెచ్చి టైఅప్ చేస్తున్నాము. ఇండస్ట్రీస్ తెచ్చాము. లోన్స్ తెస్తున్నాము. స్కీమ్స్ చేస్తున్నామని చెప్పాను. రాజశేఖరరెడ్డిగారు వేరే రకాలుగా ప్రశ్నలు వేస్తున్నారు. We are at liberty to discuss the issue and we are at liberty to answer whatever you ask. ఇప్పుడు కూడా పెట్టుబడి ఏమిటని అడిగారు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అడిగారు. ట్యాక్సెస్ గురించి చెప్పారు. ఐఏఎస్ ట్యాక్సెస్ గురించి చెప్పారు. నాలుగు పాయింట్స్ అడిగితే, దానికి సంబంధించిన ఇష్యూస్ నేను చెప్పకుండా ఎలా ఉంటాను. చెప్పవలసిన బాధ్యత ఉంది. ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంత కేటాయించారు, ఏ విధంగా ఎకనామిక్ గ్రోత్ ఉంది, పర్ క్యాపిటా చెప్పకపోతే అభివృద్ధి మొదలయినవి ఎలా తెలుస్తాయి. వారేమో చక్కగా అన్ని ప్రశ్నలు అడగవచ్చు, ప్రభుత్వమేమో లిమిటెడ్‌గా చెప్పాలా? They want to mislead the people and they want to mislead even this august House. ఆ విధంగా చెప్పడానికి we have got every right and for this you have to come to our resque. The House cannot go by one side only.

( అంతరాయం )

రెండు మూడు ప్రశ్నలకు సమాధానం చెబుతాను......

డా.యం.వి. మైసూరారెడ్డిః మంత్రిగారికి చెప్పడానికి చాలా సమయం వస్తుంది. రేపు బడ్జట్ ప్రజంట్ చేస్తారు. అప్పుడు ఖచ్చితంగా అన్నింటికి సమాధానం చెబుతారు. ప్రపంచ బ్యాంక్‌కి సంబంధించింది అడుగుతాము, మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. లేకపోతే వారికి చెప్పడానికి ఇప్పుడు ఒక గంట సమయం అవుతుంది. వారి ఇష్టం, తమ ఇష్టం....

మేడమ్ స్పీకర్ః సంబంధించింది చెప్పారు. ప్రశ్న అడిగినప్పుడు చెప్పాలికదా?

శ్రీ వై. రామకృష్ణుడుః ఈ రోజు ప్రధానంగా రాజశేఖరరెడ్డిగారు అడిగింది మనం ఎంత డబ్బు అప్పులు చేసి ఖర్చు పెడుతున్నాము, దాని ప్రతిఫలం అడిగారు. అది ప్రధానమయిన ప్రశ్న. అర్థం చేసుకుంటే తెలుస్తుంది. ఏ ప్రభుత్వంలో ఎంత ఖర్చుపెట్టాము. దానివల్ల ప్రతిఫలాలు ఏమిటిఅనేది చాలా సుస్పష్టంగా అర్థమవుతాయి. గౌరవసభ్యులకు, ప్రజలందరికి చెప్పేదేమంటే, కాంగ్రెస్ హయాంలో చేసిన అప్పులు, ఈ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు చాలా వ్యత్యాసం ఉంది, అందులో అనుమానం లేదు. మేము ఎక్కువ అప్పులు చేశాము. చేయలేదని అనడం లేదు. కామ్‌గా ఉండవలసిన అవసరం లేదు. ఆన్యువల్ ఫిజికల్ రిపోర్ట్ పెట్టాము. ఒక్కసారి చూడమనండి. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు అంటే 1990.91 ముందు ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేట్ 6.2 శాతం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంటే 1990.95 వరకు వారు అధికారంలో ఉన్నారు. వారు అప్పుడు దాదాపు రు.7,000 కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. అప్పటికి ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేట్ 6.2 శాతం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.9 శాతానికి పడిపోయింది. అసలు అప్పు దేనికి తెచ్చారు? ఆనాడు అప్పు తీసుకువచ్చి 230 శాతం, 250 శాతం, 300 శాతం స్కీమ్స్ ఇవ్వడం వల్ల తెచ్చిన డబ్బు దుర్వినియోగం అయ్యిందా, లేదా? ఎకనామిక్ గ్రోత్ తీసుకున్నట్లయితే తెలుస్తుంది. కావాలంటే బుక్ రెఫరెన్స్ ఇస్తాను. చెప్పమనండి. అప్పుడు ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేట్ 6.2 శాతం ఉంటే వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అది 4.9 శాతానికి ఎందుకు పడిపోయింది. అప్పటికే రు.7,000 కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. అయినప్పటికి ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేట్ ఏ విధంగా పడిపోయిందని అడుగుతున్నాను. అదే విధంగా, తరువాత ప్రభుత్వం 1995.96 నుండి 1999.2000 వరకూ ఆ 5 సంవత్సరాలు, తరువాత రెండు సంవత్సరాలు కంపేర్ చేసి చూసినట్లయితే, ఎన్ఎస్‌డిపి గ్రోత్ రేట్ పెంచడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 4.9 శాతం ఉండింది. తరువాత 5.2 శాతానికి పెంచడం జరిగింది.

ఉ.9.10

దానికి ఈక్వల్‌గానే, అదే పీరియడ్‌లో రూ.13,340 కోట్లు లోన్స్ తీసకు వచ్చాము. అందుచేత లోన్ పోర్షన్ పెరిగింది. కాంగ్రెస్‌వారు ఎకనమిక్ గ్రోత్‌ని పడగొట్టారు, ఆర్థికాభివృద్ధిని నాశనం చేశారు. దానిని రికవరీ చేయడానికి లోన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. మీరు క్రిందకు పడేసిన ఎకానమీని మళ్లీ పైకి తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను. 2000 -01 సంవత్సరంలో ఎకనమిక్ గ్రోత్ 6.57 శాతం ఉంది. ప్రతిసంవత్సరం మనం తెస్తున్న లోన్స్, రెవెన్యూ ఎర్నింగ్స్ ఒక ప్రక్కగా ఖర్చు చేయడం వల్లే మన ఎకనామిక్ గ్రోత్ పెరుగుతోందని తెలియజేస్తున్నాను. Per capita income and standard of living. These are the main two parameters which are to be set as to whether the State is good or whether the country is good. పర్‌క్యాపిటా ఇన్‌కం చూస్తే, ఆనాడు ఎన్.టి.ఆర్. ప్రభుత్వంలో 6.1శాతం ఉండగా, తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1.34 శాతం ఉన్నది. అంటే స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఆఫ్ ది పీపుల్ దారుణంగా పడిపోయింది. చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం వచ్చాక దాన్ని 4.2 శాతానికి రైజ్ చేయడం జరిగింది. ఇప్పుడు 5.2 శాతం ఉంది. ఇది ప్రతిఫలమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఇన్ని అప్పులు తెస్తున్నప్పటికి ఫలితం కనిపించడం లేదని అన్నారు. ఇదే ప్రతిఫలమని రాజశేఖరరెడ్డి గార్కి తెలియజేస్తున్నాను. మీకుమల్లే(కాంగ్రెస్) తెచ్చిన డబ్బులు మూడు వందల శాతం, నాలుగు వందల శాతానికి ఇచ్చి డబ్బుని దుర్వినియోగం చేయలేదు. మీరు పడగొట్టిన స్టాండర్డ్ ఆఫ్ లివింగ్‌ని, ఎకనామిక్ గ్రోత్‌ని మేము రైజ్ చేశామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి :- అధ్యక్షా, క్రికెట్ మ్యాచ్ ముందు వామప్ మ్యాచ్ జరుగుతుంది, మంత్రి గారు ప్రశ్నను ఆ విధంగా వాడుకొంటున్నారు. మేము స్పిసిఫిక్‌గా ప్రశ్న వేస్తే వారు డైవర్ట్ చేస్తున్నారు. వాస్తవాలు చెప్పడం లేదు. వారు వరల్డ్ బ్యాంకు నుండి మేము లోన్స్ తీసుకోమని, కేంద్ర ప్రభుత్వము ద్వారా Additional Central Assistance ద్వారా తీసుకొంటున్నామని చెప్పారు. సెంట్రల్ అసిస్టెన్స్ ఎద్దైతే తీసుకొంటున్నారో, which again comes from the World Bank,

దీని గురించి స్పెసిఫిక్ కండీషనాలిటీలు, సెంట్రల్ గవర్నమెంట్ గానీ, వరల్డ్ బ్యాంకు గానీ ఈ రాష్ట్ర ప్రభుత్వముపై ఇంపోజ్ చేసిందా ? చేస్తే ఆ కండీషన్స్‌ని మీరు ఒప్పుకొన్నారా ? ఒప్పుకొంటే మీరు మాకు ఆ కాపీని సర్క్యులేట్ చేస్తారా ?

రెండవది, రూ.7263 కోట్లు త్రూ సెంట్రల్ అసిస్టెన్స్ క్రింద గత ఆరు సంవత్సరాల నుండి తీసుకొన్నారని చెప్పారు. ఈ ఏడు కోట్ల రూపాయలను ఎందుకు తీసుకొన్నారు? అంతకు ముందు ఈ రాష్ట్రములో పెండింగ్ ఉన్న అమౌంటు ఎంత ?

మూడవది, ఈ అమౌంట్ స్పెసిఫిక్‌గా ఎ.పి.3, ఇండస్ట్రీయల్ ప్రాజక్టుల నిమిత్తం బారో చేస్తున్నామని చెప్పారు. ఈ సొమ్ము వేరే ప్రాజక్టులకు డైవర్ట్ అవుతోందా? డైవర్ట్ అయితే దీని విషయమై ఏమైనా చర్య తీసుకొంటున్నారా ? డైవర్ట్ కాకుండా చూడడానికి ప్రత్యేకమైన కమిటిని ఏర్పాటు చేస్తారా ?

నాల్గవది, సెంట్రల్ అసిస్టెన్స్ ద్వారా ఈ 7 వేల కోట్ల రూపాయలుఅని ఏదైతే చెప్పారో is that routed through World Bank or is there any other External Agency which has funded that amount? Finally, about fiscal deicit.

(INTERRUPTION)

Did I deviate from the subject anywhere? If I have deviated, I will sit down. It is a very elaborate question and I am very specific. Fiscal deficit to the GSDP ఇప్పుడు ఎంత ఉంది? ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న మాట వాస్తవమా? దీని వల్ల ఆర్టికల్ 360ని రివోక్ చేసి Financial Emergency ని పెట్టే పరిస్థితి ఉందా ? రూ. 42 వేల కోట్ల రుణాన్ని పెట్టుకొని ఆర్థిక మంత్రి గార్కి, రాత్రి పూట నిద్ర ఎట్లా పడుతోందో కూడా చెప్పమనండి.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానము చెపుతూ, ఎ.సి.ఎ. ప్రకారం రూ.7263 కోట్లు తీసుకొన్నట్లు చెప్పారు. ఆ సొమ్ముని దాదాపు 25 ప్రాజక్టులకు టై అప్ చేశామని అన్నారు. 25 ప్రాజక్టులకు, టోటల్ వరల్డ్ బ్యాంకు షేర్ ఎంత ? నా దగ్గరున్న లెఖ్ఖల ప్రకారం 2001-02 వరల్డ్ బ్యాంకు షేర్ వచ్చి రూ. 12920 కోట్లు. దీంట్లో స్టేట్ షేర్ వచ్చి రూ.4132 కోట్లు ఉంది. టోటల్ 25 ప్రాజక్టులు కలిపితే రూ.17054 కోట్లు ఉంది. మీరు మార్చ్12, 2000సంవత్సరం నాటికి టోటల్‌గా ఉన్న కుమిలేటీవ్ ఎక్స్‌పెండిచర్ చూస్తే రూ.5518 కోట్లు వస్తోంది. 2000-01 సంవత్సరంలో రూ.2245 కోట్లు, 2001సంవత్సరంవి అన్ని కలిపితే 10 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఎక్స్‌పెండీచర్ వచ్చింది. మీరు ప్లాన్ అవుట్‌లే లో 2001-02 సంవత్సరంలో రూ.3023 కోట్లు చూపించారు.

(అంతరాయం)

మీరు ఈ 25 ప్రాజక్టులను టై అప్ చేశారు కాబట్టి వరల్డ్ బ్యాంకు లోన్స్‌కి సంబంధించిన విషయాలనే అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి మీరు తెచ్చిన ఇతరత్రా లోన్స్ జోలికి నేను వెళ్లడం లేదు. రూ. 3023 కోట్లు ప్లాన్ అవుట్‌లేలో ఇచ్చి రూ.1542 కోట్లను మాత్రమే రిలీజ్ చేశారు. అంటే మీరు తెచ్చిన అప్పుల ప్రకారం ప్రాజక్టులు టేకప్ చేయడానికి బడ్జెటులో నిధులు కేటాయించారు, కానీ రిలీజెస్ లేవు. ఆ విధంగా రిలీజ్ చేయకపోవడం వల్ల పనులు కుంటుపడుతున్న మాట వాస్తవమా? కాదా ?

'వివిధ రంగాలపై వ్యూహ పత్రాలు' అని ప్రభుత్వం ఇచ్చిన పుస్తకంలోని పేజీ నెం.39ని రెఫర్ చేయండి. దాని ప్రకారంగా, సగటు ఋణ వ్యయం 1995-96వ సంవత్సరంలో 11.8 శాతం నుంచి 1999-2000ల సంవత్సరంలో 13.4 శాతంకి పెరిగింది. తక్కువ వడ్డీ ఋణాలు, అధిక వడ్డీ ఋణాలు సేకరించడం దీనికి కారణమని, ఏదో తగ్గించుకోవాలని అన్నారు.

ఇదేమిటో మాకు ఇంతవరకు అర్థం కాలేదు. బ్రహ్మ పదార్థంలా ఉంది. తెలుగు ట్రాన్స్‌లేషన్ తప్పా, లేక ప్రింటింగ్ తప్పో మీరే సమాధానం చెప్పండి.

(అంతరాయం)

'వివిధ రంగాలపై వ్యూహ పత్రాలు' అని ప్రభుత్వం ఇచ్చిన పుస్తకం నుంచే నేను చదవుతున్నాను. మేము ప్రశ్న వేసినప్పుడు మంత్రి గారు ప్రిపేరై రావాలి. ఈ పుస్తకం ఎక్కడ నుండి తెచ్చుకొన్నారని అడిగితే ఎట్లా? 'ఋణాలు తక్షణ వినియోగానికి తక్కువ లాభాలు తెచ్చే ఆస్థుల కల్పనకు ఉపోయోగించడం వల్ల, వడ్డీ భారం, ఆదాయ సేకరణ కన్న వేగంగా పెరుగుతోందని మీరిచ్చిన పుస్తకంలోనే చెప్పారు. అది వాస్తవమా? ఇప్పుడు చెప్పండి. ఒకప్రక్క లోన్స్ తెచ్చుకొంటున్నారు. మీ షేర్ పెట్టకుండా, బడ్జెటులో కేటాయింపులు తగ్గిం చడం వల్ల పనులు కుంటు పడుతున్నాయి. ఇది మీరు రిలీజ్ చేసిన డాక్యుమెంట్‌లో ఉంది.

ఉ.9.20

మీ ఆర్థిక శాఖ రిలీజ్ చేసిన డాక్యుమెంట్ -- వరల్డ్ బ్యాంక్ మీద, 24 ప్రాజెక్ట్‌ల మీద 12 వ నెల వరకూ ఎంత ఎక్స్‌పెండిచర్ అయింది, ఎంత బ్యాలెన్స్ వుందీ చెబుతోంది. ఇది మీరు రిలీజ్ చేసినదే. మరి మేము అడిగిన ప్రశ్న మీరు అప్పులు తెస్తున్నారు సరే. అప్పులు తేవద్దని అనడం లేదు. తేవడం అయితే తెస్తున్నారు. భారం పెరుగుతున్నది . పనులు జరగడంలేదు. ఎసెట్స్ క్రియేట్ చేయడం లేదనే ఆరోపణ. అప్పులు తెచ్చుకోవద్దని ఎవరూ అనడం లేదు. ఇంతకు ముందు గతంలో కాంగ్రెసు తెచ్చుకొనవచ్చు, టిడిపిలో రామారావుగారు తెచ్చుకొన వచ్చు. కాదనడం లేదు. కానీ అప్పులు తెస్తున్నారు. వాటికి వడ్డీలు ఎక్కువ అవుతున్నాయి. రుణ భారం పెరిగి పోతున్నది. మీరు పనులు సక్రమంగా చేయడం లేదు. మ్యాచింగ్ గ్రాంట్స్ పెట్ట లేకుండా వున్నారు. ఇప్పటికైనా చెప్పండి . 24 ప్రాజెక్ట్‌లకు టోటల్ ప్రాజెక్ట్ కాస్ట్ ఎంత? ప్రపంచ బ్యాంకు షేర్ ఎంత? స్టేట్ షేర్ ఎంత? ఇంతవరకూ ఎంత ఎక్స్‌పెండ్ చేశారో చెప్పండి.

శ్రీ జి. అప్పల సూర్య నారాయణ(శ్రీకాకుళం) :- అధ్యక్షా, ఈనాడు రిఫార్మ్స్ ఇన్‌విటబుల్ కాబట్టి, రిఫారమ్స్ రిక్వైర్డ్ లాట్ ఆఫ్ ఎక్స్‌ప్లనేషన్ కాబట్టి కొద్దిగా టైము యివ్వాలి. అదే సందర్భంలో నేను ఒకటే అడుగుతున్నాను. బారోయింగ్ చేయడం అన్నది యూనివర్సల్ ఫెనామినా . ఈ సందర్భంగా పావర్టీ ఎరాడికేషన్ జరిగిందన్న ఉద్దేశ్యంతో ఈ నాడు లక్‌డావా లా, అదే విధంగా ఈనాడు 11 వ ఫైనాన్స్ కమిషన్ చాలావరకు నిధులను తగ్గించిన మాట వాస్తవమా? అదే సందర్భంలో ఈ నాడు ఈ పావర్టీ ఎరాడికేషన్ ఎంతవరకు వెళ్లిందని అడుగుతున్నాను? అడగవద్దా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట్):- మేడం స్పీకర్, ఎప్పుడైనా ఒక ప్రశ్నకు ఇంత సమయమా? అంత ఇంపార్టెంట్ అనుకుంటే దానిని అరగంట తీసుకోవాలి. లేక పోతే దానిపై డిస్కషను పెట్టండి. కానీ ఇప్పటికి దీని మీద 50 నిమిషాలు జరిగిపోయాయి. మిగతా ప్రశ్నలు వున్నాయి. మీరు చెప్పండి . ఇలా అయితే ఎలాగండీ?

శ్రీ వై . రామకృష్ణుడు :- అధ్యక్షా, It is very important and elaborative. ప్రశ్న అడగడం ఈజీగా వుంటుంది. దానికి సమాధానం చెప్పడం కష్టంగా వుంటుంది. చెప్పే వారికి టైము లేకపోతే , మేము అడిగిన దానికి, మేము ఏ విధంగా అడిగితే ఆ విధంగా చెప్పండి అంటే కొంత ప్రాబ్లెమ్స్ వస్తాయి. అందుచేత ముఖ్యంగా సురేష్ రెడ్డి గారు 2,3,4,5 క్వశ్చన్స్ అడిగారు. వారు అడిగిన ప్రశ్నల్లో ముఖ్యంగా ఎపిఏ గురించి , కండిషనల్ ఆర్బ్రేషన్స్ గురించి చెప్పడం జరిగింది. ఈ లోన్స్ తీసుకు రావడంలో, ఈ సంవత్సరం మనం ఎమ్‌టిఎఫ్ లో కూడా క్లియర్‌గా పెట్టుకున్నాము. అందుచేత భారత ప్రభుత్వానికి గానీ, ప్రపంచ బ్యాంకుతో గాని, ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఈ లోన్స్ గురించి చర్చలు జరిగినప్పుడు ఏ విధమైన కండిషనాలిటీస్

పెట్టలేదు. మనం ముందే చెప్పాము. మనకున్న ఫైనాన్స్ పొజిషన్ ప్రకారం చూసుకుని మన ఫైనాన్షియల్ పొజిషన్ ప్రకారం ఈ రోజు ఫిజికల్ డెఫిసిట్ ఎలా వుంది అనే దాని మీద, అలాగే రెవిన్యూ డెఫిసిట్ మీద మనమే సెల్ఫ్ రిస్ట్రిక్షన్స్ పెట్టుకోవడం జరిగిందని కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ ఫిజికల్ డెఫిసిట్ మనం కన్టైన్ చేయకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయన్న ఉద్దేశ్యంతో మనం కొన్ని ప్రిపరేషన్స్ చేసుకోవడం జరిగింది. మీడియం టైప్ ఫిజికల్ పాలసీ తయారు చేశాము. అదే విధంగా యాన్యువల్ ఫిజికల్ పాలసీ తయారు చేశాము. ఈ సంవత్సరం ఏ విధంగా వుండాలి, రాబోయే ఐదు సంవత్సరాలకు ఎలా వుండాలి అని తయారు చేశాము. ఆ విధంగా మనకు మనం కొన్ని కండిషనాలిటీస్ తయారు చేసుకుని ఇంపోజ్ చేసుకోవడం జరిగింది తప్ప, ఏ ప్రపంచ బ్యాంకుతోగానీ లేకపోతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో గానీ ఏ విధమైన కండిషనాలిటీస్ పెట్టబోదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా .....

( ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

It can be converted into short discussion. I have no objection. But I have to tell the replies. అధ్యక్షా, అదే విధంగా ముఖ్యంగా ఏదయినా ఇతర ఏజెన్సీల నుంచి లోన్స్ తీసుకు వస్తున్నారా అని వారు అడిగారు. ఇతర ఏజన్సీల నుంచి లోన్స్ ఏమీ తీసుకు రావడం లేదు. డిఎఫ్ఐడి నుంచి కొన్ని ఏజన్సీలు మాత్రం మనకు గ్రాంట్స్ యిస్తున్నారు. గ్రాంట్స్ మాత్రం మనకు వస్తున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇది ప్రధానంగా సురేష్ రెడ్డిగారు అడుగుతున్న ప్రధాన ప్రశ్న. అదే విధంగా ఫిజికల్ డెఫిసిట్ గురించి అడిగారు. Questions have been asked in large number.

సభ్యులు క్వశ్చన్ అడిగేటప్పుడే అది తెలుసు కోవాలి. ఇది ఏ విధమయిన ప్రశ్న వస్తుంది, ఏ విధంగా లీడ్ చేస్తుంది అనేది, దీనిని ఎక్స్‌పాండ్ చేయవలసి వస్తుందన్నది వారు తెలుసుకోవాలి. క్వశ్చన్ వేసిన తరువాత గవర్నమెంట్ ఆన్సర్ చెప్పడానికి వీల్లేదు, మేము ప్రశ్న అడుగుతాము అంటే **It has no meaning at all.** మైసూరా రెడ్డి గారు అడిగిన దానికి, ప్రధానంగా వారు ఒక సమాధానం చెప్పారు. అది వారి దగ్గర వుంది.

మేడమ్ స్పీకర్ :- మీరు ముందే ఈ సలహా ఇచ్చి వుంటే బాగుండేది. నేను అరగంటకు కన్వర్ట్ చేసి వుండేదాన్ని .

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు అడిగిన దానికి ఇఎపిఎస్ లో మనం రెయిజ్ చేసిన దానికి కొంత మనం ఖర్చు చేసిన దానికి కొంత, డిఫరెన్స్ వుంది. ఈరోజున్న పొజిషను ప్రకారం మనం ఖర్చు పెట్టలేకపోయాము. అయితే ఈ స్కీముల్లో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సంబంధించినవి కావు. అది రాబోయే సంవత్సరాలలో కూడా ఖర్చు పెట్టే స్కోపు ఉంది. ఇప్పటికి కూడా కొంత రెవెన్యూలో రావాలి. అదే విధంగా ఇంకా కొంత లోన్ వరల్డు బ్యాంకు నుంచి రావాలి. అవన్నీ కూడా ఈ సంవత్సరం రిసీట్సుగా పెట్టుకున్నాము. రావలసిన అవసరం ఉంది. Expenditure for particular years. EAP Schemes ఒక 5 లేక 6 సంవత్సరాల స్కీమో అని ఉంటుంది. ఈ సంవత్సరం ఖర్చు పెట్టకపోవడం వల్ల వచ్చే నష్టం ఉండదు. ఎందుకంటే ఖర్చు పెట్టవలసిన అవసరం ఉన్నా ఈనాడు ఉన్నటువంటి సోర్సులు మనకు అడ్జస్టు కావడం లేదు. కాబట్టి, ఇది నెక్స్ట్ ఇయర్ మొత్తం ఓవరాల్‌గా చూసుకుంటే ఇఎపి స్కీములో ఒక రూ.600 కోట్ల వరకూ షార్ట్‌ఫాల్ ఉంది. అది కూడా మనం యాన్యువల్ ఫిస్కల్ డెఫిసిట్ వర్కులో చెప్పడం జరిగింది. ఈ రూ.600 కోట్లను ఈ సంవత్సరం ఖర్చు పెట్టకపోయినా నెక్స్ట్ ఇయర్ ఖర్చు పెట్టే బాధ్యత ఉంది. అందువల్ల నాలుగైదు సంవత్సరాలకు సంబంధించిన స్కీమ్సు కాబట్టి, ఇది కంటిన్యూటీ ఉంటుంది. దీనిలో స్టాపేజ్ ఉండదు. అందుచే స్కీము ఏమీ నష్టపోదు. కాకపోతే, కొంత డిలే జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా చాలా క్వశ్చన్సు ఉన్నాయి. నేను చెప్పాలంటే చాలా టైము పడుతుంది. మీరు ఆదేశమిస్తే చెబుతాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- మేడమ్ స్పీకర్, మీ ద్వారా మంత్రి గారిని నేను అడిగేది, ప్రపంచ బ్యాంకు, ఇతర సంస్థల నుంచి వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చారు. ఇది రాష్ట్రంలో ఎలా ఏఏ రంగాలకు, ఏఏ ప్రాంతాలలో, ఎంతెంత ఖర్చు పెట్టారు అన్నది క్లియర్ డిటెయిల్సు టేబుల్ మీద ఉంచుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, అన్నీ మనం ఈ శాసనసభలో పెట్టే పేపర్లన్నింటిలో ఏ ప్రాజెక్టుకు ఎంత ఎలొకేట్ చేశాము, ఎంత ఖర్చు అయింది అనేది చాలా వివరాలు వివరంగా ఉంటాయి. మీరు ఓపికగా చూడగలిగితే, ఇంకా ఫరదర్ ఇన్ఫర్మేషను ఏం కావాలంటే అది పెట్టడానికి ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. ఇందాక ఎపిఐ గురించి సురేష్‌రెడ్డి గారు, మైసూరారెడ్డి గారు అడిగేరు. ఎందుకంటే, ముందు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర, వరల్డు బ్యాంకు వద్ద నుండి మనం లోన్ తెచ్చుకుంటున్నాము. లోన్స్ అన్నీ ముందు ఎక్స్‌పెండ్ చేయాలి. చేసిన తర్వాత రీయింబర్సు చేస్తారు. అందువల్ల అందులో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి కాబట్టి ఎక్స్‌పెండిచర్ కావడం కొన్ని సెక్టార్సులో కొంత ఆలస్యమైంది. మేము ఎక్స్‌పెండ్ చేస్తున్నాము. ఇప్పటికి కూడా ఎక్స్‌పెండిచర్ జరుగుతూ వుంది. ఏ విధంగానూ స్కీమ్సు నష్టపోయే పరిస్థితి లేదు. అనుకున్న విధంగా విజయవంతంగా రన్ చేయడం జరుగుతుందని, ఖర్చు పెట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## హైదరాబాదు నగరంలో ఐ.ఎస్.ఐ., లస్కర్-ఎ-తోయిబా కార్యకలాపాలు

ప్రశ్న నెం.14 (3810 – జెడ్)

సర్వశ్రీ కాగిత వెంకట రావు(మల్లేశ్వరం), డి. శివరామ్(కందుకూరు), గద్దె బాబూరావు(చీపురుపల్లి), కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం) , పల్లె రఘునాథరెడ్డి(నల్లమడ), సయ్యద్ యూసఫ్ అలి(కామారెడ్డి ), సీతం శెట్టి వెంకటేశ్వర రావు(అల్లవరం) ,శ్రీమతి హైమవతి దేవి శోభా(శృంగవరపుకోట) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. హైదరాబాదు నగరంలో ఐఎస్ఐ., లష్కర్-ఇ-తోయిబా కార్యకలాపాలు కొనసాగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖామంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్)**

అ. అవునండి
ఆ. నగరంలోని నేరాలతో ప్రమేయమున్న ఐ.ఎస్.ఐ ఏజెంట్లను, లష్కర్-ఎ-తోయిబా సభ్యులను అరెస్ట్ చేసి వారిపై ప్రాసిక్యూషన్లను పా్రరంభించడమయింది . ఐ.ఎస్.ఐ. ప్రేరేపిత మిలిటెంట్లు , ఛాందసవాద సంస్థల కార్యకలాపాలపై నిఘా వుంచి, సమాచారాన్ని సేకరించడానికి, తదనుసారం తదుపరి చర్య తీసుకోవడానికి ఒక స్పెషల్ సెల్‌ను ఏర్పాటు చేయడమయింది.

MADAM SPEAKER: It is 9.30 a.m. From now onwards, single supplementaries.

ఉ.9.30

శ్రీ కాగిత వెంకటరావు: అధ్యక్షా, లష్కర్ఇతోయిబా కార్యకలాపాలు ఈ రాష్ట్రంలో ఎక్కువగా జరుగుతున్న మాట వాస్తవం అనేది మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. ఇందులో ఎంతమందిని ఇప్పటికి అరెస్టు చేశారు? ఎన్ని కేసులు నమోదు అయినాయి ఈ యొక్క కార్యకలాపాలను అదుపు చేయడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? ఎంతవరకు మనం అదుపు చేయగలం అని తమరి ద్వారా హోం మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఐఎస్ఐ రిలేటెడ్ యాక్టివిటీ మొత్తం రాష్ట్రంలో ఇప్పటివరకు 44 కేసులు రిజిష్టర్ అయినాయి. దీంట్లో హైద్రాబాదు నగరానికి సంబందించి 18వరకు ఉన్నాయి . ఇద్దరు పోలీసు ఆఫీసర్సు ను కూడా ...........

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ క్వొశ్చన్ పోస్టుపోను చేయండి.

SRI ASADUDDIN OWAISI: We will also like to contribute. Please postpone it.

MADAM SPEKAER: Venkat Rao Garu, shall I postpone the question.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, సమాచారం ఉంది కదా? We will give information.

SRI KAGITHA VENKAT RAO: I have no objection.

MADAM SPEAKER: Question No.14(3810-Z) is postponed at the request of the Member.

## మెట్రో వాటర్ వర్క్స్‌చే నీటి మీటర్ల కొనుగోలులో అక్రమాలు

ప్రశ్న నెం . 15 (4065)

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వాటర్ మీటర్లు కొనుగోలు చేయడానికి మెట్రో వాటర్ వర్క్స్ టెండర్లను కోరిన విషయం వాస్తవమేనా?
ఆ. పై టెండర్ల ప్రక్రియలో అధికార్లు అక్రమాలకు పాల్పడిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన శా ఖ మంత్రి ( శ్రీ ఎస్.ఎండి.ఫరూక్)**
అ. అవునండీ
ఆ. లేదండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రిగారు చాలా ఈజీగా లేదని చెప్పారు. వాటర్ వర్క్స్ బోర్డులో జరిగేటటువంటి అవినీతి గురించి, కుంభకోణాల గురించి తాటికాయలంత అక్షరాలతో పత్రికల్లో వచ్చింది. మంత్రిగారు దాటవేసే సమాధానం ఏ మాత్రం కూడా సమంజసం కాదు అని నేను తెలియచేస్తున్నాను. 1995లో బల్క్‌ఫ్లో మీటర్సు దాదాపు 95 లక్షల రూపాయలతో తోషిబాల్

హైసెక్ కంపెనీ పర్చేజ్ ఆర్డరు ద్వారా పర్చేజ్ చేశారు. నగరంలో ఉన్నటువంటి రిజర్వాయర్సు దగ్గర నీటి వాడకాన్ని ఏ మేరకు వాడేమో తెల్పడానికి ఈ బల్క్ మీటర్సును ఏర్పాటు చేయడం జరిగింది. 95 లక్షల రూపాయలతో ఖరీదు చేసిన ఈ మీటర్సు ఏర్పాటు చేసిన మరుసటి రోజు నుంచే ఏ మాత్రం ఉపయోగంలోకి రాకుండా దాదాపు 19 బల్క్ మీటర్స్ ఈరోజు పూర్తిగా నిరుపయోగంగా మారిపోవడం, పనిచేయకపోవడం మీ దృష్టికి వచ్చిందా? స్మాల్ డయామీటర్సు 4ఎంఎం మొదలుకొని 400 ఎంఎం వరకు పర్చేజ్ చేసేశారు. ఈ మీటర్సును కోట్లాది రూపాయలు వెచ్చించి గత నాలుగు దశాబ్దాలుగా దాస్‌మేస్ మేక్ కంపెనీ ద్వారా పర్చేజ్ చేసే దానికి బిన్నంగా రిస్‌మాట్ మోటార్సు అని కంపెనీ ఆదరైజ్డు డీలర్ ద్వారా కాకుండా మధ్యవర్తుల ద్వారా పర్చేజ్ చేసి ఈ వాటర్ వర్క్స్ బోర్డును నష్టాల ఊబిలోకి నెట్టబడతావుంటే స్వయంగా ముఖ్యమంత్రిగారు చైర్మన్‌గా ఉన్నటువంటి ఈ యొక్క బోర్డును కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందా? లేదా? మీటర్సును ఎక్కువ రేటుకు కొని ప్రజల మీద దానియొక్క ఆర్థిక భారాన్ని మోపుతున్న విషయం కూడా మీ దృష్టికి వచ్చిందా? ప్రైసెస్ నెగోషియేట్ చేశారో దాని గురించి కూడా 40 శాతం ఎక్కువగా పేచేసి ఈ మీటర్సు కొన్నటువంటి ఉదంతాన్ని ఎంతవరకు సమంజసం అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మూడు సంవత్సరాల క్రితం విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇదే కంపెనీకి సంబంధించిన మీటర్సు 40 శాతం తక్కువ రేటులో కొని ప్రస్తుతం 40 శాతం అదనంగా ఈయొక్క మీటర్సు కొన్నటివంటి విషయాన్ని కూడా మీ దృష్టికి వచ్చిందా ? లేదా? 20 ఎంఎం మీటర్సును 817 రూపాయలకు కంపెనీ ద్వారా కొని కన్‌జ్యూమర్ దగ్గర 2100 రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి వాటర్ వర్క్స్ బోర్డు ఈ విధంగా ఎక్కువ ధరను వినియోగదారుల మీద మోపడం, ఈ విషయం కొలతల శాఖ దృష్టికి వస్తే వాళ్లు ఏమి చర్య తీసుకొన్నారు. ఈ మీటర్సు ధరలు డిసైడ్ చేసే దాంట్లో బోర్డు ఏ ప్రాతిపదిక అవలంబించింది స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్: అధ్యక్షా, ఈ ప్రశ్న ప్రస్తుతం గురించి అడుగుతున్నారని అనుకున్నాను. వాళ్లు 1995 లో టెండర్ల గురించి అడుగుతున్నారు. 1995లో 20 ఎంఎం నుంచి 400 ఎంఎం వరకు డైయామీటర్సుకు టెండరు ఇవ్వడం జరిగింది. 1995లో కొనుగోలు చేసిన మీటర్సు మధ్యలో 1998, 99, 2000 సంవత్సరంలో కనూజ్యూమర్సు మీటరు రేట్సు తగ్గడంవల్ల వాటర్ వర్క్స్ బోర్డు ఏ రేటుకు అయితే కొన్నారో ఆరేటుకు ఈ రోజు బల్క్‌ఫ్లో మీటర్సు వేయడం జరుగుతోంది. దానికి మించి రేటు తీసుకోవడం లేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, 1995లో మీటర్సు పర్చేజ్ చేసిన తరువాత 2 వేల సంవత్సరంలో ఈయొక్క ఇంటర్‌నేషనల్ మార్కెట్టులో మొత్తం మీటర్సు ధర తగ్గిన ప్రకారంగా మీటర్సు విక్రయించేటప్పుడు వినియోగదారుల మీద ఆర్థికంగా వారికి వెసులుబాటు కల్పించవలసిన బాధ్యత ఉందా? లేదా? లేకపోయినట్లయితే అంత పెద్ద ఎత్తున కో ట్లాది రూపాయలు వెచ్చించి ఎందుకు కొనాల్సి వచ్చింది.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్: అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. 1995లో కొన్న మాట వాస్తవమే, 199798 వరకు అదే రేట్లు ఉన్నాయి. 1999 2000 లో వాటికి ధర తగ్గింది. మనదగ్గర 1/4 వంతు మిగిలింది. 2/3 వంతు వేశాము, మీటర్సు ధర తగ్గిస్తే మిగతా వాళ్లు అడుగుతారని చెప్పి, బోర్డు వారు ఏరేటు అయితే కొన్నారో ఆ రేటుకే ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

## పురపాలక సంఘాలలో వాల్మీకి ఆవాస్ యోజన

ప్రశ్న నెం . 16 (4101)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ) – గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో వాల్మీకి అవాస్ యోజనను అమలుపర్చాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. సదరు పథకాల క్రింద నిర్మించే గృహాలనుకోరు లబ్దిదారులకు 20 వేల రూపాయలను సబ్సిడిగా ఇవ్వడం జరుగుతుందనే విషయం వాస్తవమేనా?
ఇ. అర్హులైన వ్యక్తులందరికి ఇండ్ల స్థలాల కోసం పట్టాలను జారీ చేసేందుకు అసైన్‌మెంట్ కమిటి సమావేశాన్ని నిర్వహించే విషయం కూడా వాస్తవమేనా?
ఈ. అయితే,రాష్ట్రంలో సదరు పథకాన్ని ఎప్పటిలోగా అమలు పరుస్తారు?

**గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ పి.రామసుబ్బారెడ్డి)**

అ. అవునండి.
ఆ. మున్సిపాలిటీ స్థాయిన బట్టి యూనిట్ వ్యయంలో తేడాలు వుంటాయి యూనిట్ వ్యయంలో50 శాతం సబ్సిడిగాను, మిగతా 50 శాతం రుణ అంశంగాను వుంటుంది.
ఇ. భూసేకరణ, భూమి కేటాయింపు వంటివి ఈ పథకంలో లేవు. లబ్దిదారుడు భూమి హక్కును కలిగి వుండాలి.
ఈ. ఈ ఆర్థిక సంవత్సరం నుండి అమలు పరచడం జరుగుతున్నది.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు: అధ్యక్షా, పట్టణ ప్రాంత ప్రజల కోసం ప్రవేశపెట్టిన వాల్మీకి అవాస్ యోజన పథకం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో యూనిట్ కాస్టు ఏ విధంగా నిర్ణయించారు. లబ్దిదారుని ఎంపికలో అనుసరిస్తున్న మార్గదర్శక సూత్రాలు ఏమిటి? రూరల్ హౌసింగ్ స్కీమ్‌లో ఉన్న విధంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్ వర్గాల వారికి ఇళ్ల కేటాయింపులలో ప్రత్యేక విధానం వుంది. కాలనీలలో వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం అనుమతిస్తున్నారా? లేకపోతే ఫ్లాట్సు నిర్మాణానికి అనుమతిస్తున్నారా? కమ్యునిటి అభివృద్ధికి పర్యావరణ పరిరక్షణకు మౌలిక సదుపాయల కల్పనలో ఈ ప్రభుత్వం ఈ స్కీమ్స్‌కు ఎటువంటి ప్రాదాన్యత ఇస్తున్నారో మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, ఈ స్కీమ్‌లో యూనిట్ కాస్టును మెగాసిటీ, మెట్రోసిటి, మున్సిపాలిటీస్ అని మూడు విభాగాలు చేయడం జరిగింది. యూనిట్ కాస్టు మున్సిపాలిటీలలో 40 వేల రూపాయలు దాంట్లో 20 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా 50 వేల రూపాయలు యూనిట్‌కాస్టు కు 25 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మెగాసిటీ అయిన హైద్రాబాదు సిటిలో 60 వేల రూపాయలు యూనిట్ కాస్టు అందులో 30 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీ స్థాయిని బట్టి గ్రేడ్ 2,3 మున్సిపాలిటీలలో 3+1 నిర్మాణం చేయడం జరుగుతోంది. అదే విధంగా మున్సిపల్ కార్పొరేషన్, స్పెషల్ గ్రేడ్, సెలక్షన్ గ్రేడ్, గ్రేడ్ 1, జి. +3 ప్యాట్ర న్ క్రింద నిర్మాణం చేయడం జరుగుతున్నది. దీంట్లో ఎస్.సి., ఎస్.టి., బిసి, రిజర్వేషన్ గురించి అడిగారు. ఎస్.సి., ఎస్.టి., లకు 50 శాతం,ఒబిసిలకు 15 శాతం , అదర్సుకు 30 శాతం ఫిజికల్లీ హ్యాండీక్యాప్డుకు 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు , కమ్యునిటీ డెవలప్‌మెంటు యూనిట్ కాస్టులో 5 వేల రూపాయలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటుకు ఖర్చు చేయడం జరుగుతుంది.

ఉ.9.40

## ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసి తెగలకు రేషన్‌కార్డులు జారీచేయుట

ప్రశ్న నం.17 (4062)

సర్వశ్రీ ఎం.వి. మైసూరారెడ్డి, జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ - గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాలశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. ఆదిలాబాదు జిల్లాలోని సుదూర మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గోలం, గోండు గిరిజన తెగలవారికి 1999 మార్చినాటికి రేషన్‌కార్డులు జారీచేయని విషయం వాస్తవమేనా?
ఆ. ఆదిలాబాదు జిల్లాలోని 6 గ్రామాలకు చెందిన 118 కుటుంబాలకు 1990లో రేషన్‌కార్డులు జారీచేసినప్పటికీ సబ్సిడీపై ఆహారధాన్యాల ప్రయోజనం పొందటాన్ని తిరస్కరించిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే ఆ విషయంలో తీసుకున్న చర్యలు ఏమి?

**ఆహార, పౌరసరఫరాలశాఖా మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):**

అ. లేదండీ.
ఆ. లేదండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## భారతదేశపు 50వ గణతంత్ర వార్షికోత్సవ సందర్భంగా ఖైదీల విడుదల

ప్రశ్న నం.18 (3809-ఎల్)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి - గౌరవనీయులైన హోంశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. భారతదేశ 50వ గణతంత్ర వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లాలోని ఓపెన్ ఎయిర్ జైలులో 7 సంవత్సరాల కఠిన జైలు శిక్షను పూర్తిచేసిన ఖైదీలను విడుదలచేసేందుకు ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?
ఆ. అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉన్నది?
ఇ. అట్టి ఖైదీలను ఎప్పుడు విడుదలచేస్తారు?

**శ్రీ టి. దేవేందర్‌గౌడ్:**

అ. లేదండీ. ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదు. అయినప్పటికీ, భారతదేశం 50వ గణతంత్ర వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురంలోని ప్రిజనర్స్ అగ్రికల్చరల్ కాలనీలోని 63 మంది ఖైదీలతోపాటు వివిధ జైళ్లనుండి

338 మంది ఖైదీలను విడుదలచేస్తూ 25-1-2000 తేదీగల హోం (జైళ్లు.సి) శాఖ ఎం.ఎస్.నెం.18 జి.ఓ.లో ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీచేసింది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: మేడమ్ స్పీకర్, ఏడు సంవత్సరాల శిక్షా కాలం పూర్తిచేసి సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదిస్తూ గతంలో చారిత్రాత్మక సంఘటనలు జరిగినప్పుడు 10 సంవత్సరాలలోపు 5 పర్యాయాలు విడుదలచేశారు. చివరగా మంత్రిగారు చెప్పినట్లు 2000 సంవత్సరంలో కూడా విడుదలచేశారు. ఆ విధంగా విడుదలచేసి ఇప్పటికి రెండు సంవత్సరాల పైన అయినది. కనుక ఇప్పుడు కూడా 7 సంవత్సరాల శిక్షాకాలం పూర్తిచేసి సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు చాలామంది ఉన్నారు. వీరిని విడుదలచేసే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా? ఉన్నట్లయితే దానిని ఎప్పటిలోగా అమలుచేస్తారు? అనంతపురం ఓపెన్ ఎయిర్ జైలులోని ఆఫీసుగాని, అధికారుల క్వార్టర్స్‌గాని, ఖైదీలను ఉంచే గదులుగాని 1965 నుండి టెంపరరీ షెడ్స్ రూపంలో ఉన్న మాట వాస్తవమేనా? ఖైదీలు ఎండకు ఎండి, వానకు తడిసి ఇబ్బందులుపడుతున్న మాట వాస్తవమేనా? కనుక ఇక్కడ నూతన భవనాన్ని ఏర్పాటుచేసే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉన్నదా? పేరోల్ నిబంధనల ప్రకారం రెండవసారి రిలీజ్ చేసేప్పుడు పోలీసు రిపోర్ట్ అవసరం లేదు. అయినప్పటికీ రెండవసారి కూడా పోలీసు రిపోర్ట్ అడుగుతున్నారు. పేరోల్ విషయంలో ఖైదీలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. పేరోల్‌కు సంబంధించిన అధికారాన్ని ఐ.జి.గారిని ఎడ్వైజ్ చేసి వారినుండి డి.ఐ.జి.కి అధికారాన్ని బదిలీ చేసే ఆలోచన ఏదైనా ఉన్నదా? ఖైదీలకు భృతి రూ.25 ఇస్తున్నారు. కనీసం దానిని రూ.5 అయినా పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా? ఖైదీల సంక్షేమం దృష్ట్యా ప్రిజన్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటుచేసిన మాట వాస్తవమేనా? వీటి నిబంధనలు ఏమిటి? ఇవి ఎప్పుడు అమలుచేస్తారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులు చాలా ప్రశ్నలు వేశారు. 7 సంవత్సరాల శిక్షాకాలం పూర్తిచేసిన ప్రిజనర్స్‌ను, అదేవిధంగా 10 సంవత్సరాల రెమిషన్ ఉన్న ప్రిజనర్స్‌ను ఏదైనా ఒక అకేషన్ వచ్చినప్పుడు రిలీజ్ చేయటం జరుగుతుంది. ఎప్పుడో ఒక అకేషన్‌లో కాకుండా రెగ్యులర్‌గా రెవ్యూచేసేందుకు హై లెవెల్ కమిటి ఒకటి వేసే విషయం గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉన్నది. త్వరలో ఈవిషయమై ఒక నిర్ణయం తీసుకుంటాము. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు 7 సంవత్సరాల శిక్షాకాలం పూర్తిచేసిన పిదప రెవ్యూ చేసి గవర్నమెంట్‌కు రికమెండ్ చేస్తే వారిని రిలీజ్ చేయటానికిగాను దానిపైన ఎలాంటి ఇబ్బంది లేకుండా కొన్ని కండిషన్స్ పెట్టాము. అవి ఫుల్‌ఫిల్‌చేసిన వారిని రిలీజ్ చేయటానికి అవకాశం ఉంది. కమిటీలో అధికారులను వేయబోతున్నాము. అనంతపురంలోని ఆఫీసు గురించి అడిగారు, కనుక్కుంటాను. అవసరమైతే టేకప్ చేస్తాము. పేరోల్ విషయమై మాట్లాడుతూ పోలీస్ రిపోర్ట్ రెండవసారి అడుగుతున్నారని అన్నారు. ఫస్ట్ టైమ్ పేరోల్‌కు పోలీస్ రిపోర్ట్ తప్పనిసరిగా కావాలి. రెండవసారి రిలీజ్ చేసేప్పుడు మరలా పోలీస్ రిపోర్ట్ అడగకుండా తీసివేయటానికి అవకాశం ఉందేమో పరిశీలనచేసి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. ప్రిజన్ డెవలప్‌మెంట్ బోర్డ్స్ కాన్స్టిట్యూట్ అయ్యాయి. ఇదే శాసనసభలో చట్టం తీసుకువచ్చాము. రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నాము. తొందరలో రూల్స్ ఫ్రేమ్ చేయటం పూర్తవుతుంది.

## లాల్‌దర్వాజావద్ద వక్ఫ్ ఆస్తి కబ్జా

ప్రశ్న నం.19 (3836)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ(చార్మినార్), సయ్యద్ సజ్జాద్(కార్వాన్), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకుత్‌పురా), అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట) – గౌరవనీయులైన పురపాలక,పట్టణాభివృద్ధి అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖామంత్రిగారూ దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ. హైదరాబాదు, లాల్‌దర్వాజా వద్ద నెం.18-5-126 మరియు 127గల 'పూల్‌బాగ్ మసీదు' అనే వక్ఫ్ ఆస్తిని భూకబ్జాదారులు కబ్జా చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయినచో, సదరు వక్ఫ్ ఆస్తిని పరిరక్షించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

**శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్:**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

جناب اکبر الدین اویسی۔ محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ میں اس علاقہ کا متعلقہ ایم۔ایل۔اے ہوں آپ نے جواب میں کہا ہے کہ No sir , does not arise یہ جو وقف کی جائیداد ہے وہ گرابنگ ہورہی ہے۔ اقبال نامی ایک شخص اس وقف جائیداد کی زمین کو گرابنگ کررہاہے۔ اس ادارہ کے تعلق سے میرے پاس گزٹ ہے اس میں اس ادارہ کا نام درج ہے اس ادارہ کے تحت 2 ایکڑ زمین تھی اب صرف آدھا ایکڑ زمین رہ گئی ہے۔ حکومت اس ادارہ کو بچانے کے تعلق سے کوئی کاروائی نہیں کررہی ہے ۔ منسٹر صاحب آپ میرے ساتھ چلنے میں بتاؤنگا کہ لینڈ گرابنگ ہورہی ہے یا نہیں۔ درگاہ کی زمین، مسجد کی زمین جو لال دروازہ میں واقع ہے اس زمین کو فروخت کیا جارہا ہے وہاں پر مکانات تعمیر کئے جارہے ہیں۔ منسٹر صاحب فوری اس کو رکوانے کیلئے کوئی اقدام کریں۔

جناب این ۔ایم۔فاروق۔ آپ نے لینڈ گرابر اقبال کا نام لئے ہیں میں نوٹ کرلیا ہوں ضرور کاروائی کرونگا۔

I will take necessary action. ల్యాండ్ గ్రాబర్ ఇక్బాల్ పేరు చెప్పారు. వారిపైన యాక్షన్ తీసుకుంటాము. మరో రెండు, మూడు విషయాలు చెప్పారు. 'పూల్‌బాగ్' విషయం చెప్పారు. I will take necessary action.

## ఉరవకొండ, కమీషనరేట్ ఆసుపత్రిలో వైద్యాధికారుల పదవుల భర్తీ

ప్రశ్న నెం . 20 ( 3812-ఎన్):

Sri Y. G. Siva Rama Reddy ( Uravakonda) - Will the Minister for Medical and Health be pleased to state:

a) Whether it is a fact that since last two years 6 medical Officer's posts are vacant in the Commissionerate Hospital at Uravakonda Constituency, Ananthapur District.
b) Whether any steps are being taken to fill these posts.
c) Whether there are any proposals to provide Ambulance to this hospital.

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE (DR.N.JANARDHAN REDDY):

a) There are (4) sanctioned posts of Civil Assistant Surgeon. Out of these, (3) posts of Civil Assistant Surgeon have been vacant since April, 2000 and (1) post of Civil Assistant Surgeon since June, 2001.There is also (1) sanctioned post of Dental Assistant Surgeon at Community Health Centre, Uravakonda which had already been filled up.
b) Authorisation is given to the District Coordinator of Hospital Services, Hindupur and the Incharge Medical Officer, Community Health Centre, Uravakonda to appoint Medical Officers on contract basis immediately after taking permission from the Hospital Advisory Committee.
c) Instructions were issued to the District Coordinator of Hospital Services, Hindupur to hire ambulance on 3rd party payment basis for Community Health Centre, Uravakonda.

## ఖమ్మం జిల్లాలో పర్యాటక కేంద్రాలగుర్తింపు

ప్రశ్న నం. 21 (4090)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర) , ఎన్. స్వామిదాస్( తిరువూరు) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన పర్యాటక కేంద్రాల సంఖ్య ఎంత?
ఆ. జిల్లాలోని సదరు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?
ఇ. పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల వివరాలు ఏమిటి?

**పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):**

అ. నేలకొండపల్లి, ఖమ్మం పట్టణం, కిన్నెరసాని, శ్రీ భక్త రామదాసు స్మారక మందిరం (నేలకొండపల్లి), భద్రాచలంలోని పంచవటి గెస్ట్‌హౌస్, పర్ణశాల గెస్ట్‌హౌస్, లాకరపు చెరువు, పాలేరు, వైరా, కొత్తగూడెం, పాల్వంచ, పేరంటాలూలపల్లి వంటి 11 పర్యాటక కేంద్రాలను గుర్తించటం జరిగింది.
ఆ. జిల్లా కలెక్టరు రూపొందించిన ప్రతిపాదనలను డి.టి.పి.సి. తగువిధంగా ఆమోదించింది. ఇందుకోసం ప్రభుత్వంనుండి సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని కోరడమైనది. తదనుగుణంగా ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమవుతున్నది. ఎ.పి.టి.డి.సి. భద్రాచలంలోని గెస్ట్‌హౌస్‌లను నవీనీకరించి వాటి ప్రాముఖ్యతను తెలియచెప్పటంవంటి చర్యలను చేపట్టింది. రోడ్లు, భవనాల గెస్ట్‌హౌస్‌లో అదనపు వసతిని నిర్మించడానికి ఎ.పి.టి.డి. సంస్థ చర్యలను చేపట్టింది. ప్రైవేటు భాగస్వామ్యంతో ఖమ్మంలోని లాకరపు సరస్సును అభివృద్ధి చేయడమవుతున్నది. వీటిలోకొన్ని సౌకర్యాలను ప్రజా వినియోగార్థం ఇదివరకే ప్రారంభించడమైనది. వైరా, పాలేరులను ప్రైవేటు భాగస్వామ్యంలో అభివృద్ధి చేసే ప్రక్రియ కొనసాగుతున్నది. జిల్లా పరిపాలకశాఖ రూపొందించిన కిన్నెరసాని డ్యాంలోని ల్యాండ్‌స్కేపింగ్‌తోపాటు ప్రాథమిక సదుపాయాలను సమకూర్చడమైనది.

ఇ. వివిధ ప్రాజెక్ట్‌ల అమలుకోసం ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు రూ.113.40 లక్షల మొత్తాన్ని కేటాయించి రూ.70.95 లక్షలను విడుదల చేయడమైనది. వీటికితోడు సంస్థ రూ.20 లక్షల మొత్తంతో పనులను చేపట్టింది.

ఉ.9.50

శ్రీ కొండబాల కోటేశ్వర రావుః అధ్యక్షా, మంత్రి గారు ఖమ్మం జిల్లాలో 11 కేంద్రాలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని చెప్పారు. చాలా సంతోషం . అందులో ఏయే ప్రాంతాలను ఏవిధంగా అభివృద్ధి చేయదలచారో ఆ విధంగా అభివృద్ధి చేయడానికి ఒక్కొక్క కేంద్రానికి ఎంతెంత మొత్తంలో నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందో, ఇప్పటివరకు ఏమేరకు నిధులు కేటాయించారో తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ః అధ్యక్షా, ఆ 11 పర్యాటక ప్రాంతాలలో 1. నేలకొండపల్లి 2. ఖమ్మం పట్టణం 3. కిన్నెరసాని 4. శ్రీ భక్త రామదాసు స్మారక మందిరం 5. భద్రాచలంలోని పంచవటి గెస్ట్‌హౌస్, పర్ణశాల గెస్ట్‌హౌస్ 6. లాకరపు చెరువు 7. పాలేరు 8. వైరా 9. కొత్తగూడెం 10. పాల్వంచ 11. పేరంటాలపల్లి. ఈవిధంగా పైన పేర్కొన్న కేంద్రాలతో పాటు ప్రస్తుతం ఎ.పి.టి.డి.సి. భద్రాచలంలోని గెస్ట్‌హౌస్‌లను కూడా నవీకరించడమే కాకుండా భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను కూడా తెలియజెప్పడం వంటి చర్యలను కూడా చేపట్టడం జరిగింది. అంతే కాకుండా అక్కడి ఆర్.అండ్.బి. గెస్ట్ హౌస్‌లో కూడా అదనపు వసతిని నిర్మించడానికి కూడాఎ.పి.టి.డి.సి. ద్వారా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రయివేటు పెట్టుబడులతో లాకరపు సరస్సును అభివృద్ధి చేయడం జరుగుతున్నది. కొన్ని సౌకర్యాలను ఇదివరకే అక్కడ కల్పించడం జరిగింది. వైరా, పాలేరులను ప్రయివేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడం జరుగుతున్నది. కిన్నెరసాని డ్యామ్‌లో ల్యాండ్‌స్కేపింగ్‌తో పాటు ప్రాథమిక సదుపాయాలు కూడా సమకూర్చడమయింది. అదేవిధంగా ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధికి సంబంధించి ఒక బ్రోచర్‌ను కూడా తయారు చేయడం జరిగింది. తప్పకుండా ఖమ్మం జిల్లాను ఒక మంచి పర్యాటక కేంద్రంగా రూపొందించడం కోసం కృషి చేయడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.22 (3809-D) is withdrawn at the request of the member.

## ఆలూరు నియోజకవర్గంలో మినీడ్యామ్ నిర్మాణం

ప్రశ్న నెం.23 (3811-ఎల్)

సర్వశ్రీ ఎమ్. మారెప్ప (ఆలూరు), జి. చిన్నారెడ్డి (వనపర్తి) – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటిశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింద సమాచారం తెలియచేస్తారా:

అ. ఆలూరు నియోజకవర్గంలో మూడు చెరువులనుండి ఉద్భవించిన సహజమైన నీటిప్రవాహాన్ని ఆపుదల చేయటం ద్వారా రెండు కొండల మధ్య ప్రసిద్ధ దేవరగుట్ట మల్లయ్యస్వామి దేవాలయం దగ్గరలో నాబార్డ్ సహాయంతో మినీడ్యామ్‌ను నిర్మించటానికి ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఆ. అయితే సర్వేను ఎప్పుడు నిర్వహించటం జరుగుతుంది?

ఇ. అట్టి డ్యామ్‌ను నిర్మించినట్లయితే, మూడు మండలాలు అంటే ఆలూరు, హలహర్వి, హోళిగుండ మండలాల్లోని 40,000 ఎకరాలు సాగయ్యే విషయం కూడా వాస్తవమేనా?

**చిన్నతరహా సాగునీటిశాఖా మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):**

అ. లేదండీ.
ఆ, ఇ. ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ ఎమ్. మారెప్ప: అధ్యక్షా, మీద్వారా చెప్పేదేమంటే సాగునీటి శాఖామంత్రిగారు చెబుతున్న సమాధానం సరైనది కాదు. ఎందుకంటే అక్కడ ఎస్.సి., ఎస్.టి. రైతులకు సంబంధించిన భూములు ఉన్నాయి. అది క్యాచ్‌మెంట్ ఏరియా. హైడ్రాలిక్ ఫీచర్స్ ఉన్నాయి.మూడు చెరువులకు సంబంధించిన నేచురల్ సోర్సెస్ కూడా ఉన్నాయి. దట్టమైన అడవులు, కొండలు ఉన్నాయి. సర్వే చేయించకుండా బ్లంట్‌గా సమాధానం చెప్పటం పసిపిల్లలు సమాధానం చెప్పినట్లుగా ఉన్నది. దీనిని ప్రజలు హర్షించరు. పేపర్లలో రిపోర్టులు కూడా ఉన్నాయి. Where there is water there is education and where there is agriculture there is culture. ఆక్కడి ప్రజలు బాగా వెనుకబడిన వారు, అనాగరికులు వాళ్లు దాని కోసం ధర్నాలు, నిరసనలు చేస్తున్నారు. మంత్రిగారు వారి సమస్యను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించటానికై మరలా సర్వే చేయించి ఏ మేరకు హైడ్రాలిక్ ఫీచర్స్ ఉన్నాయో, వాటర్ సోర్సెస్ ఉన్నాయో వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ డ్యామ్ విషయం పరిశీలించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: అధ్యక్షా, నేను సరైన సమాధానం చెప్పలేదని గౌరవసభ్యులు అన్నారు. అసలు వారి ప్రశ్న ఒకసారి చూస్తే వారి ప్రశ్ననే సరిగా లేదని తెలుస్తుంది. వాస్తవానికి మూడు చెరువులనుండి వచ్చే నీటితో 40,000 ఎకరాలు సాగుచేయటానికి మినీడ్యామ్ కట్టాలనే ప్రపోజల్ తీసుకురావటం జరిగింది. కాని ఆ మూడు చెరువులు అంటే, నరసప్ప చెరువు క్రింద 20 ఎకరాలు, నెర్ని ఊరచెరువు క్రింద 20 ఎకరాలు సాగు అవుతున్నాయి. ఆ చెరువులనుండి వచ్చిన నీటిని 40,000 ఎకరాలకు సాగయ్యే విధంగా మినీ డ్యామ్‌ను కట్టటానికి గౌరవసభ్యులు ఏవిధంగా సాధ్యమౌతుందో ఆలోచించవలసిన అవసరం ఉన్నది. అది సాధ్యంకాదు కాబట్టి ఏదైనా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు సంబంధించి ప్రపోజల్ పంపించవలసినదిగా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## అయిదవ తరగతికి కామన్ పరీక్షను ప్రవేశపెట్టుట

ప్రశ్న నం.24 (3842-ఎస్)
శ్రీమతి

సర్వశ్రీ/ డి. శివరామ్, . శ్రీమతి శోభ హైమావతీదేవి మరియు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా?

అ. అయిదవ తరగతి కామన్ పరీక్షా విధానాన్ని ప్రవేశపెట్టుటకై ప్రాథమిక విద్యకు సంబంధించి బాల కార్మిక నిరోధక చట్టం మాదిరిగా ఒక సమగ్ర చట్టాన్ని తెచ్చుటకై ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా?
ఆ. పాఠశాలలకు వెళ్లని పిల్లలను బాల కార్మికులుగా పరిగణించినచో అట్టి పిల్లలను పనిలో పెట్టుకున్న వ్యక్తులను శిక్షించటానికి అవకాశం ఉంటుందన్న విషయం వాస్తవమేనా?
ఇ. అయినచో ప్రభుత్వం ఆ పథకాన్ని ఎప్పుడు అమలుచేస్తుంది?

**పాఠశాల విద్యాశాఖామంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వరరావు):**

అ. అవునండీ. భారత రాజ్యాంగానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత శాసనసభా కాలంలో అన్ని అంశాలు పరిశీలించి రాష్ట్రంలోని 5 నుండి 15 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్యా బోధనకై సమగ్ర చట్టం చేయు ప్రతిపాదన ఉన్నది. విద్యార్థుల పురోభివృద్ధి అంచనా వేయుటకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నవి.
ఆ. ఈ అంశం కూడా పరిశీలనలో ఉన్నది.
ఇ. ప్రతిపాదిత చట్టం అమలు రానున్న విద్యా సంవత్సరంనుండి చేపట్టుటకు చర్య తీసుకోబడును.

డా. డి. శివరామ్: మేడమ్ స్పీకర్, ఈ ప్రభుత్వం ఒక సమగ్రమైన విధానం తీసుకువస్తామని చెబుతున్నది. అయితే మీద్వారా కోరేదేమంటే వారికి కావలసిన ఎడ్యుకేషన్ ఒక క్వాలిటీ ఎడ్యుకేషన్‌గా ఉండే విధంగా చూడవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే రాష్ట్రంలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయో ఒక్కసారి గమనించండి. ఈ పాఠశాలలు పుట్టగొడుగులులా పుట్టుకొస్తున్నాయి. డి.ఇ.ఓ.కుగాని, ప్రభుత్వానికిగాని ఇటువంటి పాఠశాలలు ఎన్ని ఉన్నాయో తెలియని పరిస్థితి ఉన్నది. ఎన్ని పాఠశాలలద్వారా విద్యను అందిస్తున్నామన్నది కాకుండా ఎంత క్వాలిటీతో విద్యను ఆ స్కూల్స్ అందచేస్తున్నాయనే విషయం కూడా ప్రభుత్వం పరిశీలించి విద్యార్థులకు తగు వసతులు కలుగచేస్తారా? అలాగే ఈ పాఠశాలలో ప్రాథమిక విద్యను నిర్బంధం చేస్తామని చెబుతున్నదానికిగాను అదనపు నిధులను కేటాయించవలసిన అవసరం ఉంటుంది కాబట్టి దానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎందుకంటే ఈ పాఠశాలలనేవి ఎంత పర్సంటేజ్ పెంచాలనేది కాకుండా ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించటానికి చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సరిగా అందుబాటులో లేదనే విషయం వాస్తవం. అది వాస్తవమైనప్పుడు ప్రభుత్వ ముద్రణాలయాలు ఎప్పుడూ మూతపడి ఉంటున్నాయి. ఆ పుస్తకాలను ఎక్కడెక్కడో, ఎవరెవరికో ప్రింటింగ్‌కు ఇస్తున్నప్పటికీ అవి విద్యార్థులకు సకాలంలో సరైన సంఖ్యలో లభ్యం కావటంలేదన్నది కూడా వాస్తవమేనా? దీనిని కంట్రోల్ చేయటానికి ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు ఏమిటి? నిర్బంధ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టానుకోవటం వాస్తవమేనా చెప్పండి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యుల ఆవేదన ప్రభుత్వం అర్థంచేసుకుంది. అయిదవ తరగతికే కాకుండా వివిధ క్లాసులలో ఉన్నటువంటి విద్యా ప్రమాణాలను ఎవాల్యుయేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఎగ్జామినేషన్స్ పెట్టాలనే ఆలోచన ఉన్నది. అంటే ఫెయిల్ చేసి అదే క్లాసులో కూర్చోపెట్టాలనే ఆలోచన కాకుండా విద్యార్థులలో స్టాండర్డ్స్ పెంచి మంచి ప్రమాణాలు తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నాము. వారు చెప్పినట్లు గవర్నమెంట్ స్కూల్స్ అలాగే ప్రైవేటు, ఎయిడెడ్ స్కూల్స్ మాత్రమే కాకుండా అన్‌రికగ్నైజ్డ్, అన్‌రిజిష్టర్డ్ స్కూల్స్ కూడా ఉన్నాయి. ఆయా స్కూల్స్‌లో విద్యా ప్రమాణాలు పెంచేవిధంగా విద్యావిధానం తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నాము. అంతేకాకుండా నిర్బంధ విద్యావిధానంలో చిన్నచిన్న పిల్లలను వెట్టిచాకిరీకి పోకుండా నిర్బంధ పాఠశాలలద్వారా వారికి విద్యను అందచేసి వారి విద్యాప్రమాణాలను పెంచటానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది.
ఉ 10.00

అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లు టెక్స్ట్ బుక్స్ విషయంలో ఇప్పటికే ఏడు కోట్ల టెక్స్ట్ బుక్స్ పంచుతున్నారు. గవర్నమెంటు స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్‌లో చాలా వరకు ఇస్తున్నారు. వారు చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకుని ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## దిల్‌షుక్‌నగర్ నుండి ఎల్.బి.నగర్ వరకూ సర్వీసు రోడ్డునువేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .24 – ఎ (4536–ఇ)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి వీలుగా దిల్‌షుఖ్‌నగర్ నుండి ఎల్.బి. నగర్ వరకు సర్వీసు రోడ్డును వేయడానికి ఏదేని ప్రతిపాదన వుందా?
ఆ. సర్వీసు రోడ్డును ఎప్పటిలోగా ప్రారంభించడం జరుగుతుంది?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి(శ్రీ ఎన్.ఎండి. ఫరూక్):**

అ. అవునండీ
ఆ. మూడు స్ట్రెచ్‌లకు హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ టెండర్లను కోరింది. ఆర్థికపరమైన సాధ్యతపై స్థానిక మున్సిపాలిటీలతో సంప్రదించి హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ ప్రతిపాదనలను తయారుచేస్తున్నది. ఆర్థికపరమైన సాధ్యతకు సంబంధించి ప్రతిపాదనలు ఖరారు అయిన పిదప పనిని చేపట్టడమవుతుంది.

MADAM SPEAKER: Question No.24 - B (4537 E) is postponed at the request of the member.

Question House is over. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీమతి గల్లా అరుణ కుమారి(చంద్రగిరి): అధ్యక్షా, చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో అయిదారు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులున్నాయి. జనరల్ ఫండ్స్‌లో ఒక్కొక్క వార్డుకు ఒక్కొక్క లక్ష చొప్పున శాంక్షన్ చేస్తే, శ్రీరామనగర్ కాలనీకి మాత్రం రూ.11 లక్షలు శాంక్షన్ చేశారు. అక్టోబర్‌లో వచ్చిన సైక్లోన్ మూలంగా శ్రీకాళహస్తి బాగా దెబ్బతిన్నపుడు రూ.30లక్షలు శాంక్షన్ చేస్తే ఆ మొత్తం కూడా శ్రీరామనగర్ కాలనీకే ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తిలో మొత్తం 70లక్షల పాప్యులేషన్ వుంది. అయితే ఒక వార్డులో 1/4 వంతు భాగమున్న శ్రీరామనగర్ కాలనీలో కేవలం 500 మంది మాత్రమే వున్నారు. దాదాపు ఆ కాలనీకి రూ.41 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. రూ.85లక్షలు జిల్లా నిధులు శాంక్షన్ చేస్తే రూ.41లక్షలు శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో ఒక వార్డులో 1/4 వంతు వున్నటువంటి, కేవలం అయిదు వందల మంది వుంటున్న కాలనీకి ఖర్చు చేయడం ఎంతవరకు న్యాయమని అక్కడ అందరూ ప్రశ్నిస్తున్నారు. పుంగ నూరులో రూ.20 లక్షలు శాంక్షన్ చేస్తే ఒక్కొక్క వార్డుకు ఒక లక్ష రూపాయల చొప్పున ఇచ్చారు. శ్రీకాళహస్తిలో పర్టిక్యులర్‌గా 10, 27, 28 వార్డులు సైక్లోన్ వచ్చినపుడు బాగా దెబ్బతిన్నాయి . కలెక్టర్, ఆర్‌డిఓగారు కూడా వచ్చి ఆ ప్రాంతాన్ని చూసి వెళ్లారు. కాని దెబ్బతిన్న వాటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఈ అయిదు వందల మంది వున్న చోట మాత్రం రూ. 41 లక్షలు ఖర్చు చేశారు. 27వ వార్డుకు మెంబర్ బిజెపి అభ్యర్థి, 28వ వార్డుకు మెంబర్ కాంగ్రెస్ అభ్యర్థి వున్నారు, వీరు అక్కడ అయిదారు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. అక్కడ నిన్న బంద్ కూడా జరిగింది. వాలంటరీగానే షాప్‌లు మూసేశారు, బస్‌లు తిరగలేదు. న్యాయం అడగడానికి రోడ్డు మీద కూర్చున్నపుడు వందమంది పోలీసులు రాత్రి 2.00 గంటల

ప్రాంతంలో అక్కడికి వచ్చి దౌర్జన్యంగా టెంటులు పీకేసి, కుర్చీలు విరగ్గొట్టి, లాఠీ ఛార్జ్ చేసి వాళ్లను బలవంతంగా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు.)

శ్రీకాళహస్తిలో నిన్న బంద్ జరిగింది. ఈ విషయాన్ని ''వార్త'' అయిదో పేజీలో ప్రముఖంగా ప్రచురించడం కూడా జరిగింది. జిల్లా నిధులు రూ.85 లక్షలు శాంక్షన్ చేస్తే, కేవలం అయిదు వందల మంది వుంటున్న శ్రీరామనగర్ కాలనీలో మంత్రిగారి బంధువులున్నారు కాబట్టి దానికి రూ.41లక్షలు ఖర్చు చేశారని అంటున్నారు. ఈవిషయం గురించి మున్సిపల్ కమీషనర్ గారు ఎ.సి. గారికి ఫోన్ చేసి, కేవలం అయిదు వందల మంది వుంటున్న కాలనీకి రూ.41లక్షలు ఖర్చు చేయడం తప్పు , ఈవిషయాన్ని మెంబర్స్ ప్రశ్నిస్తున్నారని, ధర్నా చేసే పరిస్థితి వుందని , దాన్ని క్యాన్సిల్ చేయమని అడిగితే, నాకు అధికారం లేదు, టెండర్స్ కాల్ ఫర్ చేశారు, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కలెక్టర్‌గారికి మాత్రమే వుంది, వారిని అడగండని ఎ.సి. గారు చెప్పడం జరిగింది. కలెక్టర్‌గారిని ఈ విషయం గురించి అడిగితే మంత్రిగారిని అడగమని చెప్పారట. ఇంత జరుగుతున్నా, కలెక్టర్‌గారు గాని, ఆర్‌డిఓ గారు వచ్చి చూడలేదు. ఇది ముఖ్యమంత్రిగారి సొంత జిల్లా . కాబట్టి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, అన్ని వార్డులకు డబ్బు అందేలా చూడాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సైక్లోన్ రిలీఫ్ ఫండ్స్ అన్నీ ఒకే వార్డుకు ఖర్చు చేశారని, మిగతా వార్డులకు ఖర్చు చేయలేదని చెప్పారు. దీనిపై డీటెయిల్డ్ రిపోర్టు తెప్పించుకుని తగు చర్యలు తీసుకుంటామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం . ధర్మారావు(హన్మకొండ)ః అధ్యక్షా, ఈ అంశం రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి సంబంధించినది. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, యావత్ గ్రామీణ ప్రజలు ఎంతో భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొనే మేడారం సమ్మక్క – సారక్క జాతర ఈ సంవత్సరం వరంగల్ జిల్లాలో జరుగబోతోంది. ఈ జాతరకు రాష్ట్రంలోని ప్రతి పల్లె నుంచి జనం తరలి వస్తుంది కాబట్టి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న విషయం మనకు తెలుసు . ఈ జాతరకు చుట్టు ప్రక్కల వున్న ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి అనేక మంది గిరిజన భక్తులు వచ్చి ఉత్సవాలలో పాల్గొంటారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జాతరకు సంబంధించి రాష్ట్రానికి సెలవు రోజు ప్రకటిస్తే ఉత్సవాలలో పాల్గొనడానికి అందరికీ వెసులుబాటు కలుగుతుంది. ముఖ్యంగా తెలంగాణా ప్రజలకు అత్యంత ప్రయోజనకరంగా వుంటుంది. అదే విధంగా ఈ శాసన సభకు కూడా ఒక రోజు సెలవు ప్రకటించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. జాతర 27 నుంచి మొదలవుతోంది కాబట్టి 28వ తారీఖున శాసనసభకు కూడా సెలవు రోజు ప్రకటిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, ప్రభుత్వ సెలవు దినముతోబాటు వారు అసెంబ్లీకి కూడా సెలవు కోరుతున్నారు. ఆ విషయం మీ పరిధిలో వుంది కాబట్టి మీరు, ముఖ్యమంత్రిగారు పరిశీలించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను.

جناب اکبرالدین اویسی ۔ محترمہ اسپیکر صاحبہ میرے حلقہ چندرائن گٹہ کے اندر مغل پورہ میں ایک فائر اسٹیشن نظام کے زمانے سے قائم تھا۔ اس فائر اسٹیشن کو وہاں سے دوسرے مقام پر تبدیل کردیا گیا۔ میں اس تعلق سے اسی اسمبلی میں ہوم منسٹر صاحب سے نمائیندگی کیا تھا کہ مغل پورہ فائر اسٹیشن کو منتقل نہ کیا جائے۔ اس وقت منسٹر صاحب نے مجھے تیقن دیا تھا کہ فائر اسٹیشن کو مغل پورہ سے منتقل نہیں کیا جائیگا۔ لیکن اس تیقن کے باجود فائر اسٹیشن کو منتقل کردیا گیا۔ حکومت صرف اخبارات میں بیانات دیتی ہے کہ پرانے شہر کو ترقی دی جائیگی لیکن اس پر عمل نہیں کیا جاتا۔ پرانے شہر میں 30لاکھ کی آبادی ہے اگر کوئی حادثہ پیش آجائے تو اس حادثہ پر قابو پانے کیلئے کیسے اقدامات کرینگے جب کہ فائر اسٹیشن کو اولڈ سٹی سے منتقل کردیا گیا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری اس فائر اسٹیشن کو دوبارہ مغل پورہ میں منتقل کردیا جائے اور اولڈ سٹی سے پولیس کمشنر آفیس کو بشیر باغ منتقل کیا گیا تھا دوبارہ اس پولیس کمشنر آفیس کو اولڈ سٹی میں منتقل کردیا جائے ۔ پرانے شہر کیلئے کوئی عملی اقدامات کریں۔ میرے اس مطالبہ کو فوری قبول کریں۔

---

SRI K.VIDYADHAR RAO: Madam Speaker, I have noted down what the Hon'ble Member has said. I will bring it to the notice of the Hon'ble Minister for Home.

ఉ.10.10

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా, ఈ అంశం గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించినది. ఈనాడు రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలు అరాచక నిలయాలుగా ఉంటున్నాయి. బడుగు బలహీల వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు విద్య గరపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పెడితే, దానికి విరుద్ధంగా ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు తల్లులు అయిన పరిస్థితి కనపడుతున్నది. గత ఏడాదిన్నర క్రితం ఉత్తరాంధ్రలో విశాఖ జిల్లాలో ఒక విద్యార్థిని ఆశ్రమ పాఠశాల ఆవరణలోనే ప్రసవించి, పుట్టిన బిడ్డను పెట్టెలో దాచిన వైనం రాష్ట్ర ప్రజానీకాన్ని కదిలించింది. మొన్న ఆదిలాబాద్ జిల్లాలో తొమ్మిదవ తరగతి చదువుతున్న లక్ష్మి అనే అమ్మాయి గర్భవతి అయి ప్రసవించింది. మొన్న ఖమ్మం జిల్లాలో వరరామ చంద్రాపురం మండలంలో సోములుగూడ ఆశ్రమ పాఠశాలలో చదివే రాములమ్మ అనే విద్యార్థిని గర్భవతి అయి, ఆదివారం నాడు మగబిడ్డను కన్న పరిస్థితి ఉంది. పూర్తిగా అజమాయిషీ చేయవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే, ఈ రోజు అభం శుభం తెలియని పిల్లలు, చిన్న వయసులోనే తల్లులు అయిన పరిస్థితి కనపడుతున్నది. ప్రభుత్వం సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల, హాస్టల్సులో మేట్రిన్‌లు, వార్డెన్‌లు సకాలంలో లేక, వాళ్లు నరరూప రాక్షసుల అరాచకాలకు, అఘాయిత్యాలకు గురౌతున్నారు. వాళ్లు సమస్యల సుడిగుండంలో ఉన్నారు. హాస్టల్సులో ప్లేట్లు, పళ్లాలు, బకెట్లు, చెంబులు లేవు. ఆడపిల్లలు ఉన్న హాస్టల్సులో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు లేని పరిస్థితి ఉంది. కట్టంగూరులో పురుగులు పడ్డ కిచిడీ తిని యాభై మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఆడపిల్లలు ఉన్న పాఠశాలల్లో లేడి టీచర్సును అపాయింట్ చేయకుండా, మగ టీచర్సును అపాయింట్ చేయడం వల్ల అనేక అవాంతరాలు వస్తున్నాయి. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం దీనిని సరిదిద్దుకొని విద్యార్థులకు మంచి విద్యావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. తల్లిదండ్రులు పిల్లలను చదువు కోసం పంపితే, వాళ్లు తల్లులై, అఘాయిత్యాలకు గురయ్యే పరిస్థితి ఉంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని మీ ద్వారా కోరుతున్నాను. దీని గురించి వరుసగా పత్రికలలో కూడా వచ్చింది.

శ్రీమతి ఎమ్.మణికుమారిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్యః కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో శీలం స్రవంతి అనే ఐదవ తరగతి చదివే విద్యార్థిని ఎటు వెళ్లిందో తెలియని పరిస్థితి ఉంది. రాష్ట్రం అంతా అగమ్యగోచరంగా ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం కళ్లు తెరవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్.మణికుమారిః ఇది మా దృష్టికి రావడం జరిగింది. యాక్షన్ కూడా తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.చంద్ర శేఖర్ రావు(సిద్దిపేట)ః అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌కు సంబంధించి కార్మికుల పిల్లలకు సరైన విద్య లభించాలని పాఠశాలలు ప్రారంభించారు. దాదాపు వెయ్యిమంది టీచర్సును రిక్రూట్ చేయడం జరిగింది. రిక్రూట్ చేసినప్పుడున్న నిబంధనలు తొలగించి, కొత్తగా ఉపాధ్యాయులకు అలవెన్సులు రద్దు చేస్తూ, యాజమాన్యం వేదింపులకు గురి చేయడం వల్ల గత పదిహేను రోజులుగా వారు నిరాహార దీక్షలు సమ్మెలు చేయడం జరుగుతుంది. పిల్లలకు పరీక్షల సమయం దగ్గరకు వచ్చింది. ఈ మధ్యనే వరంగల్ రీజనల్ లేబర్ కమీషనర్‌గారి దగ్గర చర్చలు జరిగి, విఫలం అయ్యాయి. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి టీచర్సు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఆ సమ్మెను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను., ఖచ్చితమైన చర్య తీసుకుంటాము.

శ్రీ బి.జనార్థన్(చెన్నూర్)ః అధ్యక్షా, సింగరేణి సమస్యను పరిష్కారం చేయమని కోరుతున్నాను. ఇంతకు ముందు చంద్రశేఖర్‌గారు చెప్పినట్లుగా సింగరేణిలో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రయివేటికరణ చేయడం జరుగుతుంది. నిన్ననే మినిస్టరుగారు ఒక నోట్ ఇచ్చారు. సింగరేణిని ప్రయివేటికరణ చేయమని చెప్పమని చెప్పడం జరిగింది. ఈ రోజు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రయివేటికరణ చేసి, పదిహేడు స్కూల్సును, స్టాఫ్‌ను అన్నిటినీ ఒక సొసైటీకి అప్పచెప్పడం జరిగింది. దీనిని నిరసిస్తూ ఉపాధ్యాయులందరూ దాదాపు మూడు వేల మంది పదిహేను రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. మేనేజ్‌మెంట్ చర్చలకు పిలవడం లేదు, ఏమి మాట్లాడడం లేదు. వరంగల్ ఆర్‌జెడి దగ్గర డిస్కషన్ జరిగితే, ఒక్క సమస్య కూడా ఒప్పుకోవడం జరగలేదు. ప్రభుత్వం ప్రయివేటికరణ చేయడం లేదని అంటున్నారు. ప్రయివేటు పరం చేయవద్దని, దీనిలో సక్రమ మైన యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

డా.డి. శివరామ్ః అధ్యక్షా, నేను ప్రస్తావించేది స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశం . ఈనాడు మన ప్రభుత్వం స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోసం చాలా స్పెండ్ చేస్తుంది. ఈ సంవత్సరం నేషనల్ గేమ్స్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కండక్ట్ చేస్తుంది. దీనిలో భాగంగా మనం ఎక్కువ పతకాలు తెచ్చుకోవాలన్నా, కోచెస్ విషయంలో, స్పోర్ట్స్ విషయంలో చాలా జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది. 1993 బ్యాచ్ ఎన్ఐఎస్ వారు చాలా ట్రెయిన్డ్ బ్యాచ్. వారు చాలా హైలీ క్వాలిఫైడ్ అయిన వారు. వారిలో చాలామంది ఇంటర్నేషనల్ ప్లేయర్సు, ట్రెయినింగ్ అయి ఇక్కడకు వచ్చారు. Since 9 years they are on consolidated and contract basis. వాళ్లందరికీ సరైన ఫెసిలిటీస్ ఇవ్వకుంటే ఎలా? గోపిచంద్‌గారు, హంపి, హరికృష్ణ, కరణం మల్లీశ్వరిలకు పున్నయ్య చౌదరి, అహ్మద్‌లాంటి కోచ్‌లు కొంతవరకు హెల్ప్ చేస్తున్నారు. We have lot of talented children in our State.

వాళ్లను బాగా మెరుగుపరచి, ఇంటర్నేషనల్ లెవెల్‌లో సరైన  కోచెస్   ఉండవలసిన అవసరం ఉంది.  కాబట్టి కోచెస్‌కు కావలసిన ఫెసిలిటీస్, ఉద్యోగ భద్రత కల్పించినట్లయితే, మంచి స్పోర్ట్స్‌మెన్‌ను, అథ్లెట్సును  తయారుచేసుకోగలము.  ఈ విషయం గురించి మినిస్టరుగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.  వారికి ఉద్యోగ భద్రత కల్పించినట్లయితే, గట్టిగా కృషి చేసి  మంచి ఖ్యాతి తేవడానికి అవకాశం ఉంది.  1993 బ్యాచ్‌లో 38మంది  ఉన్నారు.  ఇంకా యాభై వేకెన్సీలు ఉన్నాయి. వాళ్లను కూడా తీసుకుంటే బాగుంటుంది.  వాళ్లను రెగ్యులరైజ్ చేసి, ఉద్యోగ భద్రత ఇస్తే అథ్లెట్సును బాగా ట్రెయిన్ అప్ చేయడానికి అవకాశం ఉంటుంది. అది మన స్టేట్ పాలసీ కూడా.  ముఖ్యమంత్రిగారు రు.కోటి నుండి రు.50కోట్లు బడ్జెట్ స్పోర్ట్స్‌కు తేవడం జరిగింది.  దీనిని దృష్టిలో పెట్టుకొని వీరందరికీ ఉద్యోగ భద్రత కలుగచేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.రాములుః డా. శివరామ్‌గారు అడిగిన ప్రశ్న ఆల్‌రెడీ మా దృష్టికి వచ్చింది.  దీనిని సానుభూతితో పరిశీలించి చర్య తీసుకుంటాము.

MADAM SPEAKER: Now, the House is adjourned for Tea-break for 10 minutes.

( The House then adjourned at 10-18 AM for tea break for ten minutes)

సభ తిరిగి ఉ. **10.44** గం .లకు సమావేశమైనది
శ్రీ ఎం .వి.కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉ న్నారు

## ప్రకటన

**CHAIRMAN:** I am to announce to the House that a working lunch has been arranged today at 1.00 p.m., in the lobbies of Assembly for the Hon'ble Members. The Press is also requested to participate in the lunch.

The Paper to be laid on the Table is deemed to be laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the 80th Annual Report and Accounts of M/s Singareni Collieries Company Limited for the year 2000-2001, in compliance with Section 619-A (2) of the Indian Companies Act, 1956.

The matters posted under Rule 74 and Rule 304 are postponed. Now, we will proceed with the discussion on the motion on Address by the Governor.

# గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాద ప్రతిపాదన

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి(నరసంపేట):-అధ్యక్షా, నేను ఈ క్రింది విధంగా ప్రతిపాదిస్తున్నాను........

" 15-2-2002 తేదీన శాసన సభనుద్దేశించి గవర్నరుగారు దయతో చేసిన
ప్రసంగానికి పదకొండవ ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఏడవ సమావేశానికి
హాజరైన సభ్యులు ఆయనకు గాఢ కృతజ్ఞతాబద్ధులై ఉన్నారు. "

డా. ఎన్. శివప్రసాద్:- అధ్యక్షా, ప్రతిపాదనను బలపరుస్తున్నాను.

## గవర్నరు ప్రసంగంపై ధన్యవాద ప్రతిపాదనపై చర్చ

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- అధ్యక్షా, 17-2-2002 నాడు శాసన సభనుద్దేశించి గవర్నర్‌గారు చేసిన ప్రసంగానికి ఈ సభ కృతజ్ఞతలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అవకాశాన్ని కల్పించిన గౌరవ సభానాయకులైన శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ అదే విధంగా ఈ అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలు వాటి ఫలితాలు , భవిష్యత్తులో రాబోయే సంవత్సరం కాలంలో కూడా ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో కొన్ని కార్యక్రమాలు తీసుకుని ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇతర రాష్ట్రాలకన్నా ముందుకు తీసుకుపోవాలనే ధృక్పదంతో, ఎంతో అవగాహనతోటి గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పరచుకున్నట్లుగా చాలా స్పష్టంగా మనకు అర్థం అవుతున్నది. ఈ రోజు అధికారంలో ఏ ప్రభుత్వం వున్నా భారత దేశంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రజల యొక్క భాగస్వామ్యంతోటి మౌలిక సదుపాయాల కల్పనతోటి ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించుకునే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పెంపొందించుకునే విధంగా ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ముందుకు పోవలసిన అవసరం వున్నది. దీనికి అనుగుణంగానే గత 7 సంవత్సరాలుగా మనం ఒకసారి పరిశీలిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో అధ్వాన్న పరిస్థితిలో వున్నది. కనీసం ప్రభుత్వోద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో వున్న ఈ ఆర్థిక వ్యవస్థను, ఎంతో అభివృద్ధిలో వెనుకబడ్డ ప్రణాళికను దృష్టిలో పెట్టుకుని ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు తీసుకుంటూ ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ అధికారాన్ని ముందుకు తీసుకుపోతూ , ఆర్థిక పరిస్థితికి పరిపుష్టి చేకూర్చడమే గాకుండా మౌలిక సదుపాయాలు ఏర్పరచుకోవడంలో కూడా చాలా ముందు వున్నదనే విషయంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇది వాస్తవం. ప్రజలు కూడా గ్రహించిన విషయం కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా మౌలిక సదుపాయాలు అవసరం . వీటిని గురించి మనం ఆలోచించినప్పుడు విద్య, వైద్యం, రెవిన్యూ, నీటి వనరుల ఉపయోగం, వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి మొదలైనవి చాలా అవసరం .ఈ రోజు ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ విషయం ప్రాముఖ్యత సంతరించిన విషయం అందరికి తెలిసినదే. అలాంటి విద్యుత్‌లో కూడా సంస్కరణలు తీసుకువచ్చి ఇవాళ ముందుకు తీసుకుపోతున్నాము. అదే విధంగా ఇవాళ మనం స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెంపొందించుకుని యువకులు ప్రక్క దారి పట్టకుండా వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి వాళ్ల కుటుంబాన్ని వాళ్లే తీర్చిదిద్దుకునే విధంగా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకుంటూ, శాంతి భద్రతలను సక్రమంగా చూసుకుంటూ స్థిర నాయకత్వంతోటి ముందుకు పోతున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను ప్రథమంగా చెప్పినట్లుగా విద్యా విషయం గురించి మనం ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం వున్నది. గతంలో రాజ్యాంగంలో పొందుపరచిన విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు స్వాతంత్రం వచ్చిన 10 సంవత్సరాల లోపలనే ప్రాథమిక విద్య అందరికి అందించాలనే ఉద్దేశ్యంతోటి ఆ రోజు మనం మన రాజ్యాంగంలో పొందుపరచుకోవడం జరిగింది. ఎంతవరకు మనం సాధించామనేది ఒక్కసారి ఆలోచిస్తే స్వాతంత్ర వచ్చి 55 సంవత్సరాలు అయినా కూడా ఇప్పటికీ అక్షరాస్యత విషయంలో చాలా వెనుకబడి వుండడం దురదృష్టకరమైన సంఘటన. గతంలో వున్న ప్రభుత్వాలకు దూరదృష్టి లేకపోవడం వలన కానీ, విద్య వస్తే అందరు అభివృద్ధి చెంది ప్రశ్నిస్తారనే ఆలోచనతోటి కావచ్చు, లేకుంటే అవగాహనా లోపం వలన కావచ్చు విద్యకు చాలా తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన మన రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల క్రితం మనం చూసినప్పుడు 43శాతం లేదా 47 శాతం మాత్రమే విద్య వున్న విషయం సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ప్రతి వ్యక్తికి విద్య రావాలి. విద్య అనేది ఒక్క ఉద్యోగానికి గురించి కాదు. మనిషి మనిషిగా బ్రతకాలంటే తాను చేసుకునే వృత్తిలో అభివృద్ధి చెందాలనప్పుడు ఉద్యోగం గురించి గాకుండా మనిషియొక్క అవకాశాలు, వారి జీవన ప్రమాణాలు పెంపొందించుకోవడానికి విద్యకు ఎంతో ప్రాముఖ్యత వున్నదనే ఉద్దేశ్యంతోటి ఈ ప్రభుత్వం గత ఆరు సంవత్సరాలుగా విద్యకు ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించడమే గాకుండా వివిధ కార్యక్రమాల ద్వారా అక్షరాస్యతను సాధించడం జరుగుతున్న విషయాన్ని కూడా సభ దృష్టికి తెస్తున్నాను. ఇవాళ ఒక్కసారి మనం ఆలోచిస్తే ప్రతి

గ్రామాకి కనీసం 200 జనాభా వున్న ప్రతి గ్రామానికి ఏకోపాధ్యాయ పాఠశాల కానీ విధిగా జి.వి.కె. పాఠశాలలు కానీ, విధిగా టీచర్లు వుండే విధంగా చర్యలు తీసుకున్న విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ వుండాలని, వెనుకబడ్డ ప్రాంతాలలో తప్పకుండా వుండాలనే ఉద్దేశ్యంతోటి ప్రభుత్వ పరంగా ఇన్‌సెంటీవ్స్ ఇస్తూ ప్రయివేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే గాకుండా వున్నత విద్యను అభ్యాసించే విధంగా అవకాశాలు పెంపొందించాలనే ఆలోచన తోటి ఇవాళ ఇంజనీరింగ్ కాలేజీలు కానీ, మెడికల్ కాలేజీలు కానీ, డెంటల్ కాలేజీలు కానీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతోటి ప్రతి ఒక్క రెవిన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజీ వుండే విధంగా ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ అదే విధంగా డెంటల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతోటి గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒకటి లేదా రెండు ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చే విధంగా చర్యలు తీసుకున్నాము. గతంలో వున్న ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు ఇచ్చినప్పుడు ఎనో అవినీతులు జరిగాయని చాలా చర్చ జరగడం, దాని మీద ముఖ్యమంత్రులు మారిని విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను

ఉ. 10.50

దాని మీద ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యలు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రతి కాలేజీ విషయంలో పారదర్శకత ఉండే విధంగా ప్రజలకు తెలిసే విధంగా ఒక కౌన్సిల్‌ను, ఒక టెక్నికల్ కమిటీను ఏర్పాటు చేసి దాని ద్వారా మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా విద్యావ్యాప్తి గురించి ప్రతి పాఠశాలలో టీచర్లను ప్రతి గ్రామంలో, ప్రతి నియోజక వర్గంలో నియమించడం జరిగింది. ఇంతకు మునుపు టీచర్ల కొరత ఉండేది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతి పాఠశాలలో టీచర్లను నియమించడం జరిగింది. ఆ విధంగా 1, 50 వేల పై చిలుకు టీచర్లను నియామకం చేశాము. టీచర్స్ లేని కొన్ని ప్రాంతాలలో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యతను కల్పించడం జరిగింది. విద్య ప్రధాన పాత్ర వహించే విధంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది అన్న విషయం సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. విద్య గురించి ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వం స్పష్టమైన అవగాహనతో రాబోయే 2005 సంవత్సరానికి నూటికి నూరు శాతం విద్యను అందించాలని హైస్కూలులో 10 వ తరగతి వరకు నిర్బంధ విద్యను తప్పని సరిగా ప్రవేశ పెట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది అని గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పిన విషయం తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అక్షర సంక్రాంతి కార్యక్రమం చేపట్టి డ్వాక్రా మహిళా గ్రూపుల భాగస్వామ్యంతో వారికి చదువునిచ్చే కార్యక్రమం తీసుకోవడం జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా విద్యకు అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి వందల వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరుగుతున్నది. పాఠశాల భవనాలు లేని చోట పక్కా భవనాలను నిర్మించే కార్యక్రమం తీసుకుంది. అంతే కాకుండా ప్రతి పాఠశాలలో లావెట్రీ, కాంపౌండ్ వాల్ ఉండే విధంగా నిర్మాణం చేయడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలల్లో, ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్స్‌లోని విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులతో సమానంగా ర్యాంకింగ్స్ తెచ్చుకుంటున్నారు. 40, 50 శాతం రిజల్ట్స్ వచ్చే స్థాయి నుంచి 80, 90 శాతానికి పెరిగి మంచి మెరిట్‌లో ముందుకు వస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు తమకు మంచి అవకాశాలు కల్పిస్తే ఎవరికి తీసిపోము అని అంటున్నారు. వారి రిజల్ట్స్ ద్వారా మనకు స్పష్టంగా చూపిస్తున్నారు. విద్యకు సంబంధించి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని మనం అభినందించవలసిన అవసరం ఉంది. దానిక మనం అందరం సహకరించవలసిన అవసరం ఉంది.

విద్య తరువాత ప్రాధాన్యత గల అంశం వైద్యం. ఆరోగ్యం చాలా ముఖ్యమైనది. ఆరోగ్యం ఉన్నప్పుడే అన్ని విధాల అభివృద్ధి చెందగలుగుతాము. గతంలో గ్రామీణ ప్రాంతాలలో వైద్యానికి సబంధించి కిరాణా కొట్టులో ఖాతా మాదిరి మెడికల్‌కు సబంధించి ఖాతాలు ఉన్నాయి. ఆరోగ్యం విషయంలో జన్మభూమి కార్యక్రమం లో వివిధ కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారిలో అవేర్‌నెస్ పెరిగింది. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వాతావరణం కలుషితం కాకుండా చూసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వారు తగు జాగ్రత్తలు

తీసుకుంటున్నారు. ప్రజలలో చైతన్యం వచ్చింది. ఆ చైతన్యం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగు పరుచుకుంటున్నారు. ప్రాథమిక అవసరాలు తీర్చుకునే విధంగా కార్యమ్రాలు చేపట్టి ప్రతి జన్మ భూమి కార్యక్రమంలో మెడికల్ క్యాంప్స్ ఆర్గనైజ్ చేస్తున్నారు. దానిలో దీర్ఘకాలిక రోగాలను గుర్తించి అవసరం అయితే నిమ్స్ తదితర పెద్ద హాస్పిటల్స్‌కు తరలించడం జరుగుతున్నది. వారికి సరయిన చికిత్స అందే విధంగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయడం జరుగుతున్నది. ఒకప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రైవేటు భవనాలలో సింగిల్ రూమ్‌లో ఉండేవి. ఇప్పుడు ప్రతి మండలంలో ఆరోగ్య కేంద్రాలను పక్కా భవనాలలో ఏర్పరచుకోగలిగాము. అదే విధంగా ఒక డాక్టరు ఉన్న చోట ఇద్దరు డాక్టర్లను నియామకం చేసుకోగలిగాము. ఇంతకు ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొన్ని సంవత్సరాలపాటు డాక్టర్సు లేరు. ఈ రోజు ప్రతి చోట డాక్టర్లను రిక్రూట్ చేయడం జరిగింది. మారు మూల ప్రాంతాలలో, ఫారెస్టు ఏరియాలో, ఐటిడిఏ ప్రాంతాలలో, వెనుక బడిన ప్రాంతాలలో విధిగా డాక్టర్లను, పారా మెడికల్ సిబ్బందిని రిక్రూట్ చేసుకుని ఆరోగ్యానికి సంబంధించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాము.

ఇంతకు ముందు కుటుంబ నియంత్రణ గురించి మాట్లాడాలంటే సిగ్గుపడే పరిస్థితులు ఉండేవి. ప్రతి మహిళా, ప్రతి అత్తా తన కోడలుకు ఈ రోజున ఒకరిద్దరు పిల్లలు చాలని చెబుతున్న రోజులు . వారి భవిష్యత్తు బాగుండాలని, ఆర్థిక పరిస్థితులు బాగుండాలని అవగాహనకు వచ్చి ముందుకు పోతున్న రోజులు. ఎన్నడూ లేని విధంగా కుటుంబ నియంత్రణకు ముందుకు వచ్చినందువల్ల జనన రేటును తగ్గించుకోగలుగుతున్నాము. చాలా కుటుంబాలలో ఒకరిద్దరు పిల్లల తరువాత కుబుంబ నియంత్రణ చేసుకుంటున్నారు. దానికి కారణం జన్మభూమి కార్యక్రమాలు, డ్వాక్రా గ్రూపులు మహిళలలో చైతన్యం తీసుకురావడం వల్లనే ఇది సాధ్యం అయింది.

ఇవ్వాళ మనం చూస్తున్నాము. ఎయిడ్స్ గురించి ఒకప్పుడు మాట్లాడాలంటే బహిరంగంగా మాట్లాడలేకపోయేవారం. ఈరోజు ఎయిడ్స్ గురించిప్రస్తావన తెస్తున్నాము. ఎయిడ్స్ గురించి ప్రజలలో అవగాహన వస్తున్నది. వారికి సహకారం అందిస్తున్నాము. సూచనలు చేస్తున్నాము. భవిష్యత్తులో ఎయిడ్స్ వల్ల చాలా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని, ప్రజల దృష్టికి తీసుకు రావడం వల్ల ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేయడం వల్ల చాలా మేలు జరుగుతున్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టి నూటికి నూరు శాతం ఈ కార్యక్రమం అమలు జరిగేలా ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ఒకప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో మందులు సక్రమంగా ఉండేవి కావు. ఇప్పుడు ప్రతి ఆరోగ్య కేంద్రంలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మందులు సక్రమంగా పంపిణీ జరుగుతున్నది. గతంలో లేని విధంగా ఈరోజు ఆరోగ్యానికి సంబంధించి మిగతా మందులకు సంబంధించి ఎక్కువ భాగం నిధులు కేటాయించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం జరుగుతున్నది. ప్రజల జీవన విధానానికి సంబంధించి యావరేజ్ తీసుకున్నప్పుడు 63, 65 సంవత్సరాలుగా ఉంది. వైద్యానికి సంబంధించి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంది. అన్నిటికంటే ముందు ప్రజలలో చైతన్యం తీసుకు రావడం వల్ల గతంలో ఎప్పుడూ లేని విధంగా మెడికల్‌కు సంబంధించి ఎక్కువ నిధులు కేటాయించనందున ఇది సాధ్యం అయింది.

తరువాత అత్యంత ప్రాధాన్యత కలది రవాణా. ఏదైనా అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం చాలా అవసరం. రవాణా సౌకర్యాలు లేనందున పట్టణ ప్రాంతాల వారికి, గ్రామీణ ప్రాంతాల వారికి జీవన విధానాలలో మార్పులు ఉండేవి. పల్లెలలో నివసించే వారికి బయట ప్రపంచం గురించి తెలియకపోవడం వల్ల చాలా కుటుంబాలు వెనుకబడి ఉండేవి. రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందిన తరువాత పల్లె ప్రాంతాలలో చాలా మార్పులు వచ్చాయని ప్రభుత్వ సర్వేలో వెల్లడయింది. చాలామంది మాట్లాడుతూ అప్పులు తీసుకువస్తున్నారు దుర్వినియోగం చేస్తున్నారు అంటున్నారు. ప్రతి పైసా కూడా విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయ రంగాలకు సంబంధించి ఖర్చు పెట్టడం జరుగుతున్నది. దాని ద్వారా పురోగతిని సాధిస్తున్నాము. ఒకప్పుడు పంచాయతీరాజ్

రోడ్లు కూడా బిటి రోడ్లు ఉండేవి కావు. ఇప్పుడు 100, 150 కి. మీ వరకు బిటి రోడ్స్ వేస్తున్నారు. అన్ని నియోజక వర్గాలను డెవలప్ చేయడం జరుగుతున్నది.

ఉ.11.00

ప్రపంచ బ్యాంకే కాకుండా, నాబార్డ్ ద్వారా కానీ ఆర్ఆర్ఎం లేదా పి.ఎం.అర్.పై కార్యక్రమాల ద్వారా కానీ రోడ్స్‌కు సంబంధించి చాలా నిధులు పెట్టడం జరిగింది. ఒకప్పుడు ఆర్ అండ్ బి రోడ్లు ప్రమాదాలకు నిలయంగా ఉండేవి. ఈ రోజున ఆర్ అండ్ బి రోడ్స్‌ను చూస్తే, చాలా చక్కగా మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతోంది. ఫ్యూయెల్ కన్‌సంప్షన్ కూడా ఆలోచించవలసిన విషయం. డీజిల్ మీద పెట్రోల్ మీద జాతీయ సంపదను చాలా కోల్పోతున్నాము. చాలా సబ్సిడీలను ఇస్తున్నాము. ఫ్యూయెల్ కన్‌సంప్షన్‌ను 1 కిలోమీటరు లేదా అర కిలో మీటరు పెంచుకోగలిగినా ఎంతో జాతీయ ఆదాయాన్ని కాపాడుకోగలుగుతాము. రోడ్స్‌ను డెవలప్‌చేసుకోవడం వల్ల రవాణా సౌకర్యాలను పెంచుకోవడం, దాని వల్ల వెనుకబడిన ప్రాంతాల ప్రజలలో చైతన్యం వచ్చింది. వరంగల్, కరీంనగర్, అదిలాబాదు జిల్లాలకు సంబంధించి ప్రత్యేక గ్రాంట్స్‌తో ప్రపంచ బ్యాంకు నిధులను కేటాయించడం జరిగింది. ప్రత్యేక ప్యాకేజిని పెట్టి జిల్లాకు రు. 100 కోట్ల చొప్పున ప్రపంచ బ్యాంకు నిధులను కేటాయించి, ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా పంచాయతీరాజ్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా రోడ్స్‌కు సంబంధించి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోంది. అన్నిటి కంటే ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమం సాగునీరు. మన భారత దేశం వ్యవసాయాధార దేశం. వ్యవసాయానికి సంబంధించి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలి. రైతులను కాపాడాలి. ఈ ప్రభుత్వం నీటి వనరులు పెంచాలనే మాట స్పష్టంగా చెప్పడం జరుగుతోంది. ఈ ప్రభుత్వం సాగు నీరు వనరులను ఎంత వరకూ పెంచడానికి అవకాశం ఉందో అంత వరకూ పెంచడానికి, సద్వినియోగం చెయ్యడానికి ప్రయత్నం చేస్తోంది. ఆ రకంగా ప్రయత్నం చెయ్యడమే కాకుండా కార్యరూపంలో పెట్టడం కూడా జరుగుతోంది. వందల వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నాము. ఎస్.ఆర్.ఎస్.పి, మాధవ రెడ్డి ప్రాజెక్ట్, భీమా, వరద కాలువ ఎల్లంపల్లి, గోదావరి ఎత్తిపోతల పథకం ఇవన్నీ ఉన్నాయి. గోదావరి ఎత్తిపోతల పథకం గురించి చెప్పాలంటే గతంలో చాలా ప్రభుత్వాలు ఉన్నాయి. ఎవరూ పట్టించుకోలేదు. గోదావరి వాటర్‌ను వాడుకోవాలి. గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని స్టేట్ లెవెల్‌లో ప్రత్యేక సెల్‌ను పెట్టి, దానికి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉండడం జరిగింది. గోదావరి జలాలను సాధ్యమయినంత వరకూ త్వరగా వాడుకోడానికి గాను ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. దేవా ప్రాజెక్టుకు సంబంధించి అందరికీ తెలుసు. శంకుస్థాపన చేశాము. సర్వే కూడా ఆర్డర్ చెయ్యడం జరిగింది. సర్వేకు రు. 50 కోట్లు కేటాయించి, వీలయినంత త్వరలో దానిని పూర్తి చెయ్యాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉంది. మైనర్ ట్యాంక్స్‌కు సంబంధించి బ్రీచెస్‌ను గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం ప్రతి మైనర్ ట్యాంకు బ్రీచెస్‌ను ఫిలప్ చెయ్యడానికి పూనుకోవడం జరిగింది. వందల, వేల ఎకరాలను సాగు లోకి తెచ్చాము. నీటి సంఘాలు పెట్టాము. నీటి సంఘాలు ప్రపంచ దేశాలకే ఒక ఎగ్జాంపుల్‌గా ఉన్నాయి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు సంబంధించిన వారు కూడా వీటి పని తీరును ప్రశంసించిన సందర్భాలున్నాయి. నీటి సంఘాల వల్ల గ్యాప్ ఆయకట్టును డెవలప్ చేశాము. నీటి సంఘాల ద్వారా సుమారు రు. 2200 కోట్లు ఖర్చు చేసి 11 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టును డెవలప్ చేశాము అనేది మీ దృష్టికి తెస్తున్నాము. నూతనంగా ఏర్పాటు చేసుకున్న మీడియం ప్రాజెక్ట్స్ ద్వారా 7 లక్షల ఎకరాలకు పైన ఆయకట్టును పెంపొందించాము. నూతన ఆయకట్టును సాధించుకున్నాము. వాటర్‌షెడ్ ప్రోగ్రాం గురించి ఆలోచించాలి. ఒకప్పుడు భూగర్భ జలాలు చాలా వరకూ పడిపోయాయి. దానికి కారణం ప్రతి వర్షం చుక్కా వాగుల ద్వారా సముద్రంలోకి పోతోంది. ఈ నాడు ప్రభుత్వం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని, భూగర్భ జలాలను పెంచుకోవాలనే ఉద్దేశంతో నీరు–మీరు, వాటర్ షెడ్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము. వాటర్‌షెడ్ ప్రోగ్రామ్ వల్ల భూగర్భ జలాలను పెంచుకున్నాము. నీరు–మీరు ఒక మంచి కార్యక్రమం. భూగర్భ జలాలను పెంచుకోడానికి నీరు–మీరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే గ్రామాలలో రైతులు చాలా చోట్ల చెరువులలో పూడిక తీసుకుంటున్నారు. దాని వల్ల భూగర్భ జలాలను పెంచుకున్నారు. నీరు–మీరు ద్వారా చెరువులలో పూడిక తీసుకోవడమే కాకుండా చెరువులలో మేట వేసే ఒండ్రు మట్టిని పొలాలలో వేసుకోవడం వల్ల పంట దిగుబడి

పెరిగింది. గతంలోతెల్లవారగానే 5 గంటలకే ఎడ్లబండి కట్టి, పూడిక మన్నును పొలాలలోవేసుకునే వారు. తరువాత ఎవరూ దాని గురించి పట్టించుకోలేదు. సేంద్రీయ ఎరువుల కంటే ఫర్టిలైజర్స్ మీద రైతులు ఆధారపడ్డారు. చెరువులలో పూడిక తీయడం వల్ల వచ్చిన ఒండ్రు మట్టిని పొలాలలో వేసుకోవడం వల్ల ఎరువుల వాడకం తగ్గి, పెస్టిసైడ్స్ వాడకం తగ్గి రైతులకు ఖర్చు తగ్గింది. పంట దిగుబడి పెరిగింది. నీరు–మీరు మంచి కార్యక్రమం అనే విషయం మనకు తెలుసు. రైతులకు సంబంధించిన కొన్ని సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. డబ్ల్యుటివొ ద్వారా ప్రపంచ మార్కెట్‌లో కాంపిటీషన్ పెరిగింది. పండించిన పంటలకు దిగుబడి పెరిగినా, క్వాలిటీ తగ్గింది. దాని వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ప్యాడీకి సంబంధించి గతంలో లేని విధంగా ప్యాడీ ప్రొడక్షన్ పెరిగింది. బయట అమ్ముకునే పరిస్థితి లేక ఎఫ్.సి.ఐ ద్వారా మినిమం ప్రైస్‌ను ఇప్పించడం జరిగింది. గతంలోఏ ప్రభుత్వం చెయ్యని విధంగా చర్య తీసుకోవడం జరిగింది. ఎ గ్రేడ్ అనీ బి గ్రేడ్ అనీ పెట్టి ఎ గ్రేడ్‌కు రు. 530, బి గ్రేడ్‌కు రు. 560 మినిమం ప్రైస్‌గా ఫిక్స్ చేసి రైతులను ఆదుకోవడం జరిగింది.

ప్రత్తికి సంబంధించి గతంలో కంటే ఇప్పుడు చాలా ప్రొడక్షన్ పెరిగింది. దాని వల్ల మార్కెట్ సరిగ్గా లేక ఇబ్బంది కలిగింది. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఎఫ్.సి.ఐ ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా కొని వారిని ఆదుకుంటున్నాము. సాంప్రదాయ పద్ధతులలో ఒకే రకం పంటలతో ముందుకు పోతున్నారు. రైతులలో చైతన్యం తేవాలని రైతు శిక్షణా శిబిరాలు పెడుతున్నారు. వాటి ద్వారా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని, పంటల మార్పిడి ఎట్లా ఉండాలి, ఏ విధమైన పంటలు వేసుకోవాలి అనే విషయంలో చైతన్యం తెస్తున్నాము. రైతులు పెస్టిసైడ్స్ వాడకం తగ్గించే అవసరం గురించి చెబుతున్నాము. పెస్టిసైడ్స్ వాడకం వల్ల భూసారం తగ్గిపోయి, పెట్టుబడులు ఎక్కువయి, రైతులు నష్టపోతున్నారు. దానికి గాను జన్మభూమి కార్యక్రమం క్రింద ప్రత్యేకంగా రైతుల జన్మభూమి అని తీసుకుని వారిలో చైతన్యం తీసుకువస్తున్నాము. ఆ రకంగా చైతన్యం తీసుకుని రాకపోతే ఏమీ చెయ్యలేము అనే భావంతో వారి ఆర్థిక పరిస్థితులు పెంచాలంటే వారిలో చైతన్యం రావాలని వివిధ కార్యక్రమాలను తీసుకుంటున్నామనేది తమ దృష్టికి తెస్తున్నాను. రైతులకు ధర రాకపోతే, ఏదో ఒక ధరకు అమ్ముకోకుండా, మంచి ధర వచ్చిన తరువాత అమ్ముకునే విధంగా పంటను నిలువ చేసుకోడానికి సౌకర్యాలు కల్పించడానికి నూతన గోడౌన్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది. రైతుబంధు పథకం క్రింద మార్కెట్‌కు వచ్చిన పంటను నిలువ చేసుకుంటే, దానికి డబ్బు ఇచ్చే విధంగా 70 శాతం నుండి 75 శాతం వరకూ ఆ రోజు మార్కెట్ రేటు ప్రకారం డబ్బు ఇచ్చే విధంగా మార్కెట్ కమిటీల ద్వారా చర్యలు తీసుకుంటున్నాము. రైతు బజారులు పెట్టాము. మధ్య దళారుల ప్రమేయం లేకుండా రైతులు పండించిన కూరగాయలు, ఇతర వినియోగదారుల వస్తువులు రైతు బజార్ల ద్వారా సరసమైన ధరలకు వినియోగదారులకు అందించే విధంగా, రైతుకు సరైన ధర వచ్చే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాము. రాష్ట్ర స్థాయిలో సుమారు 32 కోల్డ్ స్టోరేజ్‌లను రు. 10 కోట్ల 82 లక్షల సబ్సిడీతో కట్టడానికి ఏర్పాటు చేసుకున్నాము. మార్కెట్ యార్డ్స్‌లో భూసార పరీక్షా కేంద్రాలను పెట్టాము. వాటి ద్వారా ఏ పంటకు భూమి అనుకూలంగా ఉంటుంది అనేది రైతు తెలుసుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. దాని వల్ల లాభం కలుగుతుంది. రైతులను అన్ని విధాలుగా కాపాడవలసిన అవసరం ఉంది. దానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుని ప్రయత్నం చేస్తుంది. రాబోయే కాలంలో రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ముందుంటుంది. దానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. స్వయం ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కృషి చేస్తున్నాము. భారతదేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా ఈ స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. డ్వాక్రా గ్రూప్స్, సి.ఎం.ఇ.వై ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విద్యా కమిటీలు, వి.ఎస్.ఎస్‌లు, వాటర్‌షెడ్ కమిటీలు చాలా చక్కగా పనిచేస్తున్నాయి. దాని వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా, వారి భాగస్వామ్యంతోనే వారి కార్యక్రమాలు నూటికి నూరు శాతం క్వాలిటీ ఉండే విధంగా కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. పాఠశాలలు నూతనంగా శాంక్షన్ అయితే అక్కడ గల విద్యా కమిటీలకు ఇచ్చి, భవన నిర్మాణం చేయించే విధంగా, డబ్బు దుర్వినియోగం కాకుండా చేస్తున్నాము.

వన సంరక్షణ సమితులు ఉన్నాయి. ఒకప్పుడు ఫారెస్ట్‌ను కాపాడాలని ప్రయత్నం చేశాము. కానీ అడవి దొంగల వల్ల నష్టపోయాము. వన సంరక్షణ సమితులకు వందలాది, వేలాది ఎకరాలు ఇవ్వడం వల్ల వన సంపదను పెంచుకోగలుగుతున్నాము. వాటర్‌షెడ్ కమిటీల వల్ల భూగర్భ జలాలను ఏ విధంగా పెంచుకోగలుగుతున్నామో, ఏ విధంగా మోడల్‌గా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఉన్నాయో మనకందరికీ తెలుసు. అదే కాకుండా డ్వాక్రా గ్రూప్స్ ఉన్నాయి. వాటి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం ఉంది. మనం చూస్తున్నాము. ఏ కుటుంబం అయినా బాగుపడాలంటే భర్తతోనో, మగవాడితోనో మాత్రమే సాధ్యం కాదు. భార్య సహాయం, మహిళ సహాయం అవసరం. ఆ రకంగానే వారి సహాయ సహకారాలు ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు, వ్యవసాయానికి సంబంధించి భర్త కంటే భార్యే వ్యవసాయ పనులలో ఎక్కువగా పాలుపంచుకుంటుంది. భార్య పాత్రే ఎక్కువగా ఉంటుంది.

ఉ. 11.10

అలాంటి మహిళలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఈనాడు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించవలసిన అవసరం వుందనే వుద్దేశంతో, మహిళలలో చైతన్యాన్ని పెంపొందించి అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం కోసం ''డ్వాక్రా'' గ్రూప్స్ ప్రవేశపెట్టడం జరిగింది. '' డ్వాక్రా'' సంఘాల ద్వారా పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి, పొదుపు చేసే విధంగా చేసి, ఆ రకంగా ముందుకు పోవడం జరుగుతోంది. మహిళల ఆర్థికపరిపుష్టి కోసం ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో రమారమి 55 లక్షల డ్వాక్రా గ్రూప్స్ వున్నాయి. వారికి ఏ యితర రాష్ట్రంలోను లేని విధంగా కార్పస్ ఫండ్‌గా రు. 1200 కోట్లు యివ్వడం జరిగింది. దీన్నిబట్టే డ్వాక్రా గ్రూప్స్ పనితీరు ఎలావుందనేది మనం తెలుసుకోవచ్చు. సాంఘిక, సామాజిక సమస్యలకు సంబంధించి మహిళలను చైతన్యపరచడం ద్వారా పురోగమించగలుగుతున్నాము. మహిళలకు '' దీపం '' పథకం ద్వారా 12 లక్షల గ్యాస్ కనెక్షన్స్ యివ్వడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ రకంగా యిచ్చే విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా వుంది. దారిద్ర్య రేఖకు దిగువన వున్న ప్రతి ఒక్కరికి, డ్వాక్రా గ్రూప్ మహిళలకు దీపం పథకం ద్వారా కనెక్షన్స్ యిచ్చి మహిళల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా , వారి ఆర్థిక పరిస్థితిని కూడా మెరుగుపర్చడం జరిగింది.

రాష్ట్రంలో శాంతిభద్రతలు అతి ముఖ్యమైన అంశం . ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే ప్రశాంత వాతావరణం వుండవలసిన అవసరం వుంది. ఎక్స్‌ట్రీమిస్ట్ యాక్టివిటీస్, ఫ్యాక్షనిజం, మత సంఘర్షణలను మనం చూస్తున్నాము. ఈ సందర్భంగా మనం పాత రోజులను గుర్తు చేసుకోవాలి. ఎలాంటి రాజకీయ మార్పిడి కావాలన్నా, రాజకీయ లబ్ది పొందాలన్నా మతాన్ని రెచ్చగొట్టి ప్రభుత్వాలను దించిన సంఘటనలు మనకు తెలుసు. ఫ్యాక్షనిజం కారణంగా టెండర్స్‌కు సంబంధించి యిబ్బందులు ఏర్పడినప్పుడు , వాటిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. టెండర్స్‌లో సంస్కరణలు తెచ్చాము. గతంలో టెండర్స్ వర్క్‌కు సంబంధించి 200 శాతం వరకు ఎక్సెస్ కోట్ చేసి, ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసే వారు. అప్పు తెచ్చిన డబ్బు దుర్వినియోగం అయ్యేది. ప్రభుత్వం టెండర్స్‌లో సంస్కరణలు తీసుకువచ్చి, 15 శాతం కంటే ఎక్సెస్ టెండర్ కోట్ చేయడానికి వీలులేదని, అంతకంటే ఎక్కువ కోట్ చేసినట్లయితే తిరిగి టెండర్స్‌ను పిలవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అంతే కాదు, ఆ రకంగా చేయడం జరిగింది కూడా అధ్యక్షా. అంతకుముందు ఫ్యాక్షన్ లీడర్స్ టెండర్స్‌ను అడ్డుకొని, కాంట్రాక్టర్స్‌ను బెదిరించి, వారి నుండి డబ్బు గుంజి పనులు సక్రమంగా జరగకుండా అడ్డుకునేవారు. దానికి సంబంధించి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొని పోలీస్ ప్రొటెక్షన్ యిచ్చింది. ఫ్యాక్షనిజాన్ని అరికట్టడం కోసం కార్యక్రమాలు చేపట్టింది. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం సక్రమంగా జరగడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

ఎక్స్‌ట్రీమిజానికి సంబంధించి ఒక మంచి పరిణామం ఏర్పడింది. ఎక్స్‌ట్రీమిస్టుల భయం వల్ల చాలా ప్రాంతాలను అభివృద్ధి చేయలేకపోతున్నాము. పీపుల్స్ వార్ గ్రూప్ ఎక్స్‌ట్రీమిస్ట్స్ ప్రభుత్వంతో చర్చలకు తమ సంసిద్ధతను వ్యక్తపరచారు. దీనికి

సంబంధించి ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని సేకరించి, తాము చర్చలకు సిద్ధమని వార్ గ్రూప్‌కు తెలియజేయడం అనేది ఒక మంచి పరిణామం . వార్ గ్రూప్‌తో ప్రభుత్వ చర్చలు సఫలీకృతం అయ్యేందుకు ప్రతిపక్షాలు కూడా తమవంతు సహకారం అందించవలసిందిగా కోరుతున్నాను. చాలా గ్రామాల్లో 5, 10 ఎకరాల భూమి వున్న వారిని కూడా భూస్వాములుగా పరిగణించి వార్ గ్రూప్‌వారు యిబ్బందులుపెడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎక్స్‌ట్రీమిస్టులను అడ్డం పెట్టుకొని, స్వార్థపర వ్యక్తులు ఆటంకాలు కల్పించిన సందర్భాలు మనకు తెలుసు. అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. వార్ గ్రూప్ చర్చలకు ముందుకు రావడం అనేది చాలా మంచి పరిణామం . శాంతి భద్రతలు సక్రమంగా వున్నప్పుడే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలుగుతుంది. ప్రభుత్వం సంస్కరణల ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. సంస్కరణల ద్వారా చక్కటి పరిపాలనను అందించాలని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకూడదని, అధికారులు ప్రజలకు జవాబుదారీగా వుండాలని, ప్రభుత్వపరంగా తీసుకునే కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన వుండాలనే వుద్దేశంతో, తదనుగుణంగా సంస్కరణలు తీసుకువస్తూ ముందుకు పోతున్నాము. చాలా వరకు విజయవంతంగా కార్యక్రమాలు చేయగలిగాము. విద్యుత్ సంస్కరణలకు సంబంధించి నూటికి నూరు శాతం ఫలితం రానందున, యింకా కృషి చేయవలసిన అవసరం వుంది. అధికారుల జవాబుదారీతనం కూడా పెంపొందించవలసి వుంది.

జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికారులను ప్రజల దగ్గరకు పంపడంవల్ల , గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురాగలుగుతున్నాము. సమస్యలను పరిష్కరించగలుగుతున్నాము. జన్మభూమి కార్యక్రమం ద్వారా ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్ తీసుకొని ముందుకు పోవడానికి అధికారులు సహకరిస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ యన్.టి. రామారావు గారు మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మాండలిక వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి వచ్చిన విషయం మనకు తెలుసు. ఈ ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో గ్రామ కార్యదర్శుల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగింది. తద్వారా గ్రామస్థాయిలో ప్రజల ముందుకు ప్రభుత్వాన్ని తీసుకుపోయిన వారం అయినాము. ఈనాడు గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను తీసుకుంటున్నాము. గతంలో చాలావరకు నిధులు దుర్వినియోగం అయ్యేవి. గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్స్, ఇండివిడ్యువల్ బెనిఫిట్ స్కీమ్స్, హౌసింగ్ స్కీమ్స్, ఏవి చేసినా, గతంలో లబ్దిదారులు ఎక్కువగా ఒకే కుటుంబానికి చెందిన వారు వుండేవారు. రికార్డులు సరిగా లేకపోవడం వల్ల, మానిటరింగ్ సరిగా లేకపోవడం వల్ల ఈ రకంగా జరుగుతోంది. ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్స్‌కు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ప్రాపర్ మెయిన్‌టెనెన్స్ లేకపోవడం వల్ల , త్రాగునీటిలో మురుగునీరు చేరి అనారోగ్యానికి గురియగుచున్నాము. గ్రామ కార్యదర్శుల ద్వారా రెవిన్యూ సమస్యలు, గ్రామాభివృద్ధి సమస్యలకు సంబంధించి తగు మానిటరింగ్ వున్నందున, సక్రమమార్గంలో చర్యలు చేపట్టే వీలు ఏర్పడుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన వున్న కుటుంబాలకు సంబంధించి , వారికి లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకునే వీలుంటుంది. గృహనిర్మాణం, డిఆర్‌డిఏ, డ్వాక్రా, మ్యాచింగ్ గ్రాంట్స్, యింకా వివిధ కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేవిధంగా, బడుగు, బలహీనవర్గాలు లబ్దిపొందే విధంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. వీటన్నింటిని మానిటర్ చేయడానికి గ్రామ కార్యదర్శుల వ్యవస్థ ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. ఒక కుటుంబం కానీయండి, రాష్ట్రం కానీయండి బాగుపడాలంటే , అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన నాయకత్వం అవసరం . ప్రభుత్వాన్ని నడిపే పార్టీ పటిష్టంగా వున్నప్పుడే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది. గతంలో మన రాష్ట్రంలో ఐదు సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిన విషయం చూశాము. ఒకే పార్టీలో ఒకరిపై మరొకరు అపోహలు ఏర్పరచుకోవడ ం, రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోకపోవడం, యివన్నీ మనకు తెలుసు. గత ఏడెనిమిది సంవత్సరాలుగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పటిష్టమైన నాయకత్వంలో,ఒక విధానంతో, లక్ష్యంతో 2020 సంవత్సరానికల్లా ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలా , అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్న విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రానికి పటిష్టమైన నాయకత్వాన్ని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం యివ్వగలిగిందనే విషయం, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో అది

సాధ్యపడిందనే విషయం మనవి చేస్తున్నాను. ప్రజలు భవిష్యత్తులో కూడా పని చేసే ప్రభుత్వానికి అండగా నిలబడతారనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. బై ఎలక్షన్స్ చూసినప్పుడు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలబడ్డ విషయం అవగతం అవుతుంది. స్థానిక సంస్థల ఎలక్షన్స్‌ను చూసినా తెలుగుదేశం పార్టీకి ప్రజల అండ వున్న విషయం అవగతం అవుతుంది. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే వుద్దేశం ఈ ప్రభుత్వానికి వుంది. 1986లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. తరువాత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిన విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు ప్రజలు రాష్ట్రానికి పటిష్టమైన నాయకత్వం కావాలని కోరుతున్నారు. అందుకే ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతున్నారనే విషయం మనవి చేస్తున్నాను. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెంది, భారతదేశం మొత్తానికే మార్గదర్శకంగా వుంటుందని తెలియజేస్తున్నాను. భారతదేశంలోనే కాదు, ఇతర దేశాల వారు కూడా ఈనాడు భారతదేశంలో అగ్రగామిగా ఆంధ్రరాష్ట్రాన్ని గుర్తించడమే కాకుండా ఇతర దేశాల ప్రముఖులు కూడా భారతదేశానికి వచ్చినప్పుడు ఆంధ్రరాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు . బిల్‌క్లింటన్ తదితర ప్రముఖులు ఆంధ్రరాష్ట్రాన్ని సందర్శించడం జరిగింది.

భవిష్యత్తులో కూడా ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషిచేస్తుందనే పూర్తి విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు మరొకసారి తమకు ధన్యవాదాలను తెలియజేస్తూ, గవర్నర్ గారి ప్రసంగానికి ఆమోదం తెలుపవలసిందిగా సభను కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

ఉ 11 . 20

డా ఎన్ . శివప్రసాద్ (సత్యవేడు)ః అధ్యక్షా, మన ప్రియతమ గవర్నర్ శ్రీ రంగరాజన్‌గారు సభనుద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రకాషరెడ్డిగారు ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మానాన్ని బలపరిచే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు నమస్కారం తెలియజేస్తున్నాను . అలాగే ఈ తీర్మానాన్ని బలపరచడానికి నన్ను ఎంపిక చేసిన మా ప్రియతమ నేత మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నా నమోవాకాలు .

( ఇంటరప్షన్స్ )

ఓపిక ఉండాలి మనిషికి, ఓపిక లేనిదే ఏమీ సాధించలేరు . బలపరిచే అవకాశానికి నేను చాలా ఉత్సాహంతో మీ ముందుకు వచ్చాను . ఎందుకంటే దీనికి చాలా బలమైన కారణాలు ఉన్నాయి . గవర్నరుగారు సభను ఉద్దేశించి ప్రసంగించడం ఆనవాయితీ , సంప్రదాయం . కానీ, సంప్రదాయాన్ని పాటిస్తూనే గవర్నరుగారి ప్రసంగం విభిన్నంగా జరిగి, విశిష్టతను సంతరించుకుని, విలక్షణంగా సాగింది . ప్రభుత్వ పాలసీకి అద్దంపట్టే డాక్యుమెంటుగా ఇది నిలిచిపోయింది . కొన్ని అంశాలు ప్రత్యేకంగా, కొన్ని పరోక్షంగా కొన్ని అంతర్లీనంగా ప్రతిబింబించి నూతనరూపు దిద్దుకుంది గవర్నరుగారి ప్రసంగం . సమాజంలోని అన్ని వర్గాలు విద్యావంతులు, మేధావుల, కర్షకుల, కార్మికుల, మైనారిటీల, మహిళల, దళితుల అడుగు బడుగు బలహీన వర్గాల వారందరికీ న్యాయం చేసే దశ, దిశ నిర్దేశించే దృఢసంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగిపోతుంది మా నేత శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి సారధ్యంలో . మళ్లీ కొత్త దశాబ్దం యావత్‌ప్రపంచానికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టింది అభివృద్ధి చెందిన దేశాలతో పోటీగా, ప్రపంచ ప్రమాణాలు, నూతన విధానాలతో సాంకేతిక మార్పులతో ముందుకు పోవాలని ప్రయత్నం చేస్తున్నా, అమానుష టెర్రరిజం , ఉగ్రవాదం కోరలు చాచి ప్రపంచశాంతిని కబళిస్తున్నది . న్యూయార్క్‌లో వాణిజ్యసంస్థ, పెంటగాన్‌ల మీద దాడులు, ఆఫ్గనిసాన్ యుద్ధం, ఐ ఎస్ ఐ ప్రచ్ఛన్న యుద్ధం, మన పార్లమెంటు మీద టెర్రరిస్టుల దాడి ఆందోళనకు, అస్థిరతకు దారితీసే పరిణామాలన్నీ సంభవిస్తున్నాయి . మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సరికొత్త సవాళ్లను ఎదుర్కొని, శక్తిని సమీకరించుకుంటూ ముందుకు పోతుంది మన ప్రభుత్వం . సాధించిన వి

జయాలతో ఉపాధి కల్పన అత్యధిక ప్రాధాన్యత నిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో ఉత్తమ పరిపాలన అందించి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుబడడంలో కృతినిశ్చయంతో ఉంది ఈ తెలుగుదేశం ప్రభుత్వం . ఆర్థిక క్రమశిక్షణ లేకుండా ఏ ప్రగతి సాధ్యం కాదు కాబట్టి ఆర్థిక సంస్కరణల అమలు సంఘాన్ని సక్రమంగా ఏర్పాటుచేసింది ఈ ప్రభుత్వం . ఆర్థిక సుస్థిరత, మౌలిక సదుపాయాల కల్పన, పేదరిక నిర్మూలన, బలహీన వర్గాల సముద్ధరణ, ఉత్పత్తి పెంపుదలకు ఈ ప్రభుత్వం ప్రోత్సాహకాలను పెట్టి బడ్జెట్‌లో ప్రతిపాదనలను కేటాయించడం కూడా జరిగింది . దేశంలో మొట్టమొదటిసారిగా వార్షిక సభ, వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టక ముందే వార్షిక ఆర్థిక వివరాలను ప్రజలముందుకు తీసుకొని వెళ్లిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని మీకు సవినయంగా తెలియజేస్తున్నాను . ఈ వినూత్నశైలితో ఈ ప్రభుత్వం ఎలా ముందుకు పోతుంది ? ఏ నాడు ఏ నాయకుడు చేయనివిధంగా తాను స్వంతం చేసుకున్న ఆలోచనా వరంతో, ఆచరణ బలంతో ముందుకు సాగుతున్న చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో ఇది సాధ్యం అవుతున్నది . సరళీకృత విధానం, నిజాయితీలతో ప్రస్తుత అవసరాలకు స్పందించుతూ పారదర్శక తతో గ్రామస్థాయి నుండి ప్రభుత్వవ్యవస్థలో ప్రజాసేవలో దీక్షబూనడం దేశంలోనే ప్రప్రథమం . అది ఈయొక్క ప్రభుత్వానికే సాధ్యం అయిందని సవినయంగా మనవిచేస్తున్నాను . అసలు 1990 నుండి రాష్ట్రంలో అభివృద్ధికి సరైన వేగం పుంజుకుని ఉంటే మన రాష్ట్రప్రజలకు ఈ రుణభారం, ఈ కష్టాలు, ఈ శ్రమ సగానికి పైగా తగ్గి ఉండేదని మీ మేధావి వర్గాలకు తెలిసిన విషయం మరొకసారి సభాముఖంగా తెలియజేస్తున్నాను . ప్రజలలోకి వెళ్లి చెప్పాల్సింది అర్జెంటీనా గురించి కాదు, ప్రపంచబ్యాంకు గురించి కాదు, అర్జెంటు రాజకీయ ప్రాచారాస్త్రాలుగా గ్లోబలైజేషన్ గురించి తెలియజేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారనే విషయం సభాముఖంగా తెలియజేస్తున్నాను . తెలుగుదేశం ప్రభుత్వం చేసింది ప్రజల భాగస్వామ్యంతో, ప్రజల అనుమతితో చేస్తుంది వేరొక రకంగా కాదని మనవిచేస్తున్నాను . ముందు ముందు చేయబోయే పనులు శ్వేతపత్రాలు, వ్యూహపత్రాలు రూపంలో ప్రజల చేతుల్లో పెట్టిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను . వ్యూహ పత్రాన్ని చూచి అదిరిపడి సమీప భవిష్యత్తులో పదవి రాదేమోనన్న నిస్పృహతో కొందరు నాయకులు కలవరపడుతున్నారు . ఈ గొప్పపనులు సాధించడానికి

ప్రయత్నం చేయాలి తప్ప అందులో విఫలం అయినా ఫరవాలేదు గాని అసలు గొప్ప ఏది లేకపోవడం అనేది ఎంతవరకు సామర్థ్యాన్ని నిరూపిస్తుందో తెలుసుకోవాలని కోరుతున్నాను . 2002-2003 రాష్ట్ర ప్రణాళికా విధానాన్ని జీర్ణించుకోలేక పనులు, పటిష్టవిధానం పక్కకుబెట్టి ఎకౌంట్ల దగ్గర నుండి భవిష్యత్తును చూడకూడదని తెలియజేస్తున్నాను . సరైన సమయంలో పనులు పూర్తి కావాలంటే సవ్యమైన పనులు జాప్యం కాకుండా జరగాలంటే ప్రపంచంలోని ఏ ప్రాంతం కూడా అప్పులు చేయకతప్పదు . ఎప్పుడో 1990 లో మన రాష్ట్రంలో వచ్చే అభివృద్ధి ప్రక్రియ, ప్రజలకు కావలసిన నూతన శకాభివృద్ధికి 5, 6 సంవత్సరాల పాటు వెనక్కు వెళ్లిందని మీకు తెలియజేస్తున్నాను . అభివృద్ధి ఆగితే ప్రజలు వూరుకోరు . ప్రజల సంక్షేమ, సామాజిక ప్రగతి చెట్టపట్టాలుగా కొత్త సాంకేతిక విధానాలు వేగాన్ని పుంజుకుంటూ పోవలసిందే, ఇదే సరైన విధానం అని తెలియజేయడం జరిగింది . బూజుపట్టిన విధానాలను దులుపుకొని, భూ, జల ఖనిజ, అటవీ సంపదలను మానవ వనరులను సంపూర్ణస్థాయిలో అసలు సిసలు తెలుగు పౌరుషాన్ని వెలుగులోకి తెచ్చి ప్రపంచ ప్రమాణాలతో వినియోగంలోకి తేవడానికి తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలియజేస్తున్నాను . ఆదాయ వనరులు ఎలా పెరుగుతున్నాయో, జీవన ప్రమాణాలు పెరుగుతాయి . ఈ విషయం శ్రమదోపిడీ, ప్రజల దోపిడీకి అలవాటు పడ్డ నాయకులకు ఎలా తెలుస్తుంది ? వేల కోట్లు అప్పు పెట్టాలంటే చేపట్టిన పనులలో నాణ్యత ఆ పనుల ఫలితంగా కలిగే ప్రజాశ్రేయస్సు, అన్నింటికంటే పనుల అమలులో చిత్తశుద్ధి, దీక్ష,దక్షత ఉందనే నమ్మకం వాళ్లకు కలిగినప్పుడే అప్పు మనకు పుడుతుంది . ప్రపంచబ్యాంకు అయినా, మరో ఇంటర్నేషనల్ సంస్థ ఏదయినా అప్పు మనకు అప్పుడే ఇస్తుంది . ఆ నిధులతో నీటి సరఫరా, విద్యుత్, రోడ్లు, రవాణా, కమ్యూనికేషన్, విమానాశ్రయాలు వంటి మౌలిక సౌకర్యాలు పెరుగుతూ వస్తున్నాయి . మౌలిక సౌకర్యాల కంటే ముందు వనరుల వికాసం ఉన్నచోట దేశ విదేశ సంస్థలు వచ్చి పెద్ద పెద్ద పరిశ్రమలు, వాణిజ్య సాంకేతిక పరిశోధన సంస్థలు నెలకొల్పడానికి మనకు అప్పుడే అవకాశం కలుగుతుంది . బడ్జెట్ నిధులు భోంచేసి చేతులు కడుక్కుని మర్చిపోయే కొంతమంది దీనిని విమర్శించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు భారీ నిధులతో 1, 2 దశాబ్దాలు పాటు భారీస్థాయి అభివృద్ధిలో

అన్నిరంగాలు పటిష్టం అయితే ప్రజల జీవన పరిస్థితులు కాలానుగుణంగా నిర్దిష్ట లక్ష్యాలతో మెరుగు అవుతాయి . అందుకే ప్రియతమ ముఖ్యమంత్రిగారు విజన్ 2020 ని అమలులోకి తెచ్చారు . మౌలిక అభివృద్ధి రంగాలతో పాటు ఉత్పత్తులు కూడా పెరుగుతాయి . ఆర్థికరంగం బలపడుతుంది . ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుంది . కొనుగోలు శక్తి పెరుగుతుంది .
ఉ.11.30

కంప్యూటర్లు, ఇంటర్నెట్లు అనేవి నాయకుల భోగాల కోసం కాదని, పేదల కోసమేనని నిర్దేశించబడింది. అధ్యక్షా, ప్రజలలో అవగాహన పెరిగి కొత్త చైతన్యంతో ఉత్పత్తులు, వాణిజ్యం, ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగేందుకు కంప్యూటర్ విజ్ఞానానికి ఇన్ఫర్మేషను టెక్నాలజీ రెండూ తోడు– నీడగా దోహదం చేస్తాయి. కంటి మీద కునుకు లేకుండా పరిపాలనా యంత్రాంగంలో దాపరికం లేకుండా జాతికి అంకితమై కృషి చేస్తూ వుంటే, దేశ విదేశాలలో కీర్తి దానంతట అదే వస్తుందని ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. ఆ కీర్తి డబ్బుతో గాని, అధికారం, అంగబలంతో గాని, దాష్టీకంతో గాని రాదు సరికదా ఏ పథకానికీ కూడా అప్పు పుట్టదని తెలియజేస్తున్నాను.

1995 నుంచి 'శ్రమదానం', 'ప్రజల వద్దకు పాలన' నుంచి నేటి 'వెలుగు' వరకూ ప్రతి రంగం నిత్య నూతన చైతన్యంతో ఉద్యమం బాటలో కొనసాగుతూ ముందుకు పోతోంది. చౌకబారు విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించి, చాప కింద నీరు లాగా అడ్డదారులలో అధికారం లోకి రావడానికి ప్రయత్నించడం కాకుండా ఈ సమాజంలో మీరు కూడా ఆలోచించాలని, వ్యూహ పత్రాలను సమీక్షించి, విశ్లేషించాలని కోరుతున్నాను. విమర్శ కోసం ఎక్కడో ఉన్న అర్జెంటీనా దేశాన్ని పట్టుకుని, ఇక్కడున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విమర్శించడం మంచిది కాదు. ప్రజల వద్దకు పరిపాలనా వ్యవస్థను తెచ్చి కొత్త చరిత్రను సృష్టించాము. ఇది ఆధునిక సత్యమని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈ సత్యాన్ని ఎంత త్వరగా అం దరూ గ్రహించగలిగితే అంత మంచిదని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

గవర్నరు గారి ప్రసంగంలో కొన్ని విభిన్నమైన అంశాలను సంపూర్ణంగా చెప్పడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సూచించేవి తలసరి ఆదాయం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి. అధ్యక్షా, ఈ రెండు ఇండికేటర్సు కాకుండా టోటల్ లిటరసీ పాపులేషన్ కంట్రోల్ అండ్ న్యూట్రిషన్ ప్రమాణాలుగా తీసుకుని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో తలసరి ఆదాయాన్ని, రాష్ట్ర స్థూల ఉత్పత్తిని పెంచేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తూ వుంది. దేశ తలసరి ఆదాయం 4.4 శాతం ఉంటే రాష్ట్ర తలసరి ఆదాయం 5.7 శాతం ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా దాదాపు 10 రాష్ట్రాలు మన కన్నా ఎక్కువ అప్పుల భారంలో ఉన్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి జిఎస్డిపిలో మన రాష్ట్రంలో అప్పులు 26.3 శాతం ఉండగా వెస్ట్ బెంగాల్లో 30 శాతం, ఒరిస్సాలో 55 శాతం, అస్సాంలో 39.7 శాతం ఉన్నాయి.

రాష్ట్రంలో పేదరికం తగ్గిందని గణాంకాలు చెబుతున్నా ఒప్పుకోడానికి, అంగీకరించడానికి ఎంతోమంది నాయకులు, ఎన్నో పార్టీలు సిద్ధంగా లేవు. పేదరికమే లేకపోతే వాళ్లకు ఎప్పటికీ ఓట్లు రాలవు. పేదరికం శాశ్వతంగా ఉండిపోవాలి. పేదరికం ఉన్నపుడే వాళ్ల ఆటలు చెల్లుతాయి. నిర్మాణాత్మకంగా పేదరిక నిర్మూలన కోసం ఈ తెలుగు దేశ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని వారు హర్షించలేకపోతున్నారు.

అలాగే రాజ్యాంగంలో యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ గురించి రాసిపెట్టి ఉంది. తప్పనిసరిగా ప్రాథమిక విద్య అందరికీ కల్పించాలని రాజ్యాంగంలో స్పష్టంగా ఉంటే ఇంతవరకూ ఎవరూ చిత్తశుద్ధితో ప్రయత్నం చేయలేదు. అది ఈ ప్రభుత్వం చేస్తున్నది. విభిన్నమైన, వినూత్నమైన ఆ విధానాన్ని గవర్నరు ప్రసంగంలో తెలియజేశారు.

ఈ ప్రభుత్వం 10వ తరగతి వరకూ కంపల్సరీ విద్యను ప్రవేశపెడుతోంది. దాని కోసం చట్టం తయారు చేస్తోంది. ఒక కిలోమీటరు లోపల ఒక ప్రాథమిక పాఠశాల, 3 కిలోమీటర్ల లోపల ప్రాథమికోన్నత పాఠశాల, 5 కిలోమీటర్ల లోపల హైస్కూలు ఏర్పాటు చేస్తోంది.

( ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ప్రగతి అనే మెట్లు ఎక్కిపోవాలి. మేము ఆ మెట్లు ఎక్కి పోతున్నాం. మీరు ఊరికే చూస్తూ ఉండిపోతున్నారు. అందుకే పైకి పోలేకపోతున్నారు.

( అంతరాయం)

ప్రజలు చూస్తున్నారు. మళ్లీ మీకు సినిమా చూపిస్తారు.

అలాగే అధ్యక్షా, ఎప్పుడూ వారికి విమర్శే. జన్మభూమిని విమర్శిస్తారు. జీరోబేస్డ్ బడ్జెట్‌ని విమర్శిస్తారు. ఓపెన్ బడ్జెట్ అంటే దానిని విమర్శిస్తారు. దేనినైనా విమర్శిస్తారు. ఎలాగంటే సినిమా పరిశ్రమలో సినిమా రిలీజు చేస్తారు. అయితే అది రిలీజు కాకుండానే ప్రదర్శనకు ముందే ఆ సినిమా ఫ్లాప్ అనే వర్గం వాళ్లు సినిమా పరిశ్రమలో కొందరుంటారు. అలాంటి వాళ్లు రాజకీయాల్లో కూడా ఉన్నారు.

గవర్నరు గారు వచ్చారు. ఆయన రాకముందే వారి ప్రసంగం బాగు లేదు, అది బాగు లేదు ఇది బాగు లేదు అని మాట్లాడుతూ వుంటారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తూ వుంటారు.

ఇన్‌ఫర్మేషను టెక్నాలజీ అనేది పేదరిక నిర్మూలనకు, ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలకు ఉపయోగించాలని ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం. దానిని పరిశుద్ధాత్మతో ఆచరణలో పెట్టే ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. ఉపాధి కల్పన, డిఆర్‌డిఏ, ఎస్‌సి కార్పొరేషన్, ఎస్‌టి వెల్ఫేర్, మైనారిటీస్, సిఎంఇవై, మహిళా సంక్షేమం, వికలాంగుల సంక్షేమం, చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య కార్యక్రమాల అమలు ద్వారా తీసుకోవలసిన చర్యలను సూచించడానికి ఒక ఎంప్లాయిమెంటు జనరేషను మిషన్‌ను కూడా ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

40 లక్షల కుటుంబాల దారిద్ర్య నిర్మూలన కోసం 'వెలుగు' కార్యక్రమం, రూ.600 కోట్లతో 42 పట్టణాలలో డిఫ్ఐడి కార్యక్రమాలు, అలాగే కాలుష్య నివారణ వంటివి చేపడుతోంది. అసలు కాలుష్య నివారణ కోసం ఎవరాలోచించారు గతంలో? 1998 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ 39 పర్యాయాలు పారిశ్రామిక కాలుష్యం, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంటు, వికేంద్రీకరించి, పర్యావరణ అవగాహన గురించి తెలియజేసింది ఈ ప్రభుత్వం.

ఆకాశంలో సగం నువ్వు అంటారు గానీ మహిళలను పట్టించుకోరు. తల్లివి నీవు. తలచుకుంటే చెల్లెమ్మా నువు సాధించలేనిది చెప్పమ్మా. అందుకే ఈ ప్రభుత్వం పిలుపు. తట్టాము నీ ఇంటి తలుపు. బ్రతుకంతా నీదే గెలుపు. మహిళలకు అన్ని అవకాశాలూ ఇచ్చి, పురుషులతో సమానంగా తీసుకువెళ్లాలన్నదే తెలుగు దేశ ప్రభుత్వ ధ్యేయం.

ఉ. 11 . 40

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్రప్రభుత్వం కనీసం వూహించని , ఆలోచించని ఒక బృహత్ పథకాన్ని ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసింది . అదే పనికి ఆహారం పథకం . కరువు ఒక వైపు, వరదలు ఒకవైపు, పంటలు విపరీతంగా నష్టపోయి ఉన్న పరిస్థితి, 45 రోజుల ఎండతాకిడికి నీటికొరత ఏర్పడి అనేక కష్టాలలో కనీసం కూలి పనిచేసుకోడానికి కూడా అవకాశం లేకుండా ఎంతోమంది వలసలు వెళ్లిపోతుంటే, ఈ పరిస్థితి గమనించి కేంద్రాన్ని మెప్పించి, ఒప్పించి ఇక్కడకు రప్పించుకున్న పద్ధతి, చంద్రబాబు నాయుడుగారు చేసిన కృషి ఫలితంగా ఇక్కడకు వచ్చిన ప్రత్యేకమైన పథకం . అయ్యా, గాంధీ వారసులం అని మీరు చేయని పనిని గ్రామస్వరాజ్యం కోసం ఈ తెలుగుదే శం ప్రభుత్వం చేసింది . అభినందించే మనసు మీకు ఉండాలి . ఆనాడు గాంధీ మహాత్ముడు అన్నారు . నూరు సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌ను రద్దు చేద్దామని కానీ మీరు వినలేదు . గాంధీగారు మరొక మాట కూడా చెబుతూ గ్రామస్వరాజ్యం వచ్చిన నాడే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు నాకు లెక్క . నా ఆత్మ శాంతించినట్లు అన్నారు . ఆ గ్రామ స్వరాజ్యం గురించి పనిచేయాలని గాంధీగారికి కనపడకుండా తిరిగిన పెద్దమనుషులు ఉన్నారు . గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఇల్లు పరవశించి పోతున్నది . ప్రతిగ్రామంలోను పండుగ వాతావరణం కనిపిస్తున్నది . మామూలుగా ఇల్లు అలికి ముగ్గులు వేస్తాము . ఈనాడు గ్రామ గ్రామంలోనూ అంతా అలికి ముగ్గులు వేసినట్లు అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది . ఎందుకంటే పదహారున్నర లక్షల టన్నుల బియ్యం రు 949 .34 కోట్లు ఆహార పథకానికి మళ్లించబడ్డాయి . పనిచేసిన వారికి పంచిననవి ఇప్పటివరకు 11 లక్షల మెట్రిక్‌టన్నులు . మంజూరు అయిన పనులు 5 లక్షల 58 వేల 628 కాగా ఇప్పుడు ప్రారంభించిన పనులు 4 లక్షల 17 వేల 567 . ఇలా ప్రతి గ్రామానికి మీరు వెళ్లి చూడండి . ప్రతిపక్ష ఎంఎల్‌ఏలు కూడా ఇందులో పాల్గొన్నారు . దగ్గర వుండి పనులు చేసుకున్నారు . ఈ కార్యక్రమాన్ని మెచ్చుకున్నారు . వారు ఎప్పటికీ సాధించలేని పనులు కేవలం ప్రభుత్వ సహకారంతో అన్ని పనులు పూర్తి చేసుకున్నారు . ఈనాడు ఈ పనికి ఆహారం పథకం ప్రత్యేకవరంగా రైతులు, రైతుకూలీలు తారతమ్యం మరచి ఉమ్మడిగా చేసుకున్నారు . ప్రతి పేదవాడి ఇంట్లో 1, 2 మూటలు బియ్యం చేతిలో పెట్టుకుని కరువు ఎప్పుడు వచ్చినా ఫరవాలేదు , ఈ తెలుగుదేశం ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమం వలన ధైర్యంగా ఉండగలుగుతున్నామని పేదవాడు సంతోషంగా ఉండేందుకే ఈ పనికి ఆహారం పథకం కల్పించబడిందని సభాముఖంగా తెలియజేస్తున్నాను . ఇది కాకుండా రైతులను, వ్యవసాయాన్ని విస్మరిస్తున్నట్లు కొందరు విమర్శలు చేస్తున్నారు . ఆ విమర్శలు చెసేవారికే తెలియాలి . రైతు ప్రయోజనాల కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో విధాలుగా కృషిచేస్తున్నదనే వాస్తవాన్ని అందరూ గుర్తించారు .

సహకారం రంగం, గ్రామీణ రుణ కల్పనకు సంబంధించి 41 శాతం నిధులు వ్యవసాయానికి అందాయి . పంటల రూపంగా 96-97 లో రు 4663 .94 కోట్లు, 97-98 లో రు 5452 . 6 కోట్లు, 98-99 లో రు 6491 . 30 కోట్లు, 99-2000 లో రు 3760 .74 కోట్లు, 2000-2001 లో రు 4184 . 20 కోట్లు పంపిణీ జరిగింది . సహకార రంగం ద్వారా 97 98 లో రు 114 .15 కోట్లు, 98-99 లో రు 1261 . 23 కోట్లు, 99-2000 లో రు 1413 .88 కోట్లు, 2000-2001 లో రు 1886 .23 కోట్లు, 2001-2002 లో ఇప్పటివరకు రు 1360 కోట్లు పంపిణీ చేశాము . సహకార రంగంలో 2000-2001 కి గాను 44 .24 శాతం రుణ కల్పన పెరుగుదల ఉండడం విశేషం . 96 లో తుఫాను భీభత్సం కారణంగా, 97 లో కరువు పరిస్థితులు, 98 లో భారీవర్షాలు, 99-2000 లో తిరిగి కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులకు ఆర్థిక సమస్యలను అర్థం చేసుకుని రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్పు చేశాము . 3 నుండి 5 సంవత్సరాల

రుణాలు తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పించాము . 92 నుండి ఇప్పటివరకు మార్కెట్‌యార్డులలో రు 294 . 15 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది . 1999-2000 మధ్యకాలంలో రు 104 .30 కోట్లతో మార్కెట్‌యార్డులను కలుపుతూ లింక్‌రోడ్లు నిరించాము . 294 మార్కెట్ కమిటీలను చైతన్యపరచి , 2 కమిటీ ల ద్వారా రైతుబంధు పథకం క్రింద రైతులను ఆదుకోవడం జరిగింది . 95 నుండి ఇప్పటి వరకు 31,679 మంది రైతులకు రు 44 కోట్లు రుణకల్పన చేయడం జరిగింది . 99 నుండి ఇంతవరకు 44,400 మంది రైతులకు రు 61.91 కోట్ల విలువైన నాణ్యత కల విత్తనాలు, పురుగుల మందులు మార్కెట్ కమిటీల ద్వారా సబ్సిడీధరలకు పంపిణీ చేశాము . 1997 నుండి ఇంతవరకు 10 లక్షలమంది రైతులకు మేలైన సేద్యపు విధానాలలో శిక్షణ ఇచ్చాము . బియ్యం మొదలుకొని మిర్చి వరకు వివిధ రకాల కనీస మద్దతుధర, గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది . 2000 2001 లో 71 లక్షల టన్నుల బియ్యం సేకరించాము . 2002 లో 80 లక్షల టన్నుల బియ్యం సేకరించాలని నిర్ణయించాము . రైతుబంధు పథకం ద్వారా పత్తి నిల్వలకు వడ్డీలేని రుణాలు రు 20 కోట్లు ఇచ్చాము . ప్రకృతి భీభత్సాలకు 5 శాతం రిబేటు సహకారం రంగం ద్వారా ఆప్కాబ్ జిల్లా సహకార బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలలో రు 170 కోట్లకు మినహాయింపు ఇవ్వడం జరిగింది . 25 లక్షల కిసాన్‌కార్డులు 225 మార్కెట్‌కేంద్రాలలో పర్యవేక్షణ చేస్తూ ఇంతవరకు వారికోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాము . ఇలా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల రూపంగా రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధి కోసం ముందుకు తెచ్చాము . ఇది కాక గ్రామపంచాయతీలు, మండలాలకు, జడ్‌పిలకు ఎన్నికలు, మండలాల్లో ఎన్నికలు అన్ని పూర్తిచేసి గ్రామపంచాయతీలకు రెవిన్యూ నిధులతో పాటు గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేయడానికి నూతన గ్రామపంచాయతీ కార్యవిధానాన్ని ఏర్పాటుచేయడం జరిగింది . అలాగే ప్రాధమిక ఆరోగ్య సంరక్షణ గురించి ప్రకాష్‌రెడ్డిగారు డీటెయిల్డ్‌గా చెప్పడం జరిగింది . ఆరోగ్య సంరక్షణ, అంటువ్యాధుల నియంత్రణ, సమగ్ర కుటుంబ సంక్షేమం, రిఫరెల్ హాస్పటల్, హెపటైటిస్ టీకాలు, ఎయిడ్స్‌ను కంట్రోల్ చేయడానికి నిశ్శబ్దాన్ని ఛేదించు అని ఈ ప్రభుత్వం ఇచ్చిన పిలుపు, ఈనాడు హెల్త్ డైరీలు మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని మీకు సవినయంగా తెలియజేస్తున్నాను . మా నాయకుని పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వంటి కార్యక్రమాలు ఎన్నో వున్నాయి . కాబట్టి శ్రమను నమ్ముకుని, నూతన ఆలోచనలు చేస్తున్న నాయకత్వం చేసిన ఆలోచనలను రాష్ట్రవ్యాప్తంగా చిత్తశుద్ధితో ఆచరణ చేసి ముందుకు వెళుతున్న చంద్రబాబు నాయుడుగారికి ఎప్పుడూ అండగా మేమంతా ఉంటూ, ఆయన ఆలోచనలు ఒక సమగ్ర రూపానికి తేవడానికి ప్రయత్నిస్తూ, విజన్ 2020 మార్గంగా, జన్మభూమి స్ఫూర్తిగా స్వర్ణాంధ్ర సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలన్నింటికీ అద్దం పట్టినట్లు ప్రతిబింబింపచేసిన మన ప్రియతమ గవర్నరుగారు సభను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై ప్రకాష్ రెడ్డిగారు ప్రవేశపెట్టిన ధన్యవాద తీర్మానాన్ని బలపరుస్తూ, సభ మొత్తం దీనిని ఏకగ్రీవంగా బలపరచాలని కోరుకుంటూ, తమరు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు, ఈ తీర్మానాన్ని బలపరిచే అవకాశం కోసం నన్ను ఎంపిక చేసిన మా నాయకులు శ్రీ చంద్రబాబు నాయుడు గారికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీదగ్గర నుండి సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా, నమస్తే .

ఉ.11.50

## ముఖ్యమంత్రిగారి ప్రకటన
## అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితి గురించి

CHAIRMAN: Statement by the Hon'ble Chief Minister.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ స్టేట్‌మెంట్ ముఖ్యంగా అనంతపురం జిల్లా గురించి. ఆ జిల్లాలో నెలకొని వున్న కరువు పరిస్థితులు కాని, అదే విధంగా అకాల వర్షాలవల్ల ఏ విధంగా దెబ్బ తింది, ఆ జిల్లాను తాత్కాలికంగా, శాశ్వతంగా ఏ

విధంగా ఆదుకోవాలనే విషయం మీద ఒక స్టేట్‌మెంట్ ఇస్తున్నాను. ఈ విషయంలో ఇప్పటికే ఒక థరో ఎక్సర్‌సైజ్ చేస్తాము. ఈ సంవత్సరంలో కనుక మనం చూస్తే, ఈ జిల్లాలో ఒక ప్రక్కన కరువు వచ్చింది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని ఈ స్టేట్‌మెంట్ చదవమని చెప్పండి. దీనికి సంబంధించి మిగిలిన విషయాలు ఏమైనా వుంటే, తరువాత మాట్లాడుకోవచ్చు, దానికి సమయం కేటాయించవచ్చు. కాని స్టేట్‌మెంట్ ముందర పెట్టి గంటలకు గంటలు డిస్కషన్ పెడితే, ఇట్ ఈజ్ నాట్ ప్రాపర్, ఈ రోజు టైమ్ సరిపోదు. స్టేట్‌మెంట్ అంటే, This is not proper. He has to read the statement. వుండండి స్పీకర్ గారూ, No. No. This is not part of the agenda. కాని సి.ఎం. గారు ఎప్పుడైనా ఈ స్టేట్‌మెంట్ ఇవ్వాలనుకున్నపుడు నాకు తెలిసిన పార్లమెంటరీ ఆనవాయితీల ప్రకారం ఎక్కడైనా కాని The Chief Minister will have to read out the statement. Well, రూల్స్ ప్రకారం ఆయన చదివిన తరువాత మేము క్లారిఫికేషన్స్ అడగడానికి వీలు లేదు అంటే మాకు అభ్యంతరం లేదు, మేము క్లారిఫికేషన్స్ అడగము. అందుకని ఆయనను చదవమని చెప్పండి.

CHAIRMAN: A statement by the Minister can be read out. It is also allowed when it is given extempore. Orally it can be allowed. If the Minister comes forward to make a statement it cannot be objected. If there is a combination of these two there cannot be any objection.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రూల్ వుంది...

CHAIRMAN: Where is the rule? You show me.

శ్రీ టి.జీవన్ రెడ్డి : ఈ రోజు ప్రత్యేకంగా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చ జరగాలని లిస్టెట్ ఎజండా లోని రూల్ 74 కాని, కాలింగ్ అటెన్షన్స్ కాని, 304లు కాని పోస్ట్‌పోన్ చేసి మనం గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చ కొనసాగిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాలో నెలకొని వున్న కరువు పరిస్థితులపై ప్రత్యేకంగా ప్రభుత్వం తీసుకోబోయే చర్యల గురించి స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఆయనను స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి. ఒక వైపు లిస్టెడ్ ఎజండాను పోస్ట్‌పోన్ చేసి, ఇంకొక వైపు ఎజండాలో లేని అంశంపై స్టేట్‌మెంట్ పేరిట చర్చకు ఉపక్రమించినట్లయితే, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై జరిగే చర్చకు అంతరాయం ఏర్పడే అవకాశం వుంది. దయచేసి, Let the Hon'ble Chief Minister be limited in reading out the statement.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, బి.ఎ.సి. మీటింగ్‌లో ఏమి జరిగింది అనేది ఒకసారి గౌరవ సభ్యులందరూ తెలుసుకోవలసిన అవసరం వుంది. జీరో అవర్‌లో గౌరవ స్పీకర్ గారు ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలవడం జరిగింది. అప్పుడు ఎజండాను కొంతవరకు రివైజ్ చేయడం జరిగింది. We have requested the Hon'ble Speaker to allow the Hon'ble Chief Minister to make a statement. For making a statement by the Hon'ble Chief Minister the Hon'ble Speaker has agreed and all the Floor Leaders have agreed. ఈ విషయాన్ని గౌరవ సభ్యులు తెలుసుకుంటే టైమ్ వృధా కాదు. రెండవది, స్టేట్‌మెంట్ ఇచ్చేటపుడు వున్న దాంట్లోనే చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. లేకపోతే స్టేట్‌మెంట్ చదవండి, మేము ఏమీ అడగమని అంటే, మేము చదివేసి కూర్చుంటాము. మన దగ్గర ప్రాక్టీస్ ఎట్లా వుందంటే స్టేట్‌మెంట్ చేసిన తరువాత క్లారిఫికేషన్స్ పేరుతో లెక్చర్లు ఇవ్వడం మొదలు పెడతారు. అప్పుడు గవర్నమెంట్ మళ్లీ చెప్పుకునే కంటే, ముందరే చెప్పాలనేది మా ఉద్దేశ్యం. The Hon'ble Chief Minister is ready to give statement.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

SRI D. SRINIVAS (Nizamabad): We do appreciate the gesture of the Chief Minister to make a statement.. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో అగ్రీ అయ్యారు అనే మాట గురించి లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్‌గారు అంటున్నారు. We have no objection to it. Let him come to the point. యాజ్ ఇట్ ~~ఈజ్~~ ~~ఈ~~వాళ న్యూస్ పేపర్ లో గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పేందుకు నెక్స్ట్ వర్కింగ్ డే రోజు తీర్మానం ప్రవేశపెట్టలేదనే క్రిటిసిజమ్ వచ్చింది. దాని విషయం చూడాలి. Making a statement is different from making discussion. ~~ఈ~~ పరిస్థితులలో నార్మల్‌గా మన సాంప్రదాయం ఏముందంటే, ఏ మినిస్టర్ గారైనా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే అదే చదువుతారు. గవర్నర్‌గారి అడ్రస్ కంటే పైన ఇది కాకుండా ...........

CHAIRMAN: No. We are not allowing discussion.

(అంతరాయం)

SRI D. SRINIVAS:అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు ప్రతిపాదించినట్లుగా వారిని చదివి కూర్చోమని చెప్పండి. After that we will agree to the proposal.

(డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి లేచి నిలుచున్నారు)

ఛైర్మన్ : మీరు రూల్ పొజిషన్ చెప్పండి.

Dr. Y.S. RAJASEKHARA REDDY: Rule 298. "A statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker but no question shall be asked at the time the statement is made." Yes. We will follow this. We will not ask any questions.

CHAIRMAN: This is a ruling given by the Hon'ble Speaker. A statement can be made by a Minister extempore or it can be read out and there cannot be any objection for combining of these two. The Hon'ble Chief Minister is ready to read out the statement. You cannot have any objection.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, the Leader of the Opposition has read out Rule 298. It is with regard to a Minister making a statement. If you look at Rule 23 (2) it is like this: "The discussion on the Address may be postponed in favour of a Government Bill or other Government business. అధ్యక్షా, అంత క్లియర్‌గా వున్నపుడు ఇలాగ రావడం చాలా బాధాకరం.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు చెప్పినట్లు, రూల్ 298 ప్రకారం ఫాల్ అవుదామని అన్నారు. we will follow this and we will not ask any question right now

Chairman : There is a ruling given by the Hon'ble Speaker

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఆయన ఎక్స్‌టెంపో స్టేట్‌మెంట్ అని స్పీచెస్ ఇచ్చుకుంటూ పోతే We will walk out. ఆయనను మాట్లాడుకోమని చెప్పండి.

(ట్రెజరీ బెంచెస్‌చే తీవ్ర అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: Rule 298 is very clear. A statement may be made by a Minister. ఎక్కడా కూడా రిటెన్ స్టేట్‌మెంట్ చదవాలని లేదు. అందుచేత చదవనైనా చదవవచ్చు, లేకపోతే ఓరల్‌గా కూడా స్టేట్‌మెంట్ ఇవ్వవచ్చు. గవర్నమెంట్ ఏ విధంగా స్టేట్‌మెంట్ ఇస్తుందో, దానికి కన్‌ఫైన్ అయి వుంటుంది కాని ప్రత్యేకంగా చదవాలని ఎక్కడా రూల్స్ లేవు. Statement has to be made by a Minister. The Hon'ble Chief Minister is rising and going to make a statement before the House in oral character.
మ.12.00

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: ఈ సభలో కాంగ్రెస్ పార్టీ వైఖరి చాలా ఆశ్చర్యంగా ఉంది.ఈ రోజు అనంతపురం జిల్లాలో భారీ వర్షాభావ పరిస్థితులవల్ల తీవ్రంగా రైతాంగం నష్టపోయారు. వారిని మేము ఉద్ధరిస్తామని సంచులు పట్టుకుని భిక్షాటనకు పోయినా కాంగ్రెస్‌పార్టీలెజిస్లేటర్స్ ......

( అంతరాయం )

ఈనాడు ముఖ్యమంత్రివారికి రిలీఫ్ ప్రకటించడానికివస్తే అది చదవాలనీ, కానీ ఒక్క ముక్క ముఖ్యమంత్రి ఎక్స్‌ట్రా మాట్లాడకూడదు, మాట్లాడితే వాకౌట్ చేస్తామని చెప్పడం ఎవరికీ అర్థం కావడం లేదు. వారు ప్రజల బాగు కోరే వారయితే, అనంతపురం జిల్లా గురించి చెబుతూ ఉంటే....

( అంతరాయం )

అనంతపురం జిల్లా ప్రజల బాగు కోరుతూ ముఖ్యమంత్రిగారు ఏదో ఒక ప్రకటనలో ఇంకా ఎక్స్‌ట్రాగా రెండు మాటలు చెబితే విని సంతోషపడాలి. అది పోయి మా మాదిరిగా అక్కడుండే ప్రజలు కూడా భిక్షం ఎత్తుకోవాలనే పరిస్థితి కోరుకోవడం మంచిది కాదని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: దాని గురించి చర్చకు సిద్ధంగా ఉన్నాము, కానీ ప్రియారిటి గవర్నర్ అడ్రస్ మీద మాట్లాడడానికి ఇవ్వాలని మా లీడర్ అన్నారు. స్టేట్‌మెంట్ చదివిన తరువాత సమయం కేటాయించమనండి, తరువాత దాని గురించి డిస్‌కస్ చేద్దామని అన్నారు. ఇంతలోనే చంద్రమోహనరెడ్డిగారు లేచి అనంతపురం జిల్లాలో రైతాంగానికి ఏదో చేస్తూ ఉంటే అడ్డుపడుతున్నామనే మాట వారనడం మంచిది కాదని తమ ద్వారా తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: శ్రీనివాస్‌గారికి ఇంకా సబ్జెక్ట్ తెలిసినట్లు లేదు. అనంతపురం జిల్లాలో రేపటి నుండి 48 గంటలు ధర్నా చేస్తాము. నేషనల్ హైవే అంతా స్తంభింపచేస్తామని సిపియం పిలుపును ఇవ్వడం, కాంగ్రెస్ పార్టీ దానికి సహకరిస్తామనడం జరిగింది. నేను నాలుగైదు రోజులు ఎక్సర్‌సైజ్ చేసి, నిన్న ఆల్‌పార్టీ లీడర్స్‌ని పిలిచి మాట్లాడిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తున్నాను. ఇది కూడా చాలా ముఖ్యమయినది. శ్రీనివాస్‌గారు తెలియకుండా అంటున్నారుతప్ప ఇంకోటి కాదు. ఇంత సమయాన్ని వృథా చేశారు. ఆ సమయంలో స్టేట్‌మెంట్ అయిపోయేది. మనం ఇంకొ బిజినెస్‌లోకి వెళ్లేవారము. అధ్యక్షా, తమరు ఈ హౌజ్‌లో ఉన్నారు. రాజశేఖరరెడ్డిగారు 5 సంవత్సరాలు లేరు. నేను ముఖ్యమంత్రి అయినప్పటి నుండి కంటెంట్స్ చదువుతున్నానుతప్ప స్టేట్‌మెంట్ ఎప్పుడూ చదవలేదు. అదే విధంగా ఒక సాంప్రదాయం ప్రకారంగా పోతున్నాము. ఎక్కడా కూడా చెప్పకూడదని లేదు. నేను బ్రీఫ్‌గా చెబుతాను. వారిని వినమనండి, ఇష్టం లేకపోతే ప్రశ్నలు అడగమనండి. నేను బ్రీఫ్‌గా చెబుతాను.

అనంతపురం జిల్లాలో ఇటీవల కాలంలో రెండు క్యాలమిటీస్ పెద్దవి చూసాము. కరువు తీవ్రంగా వచ్చింది. క్రితం సంవత్సరం వర్షాలు బాగా పడి దాని వల్ల పంటంతా చేతికి రాకుండా రైతులంతా పూర్తిగా నష్టపోయారు. అదేవిధంగా, గ్రౌండ్‌నట్ ఏ మాత్రం రాలేదు. 65 శాతం నుండి 70 శాతం వరకూ సెల్లింగ్ ఉంటే 65 శాతానికి తగ్గించాము, అంతేకాకుండా ఇవన్నీ చూసినా గడచిన 5 సంవత్సరాలుగా ఎక్కువగా ఇక్కడ కరువు వస్తోంది. ప్రతి సంవత్సరం దెబ్బ తింటున్నారు. దీనికిగాను కాంప్రహెన్సివ్‌గా ఒక స్ట్రేటజీ అన్వెన్స్ చేయబోతున్నాము. ఈనాడు షార్ట్‌టర్మ్, లాంగ్ టర్మ్ ఆలోచించాము. షార్ట్ టర్మ్ అయితే ఎవరికయితే క్రాప్ ఇన్సూరెన్సులు ఉన్నాయో, ఆ క్లెయిములన్నీకూడా వెంటనే ఎలిజిబుల్ పర్సన్స్‌కి ఇప్పించాలని చూస్తున్నాము. ఆ విధంగా మొత్తం క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ పూర్తి చేసి వెంటనే వారికి రావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది కాకుండా, ఇన్‌పుట్ పర్సంటేజ్ ఒక హెక్టారుకి రు.1,250 చొప్పున ప్రతిఒక్కరికి ఇవ్వాలని, ఎవరు నష్టపోయారో ఆ రైతులందరికి సన్నకారు, చిన్నకారు రైతులకు అందరికి ఇస్తామని చెబుతున్నాను. ఇది కాకుండా రేపు రాబోవు రోజులలో విత్తనాలు కావాలి, దాని కోసం వారంతా అవస్థ పడే పరిస్థితి వస్తుంది. అందుకు మార్చి 15 వరకూ వారికి సమయం ఇచ్చారు. ఎవరయితే విత్తనాలు కావాలని అంటారో వారు ముందుగా డిమాండ్ పెట్టుకుంటే వారికి అంతా ప్రభుత్వ విత్తనాలు సప్లయి చెయడం జరుగుతుంది. ఇది కాకుండా, ప్రైవేట్ సప్లయిస్ కూడా అక్కడ పొజీషన్ చేస్తున్నాము. ఆ విధంగా వారు ఏ సీడ్ కావాలంటే అది, ప్రభుత్వ సీడ్ అయినా, ప్రైవేట్ సీడ్ అయినా వారు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

అన్ని బ్యాంకులతో సమావేశం పెట్టాము. లోన్స్ అన్ని రీషెడ్యూల్ చేయిస్తున్నాము. కోఆపరేటివ్ లోన్స్ రీషెడ్యూలు చేయిస్తున్నాము. అవసరమయితే జిల్లా క్రెడిట్ ప్లాన్ సైజ్ పెంచి వారికి ఏ విధంగా రుణ సదుపాయం చేయాలో ఆ ఎక్సర్‌సైజ్ జరుగుతోంది. ఫ్రెష్ లోన్స్ ఇప్పిస్తున్నాము. అదే విధంగా పనికి ఆహారం పథకంలో ఇంకా అడిషనల్ రైస్ ఇప్పించి ఎక్కువగా అక్కడుండే కూలీలను ఆదుకోవాలని అనుకున్నాము. ఆ విధంగా వారిని ఆదుకుంటాము. మిగిలిన కొద్ది గ్రౌండ్‌నట్ గురించి మాట్లాడినట్లయితే, దానిని కొనడం ఈనాడు 70 శాతం నుండి 65 శాతానికి తగ్గించాము. ఈనాడు అక్కడంతా ఫారెన్ మెటీరియల్ రెండు శాతం నుండి నాలుగు శాతానికి పెంచి వాటిని కొనడం కోసం ఇచ్చాము. ఆయిల్ సీడ్ కార్పొరేషన్ దానిని కొంటుంది. ఈ విధంగా తాత్కాలికంగా మళ్లీ పంటలు వేయించి, రైతులను శాశ్వతంగా ఏ విధంగా ఆదుకోవాలనేది ఒక ప్రణాళికను తయారు చేస్తున్నాము.

ఈనాడు మొత్తం అనంతపురం జిల్లాలో 20 లక్షల ఎకరాల్లో పంటలు పెడితే కనీసం 1,50,000 నుండి 2,00,000 ఎకరాల వరకూ సాగయ్యే పరిస్థితి లేదు. వెట్‌ల్యాండ్ లేదు. దానికోసం ఆలోచిస్తే, టోటల్ ఎన్విరాన్‌మెంట్ మార్చాలి. ప్లాంటేషన్ విపరీతంగా తీసుకోవాలి. ఆ విధంగా మార్చకపోతేఆ ప్రాంతం అంతా చాలావరకూ ఎడారిగా మారే పరిస్థితి వస్తుంది. విశాలమయిన ప్రదేశం ఉందితప్ప అక్కడ వర్షపాతం చూసినట్లయితే 400 మి.మీ.కన్నా తక్కువని తెలియచేసుకుంటున్నాను. రానురాను వర్షపాతం తగ్గుతోంది. ఆ విధంగా కూడా వారు ఇబ్బందిపాలవుతున్నారు. దీనిని ఏ విధంగా బిల్డప్ చేయాలనేది చూస్తే, ఈ సంవత్సరం ఒక లక్ష ఎకరాలు డ్రై ల్యాండ్ హార్టీకల్చర్‌ని ఎక్కడయితే వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్స్ ఉన్నాయో, అక్కడ ప్రమోట్ చేయాలని అనుకుంటున్నాము. రాబోయే మూడు సంవత్సరాలలో మూడు లక్షల ఎకరాల్లో ఇది పెట్టాలని ఆ విధంగావారికి 5 సంవత్సరాల వరకూ అసిస్టెంట్స్ ఇవ్వాలని రు.127 కోట్లు ఈ డ్రై ల్యాండ్ అగ్రికల్చర్‌కి రాబోవు మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టాలని ఒక ప్రణాళికను తయారుచేసుకున్నాము.

మామిడి, సీతాఫలం, చింత చెట్లను పెట్టాలని అనుకున్నాము. అవయితే కరువుకు నిలబడి ఉంటాయి. ఒక్కోసారి వర్షాలు పడకపోయినా నిలబడి తట్టుకునే శక్తి ఉండే చెట్లు పెట్టాలని ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. చెట్లు పెట్టిన తరువాత వారు బ్రతుకుతెరువును చూసుకోవాలి. అందుకు సమస్యలు ఉంటాయి. కాబట్టి ఒక విధంగా ఆలోచించాము. ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి మొదట్లో పెట్టిన మెయిన్‌టెనెన్స్ కాకుండా రు.1000 ఎకరానికి ఇవ్వాలని ఆ విధంగా ఇచ్చి వారు ఇంటర్

కల్టివేషన్‌కాని, దానికి నీరు పోసుకునేందుకుగాని పెంచడానికిగాను ఇస్తున్నాము. అది కూడా చెట్లు ఎన్ని పెడతారో ఆ చెట్ల ప్రపోర్షనేట్ ప్రకారంగా రు.1000 ఆర్థిక సహాయం ఒక ఎకరానికి ఇవ్వడం జరుగుతుందని చెబుతున్నాను. రెండవవైపు చూసినట్లయితే, ఆ జిల్లాలో పెద్ద ఎత్తున చెట్లు ప్రమోట్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. దీనికి ఒక కార్యక్రమాన్ని ఆలోచించాము. అక్కడ స్మాల్ మార్జిన్ ఫార్మర్స్‌ని చూసినట్లయితే 7 ఎకరాల 50 సెంట్లు ఉంటే స్మాల్ ఫార్మర్ క్రిందకు వస్తున్నారు.ఆ విధంగా ఏడున్నర ఎకరాలకన్నా ఎక్కువ భూమి ఉన్న వారందరి గురించి ఆలోచించి వారికి ఒక కార్యక్రమం ఇస్తున్నాము. వారి భూమిలో 25 శాతం తప్పకుండా చెట్లను పెట్టమంటున్నాము. అవి కూడా వేప చెట్లు ఎక్కువగా పెడితే బాగుంటుంది. రాబోయే రోజులలో వీటికి ఎక్కువ డిమాండ్ ఉంది. ఆ విధంగా ప్రతి సంవత్సరం ఒక లక్ష చెట్లు పెట్టించాలని, ఆ విధంగా మూడు, నాలుగు లక్షల ఎకరాలు రావాలని కూడా ఆలోచిస్తున్నా ము.

ఒక ఎకరానికి రు.1500 సబ్సిడీ ఇవ్వాలని ఎందుకంటే వేపచెట్టు పెట్టుకున్న తరువాత కాయలవరకూ రావాలంటే కనీసం 9 సంవత్సరాలు అవుతుంది. 9 సంవత్సరాలు బ్రతకాలి కాబట్టి ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రు.1500 ఇవ్వాలని, ఎకరానికి 75 చెట్లు పెట్టాలని అనుకుంటున్నాము. ఆ విధంగా 75 చెట్లు పెడితే ఎన్ని బ్రతుకుతాయో, దాని ప్రకారంగా రు.20 చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని తెలియచేస్తున్నా ను. దీనివల్ల వారికి సర్వైవల్ వుంటుంది. ఈజీగా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుంది.ఈ విధంగా ఈ మూడు లక్షల ఎకరాలలో డ్రైల్యాండ్ హార్టీకల్చర్‌కానీ, మూడు లక్షల ఎకరాల్లో వేప చెట్లు పెట్టగలిగితే చాలావరకూ ఎకలాజీకల్ బ్యాలెన్స్ వస్తుంది. ఎన్విరాన్‌మెంట్ మారుతుంది. వర్షాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది కాకుండా ఫారెస్ట్ కవర్ క్రింద 75,000 హెక్టార్లు షుమారు మూడు సంవత్సరాల్లో అంతాౖటీట్‌మెంట్ ఇవ్వాలని అనుకుంటున్నాము. దానికి రెండు కోట్లు అవుతుంది. వేప చెట్లు, చింత చెట్లు, గానుగ చెట్లు, ఉసిరి చెట్లు ఇటువంటిచెట్లు ఎక్కువ పెట్టాలని ఒక ప్రణాళికను తయారు చేసుకుంటున్నాము. ఇది కూడా ఇంప్లిమెంట్ చేస్తామని తెలియచేస్తున్నాను. 1 లక్ష ఎకరాల్లో 25,000 ఎకరాలు డ్రిప్ ఇరిగేషన్ పెట్టాలని అనుకుంటున్నాము. 66 శాతం, 2/3వ వంతు సబ్సిడి ఇస్తున్నా ము. ఆ విధంగా 25,000 ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ పెడతామని తెలియచేసుకుంటున్నాను.

ము.12.10

అందులో కూడా ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి ప్రియారిటీ ఇస్తున్నాము. ఆ విధంగా ప్రియారిటి ఇచ్చి వారిద్వారా పనిచేయిస్తామని తెలియజేస్తున్నాను. ఆ జిల్లాలో మొత్తం భూసారమంతా కొట్టుకుపోయింది. సాయిల్ ఇరోజన్ జరిగింది. దీని కోసం చేసిన మైక్రో న్యూట్రెంట్ సప్లిమెంటేషన్ కోసం సాయిల్ అనాలసిస్ చేస్తున్నాము. ఆ ప్రాంతం వారిని ఏ విధంగా ఆదుకోవాలా అని ఒక ప్రణాళికను తయారు చేస్తున్నాము. ఈ రోజైతే 500 వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్స్ ఉన్నాయి. దీనికి మరో మూడు వందలు కొత్తగా ఇస్తున్నాము. టోటల్‌గా 800 వాటర్ షెడ్ డెవలప్‌మెంట్‌ని ఇంకా సమర్ధవంతంగా పనిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రూ.38 కోట్లను తక్షణమే డి.ఎఫ్.ఐ.డి.తో గానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో గానీ, మనంగానీ సాంక్షన్ చేస్తున్నాము. 'నీరు–మీరు' కార్యక్రమం క్రింద రూ.20 కోట్ల ఆర్థిక సహాయం చేస్తున్నాము. ఈ డబ్బుంతటని చెక్‌డ్యామ్‌లకు వినియోగించి, సబ్ సర్ఫ్ డ్యామ్‌లను కట్టడానికి స్ట్రక్చర్స్ కట్టడానికి ఆదేశాలు ఇస్తున్నాము. టెండర్లను పిలిచి, ఎక్కడా అవినీతికి తావు లేకుండా పూర్తిగా జయప్రదం చేయడానికి, అన్ని వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టడానికి నిర్ణయించి ముందుకు పోతున్నాము. పనికి ఆహారం పథకం క్రింద రైస్ కూడా యాడ్ చేసుకొన్నాము. ఆ విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేస్తున్నాను. డెయిరీ కోసం, షీప్ డెవలప్‌మెంట్ కోసం, పౌల్ట్రీ కోసం

రూ.5.20 లక్షలు ఇస్తున్నాము. దీనిని పెట్టి ఇక్కడ డెవలప్‌మెంట్ చేస్తానుని తెలియజేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, పి.ఎ.బి.ఆర్. డ్యామ్ వర్క్స్, హెచ్.ఎల్.సి. వర్క్స్, జి.బి.సి. బైపాస్ కెనాల్ ఇవన్నీ మైనర్ ఇరిగేషన్ కోసం రు. 35 కోట్లు ఈ సంవత్సరం ఇస్తున్నాము. వీటన్నిటిని ఖర్చు చేస్తామని తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకి బ్రీచెస్ అయిన వాటిని రెస్టోర్ చేస్తాము. ఒక చెరువుకి, ఒక చెరువుకి కెనాల్ తేయగల్గితే చాలా వరకు ఉపయోగం ఉంటుంది. పోయిన సంవత్సరం నీరు మీరు కార్యక్రమం అనంతపూర్ జిల్లాలో బాగా జరిగింది. దాని పర్యవసానంగానే గ్రౌన్డ్ వాటర్ పెరిగింది. రబీ సీజనులో ఒకటిన్నర లక్షల నుండి రెండు లక్షల వరకు పంట వేసుకోగలిగారు. ఇది శుభ పరిణామమని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం కూడా ఈ పనులు చేయగల్గితే రాబోయే సంవత్సరాల్లో ఇంకా ఇంప్రూవ్ అవుతుందని తెలియజేస్తున్నాను. హంద్రీ – నీవా నదిపై కాన్సంట్రేషన్ పెడుతున్నాము. దీనిపైన ఎట్లా ఖర్చు చేయాలన్నది బడ్జెటులో చేస్తున్నారు. దాని కంటే ఎక్కువగా ఖర్చు చేసి ఈ ప్రాజక్టు పూర్తి చేసుకొంటాము. ఇక్కడున్న సభ్యులందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. రైతులు, ప్రజలు బాధల్లో, ఇబ్బందుల్లో ఉన్నారు. వారికి మనో ధైర్యం ఇవ్వాలి. వారిని చైతన్య వంతులను చేయాలి. ఆ విధంగా తయారుచేసి ముందుకు తీసుకువెళ్లాలి. అందుకని ఒక ప్రక్క షార్ట్ టర్మ్ తీసుకొన్నాము. విత్తనాల కోసం ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇచ్చాము. ఇవన్నీ కూడా వేరే విధంగా ఆస్థులపై ఖర్చు చేయాలని అనుకొన్నాము. కానీ నేడు అనంతపురంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల, ఇంకా ఇప్పుడు కూడా సబ్సిడీ ఇస్తున్నాము. ఆ విధంగా వారిని తాత్కాలికంగా ఆదుకొంటూనే, శాశ్వతంగా ఆ జిల్లా కరువు బారిన పడకుండా ఉండేట్లు చేస్తున్నాము. అందునిమిత్తమే చెట్లు నాటిస్తున్నాము. వాటర్ కన్జర్వేషన్ చాలా పెద్దఎత్తున చేయడం, సాయిల్ ఇరోజన్ పూర్తిగా కంట్రోల్ చేయడం, సాయిల్ ఫెర్టిలిటీని పెంచడం చేస్తున్నాము. ఇటువంటి కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉంది. అనంతపూర్ ఆంధ్ర రాష్ట్రంలో డి.పి.పి. ప్రాజక్టు ఉన్న ఒకే ఒక జిల్లా అని తెలియజేస్తున్నాను. దీని గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కోఆర్డినేట్ చేస్తున్నాము. వారితో సంప్రతించి అక్కడ నుండి డబ్బులు తీసుకువచ్చి ఇంకా ఏమేమి పనులు చేయాలో చేస్తాము. గడచిన మూడు సంవత్సరాలుగా అనేక విధాలుగా సహాయం చేశాము. అయినా పరిస్థితి అంత మెరుగ్గా లేదు. అందుకని స్పెషల్ ప్యాకేజీని అనౌన్స్ చేసి యింప్లిమెంట్ చేస్తాము. నేను మీ అందరికీ విజ్ఞప్తి చేసేదేమంటే, అక్కడ ఉన్న ప్రజలను అదరకొట్ట వద్దు. వారికి ధైర్యం ఇవ్వండి. వారిని చైతన్యవంతులను చేయండి. ఇటువంటి జిల్లాను ఆదుకోడానికి అందరం కలిసి ఐకమత్యముతో ముందుకు వెళ్లి అక్కడ అభివృద్ధి చేద్దామని తెలియజేస్తున్నాను. ఆ విధంగా మీరంతా సహకరిస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకొంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను ఒక విషయం చెప్పడం మర్చేపోయాను. అనంతపురం జిల్లాలో తలపెట్టి బంద్ కాల్‌కి సి.పి.ఎమ్. కాంగ్రేస్ పార్టీలు సపోర్టు చేస్తున్నాయి.. బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కి వచ్చే జాతీయ రహదారిపై రేపు రాస్తా రోకో నిర్వహించాలని అనుకొంటున్నారు. నేను అపీల్ చేసేదేమంటే, ఆ రాస్తా రోకో వల్ల ట్రాఫిక్ స్థంభించి పోతే లేనిపోని సమస్యలు వస్తాయి. మనం ఉన్న పరిస్థితుల్లో అనంతపురం జిల్లాకి ఏమి చేయగల్గుతామో, మ్యాగ్జిమం చేశాము. నా అపీల్‌ని స్వీకరించి, బంద్ కాల్‌ని విత్‌డ్రా చేసుకొంటే పూర్తిగా ప్రశాంత వాతావరణం ఏర్పడుతుంది. అందరూ ఈ విషయంలో సహకరించాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆఖరులో రేపు తలపెట్టిన బంద్ కాల్ విషయమై చేసిన సూచనపై మాట్లాడుతాను. అన్నిటికంటే ముఖ్యంగా అక్కడున్న సమస్యపై మీరేదో కొంత మేలు చేస్తామని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశంలో, అనంతపూర్ జిల్లాలో డెజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంని యింప్లిమెంట్ చేయాలని పి.వి. నర్సింహారావు గారి హయాంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, డిక్లేర్ చేయబడింది. దీనికి ఎంత ఎక్కువ చేస్తే అంత మంచిది. ఇప్పుడు

ఇమ్మీడియట్‌గా అక్కడున్న అవసరాలు ఏమిటి? ఆ ఒక్క జిల్లలో గడచిన సంవత్సరంలో 74 మంద రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అంటున్నాము. మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వం అంటున్నారు. కనీసం ఈ ఒక సంవత్సరమైనా కరెంటు దాడులు, కరెంటు బకాయిలు ఆపమని అంటున్నాము. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయమంటున్నారు. ఆ జిల్లాకి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు కనీసం రూ.2500లు ఎకరానికి ఇవ్వమంటే, మీరు రూ.1250లు హెక్టారుకి ఇస్తామని అంటున్నారు. అంటే రూ.500లు ఎకరానికి ఔతుంది. గడచిన ఇన్ని సంవత్సరాలుగా వరుసగా అన్యాయానికి గురౌతున్న పరిస్థిత్తుల్లో రూ. 500లు ఎకరానికి ఇస్తే ఆ జిల్లా రైతాంగానికి ఏ విధంగా సరిపోతుంది. Are you satisfied? అక్కడున్న స్థానిక పార్టీలు, కమ్యూనిస్ట్ పార్టీ, కాంగ్రేస్ పార్టీలు కానీ శ్యాటిస్‌ఫై అయ్యే పరిస్థితులు లేవని సవినయంగా మనవి చేస్తున్నాను. కాబట్టి, 40 గంటల రాస్తా రోకో యధాతధంగా అనుకొన్నమేరకే జరుగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇప్పుడు గవర్నరు ప్రసంగంపై మాట్లాడతాను. అధ్యక్షా, రాష్ట్ర గవర్నరు శ్రీ రంగరాజన్ గారు ఈ నెల 15వ తేదీన ఈ రాష్ట్ర శాసనసభ్యులను ఉద్దేశించి ప్రశంగించారు. ఆయన బాగా విషయ పరిజ్ఞానం ఉన్న వారు. ఒక రినౌన్డ్ ఎకానమిస్ట్. ఆయనచే ఇటువంటి ప్రసంగం చదివించడంలో, ఆయన, కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌గా, ఆయన చేయాల్సిన బాధ్యత నిర్వహించారే తప్ప వేరే కాదు. ఆయన మనస్సు చాలా బాధ పడి ఉంటుంది. అందులో ఏ మాత్రం అనుమానం లేదు.

(అంతరాయం)

నాతో చెప్పారా అని అంటున్నారా ? నాతో చెప్పవలసిన పని లేదు. ఆయన ముఖాన్ని ఆ రోజు చూసి ఉంటే ఖచ్చితంగా అర్ధమౌతుంది. మీరు చూడలేదా? సభలో కరెంటు పోయినప్పుడు ఆయన బాధ ఎంత భయంకరంగా ఉందో మీరు గమనించలేదా? ప్రతిదీ చెపుతారా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలో 48 గంటల బంద్ తలపెట్టడం జరిగింది. అక్కడున్న ప్రజల బాధ చూసి ఆల్ పార్టీల వారిని పిలిపించారు. ఒక స్టేట్‌మెంట్ చదివారు.
మ.12.20

నేను అనేది ముఖ్య మంత్రి గారికి, మీరు చెప్పిన స్టేట్‌మెంట్ బంద్ విత్ డ్రా చేసుకునేంతగా వుందా? మీ అంతరాత్మను అడగండి. ఎఫెక్టివ్‌గా వుందని అనుకోవడం లేదు. కనీసం మీ అంతరాత్మను అడగండి . అందుకని దయచేసి మీరు దీనిలో చూసినట్లయితే ఇమీడియట్‌గా రిలీఫ్ వచ్చే స్టెప్స్ ఏమీ లేవు, కాబట్టి దానిని మరొకసారి పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, రాజకీయ పార్టీలే ఆ విధంగా ఆలోచిస్తే నేను చెప్పలేను. కాంగ్రెసు పార్టీ హయాములో వున్నప్పుడు 1994 లో రూ. 500 హెక్టారుకు యిచ్చారు. రూ. 200 యిస్తున్న మేము ఇప్పుడు రూ. 500 చేశాము. అదే విధంగా ఈ రోజు యిచ్చిన ప్యాకేజ్‌లో మీరు చూస్తే ఈ సంవత్సరం రూ. 236 కోట్లు ఒక జిల్లా పేరిట ఖర్చు పెట్ట బోతున్నాము. అదే విధంగా రాబోయే 3,4 సంవత్సరాలలో రూ. 383 కోట్లను నేను యిచ్చిన ప్యాకేజీలో ఖర్చు పెట్టబోతున్నాము. ఇంత వరకూ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక ఈ విధంగా చేయడం జరిగింది. ఏ అసెంబ్లీ అయినా యింత పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేసినది ఎప్పుడూ లేదు. ఈ రోజు వేరే జిల్లాలలో కూడా కొన్ని ఇబ్బందులు వున్నాయి. మనం ఇన్‌పుట్ సబ్సిడీ యివ్వాలి. కానీ డిడిపి జిల్లా అనే ఉద్దేశ్యంతో ఈ రోజు అనంతపురం జిల్లాను ప్రత్యేకంగా గుర్తించే ఈ డెసిషన్ తీసుకున్నామని తెలియజేస్తున్నాను.

మీ అందరూ కూడా అక్కడ ఆత్మ హత్యలు చేసుకుంటూ వుంటే వారికి ధైర్యాన్ని యిచ్చే విధంగా ముందుకు ఏవిధంగా పోవాలో ఆ విషయం చెప్పకుండా వారికి పిరికితనాన్ని చెపుతున్నారు. కావాలని ఆత్మ హ త్యలను ప్రోత్సహించాలని చూస్తున్నారు. ఇది మంచిది కాదు. అదే విధంగా ఈ రోజు మీరు చూస్తే వీళ్లు చేసే పని కనిపిస్తుంది. నిన్న మొన్న నేను అందరినీ పిలిపించి మాట్లాడాను. నేను న్యాయం చేయాలని ప్రయత్నం చేస్తూ వుంటే , ఆర్థిక ఇబ్బందులు వున్నా అనంతపురం జిల్లాను ఆదుకోవాలని ఈ నిర్ణయం తీసుకున్నాను. మీరు భిక్షాటన చేసి అనంతపురం జిల్లాను దాని ఆత్మగౌరవం దెబ్బతీసే పరిస్థితికి తెస్తున్నారు తప్ప యింకోటి కాదని తెలియజేస్తున్నాను. ఇలాంటి ప్రవర్తన వద్దు. రాజకీయం వద్దు. అందరం కలిసి పని చేద్దాం . అనంతపురం జిల్లాను ఆదుకుందాము. దానిని ఆదుకోవడానికి మీ అందరికంటే ముందు నేనే వుంటానని తెలియజేస్తున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. According to Kaul and Shakdher, at page 208-- '"Discussion on the Governor's Address is generally not interrupted during the course of sitting of the House by any other business. Only business of formal character can be transacted on these days before the House commences or continues the discussion on the Address." కాని ఇంతవరకూ మీరు థేంక్స్ గివింగ్ మోషనుకు డిస్కషను మొదలు పెట్టారు. థేంక్స్ గివింగ్ డిస్కషన్‌కు ప్రపోజ్ చేశారు, సెకండ్ చేశారు. ప్రపోజ్ అయిపోయింది. సెకండ్ అయిపోయింది. మధ్యలో స్టేట్‌మెంటు ఇచ్చారు. మళ్లీ మధ్యలో ఎలవ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎమోషనల్ స్టేట్‌మెంటు ఇస్తున్నారు. మీరు రూలింగ్ ఇవ్వండి.

( అంతరాయం)

CHAIRMAN: It is all over. There is no point in now giving a ruling.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- ఇప్పుడంటే ఏదో జరిగిపోయింది. ఇది సాంప్రదాయం కాకూడదు అని మిమ్మల్ని రూలింగ్ ఇవ్వమని అడుగుతున్నాను. ఎందుకంటే ఆత్మహత్యలు చేసుకున్నారు. కరువు పీడిత ప్రాంతం కాబట్టి, ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంటు ఇస్తే, దానిని అబ్జెక్టు చేస్తే, తప్పుడు అర్థం వస్తుందని, నేను ఊరికే కూర్చున్నాను. అది అయిపోయింది. మళ్లీ డిస్కషను మొదలయింది. మళ్లీ లేచి ముఖ్యమంత్రి గారు ఎమోషనల్ స్టేట్‌మెంటిచ్చారు. ఇవన్నీ సాంప్రదాయానికి విరుద్ధంగా ఉన్నాయి కాబట్టి మిమ్ములను రూలింగు ఇవ్వమని అడిగేను. అది మీ ఇష్టం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- మైసూరా రెడ్డి గారూ ఎవరు చేశారండీ యిది? నేను స్టేట్‌మెంట్ యిచ్చాను. నాలుగు రోజుల నుంచి ఈ స్టేట్‌మెంట్ గురించి చాలా వరకు, జిల్లాలలో ఆందోళన కరంగా వుందని, అదేవిధంగా యాజిటేషన్ టేకప్ చేశారని నాలుగు మీటింగులు నేను మా వాళ్లతో పెట్టుకున్నాను. తరువాత ఆల్ పార్టీ మీటింగు పెట్టి మీ అందరినీ పిలిపించి , అధికారులతో కూడా మాట్లాడి సాధ్యమైన పనులు ఎంతవరకూ చేయాలో నేను స్టేట్‌మెంట్ ఇస్తానని నేను వచ్చాను. స్టేట్‌మెంట్ యిస్తే మీరు వద్దు అంటున్నారు.

ఈ హౌస్‌లో ఒకసారి హౌస్ సాంప్రదాయాలను ఆలోచించండి . హౌస్‌లో భిక్షాటన చేయడం కరెక్టా? ఇక్కడ భిక్షాటన చేసే పరిస్థితి మీ పార్టీకి వచ్చింది అంటే , మళ్లీ ఇక్కడకు వచ్చి ఇది తప్పు అని మాట్లాడుతున్నారు అంటే ఈ హౌస్ ప్రతిష్టను మీరు దిగజారుస్తున్నారు.

అనంతపురం జిల్లాలో వుండే ప్రజానీకాన్ని పూర్తిగా వారి మనో ధైర్యాన్ని దెబ్బ తీస్తూ మీరు చేసే ఈ భిక్షాటన వల్ల వారు బాగుపడతారా ? వాళ్లకు ధైర్యం యివ్వండి. ఇవ్వమని అడిగింది ఎవరు? రాజ శేఖర రెడ్డి గారూ అది నేను ఆయన అపీలు చేస్తే చెప్పాను. నేను ఆయన చెప్పక పోతే నేను మాట్లాడానా? నేను మాట్లాడాను. మీరు మేము చేయము అన్నారు. నేను గమ్మున కూర్చున్నాను. మళ్లీ నరసింహయ్య గారు లేచి నా అంతరాత్మను అడగమన్నారు. నేను అందుకే చెప్పాను. ఈ రోజు మీరు చేసేది రాజకీయం తప్ప ఇంకోటి కాదు. మీ పార్టీ ఎప్పుడూ ఏమీ చేయలేదు. వారిని మరీ వాళ్ల మనో ధైర్యాన్ని దెబ్బతీయకుండా దయ చేసి ఆ జిల్లాను కాపాడుకుందాం . అనవసంగా దెబ్బతీసే రాజకీయం చేయవద్దని చెప్పాను. మీకు ఎంత ఇంట్రెస్టు వుందో మాకు వుంది. నిన్న అందరూ అడిగారు. ఆ అడిగిన వారు ఈ రోజు హౌస్‌లో లేరు. ఎవరిది ప్రేమ. మీది కపట ప్రేమ. మీకు రాజకీయాలు కావాలి మాకు సమస్య పరిష్కారం కావాలి అందుకని అడిగాము తప్ప ఇంకోటి కాదని తెలియజేస్తున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- నేను సంప్రదాయం గురించి రూలింగు ఇవ్వమని అడిగేను. మాకు కపట ప్రేమే ఉంది. ముఖ్యమంత్రి గారికి మంచి ప్రేమ, అమిత ప్రేమ ఉందనుకుంటున్నాను. నేను కాదనడం లేదు. మరి ఏ ప్రభుత్వం చేయలేదని వారు బిక్షాటన చేస్తే నేను కాదనడం లేదు. నేను ఒకటే మిమ్ములను సూటిగా అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారికి అంత ప్రేమ, అభిమానం ఆ ప్రాంతం మీద ఉంటే ఈ భిక్షాటన కార్యక్రమం వాళ్లు అనంతపురం జిల్లాలో గత చాలా రోజులుగా చేస్తున్నారు. గత 10వ తేదీ వరకూ చేశారు. మరి శాసనసభ సమావేశం అయిన తర్వాత ఇది గవర్నరు అడ్రెస్ అయిన తర్వాత నాకు తెలియదు. గవర్నరు అడ్రెస్ అయిన తర్వాత నిన్న బిజినెస్ జరిగింది. ఈరోజు గవర్నరు స్పీచి థేంక్స్ గివింగ్ కోసం ప్రారంభం కాకముందే ఎందుకు స్టేట్‌మెంటు ఇవ్వలేదు? నేనేమీ వద్దన లేదు. మిమ్మల్ని రూలింగు ఇవ్వమని గాని, I am not going to the subject. ముఖ్యమంత్రి గారు ఈ సభలో సంప్రదాయం నిలుపవలసిన వ్యక్తి. ఈ సభా నాయకుడు. వారు పాటించాలి గాని, ఎవరో సభ్యుడు చేశారని, అది నేను చేస్తాను అంటే అది మీ ఇష్టం. మీరు ఏం రూలింగు ఇస్తారో ఇవ్వండి.

CHAIRMAN: Ruling shall be given. Rajasekhara Reddy Garu, please continue.

## గవర్నరు ప్రసంగంపై ధన్యవాద ప్రతిపాదనపై చర్చ
(కొనసాగింపు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, గవర్నరు అడ్రెస్ పైన ఈ పుస్తకము. ఇందులో గవర్నర్ గారి ప్రసంగం చూస్తే ఇందులో ఆయన గారు మాట్లాడిన కొన్ని ముఖ్యమయిన అంశాల గురించి కొన్ని మాటలను గూర్చి, అంశాలు చాలా వున్నాయి వాటి గురించి నేను మాట్లాడుతాను. ఆయన మాట్లాడిన విషయాలు వీలైనంతవరకు సత్య దూరాలు. లేదా అర్థ సత్యాలు.

రెండవ పేజీలో వయోజన విద్యకు కూడా నా ప్రభుత్వం కట్టుబడి వుంది అని వుంది. పేరుకు ఆయన ప్రభుత్వం , ఆ ప్రభుత్వం నిజానికి చంద్రబాబు నాయుడిగారిది . ఈ లక్ష్యానికి వున్న ప్రాముఖ్యత దృష్ట్యా పాఠశాల విద్యను పదవ తరగతి వరకు తప్పనిసరి చేస్తూ ఒక శాసనాన్ని తీసుకురావడానికి ఉద్దేశించడమైంది.

అధ్యక్షా, నాకు రాజ్యాంగం గురించి తెలుసు . భారత రాజ్యాంగంలో 'free and compulsory education till one achieves his age of 14 years' అన్నారు. That is a directive principle eshrined in the Constitution. ఇవ్వాళ కొత్తగా ఎందుకు శాసనం? ఏదో ఒక విషయాన్ని మళ్లీ మళ్లీ మేము చేస్తున్నామని చెప్పడం తప్ప మరొకటి కాదు.

ఈ బాధ్యతను నెరవేర్చడం కోసం రాష్ట్ర చరిత్రలో యిది వరకు లేనంత సంఖ్యలో విద్యా సంస్థలను నెలకొల్పడానికి ఈ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామంలో ఒక కిలో మీటరు దూరంలోపల ఒక ప్రాథమిక పాఠశాలను, మూడు కిలో మీటర్ల లోపల ఒక ప్రాథమిక ఉన్నత పాఠశాలను, అయిదు కిలో మీటర్ల లోపు ఒక ఉన్నత పాఠశాలను నెలకొల్పేట్లు చూడటం అవుతుందా? ఎవరు, వీళ్లా? వీరు కాదు 11 వ ఫైనాన్స్ కమిషన్ డ్రాఫ్ట్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపితే ఆ డ్రాఫ్ట్ పైన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఒక క్యాబినెట్ సబ్ కమిటీ ఒక రెకమెండేషన్ యిచ్చింది. ఈ విధంగా 3,5 కిలో మీటర్ల దూరంలో ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు నెలకొల్పడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే దానికి సంబంధించిన 60 శాతం ఖర్చు అటు కేంద్ర ప్రభుత్వం గానీ, ఇటు స్థానిక సంస్థలు గానీ పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదు అన్నారు. అంటే ఎవరయినా మేలు చేస్తే ఆ మేలును మీ ద్వారా వచ్చాయని చెప్పుకోవడానికి మాత్రం మేము మా శాయశక్తులా చేశామని చెప్పకనే చెపుతున్నారు. దీని క్రింద రెవిన్యూ డివిజనులో ఒక ఇంజనీరింగు కళాశాలను, ప్రతి జిల్లాలో ఒక వైద్య కళాశాలను నెలకొల్పడం, ఒక దంత వైద్య కళాశాలను నెలకొల్పడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించడం అయింది. మరి వాటి నుంచి బయటకు వచ్చిన వాళ్ల ఉద్యోగాల సంగతి వారికి అవసరం లేదు. వారు పట్టించుకోవడం లేదు.

మ.12.30

అధ్యక్షా, 6వ పేజి మధ్యలో, రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలలో సగటు ఉత్తీర్ణత 65 శాతం ఉండగా, సాంఘిక సంక్షేమ నైవాసిక జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం 49 శాతంగా ఉండడం అత్యంత ముదావహం . అంటే రాష్ట్రంలో జనరల్ యావరేజ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో 16 శాతం తక్కువగా ఉండడం ముదావహం అంటే సాంఘిక సంక్షేమం పైన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఖచ్చితంగా అర్థం అవుతుంది. పేజి 9లో రైతుల ఇబ్బందులను, వ్యవసాయ నష్టాలను తగ్గించడానికి నా ప్రభుత్వం సాధ్యమైన అన్నీ చర్యలను తీసుకున్నది. అందుకే ఒక్క అనంతపురం జిల్లా మటుకే పోయిన సంవత్సరంలో 74 ఆత్మహత్యలు చేసుకున్నారు. మరి కొంత క్రిందకు వస్తే ఫుడ్ ఫర్ వర్కు గురించి మాట్లాడుతున్నారు, సకాలంలో తీసుకున్న ఈ వ్యవసాయ కార్మికుల ఇబ్బందులను ఉపశమింపజేసి, పనికోసం వలస వెళ్లిపోవడాన్ని నిరోధించినందుకు మాకు ఎంతో సంతోషం కలిగించింది. అంతకంటే ముందు 12.98 కోట్ల పనిదినాలని కాకిలెక్కలు చెబుతున్నారు. ఈ పనికి ఆహార పథకంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు, లేకపోతే స్థానిక నాయకులకు చాలామందికి నాకు తెలిసి ఎక్సివేటర్ వుంది. ఒక ప్రొక్లైన్ కాని జెసిబి కాని వున్నాయి. వాటితో ఎప్పటికప్పుడు ఏ విధమైన చిన్న మట్టి పనులు వస్తాయి, ఏ మేరకు కూలీల నోళ్లలో దుమ్ముకొట్టి మేమే పని చేసుకొని సంపాదించుకుందామని ఆలోచనతో పెట్టుకున్న ఆ ప్రొక్లైన్‌తో పనులు చేయించుకుంటూ 12.98 కోట్ల పని దినాలని చెప్పి కాకిలెక్కలు చెబుతారు. గడిచిన 3 సంవత్సరాలలోనే ఒక్క హైద్రాబాదులోనే 300 స్లమ్స్ పెరిగాయి, అంతకు ముందు 700 స్లమ్స్ వుంటే ఇప్పుడు వెయ్యి స్లమ్స్ అయ్యాయి.

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, స్మాల్ కరక్షన్, గౌరవ సభ్యులు రాజశేఖరరెడ్డిగారు తెలుగు కాపీలో ఇంటర్‌మీడియట్ ఎగ్జామినేషన్స్ రిజల్ట్సు గురించి చెప్పారు. ఇంగ్లీష్‌కాపీలో 65 శాతం అని పడింది, ఇట్‌ఈజ్ ఓన్లీ క్లరికల్ మిస్టేక్, సారీఫర్ క్లరికల్ మిస్టేక్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం జనాభా 15లక్షల మంది వుంటే అందులో 5 లక్షల మంది ప్రవాసులు మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన వాళ్లే. ఆ జిల్లాలో ఉండడం లేదు పొట్టచేత పట్టుకొని హైద్రాబాదుకో లేక మరొక ప్రాంతానికో వస్తున్నారు. కాబట్టి ఒక్క హైద్రాబాదులోనే గడిచిన మూడు సంవత్సరాలలో 300 స్లమ్స్ పెరిగాయి. మహబూబ్‌నగర్ జిల్లాను ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్నారు, మాకు ఏమి అభ్యంతరం లేదు. శాశ్వత కరువు నివారణ కోసం చెట్లు పెంచుతాము, మరొక టి చేస్తామని , ఇప్పుడే అనంతపురం జిల్లా గురించి చెప్పారు. అదే విధమైన కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లాలో ఎందుకు చేయరని, మీ ముందు ఉంచుతున్నాను. పేజి 11లో ఈ ప్రభుత్వం శ్రమకోర్చే రైతుల

ప్రయోజనాలను తమ ఎజెండాలో అగ్రస్థానంలో ఉంచింది. 2000 2001 పంటకాలంలో 71 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించడంలో అత్యున్నత రికార్డును సాధించడంతో ఆంధ్రప్రదేశ్ విశిష్ట స్థానాన్ని అధిరోహించింది. ఎక్కడ నుంచి సేకరించారు ఈ 71 లక్షల టన్నుల బియ్యాన్ని ? ట్రేడర్సు నుంచి సేకరించారు. రైతులకు ఏమో గిట్టుబాటు ధర సంగతి దేవుడు ఎరుగు కనీసం మద్దతు ధర కూడా రాలేదు. వరి పండించిన రైతుకు ప్రభుత్వం కనీస మద్దతు ధర వారికి ఇప్పించలేకపోయినందువల్ల 20002001 సంవత్సరంలో కనీసం 900 కోట్ల రూపాయలు నష్టపోయారు. మహిళల గురించి మాట్లాడుతూ సిల్కు ఉత్పత్తి పట్టు పరిశ్రమ విషయంలో 6.3 లక్షలకు పైగా ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం మరి సిల్కు గూడ్లకు గడిచిన 2,3 సంవత్సరాలుగా రేట్లు విపరీతంగా తగ్గిపోతుంటే దానిని కొంచెము కూడా పట్టించుకోలేదు. 12వ పేజీలో, సహకార పరపతి విధానాన్ని పునర్ వ్యవస్థీకరించి, దానిని సులభతరం, సమర్థవంతం, బాధ్యతాయుతం చేయడానికి నా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది. నాదగ్గర ఒక రిపోర్టు వుంది వరంగల్ జిల్లాకు సంబంధించిన సహకార పరపతి విధానానికి సంబంధించి , అగ్రికల్చర్ క్రెడిట్‌యొక్క అవసరం 120 కోట్ల రూపాయలు వుంటే స్టేట్ లెవెల్ బ్యాంకర్సు కమిటి మీటింగ్ ప్రకారం కేవలం 7 కోట్ల రూపాయలు రైతులకు డిస్‌పర్సు చేశారు. ప్రభుత్వం ఇస్తున్న పరపతి సరిపోతుందనా లేకపోతే ప్రభుత్వ పరపతి విధానం బాగుందని అనుకుంటున్నారా? అందుకనే ఈ రైతులు ఫోర్సుడు గోటు మనీ లెండర్సు. వారి దగ్గర ఎగ్జారిబిటెంట్ రేట్ ఆఫ్ ఇంటరెస్టుకు డబ్బులు తీసుకొనివస్తున్నారు. అల్టిమేట్‌గా ఆత్మహత్యలకు బలి అవుతున్నారు. 13వ పేజీలో ప్రాజెక్టుల గురించి చెప్పారు, ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా భావించి నిధులు సమకూర్చవలసిందిగా నా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో నిర్విరామంగా సంప్రదిస్తున్నది. 2,3,4 సంవత్సరాల నుంచి ఇదే చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమో ఎట్టి పరిస్థితిలలోను ఇది జాతీయ ప్రాజెక్టుగా తీసుకోమని నిర్ద్వంద్వంగా చెబుతూ వుంది. మళ్లీ నిర్విరామంగా సంప్రదిస్తున్నామని చెబుతున్నారు. మిగిలిన ప్రాజెక్టులు పేర్లు అన్నీ సరిగ్గా చూస్తే రిపిటీషన్ , పోయిన సంవత్సరం గవర్నర్ అడ్రస్‌లో, బడ్జెటు స్పీచ్‌లో ఏ విధమైన ప్రాజెక్టుల పేర్లు చెప్పారో అవే పేర్లు మళ్లీ చెప్పారు. పేజీ 14లో, నా ప్రభుత్వం యొక్క ఒక ప్రధాన అంశం ఉపాధికల్పన. 32 లక్షల మంది నిరుద్యోగులు లైవ్ రిజిస్టర్సులో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలలో కొట్టుకుంటూ వుంటే ప్రతి సంవత్సరం వాళ్లలో కనీసం 10 వేల మందికి కూడా ఉద్యోగాలు ఇప్పించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం వుంది. ప్రధాన అంశం ఉపాధి కల్పన అంటే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. పేజీ 15లో, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సేవలను ఉపయోగంచుకోవడానికి ఇటీవలే ఒక సమగ్ర విధానాన్ని రూపొందించడమయింది. ఐటిఇఎస్ అధికంగా ఉద్యోగ అవకాశాలను కల్పించే అభివృద్ధి చెందుతున్న రంగం . ఇది అనేక లక్షల మంది ప్రజలకు ఉద్యోగాలను కల్పించి,........................ 2001 సంవత్సరం బడ్జెట్టు స్పీచ్‌లో ఒక్క ఐ.టి. రంగంలోనే 10లక్షల మందికి ఉద్యోగాలు చూపిస్తామన్నారు. ఎక్కడ చూపించారో చెప్పాలి.

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి హైద్రాబాదు సమీపంలో ఒక అపెరల్ ఎక్స్‌పోర్టు పార్కును నెలకొల్పడమయింది. సిరిసిల్లలో నేత కార్మికులు విపరీతంగా ఆత్మహత్యలు పరంపరంగా కొనసాగిస్తే కనీసం వారిని చూడడానికి కూడా ప్రయత్నం చేయకుండా అక్కడ ఒక అపెరల్ ఎక్స్‌పోర్టుకు సంబంధించిన కార్యక్రమాలు ఏవైనా చేయడానికి ప్రయత్నం చేయకుండా, కనీసం ముఖ్యమంత్రిగారు వారిని చూడడానికి వారు నోచుకోలేదా అని నేను అడుగుతున్నాను. పేజి 16లో, హైదరాబాదుకు నీటి సరఫరాను అధికం చేసేందుకుగాను నీటిని పంపుచేయడానికి సవరించిన కృష్ణా త్రాగునీటి ప్రాజెక్టును అమలుపరచడమవుతున్నది. అమలుపర్చేస్తున్నారు, తవ్వేస్తున్నారు, ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి. గవర్నరు అడ్రస్‌లో ఉన్నవి కొన్నే చెప్పా ఇంకా వీటికి ఎక్స్‌ప్లనేషన్ కాలసిన అవసరాలు చాలా ఉన్నాయి.

మ.12.40

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: కం. : అధ్యక్షా, నేను నాలుగవసారి వరుసగా గవర్నర్‌గారి ప్రసంగంపైన మాట్లాడవలసి వస్తోంది. సాధారణంగా గవర్నర్‌గారి ప్రసంగంలో రాష్ట్రానికి సంబంధించినంతవరకు గడచిన సంవత్సరంలో చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలగురించి చెప్పటం జరుగుతోంది. గవర్నర్‌గారి ప్రసంగం ప్రారంభిస్తూనే ఏమంటారంటే "విజన్ 2020 పత్రంలో పేర్కొన్నట్లుగా మహత్తరమైన అభివృద్ధి ప్రణాళికను మనం రూపొందించుకున్న విషయం గౌరవసభ్యులందరకు తెలుసు. మన ఆంధ్రప్రదేశ్‌లో విజన్ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో బీదరికాన్ని పూర్తిగా నిర్మూలించటానికి కేవలం ప్రాథమిక కనీస అవసరాల సదుపాయాలనే కాకుండా ప్రతి పురుషుడు, స్త్రీ, శిశువు సంతోషదాయకమైన, పరిపూర్ణమైన జీవితానికి దోహదపడే అవకాశాలన్నింటినీ కలిగిస్తాము." ఇది కేవలం పుస్తకాల్లో చదువుకోవటానికే తప్ప ప్రాక్టికల్ అణుమాత్రం కూడా లేదని చెప్పటానికి బాధగా ఉంది. ఎవరికైనా యాంబిషియస్ టార్గెట్స్ ఉండవచ్చు, అందులో ఏ కొంచెం ఇబ్బందిలేదు. How practical they are?

విజన్ 2020 డాక్యుమెంట్ చేసింది ఎవరు, మెకన్సే . వారిది ఏ దేశం? అసలు వారికి భారతదేశంతో ఉన్న సంబంధం ఏమిటి? భారతదేశంతో మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌తో ఒక మంచి ఎమోషనల్ ఎటాచ్‌మెంట్ లేనివారికి ఈ దేశానికి సంబంధించి, రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్ర ప్రజలయొక్క ఈతిబాధలు ఏమి తెలుసు? రాష్ట్ర ప్రజల అవసరాలు ఏమి తెలుసు? దయచేసి ఆలోచించమనండి. ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రజల ఎక్స్‌పీరియన్స్ వారికి తెలియాలి. ఈ ప్రజలయొక్క pains and egony, trials and tribulations ఖచ్చితంగా తెలిసినవారికే ఈ రాష్ట్ర ప్రజలయొక్క అవసరం ఏమిటనేది గుర్తు ఎరగటానికి అవకాశం ఉంటుంది. ఈనాటికీ నూటికి 50 నుండి 60 శాతం ప్రజలు ఏ రోజు కూలీ ఆ రోజు తీసుకుని ఆ రోజు సాయంత్రం కొరకు తినుబండారాలు, అంటే బియ్యం, మిరపకాయలు, చింతపండు ఏరోజుకు ఆరోజు కొనుక్కొని పచ్చడి మెతుకులతో తింటున్న పరిస్థితులను నేను కళ్లారా చూశాను, నాకు తెలుసు. పర్సనల్ ఎక్స్‌పీయన్స్ లేకపోయినప్పటికీ నాకు తెలుసు. అటువంటి ఎక్స్‌పీరియన్స్ ఈ మెకన్సేకు ఏమైనా ఉన్నదా? చాలాచోట్ల చాలా రిపోర్ట్స్ తయారవుతుంటాయి. ఒక కంపెనీకి ప్రాజెక్ట్ రిపోర్ట్ కావలసి ఉంటుంది. నాలుగు, అయిదు, ఆరు, ఏడు సంవత్సరాల్లో లోను తీరిపోవాలనుకుంటేనో, ప్రతి సంవత్సరం ఎంత లాభం వస్తుంది, ఇంట్రెస్ట్ ఎంత పోతుంది, ఎంత లోను రీపేమెంట్‌కు పోతుంది, లోన్స్ అన్నీ ఎప్పుడు తీరిపోతాయనేదాని కొరకు ఎవరైనా ఛార్టెడ్ ఎకౌంటెంట్ రిపోర్ట్ తయారుచేసి ఇవ్వగలడు. That is called as Project Report. సరిగ్గా ఈ మెకన్సే రిపోర్ట్ కూడా అదే, అంతకంటే తేడాలేదు. ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు farm productivity, వ్యవసాయదారుని ప్రోత్సాహపెంచే కార్యక్రమం ఏమేరకు ఈ డాక్యుమెంట్ పట్టించుకున్నది?

మొత్తం మీద ఈ డాక్యుమెంట్‌కు సంబంధించిన టార్గెట్స్‌కు రూ.750 బిలియన్ యు.ఎస్. డాలర్స్ కావాలి. రూ.30,00,000 కోట్ల రూపాయలు 2020 సంవత్సరం వరకు కావాలి. 1999 సంవత్సరంలో ఈ డాక్యుమెంట్ ప్రిపేర్ అయినది. సుమారు 22 సంవత్సరాల కాలవ్యవధిలో రూ.30,00,000 కోట్లు ఇందుకొరకు ఖర్చుచేయాలి. అందులో రూ.16,00,000 కోట్లు బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కావాలి. మొత్తం 10 సంవత్సరాల్లో కనీసం రూ.4 కోట్లు చొప్పున కావాలంటున్నారు.

మూడు సంవత్సరాల క్రితం ఈ డాక్యుమెంట్ ప్రిపేర్ అయినప్పుడు డాలర్ ఎక్స్‌ఛేంజ్ వేల్యూ రూ.40గా ఉన్నది. డాలర్ ఎక్స్‌ఛేంజ్ రేటులో ఫ్లక్చుయేషన్స్ వల్ల అది ఈనాడు రూ.49కి పెరిగింది. ఈ విధమైన పెరుగుదలవల్ల మరో రూ.6,25,000 కోట్ల రూపాయల మేరకు అవసరాలు పెరిగాయి. ఈ డాక్యుమెంట్‌లో పేర్కొన్నట్లు కేవలం growth engines, kick starters అంటే దానివల్ల ప్రయోజనం చేకూరదు. రూ.6,25,000 కోట్లను 20 సంవత్సరాలతో భాగిస్తే రూ.30,000 కోట్లు పైచిలుకు ఉంటుంది. అంతకుముందు మీరు చెప్పినట్లు మొదటి 10 సంవత్సరాల్లో రూ.4,00,000 కోట్లు మరియు డాలర్ రేటు ఫ్లక్చుయేషన్‌వల్ల పెరిగిన దాని మేరకు రూ.30,000 కోట్లు, దాదాపు ప్రతి సంవత్సరం రూ.70,000 కోట్లు బిగినింగ్ ఇయర్స్‌లో

కావాలి. దాంట్లో ఎంత వచ్చింది? ఏమేరకు గత సంవత్సరం ఖర్చుపెట్టారు అనేది చూస్తే, మీ బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం total outlay on capital expenditure, including Plan and Non-plan is Rs.3,522 crores. ప్రైవేట్ సెక్టార్, ఇండస్ట్రీస్ మొదలైనవి అన్నింటినీ కలుపుకుంటే దాదాపు రూ.6,000 కోట్లు అవుతుంది. రూ.70,000 కోట్లు టార్గెట్ అయితే అందులో రూ.6,000 కోట్లు ఎఛీవ్ చేస్తే , 9% కూడా ఎఛీవ్ కాకపోతే, టార్గెట్‌లో 91% ఎఛీవ్ చేయలేకపోతే , దీనిని ఏమంటారు? ఇదేమైనా ఎఛీవబుల్ టార్గెట్‌నా? Vision 2020 is just a document based on intentions. దీనికి సంబంధించి ఒక స్ట్రేటజీ లేదు, రిసోర్సెస్ బేస్ అసలే లేదు. మాటమాటకి విజన్ 2020 డాక్యుమెంట్ అని ఎందుకు మాట్లాడతారు? మీరు వీలున్నప్పుడల్లా దీనిగురించి ఎందుకు మాట్లాడతారు? ఎవరో ఒక స్విస్ మినిష్టర్‌గాని, మరొకరుగాని ఇక్కడకు వచ్చి ఈ డాక్యుమెంట్‌ను చూసి మా ప్రాంతంలో, అంటే యూరప్‌లో, స్విట్జర్లాండ్‌లో కూడా అబద్దాలు చెబుతారుగాని ఇటువంటి డాక్యుమెంట్‌ను ఉపయోగించి ఎన్నికల్లో కూడా ఇంత భయంకరమైన అబద్దాలు చెబితే మమ్మల్ని పిచ్చి ఆసుపత్రికి, జైలుకు పంపిస్తారని చెప్పే మాటలు వస్తుంటే, I do not want our Chief Minister to put into such an embarassment situation. ఎవరెవరో వచ్చి ఈవిధంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారిని బాధపెట్టకూడదు. విజన్ 2020 డాక్యుమెంట్‌గురించి ఎంత తక్కువ మాట్లాడితే ఈ రాష్ట్రానికి అంత ప్రయోజనమని సవినయంగా మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు మామూలుగానే ఊహాలోకాల్లో విహరిస్తూ ఉంటారు, ఏవేవో ఆశాసౌధాలు నిర్మిస్తూ ఉంటారు. మాకు అభ్యంతరం లేదు. ఇటువంటి ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు లేరు. ఇంతకుముందు నీలం సంజీవరెడ్డిగారు, ప్రకాశం పంతులుగారు, జలగం వెంగళరావుగారు, బ్రహ్మానందరెడ్డిగారు మొదలైన కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు చాలామంది ముఖ్యమంత్రులుగా ఉన్నారు. వారందరూ ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రయోజనాలనే ఆలోచించారు, రైతుల మేలు గురించే ఆలోచించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడువంటి ప్రాజెక్ట్‌లు మన కళ్ల ముందు కన్పిస్తున్నాయి. They have never lost focus. అందుకొరకే ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు కట్టారు. మనం అమెరికా వెళ్లి వచ్చి అక్కడ ఉన్న రోడ్లు చూసి అటువంటి రోడ్లు రాష్ట్రం అంతటా రావాలంటే సాధ్యమా? వారికి ఉన్న ఎకానమీ స్ట్రెంత్‌నుబట్టి అది వారికి సాధ్యమైనది. ''పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు'' అవుతుందని మనవిచేస్తున్నాను. Don't lose the focus. ఖచ్చితంగా మన డైరెక్షన్ మనకు తెలియాలి. మనం ఎక్కడకు పోతున్నామో మనకు తెలియాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏకొంచెం కూడా డైరెక్షన్ లేదు, ఎక్కడకు పోతుందో తెలియదు. దీనికి ప్రబలమైన ఉదాహరణ సెక్రటేరియట్ ముందున్న ఫ్లై ఓవర్. ఇది విజన్ 2020ను అద్దం పడుతుంది. ఫ్లై ఓవర్‌ను మొదలుపెట్టారు, సగం దూరం తీసుకెళ్లారు, తరువాత ఎక్కడకు తీసుకుపోవాలో తెలియలేదు, ఎలా దిగాలో తెలియలేదు, త్రిశంకు స్వర్గంలో పెట్టారు. ఇతర దేశాలనుండి డిగ్నిటరీస్ వచ్చినప్పుడు ఈ ఫ్లై ఓవర్ వారి కళ్లపడకుండా దీనికి ముసుగు వేస్తున్నారు. మలేషియా ప్రైమ్ మినిష్టర్ వచ్చినప్పుడు ముసుగువేశారు. నా కళ్లతో నేను చూశాను. మీరు చేసే కార్యక్రమాలు ఖచ్చితమైన పద్ధతిలో ఉన్నాయా అనే విషయం ఆలోచించండి.

శ్రీ వై. రామకృష్ణుడు: మలేషియా ప్రైమ్ మినిష్టర్ మన రాష్ట్రం వచ్చారా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మలేషియా కాకపోతే ఇండోనేషియా.

శ్రీ డి. శ్రీనివాస్: ఏ ప్రైమ్ మినిష్టర్ వచ్చినప్పుడు ముసుగు వేశారో మీరు చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మలేషియా లేదా ఇండోనేషియా ప్రైమ్ మినిష్టర్ వచ్చినప్పుడు దానికి ముసుగు వేశారనే విషయం మంత్రిగారు ఒప్పుకుంటారా? అంతవరకు ఒప్పుకుంటారు. ముసుగైతే వేశారు.

మ.12.50

అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే just some islands of prosperity in a ocean of poverty will not help. ఎవరికో కొంతమందికి ఒకరికో, ఇద్దరికో లేక పది మంది వాళ్ల వాళ్లు మటుకు ఆర్థికంగా పెరిగితే రాష్ట్రం మొత్తమో లేక దేశం మొత్తం పెరిగిందనుకుంటే అది చాల తప్పు అని మనవి చేస్తున్నాను. మనం అంటే ముఖ్యంగా అధికారంలో ఉన్న వారు గమనించవలసింది ఒకటుంది. అదేమంటే freedom at mid night -- అగస్టు పదిహేను 1947వ సంవత్సరం అర్థరాత్రి జవహర్ లాల్ నెహ్రూ గారు మహాత్మ గాంధీతో అంటారు ఎట్టి పరిస్థితుల్లోనూ దేశంలోని ప్రతి బీదవారి కళ్లలో ఒక్క కన్నీటి చుక్క కూడా పూర్తిగా లేకుండా పోయినప్పుడు కాని దేశం ముందుకు పోలేదని చెప్పారు. ఒక్క రోజులో దానిని ఎచీవ్ చేయమని చెప్పడం లేదు. కాని ఆ విధంగా చేయడానికి గాను మనం ప్రయత్నం చేయడానికి అంటూ

ఒక విజన్ ఉండాలని మనవి చేస్తున్నాను. దాని కోసం ముందుగా మీ మైండ్ సెట్ మారాలి. మీ మైండ్ సెట్ కేవలం పెద్ద పెద్ద వారి ప్రయోజనాల కొరకు కాకుండా బీద వారి ప్రయోజనాల కొరకు, ఆర్థికంగా, సమాజికంగా వెనుకబడి ఉన్న వారి ప్రయోజనాల గురించి ఆలోచించగలిగితే తప్పనిసరిగా మేలైన ప్రయోజనాలు ఉంటాయని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఒకటి ఫ్యాషన్ అయిపోయింది.

కేవలం కొన్ని స్లోగన్స్ ఇచ్చి దానిపైన బ్రతకడం. గవర్నర్ ప్రసంగంలో కూడా " with the I.T. explosion 21st Century has become a knowledge based society. " ఆవిధంగా ట్వంటీఫస్ట్ సెంచరీఒక్కటే నాలెడ్జ్ బేస్డ్ సొసైటి అయిందా? నాకు తెలిసి గడచిన నాలుగయిదు శతాబ్దాలుగా ప్రతి సంవత్సరం, ప్రతి నెల, ప్రతి రోజు ఏదోవిధంగా గొప్ప గొప్ప ఇనోవేషన్స్, ఇన్వెన్షన్స్ వచ్చాయి. ఇదేదో కొత్తగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మాత్రమే ఈ ప్రపంచంలో నాలడ్జ్ బేస్డ్ సొసైటి ఏర్పడినట్లు మీరు అనుకుంటున్నారేమో నాకు తెలియదు.

కాని నాకు తెలిసిన మేరకు improving knowledge is a continuous process. ఎలక్ట్రిసిటీ, ఆటోమొబైల్ , టెలికమ్, Aviation and Penicillion. Are they not improvements? ఈ విధంగా వందలు, వేలు ఎన్నో విషయాలలో ఇంప్రూవ్‌మెంట్స్ వచ్చాయి. ఇన్వెన్షన్స్ వచ్చాయి. ఆ విధంగా సొసైటి ముందుకు పోతూనే ఉంది. There is nothing new. ఇదేదో కేవలంమీ వల్లనే వచ్చిందని చెప్పడం చాల తప్పు అని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈసారి కొత్తగా డ్రాఫ్ట్ బడ్జెట్ అని ఇచ్చారు. యాన్యువల్ ఫిస్కల్ ఫ్రేమ్ వర్క్ అన్నారు. దాని ప్రకారం మేము ఏమీ దాచిపెట్టం రాష్ట్రానికి సంబంధించి ప్రజల స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో, వాటిని మెరుగుపరచడానికి ఏయే చర్యలు తీసుకోబోతున్నామో ఆ విషయాలన్నీ చాలా ముందుగానే ఇందులో తెలియజేశామన్నారు. ఈ యాన్యువల్ ఫిస్కల్ డాక్యుమెంట్, 2002-2003 మొదలుపెడితే నే ఫస్ట్ పేరాగ్రాఫ్itself , సెకండ్ పేరాగ్రాఫ్itself అన్నీ కూడా అబద్ధాలే. కనీసం అర్థ సత్యాలు కూడా కాదు. కేవలం అబద్దాలు, సత్యదూరాలు అంటే ఏమాత్రం తప్పు కాదు. The average annual growth rate during the last three years' period ending with 2001 was an impressive 7.2% for Andhra Pradesh, whereas corresponding average growth rate for the country turns out to be 6.1%.

అధ్యక్షా, ఇద్దరు విద్యార్థులు ఒక స్కూలులో చదువుతుంటే ఆ విద్యార్థులకు మొదటి పరీక్షల్లో ఒక విద్యార్థికి పది మార్కులు మరొక విద్యార్థికి తొంభై మార్కులు వచ్చాయనుకుంటే మళ్లీ రెండో పరీక్షలో ఇద్దరు విద్యార్థులు ఎక్కువ కష్టపడి చదివినందున పది మార్కులు వచ్చిన విద్యార్థికి ఇరవై మార్కులు, 90 మార్కులు వచ్చిన విద్యార్థికి 95 మార్కులు వచ్చాయి. మొదటి విద్యార్థికి 10 నుండి 20 వచ్చాయంటే అతనికి వంద శాతం పెరిగాయి. రెండవ విద్యార్థికి 90 నుండి 95 అంటే కేవలం

5 శాతం మాత్రమే పెరిగాయి. మీరిస్తున్న లెక్కలు కూడా సరిగ్గా ఆలాంటివే. 1995-96 నుండి చాల గొప్పగా అభివృద్ధి ఉందని చెబుతున్నారు కాని 1997-98లో తమ ఆభివృద్ధిని పూర్తిగా మరచిపోయారు. During 1997-98 the GSDP of Andhra Pradesh was (-) 1.4%. అసలు ఈ జి.ఎస్.డి.పి.ని ఐదేళ్లకు లెక్కకడతారు. పోనీ మీ ప్రభుత్వం గత ఏడేళ్ల నుండి అధికారంలో ఉంది కాబట్టి ఏడేళ్లకు లెక్క కట్టారనుకుందాం.1994-95 నుండి 2000-2001 వరకు మన యావరేజ్ గ్రోత్ రేట్ 5.2 అయితే నేషనల్ యావరేజ్‌గ్రోత్ రేట్ 6.6 అవుతుంది. మరి ఇది ప్రజలను నేరుగా మోసం చేయడం కాదా? కాబట్టి మీరు సమర్పించిన డాక్యుమెంట్ సత్యదూరం, మోసపూరితం కాదా? కాదని జవాబు చెప్పగలరా?

ఇక రెండవ పేరాగ్రాఫ్ విషయానికొస్తే -- an important indicator of standard of living is the State percapita income. During 1998-99 the percapita income in the State of Andhra Pradesh was Rs.9018. This has gone upto Rs.9318 in 1999-2000 and to Rs.9851 in 2000-2001, which has showed 5.7% growth rate last year, whereas corresponding growth for India was only 4.4%. అంటే ఆంధ్రప్రదేశ్‌లో మటుకు పర్ క్యాపిటా ఇన్‌కమ్ 5.7 అయితే నేషనల్ యావరేజ్ 4.4 కాబట్టి మేము నేషనల్ యావరేజ్ కంటే చాలా గొప్పగా ఉన్నామని చెబుతున్నారు. ఇదే సందర్భంలో 1997-98లో గ్రోత్ రేట్ సంగతి మరచిపోయారు. ఆ సంవత్సరంలో మైనస్ 3.7 వచ్చింది. అది మరచిపోయి అంతకుముందు వచ్చిన 9.8 తరువాత సంవత్సరం వచ్చిన 5.7 ఆ తరువాత సంవత్సరం వచ్చిన4.3 ఇలా మూడింటికే లెక్క చూపించారు కాని 1997-98లోని మైనస్ గురించి చెప్పకపో తే ఇది న్యాయమా అని అడుగుతున్నాను. దయచేసి ఆలోచించండి. అసలు ఈ పర్సెంటేజీలు కాకి లెక్కలు వద్దు. మనం మామూలుగా లెక్క వేసుకుంటే1994-95లో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పర్ క్యాపిటా ఇన్‌కమ్ రు.7739 అయితే నేషనల్ యావరేజ్ రు.8069 అంటే వాటి మధ్య తేడా రు.330 . అదే ఈ రోజుకు తీసుకుంటే ఆంధ్రప్రదేశ్‌పర్ క్యాపిటా ఇన్‌కమ్ రు.9697 ఉండగా నేషనల్ యావరేజ్ రు.10654 అంటే డిఫరెన్స్ రు. 957. ఆరు సంవత్సరాల క్రితం ఈ తేడా రు.330 ఉంటే అది ఈ రోజున రు. 957 ఉంది. అంటే అంధ్ర రాష్ట్రానికి సంబంధించిన సామాన్య మానవుని అభివృద్ధి రేటు దేశ స్థాయికన్నా రు. 957 తక్కువగా ఉంటే మీరు ఎంతో గొప్పగా ఉన్నట్లు చెప్పుకోవడం మోసపూరితం కాదా అని అడుగుతున్నాను.

నేనేదో కేవలం విమర్శలు చేస్తున్నానని అనుకోకండి ముఖ్యమంత్రి గారూ.... ప్రజాస్వా మ్యంలో తప్పనిసరిగా వాస్తవాలను ప్రజలకు తెలుపవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా మా పైన ఉంది కాబట్టి మేము మా బాధ్యతను నిర్వహిస్తున్నాము. We are supposed to be the watch dogs. కాని మేము చేసేవిమర్శలను సరిగా అర్థం చేసుకోండి. అవగాహన చేసుకోండి. దాని వల్ల ప్రభుత్వానికి ప్రజలకు ఏ కొద్దిగా మేలు జరిగినా మేము సంతోషపడతాము.
మ 1.00

కాని మీరు ఆవిధంగా చేయకుండా ఏదో విధంగా మా గొంతులు నొక్కివట్టే కార్యక్రమాలు చేస్తున్నారు. పబ్లిసిటీ కోసం వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి , మా గొంతులు మాత్రం మరొక్కరు వినకుండా చేయకండని కోరుతున్నాను. We are really concerned about the industrial sickness, which is ruling the State. We are really concerned about the unemployment, we are concerned about the growing revenue deficit, and we are concerned about the pending allocations of capital outlays. అధ్యక్షా, చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది రాష్ట్రంలో . ఎక్సెస్ బారోయింగ్ చేస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ అప్పులు తెస్తున్నారు. వాటికి విపరీతమైన వడ్డీలు చెల్లిస్తున్నారు . We are really concerned about the stagnation in agriculture productivity. రైతులకు సంబంధించి గిట్టుబాటు ధరల సంగతి దేవుడెరుగు, వారికి కనీస మద్దతు ధరలు కూడా రావడం లేదు. ..............

(ఈ దశలో శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నించగా, కాంగ్రెస్ పార్టీ సభ్యులు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.)

I am not yielding.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ, పబ్లిసిటీ కోసం వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని అంటున్నారు . బడ్జెట్‌లో నాన్ ప్లాన్‌లో ............

(కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

This is highly irregular. You are not supposed to do this. This is the debate on the Governor's Address. I am the Opposition Leader.

CHAIRMAN: Courtesy demands.

**(Interruptions)**

DR. Y.S. RAJASEKHAR REDDY: The Chief Minister is there to reply. If I yield then he can take opportunity. If I am not yielding then he cannot take the opportunity. I request you that అటువంటి పద్ధతులు అవలంబించవద్దని కోరుతున్నాను. We are really concerned about the stagnation in agriculture productivity. I am concerned about the suicides of the farmers. రైతులకు కనీస మద్దతు ధరలు రావడం లేదు. I am concerned about the deteriorating law and order and increasing operating deficiencies of APTRANSCO. I am really concerned about the low Gross State Domestic Product, I am concerned about the low percapita income of the people of the State. I am really concerned about the diminishing allocations for social sector. బలహీన వర్గాలకు సంబంధించి, దళిత వర్గాలకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి వారు చేస్తున్న ఎలోకేషన్స్ తగ్గిపోతున్నాయి, పెరగడం లేదు. We are really concerned about this. గడచిన 17 సంవత్సరాల కాలంలో, ఒక్క అయిదు సంవత్సరాలు మినహా ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది. మరీ ఈ మధ్య అయితే గడచిన ఏడు సంవత్సరాలూ తమరే అధికారంలో వున్నారు. వీలున్నంత వరకూ పబ్లిసిటీని వాడుకుని ఏదో విధంగా ఒక పబ్లిక్ హైప్‌తో ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీ ముఖ్యమంత్రి గారు is a member of dream cabinet అని ఒక బిరుదును తెచ్చుకున్నారు. He also got the best Business Man of the Year Award. మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. ఆయన గారు ఎన్ని అవార్డులు తెచ్చుకుంటే అంత సంతోషం పడతాం మేము. కాని రాష్ట్రం ఏమయిపోతుందనేది ఒక్కటే మా కన్‌సర్న్. గడచిన ఏడు సంవత్సరాల కాలంలో రాష్ట్ర రెవెన్యూ డెఫిసిట్ రూ. 15558కోట్లు వుంది. ఈ రాష్ట్రానికి సంబంధించి వచ్చే రెవెన్యూ రిసీట్స్‌లో అది 14.39శాతం . అంతకుముందు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో టోటల్ రెవెన్యూ రిసీట్స్‌లో రెవెన్యూ డెఫిసిట్ కేవలం 2.64శాతం మాత్రమే . వీరి పరిపాలనలో మాత్రం అది 14.39శాతంకు చేరుకుంది. 2శాతం ఎక్కడ, 14శాతం ఎక్కడ అధ్యక్షా . రెవెన్యూ రిసీట్స్ తగ్గిపోయాయి కాబట్టి రెవెన్యూ డెఫిసిట్ పెరిగిందా అంటే అదీ కాదు. The Revenue Receipts have gone up in the past 6-7 years by 14% compounding. తెలుగుదేశం పార్టీకి సంబంధించి గడచిన ఏడు సంవత్సరాల కాలంలో యావరేజ్ యాన్యువల్ రెవెన్యూ రిసీట్స్ రూ. 15442కోట్లు అయితే అంతకు ముందు అయిదు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీకి సంబంధించి యావరేజ్ యాన్యువల్ రెవెన్యూ రిసీట్స్ కేవలం రూ. 7146 కోట్లు మాత్రమే. అంటే అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు ప్రజల దగ్గర వసూలు చేసిన ట్యాక్సెస్ కంటే వీరు రెట్టింపు కంటె ఎక్కువే వసూలు చేశారు. ప్రజలను పీల్చి పిప్పి చేసి పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేసినప్పటికీ ఏదైనా అభివృద్ధి జరిగిందా? పర్మనెంట్ అసెట్స్ ఏమైనా క్రియేట్ చేశారా? అంటే అదీ లేదే . అఖరికి రాష్ట్రం రెవెన్యూ డెఫిసిట్‌లోకి పోతోంది. రెవెన్యూ రిసీట్స్ చాలక, ప్రజల మీద వేసి డబుల్ ట్యాక్సేషన్ చాలక, అప్పుల రూపేణా తెచ్చిన డబ్బులను

ఈ రెవెన్యూ డెఫిసిట్‌కు సర్దుబాటు చేస్తున్నారంటే ఇదంతా "అప్పు చేసి పప్పుకూడు " అన్న చందంగా వుందని మనవి చేస్తున్నాను. ఎక్కడ పడితే అక్కడ అప్పులు తీసుకరావడం, వాటిని మీ మామూలు ఖర్చులకు, జీతభత్యాలకు, మెయిన్‌టెనెన్స్‌కు, స్నో , పౌడర్లకు ఖర్చు చేస్తున్నారు. ఇది తప్పండీ. గడచిన ఏడు సంవత్సరాల కాలంలో cumulative revenue deficits have gone up to Rs.15000 crores. అధ్యక్షా, తెచ్చిన బారోయింగ్స్ రూ.15వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ లోకి పోతోంది. ఈ రూ.15వేల కోట్లకు వడ్డీలు కట్టాలి, దానితో బాటు అసలు కూడా కట్టాలి. ఇక ఏవిధంగా ఈ రాష్ట్రానికి రుణ భారం తగ్గుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. We are in a vicious circle. పూర్తిగా రుణ భారం పెరిగిపోయి దిక్కు తోచని పరిస్థితుల్లో వుంది రాష్ట్రం . Our State has got a dubious distinction of being the highest taxed State in the country. ఈ రాష్ట్రంలో వసూలు చేస్తున్న పన్నులు ఏ ఒక్క ఇతర రాష్ట్రంలో వసూలు చేయడం లేదు. పోనీ ఏదైనా బాగా ఎక్కువగా పారిశ్రామికీకరణ జరిగిందా, వైడెనింగ్ ట్యాక్స్ బేస్ వచ్చిందంటారా, చాలా పెద్ద పరిశ్రమలు వచ్చాయి కాబట్టి పన్నులు పెరిగాయని అంటారా, కాదే. ఒకవైపు పరిశ్రమలు మూత పడుతున్నాయి, కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాని రెవెన్యూ రిసీట్స్ పెరిగాయంటే, దీనికి కారణం ఈరాష్ట్రంలో వున్న highest tax dose -- మీరు తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు పోండి, ఎక్కడైనా కూడా మన రాష్ట్రం కంటె తక్కువగానే డీజిల్, పెట్రోల్ ధరలున్నాయి. మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు ఇక్కడ ప్రతి లీటర్ పెట్రోల్ కు రూ.3లు ఎక్కువగా వుంది. మిగిలిన రాష్ట్రాల కంటె ప్రతి లీటర్ పెట్రోలు, డీజిల్ పై అధికంగా పన్నులు వసూలు చేస్తున్న విషయం నిజమా, కాదా? అని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో కంటె ఇతర రాష్ట్రాలలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డ్యూటీ తక్కువగా వుంది. మిగిలిన రాష్ట్రాలలో ఐఎంఎఫ్ఎల్ రేట్లు మన రాష్ట్రం కంటే కూడా తక్కువగా వున్నాయి. కారణమేమంటే ఈ రాష్ట్రంలో విపరీతమైన పన్నులు వేస్తున్నారు. ఐఎంఎఫ్ఎల్ వినియోగదారులపైన విపరీతమైన వడ్డన పడుతోంది. ఆఖరుకు జీప్ ట్యాక్సీ ఆపరేటర్స్‌కు సంబంధించి కూడా ట్యాక్స్ పెంచారు. అంతకుముందు మూడు మాసాల క్రితం క్వార్టర్‌కు వారు కడుతున్న ట్యాక్స్ రూ. 1034లు అయితే ఈరోజు అది రూ. 5400లు అయింది. నాకు తెలిసినంత వరకూ ట్యాక్స్ పెరిగితే అయిదు, పది, పదిహేను శాతం పెరగవచ్చు. కాని జీప్ ట్యాక్సీ ఆపరేటర్స్‌కు సంబంధించి 500శాతం ట్యాక్స్ పెరిగింది.

మ.1.10

ఈ రాష్ట్రంలో యూజర్ ఛార్జెస్ ఉన్నాయి. హాస్పిటల్స్‌లోను , ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంటులోను కార్డ్ అనో, మరో పేరో పెట్టిఎక్కడ పడితే అక్కడ రోడ్ల మీద, బ్రిడ్జిల మీద టాక్సులు వేస్తున్నారు. బ్రిడ్జికి సంబంధించిన ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తే అక్కడున్న టోల్‌గేట్ ఎత్తి వేసే వారు. ఇప్పుడు టోల్‌గేట్ పర్మినెంట్ ఫీచర్‌గా పెట్టారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు డిపార్ట్‌మెంటులోను, ఫైర్ సర్వీసులను యూజర్ ఛార్జీలు వేయాలని చూస్తుంది. ఈ రోజు వార్తా పత్రికలలో చూశాను, మున్సిపల్ టాక్స్‌లు, ఒక్కొక్క మున్సిపాలిటీలో వంద శాతం, 150 శాతం, 200 శాతం పెంచిన ఘనత. ప్రాపర్టీ టాక్సు, వాటర్ టాక్సులను ఇబ్బడి ముబ్బడిగా పెంచుతున్నారు. మున్సిపాలిటీలలో, స్థానిక సంస్థలను నిర్వహించే బాధ్యత మాది కాదన్నట్టుగా చేస్తున్నారు. ఇంత హై డోసెస్ ఆఫ్ టాక్సేషన్ ఉన్నప్పుడు ఇంకా టాక్సులు పెంచుతారా? ఏ విధంగా రెవిన్యూ డెఫిసిట్‌ను తగ్గించగలుగుతారు? అని అడుగుతున్నాను.

భారత దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అతి ఎక్కువగా అప్పులు చేసిన రాష్ట్రం మనదే. కాగ్ రిపోర్ట్ 2001 ప్రకారం 1995-2000 సంవత్సరానికి రాష్ట్రానికి సంబంధించిన మొత్తం ఖర్చులు రు.81,548 అయితే క్యాపిటల్ ఎక్స్‌పెన్సెస్ కేవలం రు.7016 అయింది. అంటే మొత్తం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చులు 8.6 శాతం . అంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 12 శాతం అనేది కాదంటారేమో చెప్పమనండి. 1995-2000కు సంబంధించిన చేసిన కొత్త అప్పులు రు.29వేల కోట్లు అయితే పాతగా చేసిన అప్పులు రు. రు.13 వేల కోట్లు అందులో క్యాపిటల్ ఎక్స్పెండిచర్ బోత్ ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ కలిపి కేవలం రు.14వేల కోట్లు. ఇది 43 శాతమే. మొత్తం తీసుకున్న అప్పులతో ఎక్కడైనా ఇన్‌వెస్ట్‌మెంట్ చేసి ఒక ప్రాజెక్టు

కాని, బ్రిడ్జికాని, పరిశ్రమలు కాని నెలకొల్పినట్లయితే వాటిలో వచ్చే లాభాల వల్ల, టాక్సేషన్ వల్ల వాటికి సంబంధించిన అప్పులు తీర్చే పరిస్థితి ఉండేది. కాని ఇది న్యాయమా? అని అడుగుతున్నాను. కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా అసెట్సు 1.01, లయబిలిటీస్ 1 ఉంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత .43 : 1, అందుకే క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. ఆస్తుల కంటే అప్పులు పెరిగిన స్టేట్‌ను ఇన్‌సాల్వెంట్ స్టేట్ అంటారు. అంటే దివాళా తీసిన రాష్ట్రం అంటారు. ఈ రాష్ట్రాన్ని నేను మీరు ఊరికే ఇది అవును, కాదు అంటే కాదు. The Comptroller and Auditor General is a Chief Auditor appointed by the Government of India for all the States. He holds the rank of a High Court Judge. He goes into the accounts of all the States. వారు ఇచ్చిన రిపోర్టు కాదంటారా? అది తప్పంటారా? వారు చెప్పిన లెక్కల ప్రకారం దివాళా తీసిన రాష్ట్రం అంటే కాదనగలరా? మీరు ఇచ్చిన ఎకనామిక్ సర్వే రిపోర్టు ప్రతి సంవత్సరం ఇస్తూ ఉంటారు. అగ్రికల్చర్ ఈజ్ ది బ్యాక్‌బోన్ అంటారు. 70 శాతం వర్క్ ఫోర్సు వ్యవసాయం మీద, వ్యవసాయ వ్యాపకాల మీద ఆధారపడి ఉన్నారు. వారికిస్తున్నది ఏమిటి? ఒకసారి ఆలోచించండి. మన రాష్ట్రంలో ఆహార ధాన్యంలో ఉత్పత్తి ప్రొడక్టివిటీ లెవెల్స్ పర్ హెక్టార్ ఉత్పాదకశక్తి లెవెల్స్ మాత్రం పెరగక పోవడానికి కారణాలు ఏమిటో దయచేసి గమనించాలని కోరుతున్నాను. దీని గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయవలసిన అవసరం ఉందా, లేదా? వ్యవసాయంలో మనకంటే కర్నాటక రాష్ట్రం వెనుకబడి ఉంది. ఆంధ్ర రాష్ట్రం గురించి ఎవరు మాట్లాడినా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న గర్వించదగ్గ రైతుల గురించి మాట్లాడుతారు. ఈ రాష్ట్రంలో రైతులు బాగా పని చేయగలుగుతారు. ఎక్కడికైనా వెళ్లి పనులుం చేయగలరని ప్రతీతి ఉంది. ఈ రోజు తమిళనాడులో రైస్ పర్‌హెక్టార్ 3,500కేజిలు పండితే, ఆంధ్ర రాష్ట్రంలో పర్ హెక్టార్ 2,500 కేజిలు పండుతుంటే మీరేమి చేస్తున్నారని అడుగుతున్నాను. తమిళనాడులో పర్‌హెక్టార్ షుగర్‌కేన్ 110 టన్నులు అయితే ఇక్కడ కేవలం 80టన్నులు మాత్రమే. మన ప్రొడక్టివిటీ లెవెల్సు పెంచుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టడం లేదు? ఈ రాష్ట్రంలో తప్పనిసరిగా చేయవలసిన కార్యక్రమాల గురించి మీరు పట్టించుకోవడం లేదు. ప్రయారిటీస్‌ను గుర్తించడం లేదు. అది గుర్తు చేయడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను తప్ప మిమ్ములను ఏ కొంచెం విమర్శ చేయాలనో లేకపోతే రాష్ట్రం దివాళ తీసిందని దేశానికి అంతా చెప్పి మీకున్న ఇబ్బందిని క్యాపిటలైజ్ చేసుకోవాలనో ఉద్దేశ్యం కానేకాదు. I am just doing my sincere duty. ఈ రాష్ట్రానికి సంబంధించి ముఖ్యమంత్రి లేక ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ప్రొడక్టివిటీ లెవెల్స్ వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యత గమనించిందో లేదో కాని పెద్ద పెద్ద మల్టీ నేషనల్స్ వాళ్లు గమనిస్తున్నారు. ఎందుకంటే వారికి సంబంధించిన మార్కెటింగ్ ఏర్పాట్లు మేలైన విధానాలలో పెరగాలని , మార్కెట్ పెరగాలని, గ్రామీణ ప్రాంతాలలో వారు చేస్తున్న ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలి. అందుకని వారికి ఉన్న ఆలోచన గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థ బాగు పడాలని వారికి ఉన్న ఆలోచన మెకన్సీకి లేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా దానిని గురించి పట్టించుకోవడం లేదు. I will read out just a small extract of speech of M.S.Banga who is the Chairman of Hindusthan Liver Limited. He says, 'Even more worrying is the fact that our growth rate has been getting down for the last ten years.' He gave the figures not only of Andhra Pradesh but those of all other States. In the same extract he also says, 'Agriculture growth has dropped to .9 per cent from an average of 3.9 per cent in 1980s and 3.3 per cent in 1990s. Industrial growth too has gone down below 6 per cent from 6.6 per cent in the last decade. దయచేసి గమనించాలని కోరుతున్నాను. 80వ దశకంలో 3.9 శాతం ఉన్న అగ్రికల్చర్ గ్రోత్ భారత దేశంలో 90వ దశకంలో 3.3 శాతానికి, ఇప్పుడు .9 శాతానికి వచ్చింది. మనది ఇంకా అన్యాయంగా ఉంది. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయానికి సంబంధించి చూడక పోతే , ఈ రంగానికి మేలు చేసుకోవాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయకపోతే తప్పు అవుతుందా, కాదా? అని అడుగుతున్నాను. 70 శాతం ప్రజలు అగ్రికల్చర్ మీద ఆదారపడి ఉన్నారు. అంతకంటే ముందు ఐటిని గురించి మాట్లాడుతూ అంటారు. This is A.G.M. paper. It has been prepared for their Annual General Body Meeting. 'However impressive as it is, the IT boom has directly influenced less than five lakh people. A very small proportion of our total population.' This is the National figure and not Andhra Pradesh figure. Moreover he says, 'A high rate of economic growth is sustainable in long term only if it is broad-based and benefits a majority of our people thereby creating a virtuous demand in the growth cycle while agriculture contributes less than the quarter of India's GDP. 70 per cent of Indian billions strong population is dependent on it. This is why, it has an important potential demand raised for industrial services.

మ. 1.20

దేశంలో కానీ రాష్ట్రంలో కానీ గ్రామీణ ప్రాంతాలలో ఉండే 70 శాతం మందికి కేవలం 24 శాతం మాత్రమే ఆదాయం వస్తోంది. ఆదాయం పెరగకపోతే ఇండస్ట్రీస్‌కు డిమాండ్ రాదు. ఇండస్ట్రియల్ గ్రోత్ ఉండదు, రాష్ట్రం ముందుకు పోదు అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. Agricultural growth has therefore a strong multiplier effect across the economy. చైనా గురించి చాలా సార్లు ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. A lot has been written about the success of China in attracting FDI and infrastructural investments. However, not much mentioned which affects the major sides in agriculture making this a true growth driver for the rest of the economy. In the 1990s China's agricultural growth was 5.1% per annum increasing income on a very broad population base. The number of rural poor declined to 50 millions driving a large number of consumers into the economy and driving demand for industrial goods and services. Agriculture also thus plays a major role for driving the industrial growth and overall GDP. ఐ.టి.సికి సంబంధించి మరొకటి ఉంది. ఆల్‌మోస్ట్ సేం లైన్స్. అగ్రికల్చర్‌కు ఉండే ప్రాధాన్యత గురించి మల్టీనేషనల్స్ గుర్తిస్తున్నాయి. వారి స్వంత ప్రయోజనాల కోసమే సుమా.అగ్రికల్చర్ బాగా ఉంటే తప్ప వారి డిమాండ్ పెరగదని వారు చూస్తున్నారు. వారి ప్రొడక్ట్స్ అమ్ముకోలేరనే ఉద్దేశంతోనే అంటున్నారు. ఏదయినా రూరల్ డెవలప్‌మెంట్ చాలా ముఖ్యం. అది లేకుండా ఇండస్ట్రీస్ కాదు మరొకటి కాదు, ఏదయినా డెవలప్ కాలేదు. ఒక వైపున ఏదో విధంగా కష్టపడి ప్రొడక్టివిటీని పెంచండి. రెండవ వైపు మినిమం సపోర్ట్ ప్రైస్ సరిపోతుందో లేదో చూడండి. ప్రాఫిట్ పెరిగితే మినిమం సపోర్ట్ ప్రైస్ ఆ మేరకు పెరగవచ్చు. రైతు తన కాళ్ల మీద తాను నిలబడి, మరొక నలుగురికి అన్నం పెట్టే పరిస్థితి కల్పించండి. ఇది వరకు ఉంది. ఇప్పుడు లేకుండా పోయింది. దయచేసి దీనిని గమనించండి. రైతులకు సంబంధించి ఎన్ని రకాలుగా మేలు చెయ్యడానికి వీలు ఉందో అన్ని రకాలుగా చెయ్యవలసిన అవసరం ఉంది. వన్‌టైం సెటిల్‌మెంట్ ఫర్ అగ్రికల్చరిస్ట్స్ లోన్స్‌కు ఉండాలి. వారు తీసుకున్న అప్పులకు వన్‌టైం సెటిల్‌మెంట్ చేసుకుంటే రాయితీ ఇచ్చే అవకాశం కల్పించాలి. ఆ రకంగా నేషనలైజ్డ్ బ్యాంకులలో ఉంది. అదే విధంకా కోఆపరేటివ్ బ్యాంకులకు కూడా ఉండాలని అడుగుతున్నారు. ఆ రకంగా చెయ్యాలి.

అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు మేలు చెయ్యాలనే ఉద్దేశంతో పూర్తిగా ఆలోచించి చెప్పింది. మా పార్టీ అధికారంలోకి రాగానే రైతాంగానికి తప్పకుండా ఉచితంగా కరెంటు ఇప్పించే కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది.అదేదో ఆషామాషీగా చేసిన వ్యవహారం కాదు. కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రెండు చోట్ల ఎన్నికలకు పోతున్నారు, కర్నాటకలో అటువంటి వాగ్దానం చెయ్యలేదు ఎందుకని, ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేస్తున్నారని అంటే, మేము ఆ రోజునే చెప్పాము. ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి గల ఇబ్బందికర పరిస్థితులు కర్నాటకలో లేవు. భారత దేశంలో రైతులు నలుగురు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే, అందులో ముగ్గురు కేవలం ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వారు. ఏ ఏ రాష్ట్రానికి ఉండే ప్రాధాన్యతలు ఆయా రాష్ట్రాలకు ఉంటాయి. ఏ రాష్ట్రంలో ఏ రకమైన ఇబ్బందులున్నాయి, ఏ రకంగా వసతులున్నాయి అనే దాని మీద వాగ్దానాలు చెయ్యడం ఆధారపడి ఉంటుంది. ఆ రాష్ట్రంలో ఉండే అవసరాల గురించి అక్కడి కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుంది. ఆ మేరకు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటుంది. మరొక నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరగబోతున్నాయి. యు.పి, పంజాబ్, మణిపూర్,ఉత్తరాంచల్‌లలో ఉన్నాయి. పంజాబ్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఉంది. అక్కడ మాత్రమే పూర్తిగా ఉచితంగా రైతులకు కరెంటు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది. సాగు నీటికి కూడా ఉచితంగా ఇస్తామని పంజాబ్‌లో వాగ్దానం చెయ్యడం జరిగింది. దయచేసి గమనించాలి.

( అధికార పార్టీ నుండి అంతరాయం )

ఇటువంటి ఇన్‌సెన్టివ్స్ ఇవ్వవలసిన అవసరం చాలా ఉంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతుంది. తద్వారా ప్రొడక్షన్ పెరుగుతుంది multiplying effect and revolving effect ఉంటుంది. పన్నులు వస్తాయి. ఇండస్ట్రీస్ వస్తాయి. మొత్తం రాష్ట్రం

బాగుపడుతుంది. దయచేసి గమనించాలని కోరుతున్నాను. ప్రతి విషయంలోను ఎప్పుడు, ఎక్కడ రైతుల అవసరాలు ఉంటాయో, వాటి గురించి ప్రత్యేకమైన కార్యక్రమం చెయ్యాలని కోరుతున్నాను. క్రొత్త పంచవర్ష ప్రణాళిక వస్తోంది. దానిని వినియోగించుకోవాలని మనవి చేస్తున్నాను. అత్యధిక ప్రాధాన్యత కేవలం వ్యవసాయానికే ఉండేట్లుగా ప్లాన్ చెయ్యండి. దాని కంటే ముఖ్యమైన అవసరం, ఆవశ్యకత ఏ ఒక్క రాష్ట్రానికయినా ఉండదు. తరువాత ప్రయారిటీస్ ప్రకారం ముఖ్యమైనవి వేరే ఉండవచ్చు. వ్యవసాయానికి ప్రయారిటీ ఒకటి, లేదా రెండవ స్థానంలో ఉండాలి. అటువంటి ప్రాధాన్యత వ్యవసాయానికి ఉంది. దీని గురించి గమనించాలి. ఎప్పుడు ఏ విధంగా రైతులకు ఉపయోగ పడే అవకాశం ఉంటే దానిని చేపట్టండి. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉంటే చేసుకోకుండా ఉండడానికి ఏ విధంగా మార్గాలున్నాయో వాటిని చేపట్టండి. వాటి గురించి ఆలోచించాలని కోరుతున్నాను.ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలను ఏ విధంగా నిలబెట్టాలనేది చూడండి. ఈ మధ్యన గమనించారో లేదో కానీ ఇథనాల్‌ను 10 శాతం డీజిల్, పెట్రోల్‌లలో వాడుకోడానికి భారత ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. బ్రెజిల్‌లో 24 శాతం ఇథనాల్ వాడుతున్నారు. ఇథనాల్ షుగర్‌కేన్ ద్వారా వస్తుంది. కర్రపెండలం అంటాము, అంటే టాపియాకా ద్వారా వస్తుంది, మేజ్ ద్వారా వస్తుంది. ఇది ఇప్పుడు గల పరిస్థితుల ప్రకారం సేలం జిల్లాలో టాపియాకా పర్ హెక్టార్ 40 టన్నులు వస్తుంది. ఇప్పటి రేటు ప్రకారం ఎకరానికి రు. 24 వేలు వస్తుంది. కర్ర పెండలం పూర్తిగా వర్షాధార పంట. మేజ్ కూడా దాదాపు అటువంటిదే. షుగర్‌కేన్‌కు నీరు కావాలి. మీకు కేంద్ర ప్రభుత్వంలో చాలా ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కనుక అవసరం ఉంటే వాడుకోండి. ఈ మధ్యన రాష్ట్రంలో చాలా సార్లు చెప్పారు. టొబాకో రేటు బాగాలేదు క్రాప్ హాలిడే అన్నారు. మేజ్ వేసుకోవద్దు, ప్యాడీ వేసుకోవద్దు నీరు లేదు, కరెంటు సరిగ్గా లేదు అన్నారు. ఇది వేసుకోవద్దు అంటారే కానీ ఫలానాది వేసుకోండి అనేది చెప్పడం లేదు. ప్రతిపక్ష పార్టీలు మమ్మల్ని కేవలం విమర్శించడం మాత్రమే చేస్తున్నాయి, మంచి సలహాలు ఇవ్వడం లేదని అంటూ ఉంటారు. మేము సలహాలు కూడా ఇస్తున్నాము. వాటిని పట్టించుకోవడం లేదు. అనంతపూర్‌కు సంబంధించి హార్టికల్చర్ క్రింద వేప చెట్ల కార్యక్రమ పెట్టారు అంటే అది మేము ఇచ్చిన సలహా కాదా, చెప్పండి.

( అధికార పక్ష సభ్యుల నుండి నవ్వులు )

అటువంటి కార్యక్రమం అనంతపూర్‌లో పెట్టారు, బాగానే ఉంది. దాని తరువాత అధిక వెనుకబాటుతనం గల జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. అక్కడ కూడా పెట్టమని కోరుతున్నాను. కేవలం విమర్శించడం మాత్రమే చెయ్యాలనేది మాకు ఏ కొంచెం కూడా ఉద్దేశం లేదు. రాష్ట్ర ప్రగతి కోసమే మేము చేసే ప్రయత్నం అంతా. మీకు మంచి సలహాలు ఇవ్వాలని, మంచి అవకాశాలు ఇవ్వాలనేదే మా ప్రయత్నం. ఇథనాల్‌ను డెవలప్ చేసే ప్రయత్నం చెయ్యాలి. దానిని మనం కూడా 24 శాతానికి తీసుకువస్తే, మనం ఇతర దేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకుంటున్న ఆయిల్ బిల్లు సగానికి సగం తగ్గుతుంది. డిఫరెంట్ రేట్స్ పెట్టండి. షుగర్ కేన్ నుంచి వచ్చే విత్తనాలకు ఒక రేటు, మేజ్ నుంచి వచ్చే విత్తనాలకు మరొక రేటు ఆ విధంగా డిఫరెంట్ రేట్స్ పెట్టండి. కర్రపెండలానికి మరొక రేట్ పెట్టండి.అదే విధంగా ఆయా ప్రాంతాలలో పర్ ఏకర్ ఈల్డ్ పెరిగేట్లు, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేట్లు చెయ్యండి. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వ్యవహరించే ప్రభుత్వాలు కేంద్రంలో గడచిన ఆయిదారు సంవత్సరాలుగా ఉన్నాయి. వారు నిజంగా అనుకుంటే, చెయ్యకుండా పోయే పని లేదు.

మ.1.30

ఖచ్చితంగా గట్టిగా అనుకోవాలి. అందుకే నేను కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన వ్యవసాయం గురించి, వ్యవసాయదారుల గురించి వారి ప్రాధాన్యత గురించి ఆర్థిక స్థితిగతుల గురించి పట్టించుకుంటే అందులో ముఖ్యమైన అంశం అవుతుంది ఈ ఇథనాల్ ప్రొడక్షన్. ఈ ఇథనాల్ ప్రొడక్షన్ ఈ రాష్ట్రంలో నిజంగా చేపట్టగలిగితే సఫిషియంట్ లెవల్‌కు తీసుకు వెళ్ల గలిగితే దాదాపు 75 లక్షల ఎకరాలలో కేవలం ఇథనాల్ ప్రొడక్షన్ తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. నాకు తెలిసి ఏ ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో కూడా వరుసగా నాలుగు సార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ మీటింగులకు వెళ్లిన వారు లేరు. ఇంతకు

ముందు మూడు సార్లు దావోస్ వెళ్లారు. మొన్న ఈ మధ్య న్యూయార్క్ వెళ్లి వచ్చారు. నాకు తెలిసి కనీసం ఆయన 20 విదేశాలు తిరిగి వచ్చి ఉండవచ్చు. కనీసం ఆంధ్ర రాష్ట్రానికి వంద ఫారిన్ డెలిగేషన్స్ వచ్చాయి, ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వచ్చాక. అధ్యక్షా, ఎప్పుడు ముఖ్యమంత్రి గారు విదేశాలకు పోయినా వీలయినంత ఎక్కువగా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్స్ వస్తాయి అని ప్రకటనలు వస్తుంటాయి. ఈ మధ్య న్యూయార్క్ వెళ్లినప్పుడు ఐర్లెండ్ వెళ్లినప్పుడు ఐర్లెండు నుంచి ఈనాడు కు ఇంటర్వ్యూ ఇస్తూ ఆయన అంటారు మొత్తం దేశానికి సంబంధించి ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ తక్కువగా ఇచ్చినా, అందులో ఆంధ్రప్రదేశ్కు బాగానే వచ్చాయి అంటున్నారు. ఇక్కడైతే మామూలుగా ఆయన మనకు సత్యదూరాలు చెబుతుంటారు. ఐర్లెండ్ నుంచి ఈనాడుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మళ్లీ సత్యదూరమైన విషయాలే చెప్పాలా? వాస్తవాలు చెప్పవద్దా? అవకాశం ఉన్నప్పుడల్లా ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన ప్రజలను మోసం చేయడమే అనే ఆలోచన దయచేసి తప్పించండి. అసలు ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్స్ భారతదేశానికి కేవలం ప్రతి సంవత్సరం 2 బిలయన్ డాలర్స్ వస్తే పక్కనే ఉన్న చైనాకు 40 బిలియన్ డాలర్స్ వెళ్లాయి. పోయిన 5 సంవత్సరాలలో మొత్తం భారత దేశానికి సంబంధించి రు.50,102 కోట్లు వసే ఆంధ్ర రాష్ట్రానికి రు.1602 కోట్లు మాత్రమే వచ్చాయి. అంటే మొత్తం భారత దేశానికి వచ్చిన డబ్బు లెక్కేసుకుంటే ఆంధ్రప్రదేశ్కు కేవలం మూడు శాతం వచ్చాయి. ఆంధ్ర రాష్ట్ర జనాభా 8 శాతం ఉంది. Inspite of the Hon'ble Chief Minister making the State as the "Most favoured destination for industrial establishment" అని వారు అన్నా, లేక ముఖ్యమంత్రి గారికి ఏమైనా బిరుదులు వచ్చినా ఇక్కడకు వచ్చే ఫారిన్ డైరెక్టు ఇన్వెస్టుమెంట్స్ కేవలం 3 శాతం మాత్రమే వస్తున్నాయి. మనకు ఉన్న జనాభా సంఖ్య 8 శాతం అయినా భారత దేశంలో అప్పులు మటుకు జనాభాకు మించి ఉన్నాయి. మిగిలిన అన్ని రాష్ట్రాలు చేస్తున్న శాతం లెక్క వేసుకున్నా మన ఒక్క రాష్ట్రమే 18 శాతం అప్పులు చేస్తున్నాము. మనకు ఉన్న జనాభా 8 శాతం అయితే 18 శాతం అప్పులు చేస్తున్నాము. ఇన్వెస్ట్మెంట్ ఫర్ ఇండస్ట్రీస్ 3 శాతం మాత్రమే వస్తున్నాయి. నిజంగా ఇన్వెస్ట్మెంట్ రావాలంటే ఇన్వెస్టర్స్కు కాన్ఫిడెన్స్ ఉండాలి. ఆ కాన్ఫిడెన్స్ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగలుగుతుందా? ఒక ట్రాన్స్పరన్సీ ఉండాలి. ట్రాన్స్పరెంట్గా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించగలుగుతుందా? అవినీతికి ఆమడ దూరం ఉండగలుగుతుందా? చెప్పమనండి. సిగ్నల్స్ ఇవ్వగలుగుతుందా? ది అదర్ డే ఇండియా సిమెంట్స్ గురించి ఈ సభలో చర్చకు వచ్చింది. రు. 200 కోట్లు రాయితీలు ఇచ్చింది. రు.200 కోట్లు రాయితీలు ఇచ్చే విషయంలో ఒక సిద్ధాంతం ఉండాలి, ఒక పద్ధతి ఉండాలి. ప్రభుత్వం ఏమి చేసినా యూనిఫామ్ పాలసీ ఉండాలి అంటే కాదు కానే కాదు మేము ఎంతసేపూ పిక్ అండ్ ఛూజ్ కార్యక్రమమే చేస్తాము అంటారు. కేస్ టు కేస్ చేస్తాము అంటారు. కేస్ టు కేస్ అంటే సూట్కేస్ లాగా ఉంటుంది. దయచేసి ఆ కార్యక్రమం చేయవద్దు. అందరికీ యూనిఫారమ్ పాలసీ అడాప్ట్ చేయమంటే దాని గురించి మాట్లాడరు. దయచేసి కొంత వెనక్కు తిరిగి ఆలోచన చేయమని కోరుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ఎన్ని రకాల పరిశ్రమలు వచ్చాయో, పారిశ్రామికంగా ఎంత ప్రగతి జరిగిందో చూడండి. బిహెచ్ఇఎల్, హెచ్ఎఎల్, ఐడిపిఎల్, ఇసిఐఎల్, బిడిఎల్, ఎన్ఎఫ్సి, హెచ్ఎమ్టి, మెషీన్ ఎలక్ట్రానిక్స్, మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, ప్రాగా టూల్స్, హిందుస్థాన్ జింక్స్, హిందుస్థాన్ కాపర్, విశాఖపట్నం స్టీల్స్, దానికి సంబంధించిన సోమెనీ యాన్సలరీస్, డిఆర్ డిఎల్, డిఎల్ ఆర్ఎల్ ఇంకా ఎన్నో రకాలైన పరిశ్రమలు ఆరోజున వచ్చాయి. ముఖ్యమంత్రి గారు చెప్పవచ్చు. ఆ రోజున పరిశ్రమలు రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి వాతావరణం ఉంది, మేలైన రీతిలో ఉన్నాయి అనవచ్చు. రాశి సిమెంట్స్ కాని ఇంకొకటి కానీ వచ్చాయి అనవచ్చు. కానీ నేను అంటున్నాను. మీరు ముఖ్యమంత్రిగారు కదా. గడచిన నాలుగు సంవత్సరాలుగా మీ కంటే చాలా లో ప్రొఫైల్ ముఖ్యమంత్రులు కదా తమిళనాడు కర్నాటక ముఖ్యమంత్రులు. గడచిన 5, 6 సంవత్సరాలుగా ఆ రాష్ట్రాలలో ఇండస్ట్రీస్ రావడం ఏమిటి? మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ రాకపోవడం ఏమిటి? కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హోండా , మిత్సుబిషి, కార్ల కంపెనీలు వచ్చాయి. గోబిన్ గ్లాస్ ఫ్యాక్టరీస్ రు.100 కోట్ల విలువ గలవి వచ్చాయి. మీరు ప్రోటాన్ కార్ల ఫ్యాక్టరీ వస్తుంది విశాఖపట్నంలో పెడతాము అని చెప్పారు. అది ఆకాశంలో కనపడుతోందేమో కాని, భూమి మీద మాత్రం మాకు కనిపించడం లేదు. ఉన్న పరిశ్రమలు వందల కొలదీ మూత పడుతున్నాయి. కొత్తవి మాత్రం రావడం లేదు. ఇక్కడ ఉన్న శాసన సభ్యులను అడుగుతున్నాను. మీ మీ జిల్లాల్లో మంచి పరిశ్రమలు, పెద్ద పెద్ద పరిశ్రమలు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ కాని, షుగర్ కేన్ ఫ్యాక్టరీస్ గాని మిల్క్ డెయిరీస్ కాని, ఫెర్రో అల్లాయిడ్ కానీ రకరకాల పరిశ్రమలు

ఉన్నాయా? గడచిన 5, 6 సంవత్సరాలుగా కొత్తగా వచ్చిన పరిశ్రమలు క్లీన్ గ్రీన్ ఫీల్డ్ పరిశ్రమలు వచ్చాయా? రు.50, 60, 100, 200 కోట్ల మొత్తంతో వచ్చిన పరిశ్రమలు ఉన్నాయి అని ఒక్క పరిశ్రమ పేరు చెప్పగలరా? మీ మనసును మీరు ప్రశ్నించుకోండి. ప్రతి జిల్లాలో 5, 10, 15 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ తేట తెల్లగా గ్రేవ్ యార్డ్స్ మాదిరి కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ పెట్టాము అన్నారు. ఈమధ్య కాలంలోనే. జనవరి 9 నుంచి 12 వరకు పోయిన సంవత్సరం జరిగింది. అందులో రు. 36 వేల కోట్లకు ఎమ్ఓయులు సంతకాలు చేశాము అన్నారు. అందులో ఒక ఎమ్ఓయు రు.19,500 కోట్లకు సంబంధించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, లిక్విఫైడ్ నైట్రోజెన్ గ్యాస్ రు.36 వేల కోట్లకు సంబంధించినది మొత్తం 70 ప్రాజెక్టులతో సహా మీరు రు.94 వేల కోట్లకు ప్రాజెక్టులు పైప్‌లైన్స్ లో ఉన్నాయి అన్నారు. అంటే మొత్తం రు.130 వేల కోట్లు పైప్‌లైన్స్. ఈ ప్రాజెక్టులు పైప్‌లైన్స్‌లో కాని, ఎమ్ఓయులు కాని చేశాము అన్నారు. అందులో సంవత్సరం తరువాత పరిస్థితి చూస్తే కేవలం 30, 40 ప్రాజెక్టులు కాకుండా అసలు వస్తుందా అన్న ఆలోచన చేసిన వారు కనిపించడం లేదు. ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఈ రాష్ట్రంలో 17.2.95 లో కొన్ని మిడ్‌నైట్ ఎమ్ఓయులు జరిగాయి. అర్ధరాత్రి. 23 పవర్ ప్రాజెక్టులకు సంబంధించి 15 వేల మెగావాట్లకు కొత్తగా పవర్ ప్రాజెక్టులు కావలసిన అవసరం ఉంది అని అడ్డగోలుగా అగ్రిమెంట్స్ జరిగాయి. ఆరోజు రాష్ట్రం మొత్తంలో 6 వేల మెగా వాట్లకు మాత్రమే పవర్ ప్రొడక్షన్ జరుగుతుంటే రు.15 వేల కోట్లకు అవసరం ఉన్నాయి అన్నారు. ఆ ఎమ్ఓయులు ఒక్కటీ ఇంతవరకూ భూమి మీదకు రాలేదు. 1995 లో జరిగింది. ఇప్పుడు 2002 లో ఉన్నాము. ఎందుకండీ? ఎవరిని మోసం చేయడానికి? ఈ ఎమ్ఓయులు తయారు చేశారు? ఇన్ని వేల కోట్లకు వస్తుంది. రాష్ట్రం అంతా బాగు పడుతుంది అని ఒక మంచి రంగుటద్దంలో చూపించడానికి ప్రయత్నం చేశారు తప్ప మరొకటి కాదు.

మ 1.40

ఎవరైనా పొరపాటున ఇండస్ట్రియలిస్ట్ ఈ రాష్ట్రానికి వద్దామనుకున్నా పోలీసులను చూసి భయపడుతున్నారు. జన్మభూమి కార్యక్రమంలో పోలీసు స్టేషన్ కడుతున్నాం, మాకు ప్రభుత్వం డబ్బు ఇవ్వదు, మీ పరిశ్రమల్లో తయారుచేస్తున్న స్టీలును ఇస్తారా, లేదా? అని పోలీసులు అడుగుతున్నారు. ఇస్తే మంచిదే. ఇచ్చిన తర్వాత పొరపాటున స్టీలుకు బదులు డబ్బు ఇవ్వమని అడిగితే మమ్ములను డబ్బు అడుగుతారా అని చావబాదుతారు. చావబాదడమే కాదు, వాళ్లే మళ్లీ పోలీసు ఆఫీసర్స్ మీద, ఎస్ఐలమీద హత్యా ప్రయత్నం చేశారని కేసులు పెడతారు. ఇలాంటి పరిస్థితుల్లో పరిశ్రమలు ఈ రాష్ట్రానికి వస్తాయనుకుంటే ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. విద్యుత్ రంగం గురించి మాట్లాడవలసి వస్తే, గడచిన ఆరు సంవత్సరాలలో నాలుగు సార్లు ఈ రాష్ట్రంలో కరెంటు రేట్లు పెంచారు. మరలా ఒకసారి వాయింపు, వడ్డింపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉండబోతోంది. ఇన్ని సార్లు కరెంటు రేట్లు పెంచినా ఎలక్ట్రిసిటీ బోర్డు గడచిన ఏడు సంవత్సరాలలో రూ.13వేల కోట్లు నష్టం వచ్చినట్లు చూపించింది. అంతకుముందు అయిదు సంవత్సరాలలో కాంగ్రెస్ పరిపాలనలో కనీసం రూ. 360 కోట్లు లాభం వచ్చింది. ఈ ఏడు సంవత్సరాలలో రూ.13వేల కోట్లు నష్టం రావడానికి కారణమేమిటి? వారేమైనా తక్కువ కరెంటు చార్జీలు వసూలు చేస్తున్నారా? ఈ రాష్ట్రంలో హైయస్ట్ పవర్ టారిఫ్ చేసిన ఘనత వీరిదే. ఇలాంటి పరిస్థితులు రావడానికి కారణమేమిటి? వారేమో రోజు పద్దెనిమిది గంటలు పని చేస్తున్నామని అంటున్నారు. వారు అమెరికాలో వున్నా, ఇంగ్లాండ్‌లో వున్నా ల్యాప్‌టాప్ కంప్యూటర్‌లో ఎక్కడ ఎంత కరెంటు ఉత్పత్తి అవుతోంది, ఏ ఫీడర్‌లో లో ఓల్టేజీ వున్నది, ఎంత కరెంటు సరఫరా అవుతున్నదనేది ప్రతి రోజూ చూసుకుంటున్నామని అంటున్నారు. వారు చూసీచూసీ, కష్టపడి ఈ రాష్ట్రానికి సంబంధించిన ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టాలు రూ.13వేల కోట్లు చేశారు. దీనికి కారణం వేరే ఏమీ కాదు, వారి పద్ధతులు, వారి పరిస్థితులు, వారు చేస్తున్న అస్తవ్యస్థమైన విధానాలు, వారి స్వలాభార్జన యొక్క ఆలోచన తప్ప మరొకటి కాదు. 31.3.97 న షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టులని కొన్ని పవర్ ప్రాజెక్టులకు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఆరు ప్రాజెక్టులకు చాలా తప్పయిన పరిస్థితుల్లో శాంక్షన్ ఇచ్చారు. గ్లోబల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ అన్నారు. ఒక ప్రాజెక్టుకేమో 95 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ అంటారు. మరో ప్రాజెక్టుకేమో 1.60 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ అంటారు.

ఆ రోజే చెప్పాము. గ్లోబల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ అంటే లోయస్ట్ టెండర్‌కు సంబంధించిన రేటు మిగిలిన అందరికి వర్తింప చేయాలి అన్నారు. ఆ రోజు చాలా క్లియర్‌గా చెప్పాము. నాఫ్తా ఫ్యూయల్ కావాలంటున్నారు. నాఫ్తా ఫ్యూయిల్ తీసుకురావడానికి కేంద్రప్రభుత్వంతో చాలా రకాలుగా కష్టపడి తెచ్చామన్నారు. కానీ నాఫ్తా ఫ్యూయల్ రేట్లు చాలా విపరీతంగా వుంటాయి. డాలర్ ఫ్లక్చుయేషన్ చూసుకుంటే రూపాయి విలువ తగ్గిపోతూ నాఫ్తా ఫ్యూయల్ చాలా ఎక్కువ రేటు అయిపోతుంది. ఆ విధంగా నాఫ్తా కెనాట్ బి ఎ ఫ్యూయల్. ఈ రాష్ట్రంలో మనకు అందుబాటులో వున్న ఫ్యూయల్‌ను గురించి ఆలోచించండి. ఈ రాష్ట్రంలో బొగ్గు మరియు న్యాచురల్ గ్యాస్ వున్నది. బొగ్గుతో కానీ, న్యాచురల్ గ్యాస్‌తో కానీ కేవలం 70 పైసలకు ఒక యూనిట్ కాస్ట్ జనరేట్ చేయవచ్చు. ఆ విధంగా మనకు అందుబాటులో రిసోర్సెస్ వుంటే వారేమో నాఫ్తా అనే ఫ్యూయల్ కు వెడుతున్నారు. మేము వైట్ పేపర్ పబ్లిష్ చేశాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు ఎన్ని వేల మెగావాట్లు ఉత్పత్తి చేస్తామంటే అన్ని వేల మెగావాట్లు ఇస్తాను. 70 పైసలకు ఇవ్వండి. ఈ రాష్ట్రాన్ని సేవ్ చేయండి. ఇన్వాయిసెస్‌ను పట్టుకు రమ్మని వారిని కోరుతున్నాను. వారు 70 పైసలకు విద్యుత్ ఇస్తే నేను సంతోషిస్తాను. వారు 70 పైసలకు కరెంటు ఇస్తే నేను ఆంధ్ర రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచితంగా ఇస్తానని చెబుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అయ్యా ముఖ్యమంత్రిగారు కొంచెము వినండి. 70 పైసలు ఫ్యూయల్ కాస్ట్ అన్నాము. మీరు పూర్తిగా వినకుండా మాట్లాడితే ఎలా? ఇంతకు ముందు ఫిక్స్డ్ కాస్ట్ కొన్ని యూనిట్లకు 95 పైసలు , మరి కొన్ని యూనిట్లకు రూ. 1-60 పైసలు ఇచ్చారు. డిఫరెన్షియల్ రేటింగ్ విధానం తప్పు. నాఫ్తా లాంటి ఫ్యూయల్‌ను సెలెక్ట్ చేసుకున్నారు. అది తప్పు. మనకు బొగ్గు కానీ, నేచురల్ గ్యాస్ కానీ కేవలం 70 పైసలు పడుతుంది. కనుక వారు అనుకుంటున్న నాఫ్తా గ్యాస్ రూ. 1-50 , రూ. 2-00లు పడుతుంది. ఆ విధంగా చేయవద్దని చెప్పాము. కాంగ్రెస్ పార్టీ తరపున వైట్ పేపర్‌ను పబ్లిష్ చేశాము. ఈ రోజు మేము క్రొత్తగా చెప్పింది కాదు. మేము మూడు సంవత్సరాలు గట్టిగా పోరాడిన తరువాతనే మొత్తం మీద ఈ షార్ట్ జెస్టేషన్‌కు సంబంధించిన పవర్ ప్రాజెక్టుల రేట్లన్నీ యూనిఫామ్‌గా ఈ గవర్నమెంటు చేసింది. Credit comes to us, but not to you. This is all because of our exposures and fighting. ఆ విధంగా చేశాము. కాబట్టి వారు ఈవాళ షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన నాఫ్తా ఫ్యూయెల్ లింకేజ్‌ని టోటల్‌గా మానుకున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు చెప్పిన దానికి నాఫ్తా మాను కోలేదు. ఆ రోజు భారత దేశం మొత్తం నాఫ్తానే వచ్చింది. ఆ రోజు ఆంధ్ర రాష్ట్రంలో గ్యాస్ లేదు కాబట్టి దేవగౌడా ప్రధానమంత్రిగా వుండి కర్నాటకకు ఎక్కువ ఇస్తూ వుంటే నేను గట్టిగా ప్రయత్నించి ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వాలని కొట్లాడి తెచ్చాము. తరువాత కాస్ట్ విపరీతంగా పెరిగింది. మన అదృష్టం నేచురల్ గ్యాస్ ఆంధ్ర రాష్ట్రంలో వచ్చింది. అన్నీ కూడా కన్వర్ట్ చేయమని అన్నాము. ఆ విధంగా కన్వర్ట్ చేశాము. కానీ వారు ఏదో చెబితే వచ్చేసింది, లేకపోతే గ్యాస్ అంతా ఇక్కడ పడిపోయింది, ముందు గ్యాస్ అంటూ ఉపయోగించుకోమని చెప్పడం, ఇది పెద్ద గ్యాస్ కొట్టడం తప్ప ఇంకొకటి కాదు. రాజశేఖరరెడ్డిగారి కంటే గ్యాస్ కొట్టే వాళ్లు ఇంకెవరు వుండరు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, వారి స్కీములు, వారి ప్యాకేజీలన్నీ ఎంతో అనాలోచితంగా వుంటాయి. దేవగౌడాగారి దగ్గర ఇన్‌ఫ్లుయన్స్‌ను ఉపయోగించి నాఫ్తా తెచ్చుకునే దానికి ఎందుకు ప్రయత్నం చేశారు? ఆ రోజు చెప్పడం జరిగింది. ఒక వేళ

నేచురల్ గ్యాస్ తక్కువగా వుండి బొగ్గు దండిగా వున్నదయ్యా కావలసినంత ఉత్పత్తి వున్నది, ఈ రోజు లభించే బొగ్గు పవర్ జనరేషన్‌కు తప్ప దేనికి పెద్దగా ఉపయోగపడదు కాబట్టి బొగ్గు ఆధారిత కార్యక్రమాలు చేయాలని అంటే కేవలం ఈస్ట్, వెస్ట్ గోదావరీ జిల్లాలలోమటుకు అన్ని నాఫ్తా ఆధారిత పవర్ ప్రాజెక్టులను తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది? ఏదో ఒకటి చేయాలని ఒక హైప్ ఒక మీడియా హైప్ క్రియేట్ చేయాలని ఏదో చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వంలో అంతా జరిగిపోతున్నదని అనిపించుకోడానికి హైదరాబాద్ నగరంలో ఈ నాలుగు మెయిన్ రోడ్లు చూసి ఎవ్వరైనా బైట వారు వచ్చి పోతే ఓ ఏదో జరిగిపోతుందని అనుకుని మమ్మలను అడుగుతున్నారు. ఢిల్లీకి వెడితే నన్ను అడుగుతున్నారు. హైదరాబాదులో మామూలుగా అంట్లు తోముకోవడం కాని, వంట చేయడం కానీ రోబోట్లు చేస్తున్నాయట కదా, మనుష్యులు చేయడం లేదట కదా అని అడుగుతున్నారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి నవ్వులు)

నిజంగా ఈయనగారు క్రియేట్ చేసే హైప్ ఈవిధంగా వుంటుంది. అల్టిమేట్‌గా ఈ హైటెక్ విధానాల వల్ల ఈ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న మేలు ఏమిటంటే ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రతి నలుగురు రైతులలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వాళ్లే. వారు దాన్ని గమనించాలి. . the proof of pudding is eating. ......

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు.)

వారు చేస్తున్న నిర్వాహకం వల్ల గడచిన ఏడు సంవత్సరాల చంద్రబాబు నాయుడి గారి పరిపాలనలో రాష్ట్రం ఇంత అధోగతి పాలయిందని బాధాతప్త హృదయంతో మనవి చేస్తున్నాను. దయచేసి వినండి, ఆలోచన చేయండి, గమనించండి, మా బాధను అర్థం చేసుకోండి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆహో, ఓహో అని అన్నారు. )

అధ్యక్షా, వారేమో నాఫ్తా నుంచి గ్యాస్‌కు మార్చారు. ఉదాహరణకు కొండపల్లి ప్రాజెక్టును ఆవిధంగా మార్చారు. వాళ్లు అడుగుతున్న వెంటనే ఇవ్వలేదు, కొంత లేటుగా అయినా ఇచ్చారు. కాని ఇంత లోపల వాళ్ల ప్రొడక్షన్‌కు సంవత్సరమున్నర రోజులు వచ్చి నాఫ్తా ఇవ్వడం వల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికో, ఎలక్ట్రిసిటీ బోర్డుకో వచ్చిన నష్ట ం కేవలం 157 కోట్ల రూపాయలు మాత్రమే. ఇప్పుడు వాళ్లకు నాఫ్తా కాస్ట్ పెరిగిపోతున్నది కాబట్టి వాళ్లకు గ్యాస్ లింకేజ్ ఇప్పించాలి కాబట్టి మరొక్క 200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చి గ్యాస్ పైప్ లైన్స్ ఇప్పించింది. ఎవడబ్బ సొమ్ము అది అని అడుగుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

అధ్యక్షా, జి.వి.కె. స్పెక్ట్రంకు సంబంధించి ఏ రోజు అయినా పవర్ జనరేషన్‌కుపోయి అదీ సమయంలో ఎ.పి.సి.పి.డి.సి.ఎల్ అనే గవర్నమెంట్ సంస్థకేవలం 2.75 కోట్ల మెగావాట్ కాస్ట్‌తో పవర్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ను క్రియేట్ చేస్తే జి.వి.కె. స్పెక్ట్రం మటుకు దాదాపు 5 కోట్ల రూపాయలతో అది ఎస్టాబ్లిష్‌మెంట్ క్రియేట్ చేసింది.
మ. 1.50

ఈ అసెంబ్లీలో చాలాసార్లు దాన్ని గురించి చర్చించాము. అన్యాయమండీ, ఇంత ఎక్కువ కాస్ట్ . ఈ కాస్ట్ వారికి సంబంధించింది కాదు, స్పెక్ట్రమ్‌కు సంబంధించింది. స్పెక్ట్రమ్‌కు సంబంధించి . . . .

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా,

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: నువ్వు తరువాత చెబుదువుగానివి సుబ్బారాయుడూ, నో ప్రాబ్లం . స్పెక్ట్రమ్‌కు సంబంధించి పార్టనర్స్ కొట్టుకొని, వారిలో వారు గొడవలు పడితే, వారికి సంబంధించిన విషయాలు దేశమంతా బయల్పడితే, అధ్యక్షా, జరిగింది ఏమిటి?

( శ్రీ కె. సుబ్బారాయుడు నుండి యింటరప్షన్స్ )

నో, ఐ యాం నాట్ ఈల్డింగ్. సుబ్బారాయుడూ, తొందరలేదు, కూర్చో. సుబ్బారాయుడూ, నీ పాపం ఏమీ లేదు యిందులో .

( శ్రీ కె. సుబ్బారాయుడు నుండి యింటరప్షన్స్ )

నువ్వు అమాయకుడివి, కూర్చో. ఇంత పెద్ద పాపాలు నీవి వుండవు, కూర్చో. ఇంత పెద్ద పాపాలు మోయలేవు కూర్చో.

చైర్మన్: రాజశేఖరరెడ్డిగారూ, సుబ్బారాయుడు గారు మాట్లాడిన తరువాత మాట్లాడండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: వారిని తరువాత మాట్లాడమనండి. స్పెక్ట్రమ్ కంపెనీ పార్టనర్స్, డైరెక్టర్స్ గొడవపడితే, వందల కోట్ల రూపాయల కిక్‌బ్యాక్స్ తెచ్చుకున్నారంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వం , యిదే అసెంబ్లీలో '' పార్టనర్స్, పార్టనర్స్ గొడవలుపడితే మాకు ఏమి సంబంధం '' అని చెబుతుంది. Per Mega Watt cost is directly related if the Government is paying to the Company. ఆ విధంగా పే చేస్తున్నారు అధ్యక్షా. వారికి 16 శాతం రిటర్న్ యిస్తున్నారు. ఆ విధంగా వారికి రిటర్న్ యిస్తున్నారు కాబట్టే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గారు ఏపిజిపిసియల్‌కు యిస్తున్న కాస్ట్, ఇదీ లెక్క కట్టి, జివికె కి, స్పెక్ట్రమ్‌కి విడివిడిగా రు. 200 కోట్లు అధికంగా చెల్లిస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. వీరికి సంబంధించిన ఎగ్రిమెంట్స్ తిరగతోడండని అంటే వారిలో ఉలుకు, పలుకు లేదు. '' దొంగకు తేలుకుట్టినట్లుగా'' మిన్నకున్నారు. దీనికి కారణం ఏమిటి? మీ విధానాల వల్ల వస్తున్న నష్టాన్ని గురించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు. హిందుజాకు సంబంధించి 1000 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా కేవలం రు. 2. 25 కోట్లకు మాత్రమే ఫిక్స్ చేయబడితే, గడచిన తొమ్మిది సంవత్సరాలలో ఇది '' ఇంతై, ఇంతింతై వటుడింతయై '' అన్నట్లుగా రెండున్నర కోట్ల రూపాయల నుండి రు. 9 కోట్లకు పెంచే ప్రయత్నం జరుగుతోంది. ఈ రాష్ట్రప్రభుత్వం మేము చెబుతున్నాము కాబట్టి భయపడుతోంది. లేకపోతే ఈపాటికి అది కూడా చేసి వుండేది. పక్కనే వున్న ఆర్‌టిపిపిలో రు. 3. 75 కోట్లు పెర్ మెగావాట్ కాస్ట్‌కు చేస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, రు.6 కోట్లు వీరు ఎందుకు అడుగుతున్నారంటే, జవాబు చెప్పలేని పరిస్థితి వుంది. వీరు చేసిన పరిస్థితుల వల్ల చాలా సరసంగా, అగ్గువకు కరెంట్ ఉత్పత్తి చేసే కార్యక్రమాలు ఎక్కడెక్కడైతే వున్నాయో, అవి వారికి కావలసిన వారికి యిచ్చారు. బలిమెల, జాలాపుట్ హైడ్రో ఉత్పత్తిని తెలుగుదేశం పార్టీకి చెందిన మహానాయకులకు యిచ్చారు. హైడ్రో కరెంట్ తక్కువ రేటుకు వస్తుంది. అటువంటి కరెంట్‌ను మీ పార్టీకి చెందిన నాయకులకు యిచ్చారు. ఫెరో ఎలాయ్స్‌కు సంబంధించి అందరూ ఎక్స్‌పోర్ట్ చేస్తూ వున్నారు కనుక మేము కూడా ఎక్స్‌పోర్ట్ చేస్తున్నామని చెప్పి, కరెంట్‌ను యన్‌టిపిసి నుండి తక్కువ రేటుకు కొంటూ చేస్తున్నారు. వారు చేసే మోసాలను గురించి మేము చెప్పినా , తెలిసినా కంట్రోల్

చేసే పరిస్థితి లేదు. మరొక విషయం అధ్యక్షా. వారు యన్‌టిపిసి నుండి రూపాయి పావలాకు కొంటారు. ఎలక్ట్రిసిటీ బోర్డ్ రెండున్నర రూపాయలకు కొంటుంది. వారి కేప్టివ్ యూనిట్ జనరేట్ చేసిన విద్యుత్తును వారు కూడా వాడుకోకుండా,యన్‌టిపిసి నుండి తక్కువ రేటుకు వచ్చే కరెంట్‌ను యిచ్చి వారు చేసే మోసం వారు మర్చిపోయి మాట్లాడుతున్నారు. నేను ఇంతకుముందే చెప్పాను పార్ట్‌నర్‌షిపవ్ యిండస్ట్రీస్ గురించి. రు. 19,500 కోట్లకు సంబంధించి ఒక ఇండస్ట్రీ, యల్‌యన్‌జి టెర్మినల్‌ను కాకినాడకు తెస్తారట. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు సంబంధించిన కీ ప్రమోటర్ యిండస్ట్రీ ఇది. యల్‌యన్‌జి టెర్మినల్ తెచ్చి ఆ ప్రాంతాలలో వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తారట. యల్‌యన్‌జి అంటే, నాకు తెలిసిన మేరకు విదేశాల నుండి - మే బి మిడిల్ ఈస్ట్ ఆర్ సం అదర్ ప్లేస్ - నేచురల్ గ్యాస్‌ను క్రయోజనిక్ కండిషన్స్‌లో మైనస్ 175 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు తెచ్చి కంటెయినర్స్‌లో స్టోర్ చేసి, కాకినాడకు తెచ్చి, తిరిగి రెగ్యులర్ టెంపరేచర్‌కు తెచ్చి నేచురల్ గ్యాస్‌గా సరఫరా చేయవలసి వుంటుంది. అధ్యక్షా, మనకు కాకినాడలో కావలసినంత నేచురల్ గ్యాస్ వుంది. కావలసినంత బొగ్గు వుంది. ఈవిధంగా మనకు ఎవైలబుల్‌గా వున్న ఫ్యూయల్‌ను వాడుకుంటామా, లేక ఎక్కడనుండో నేచురల్ గ్యాస్‌ను , క్రయోజనిక్ కండిషన్స్‌తో పర్టిక్యులర్ టెంపరేచర్‌తో తీసుకురావడం అవసరమా? ముఖ్యమంత్రిగారు యింతకుముందు 'నాఫ్తా' విషయంలో చేసినట్లుగా దీనికి సంబంధించి కాస్టింగ్స్ ఎప్పుడయినా వర్కవుట్ చేశారా? ఇప్పుడున్న ప్రత్యేక పరిస్థితిలో సరసమైన ధరలకు కరెంట్ యివ్వాలా, లేక యింకా రేటు పెంచుకుంటూ పోవాలా అనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కరెంట్ రిక్వయిర్‌మెంట్ ఏ శాతానికి పెరుగుతోందనేది ఆలోచించారా అని అడుగుతున్నాను. మనకున్న పరిస్థితుల్లో బొగ్గు , నేచురల్ గ్యాస్ తప్ప ఏ యితర ఫ్యూయల్ వయబుల్ కాదు. వీలైనంతవరకు హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేస్తే తప్ప , లేనట్లయితే ఫ్యూచర్‌లో యిబ్బందిపడతామనే విషయం ఆలోచించారా? బ్యూరో ఆఫ్ యిండస్ట్రియల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వుంది. ఆ సంస్థకు చెప్పి, లేదా అటువంటి ఏదో ఒక సంస్థకు చెప్పి దీనికి సంబంధించిన కాస్ట్ వర్క్ అవుట్ చేశారా? మరొక మూడు సంవత్సరాలకు డాలర్ - రూపీ రేట్ ఎంత మారుతుందో తెలియదు. మూడు సంవత్సరాల తరువాత యల్‌యన్‌జికి సంబంధించి పాస్ వోవర్ కాస్ట్ పెర్ యూనిట్ లెక్క కట్టండి. మనకున్న పరిస్థితులకు అనుగుణంగా రియాలిటీస్‌ను ఎంత జాగ్రత్తగా ఆలోచన చేయగలుగుతే అంత మంచిది. ప్రతి అణా, పైస లెక్కకట్టగలుగుతే మంచిది. దయచేసి కాస్ట్‌ను వర్కవుట్ చేయండి.

(శ్రీ కె. హరిబాబు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, శాంతిభద్రతలను గురించి చర్చించేముందు , ఐటి యూనిట్స్ గురించి ప్రస్తావించదలచుకున్నాను. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి విపరీతంగా మాట్లాడుతున్నారు మీరు. దీనివల్ల విపరీతమైన ఉద్యోగాలు వస్తాయని అంటున్నారు. గత సంవత్సరం పది లక్షల ఉద్యోగాలు వస్తాయని గవర్నర్స్ అడ్రెస్‌లోను, బడ్జెట్ స్పీచ్‌లోను చెప్పారు. ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి? ఐటి అనేది బేసిక్‌గా సర్వీసెస్ సెక్టార్. అది అగ్రికల్చర్‌ను గాని, ఇండస్ట్రీస్‌ను గాని రిప్లేస్ చేయలేదు. ఎగ్రికల్చర్‌లో కానీయండి, ఇండస్ట్రీలో కానీయండి ప్రాడక్ట్ వచ్చిన తరువాత , ఆ ప్రాడక్ట్‌ను ఎట్లా డిజ్‌బర్స్ చేయాలో, ఎట్లా వాడుకోవాలో అనే దానికి ఐటి ఉపయోగపడుతుంది తప్ప can it replace either agriculture or industry? Can it replace a bridge? Can it replace a road? Can it replace a Project? No. అధ్యక్షా, చాలా రకాలుగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని మీరు ముందుకు తెచ్చి అభివృద్ధి చేస్తామని అంటున్నారు. మాకు అభ్యంతరం లేదు. ఎంత వీలుంటే అంత చేయండి. కానీ ఈ రాష్ట్రంలో సోకాల్డ్ ఐటి ఎక్స్‌పోర్ట్స్ ఏ విధంగా పెరుగుతున్నాయో ఒక్క క్షణం ఆలోచన చేయండి. మనం ఆరు సంవత్సరాల క్రితం ఐటి ఎక్స్‌పోర్ట్‌లో దేశంలో మూడవ స్థానంలో వున్నాము. ఈనాడు ఐదవ స్థానంలో వున్నాము. ఆరు సంవత్సరాల క్రితం కర్నాటకకు, మనకు ఐటి ఎక్స్‌పోర్ట్‌లో తేడా రు. 500 కోట్ల రూపాయలు మాత్రమే వుంది. ఈనాడు అది రు. 10 వేల కోట్ల రూపాయలు. మనం కర్నాటకకంటే రు. 10 వేల కోట్ల రూపాయల తక్కువ ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాము. కర్నాటక రు. 12 వేల కోట్ల రూపాయల ఐటి

ఎక్స్‌పోర్ట్ చేస్తూ వుండగా, మనం రు. 2 వేల కోట్ల ఐటి మాత్రమే ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాము. రెండు సంవత్సరాల క్రితం పాటిల్ కర్నాటక సియంగా వున్నారు. ఈరోజు సియంగా వున్న కృష్ణ గురించి నేను మాట్లాడడం లేదు. హైప్ – ఏదో ఒకటి చేస్తున్నామని చెప్పి పేపర్లను, మీడియాను మేనేజ్ చేసి గొప్పగా రాయించుకోవడం, దాన్ని మనమే నిజమని నమ్మడం . మనమే వ్రాయించుకుంటున్నట్లుగా తెలుసు.

మ.2.00

వ్రాయించుకున్నది మనమే అని మనకు తెలిసినప్పటికీ, అదే ప్రింట్‌లో వచ్చేటప్పటికీ, టి .వి.లో రంగు రంగుల్లో మనకు కనపడేసరికి అదంతా నిజమే అని మనం అనుకుంటున్నాం . అధ్యక్షా, దయచేసి గమనించమని కోరుతున్నాను. ఈ మీడియా హైప్ వల్ల ఏదో గొప్పగా జరిగిపోతున్నదని చెప్పడం వల్ల మన రాష్ట్రం గాని, రాష్ట్ర ప్రజలు గాని ఏ విధంగా ఇబ్బంది పడతారో గమనించవలసిందిగా కోరుతున్నాను. 22-03-2000వ తేదీన ఇదే గవర్నర్ స్పీచ్ మీద నేను మాట్లాడుతున్నప్పుడు ఆ రోజున ఉన్న పరిస్థితుల్లో సెన్‌సెక్స్ ఆరు వేల పాయింట్లకు పడిపోయిందని ముఖ్యమంత్రిగారికి చెప్పాను. అందులో ముఖ్యమంత్రిగారికి ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా, పదే పదే ఐ.టి. గురించి చెపుతుంటారు కాబట్టి ఆ కార్యక్రమానికి, ఆ భూమికకు మీరు కూడ కారణమవుతున్నారు. మీరు ఈ రాష్ట్ర ప్రజల్ని 'వార్న్ ' చేయండి. కేవలం 40 రూ.ల పర్ షేర్ ఉంటే, ఈనాడు 22 వేల కోట్ల రూ.లకు ఉంది అంటే, రాబోయే 400, 500 సంవత్సరాలకు సరిపడ రాబడి లెక్క వేసుకుని , ఆ షేర్ వాల్యూను పెంచేశారని ఆ రోజున చెప్పాను. మరొక హర్షాద్ మెహతా స్కామ్ వస్తుందని చెప్పాను. ఇంత అన్యాయంగా షేర్ విలువను విపరీతంగా పెంచుకొంటూ పోయినా 'సెబి' పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో మీరు నేరుగా కాకపోయినా, కొంత అయిన ఆలోచన చేయమని 22-3-2000 వ తేదీన ఇదే అసెంబ్లీలో చెప్పాను. సరిగ్గా సంవత్సరానికి అంటే 9-3-2001 నాటికి ఖేతాన్ పరేఖ్ స్కామ్ బయటపడింది. షేర్స్ పడిపోయాయి. బ్యాంకులు మూతపడ్డాయి. యు.టి.ఐ. కొలాప్స్ అయిపోయింది. చాల మంది మిడిల్ క్లాస్ ప్రజలు వారి జీవితాలకు సంబంధించిన మొత్తం వస్తువుల్ని పోగొట్టుకున్నారు. అందుకే అధ్యక్షా, నేను చెపుతున్నాను ప్రతి విషయంలోనూ మనం కొంత రియలిస్టిక్‌గా ఆలోచిస్తే, ఇటువంటి సమస్యలు రావు. స్పెక్యులేషన్స్‌కు కూడ కొంచెం అర్థం ఉండాలి. ఈ రోజున స్థల విషయానికి వస్తే, గజం స్థలం వేయి రూ.లు ఉంటే, దానిని పది వేలు, ఇరవై వేల రూ.ల వరకు పెంచుకుంటూ పోతున్న విషయంలో కూడ మనం కొంచెం జాగ్రత్తగా లేకపోతే, ఆ ఇరవై వేల రూపాయలు ఉన్నది మళ్లీ మూడు వేల రూ.లకు పడిపోతే, మనం మొత్తం ఆస్తుల్ని పోగొట్టుకొంటాం . సరిగ్గా అదే పరిస్థితి జరగకూడదని మాత్రమే చెపుతున్నాను. ఈవెన్ ఇన్ ఏ కంట్రీ లైక్ అమెరికా, వాళ్లు కూడ అక్కడ ఉన్న అన్‌ఎప్లాయిమెంట్ ప్రాబ్లమ్ గురించి ఆలోచన చేస్తున్నారు. అందుకే ఆ దేశంలో కూడ ఫార్మ్ సబ్సిడీ పెరిగిపోతున్నది. అక్కడి రైతుల్ని వారు ఆదుకొంటున్నారు. ఈ రోజు ఉన్న పరిస్థితుల కంటే ఇంకా మేలైన పరిస్థితిని తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో ప్రొడక్టివిటీ లెవల్స్ పెంచాలని ఆలోచిస్తున్నారు. ఆ దేశంలో మాన్యుఫ్యాక్చరింగ్ యాక్టివిటీ కొంచెం తగ్గినట్లుగా కనిపిస్తున్నది. వాళ్లు వీలున్న చోట్ల, అంటే కొరియా, జపాన్ , ఇంకొకటి గాని, అక్కడి నుండి కార్లు మొదలుకొని, చిన్న గుండు సూది వరకు ఇంపోర్ట్ చేసుకొనే పరిస్థితి రాబోతున్నది. ఐ విల్ నాట్ బి సర్‌ప్రైజ్డ్ ఇన్ ది నెక్స్ట్ టూ టు త్రీ ఇయర్స్ , ఈవెన్ ఇన్ ది కంట్రీ లైక్ అమెరికా, వాళ్లు ఇప్పుడు ఉన్న డబ్ల్యూ .టి.ఓ. పద్ధతుల వల్ల వారికి ఏదైన ఇబ్బంది వస్తే, వాళ్లు మనలాంటి దేశాన్ని వాడుకుని, డబ్ల్యూటిఓ ను కూడ చుట్ట చుట్టేసి ప్రక్కన పడేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వాళ్లు కూడ ఈ రోజున ఆలోచిస్తున్నారు. ఆ దేశానికి సంబంధించిన ఇండస్ట్రీయల్ ఎంప్లాయిమెంట్ తగ్గిపోతున్నది. ఆ దేశంలో అగ్రికల్చరల్ ఎంప్లాయిమెంట్ తగ్గకూడదని ఆలోచన చేస్తున్నారు. మనం కూడ ఆ దిశగా ఆలోచన చేయకపోతే, భావి తరాల వారు మనల్ని క్షమించరు.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మరొక్క ఎత్తు. అధ్యక్షా, గడిచిన కొన్ని సంవత్సరాలుగా అవలంభిస్తున్న పద్దతుల వల్ల ఎక్స్‌ట్రీజమ్ ఏ మేరకు తగ్గకపోగా, మరింత పెరిగిపోయింది అనే పరిస్థితి కనపడుతున్నది. ఫ్యాక్షనిజం తగ్గడం లేదని తేటతెల్లంగా కనపడుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ రాష్ట్ర శాసనసభలో గంటల

తరబడి చర్చించిన తరువాత కూడ కర్నూలు జిల్లాలో వెంకటప్పయ్యను జెడ్‌పిటిసి మెంబర్‌గా చేయడంలో ఏ విధమైన ఇబ్బంది లేదని చెప్పారు. ఇంకా మా అదృష్టం, వారిని జెడ్.పి. ఛైర్మన్‌గా చేయలేదు. అనంతపురం జిల్లాలో మండల పరిషత్ అధ్యక్షుల్ని ఎక్కడపడితే అక్కడ చంపేస్తున్నారు. ఇది ఏ విధమైన ఫ్యాక్షనిజం అంటే, తెలుగుదేశం పార్టీ వారి కార్యకర్తలు, వారి ప్రజాప్రతినిధులు ప్లస్ పోలీసు కలిపి కాంగ్రెస్ పార్టీ వాళ్ల మీద పడే కార్యక్రమం . పోలీసుల హై హ్యాండెడ్‌నెస్ గురించి మనం నిన్ననే కొత్తూరు సంఘటన సందర్భంగా చర్చించుకున్నాం . ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పోలీసు యంత్రాంగానికి పంపుతున్న సిగ్నల్స్ వల్ల, మెసేజెస్ వల్ల పోలీసులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల్లో మరొక విధంగా మాకు సహకరిస్తే, పోలీసులు ఎన్ని రకాలైన ఇబ్బందులు చేసినా, ఎన్ని రకాలైన అత్యాచారాలు, అరాచకాలు చేసినా లెక్కచేయబోమని అంటున్నారు. మరి ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., బలహీన వర్గాలు, మైనార్టీలు అంటే ఈ ప్రభుత్వానికి పూర్తిగా వర్గ ద్వేషం ఉంది. ఎట్టి పరిస్థితుల్లో అయినా వారిని అణిచిపెట్టి, ఒత్తి పెట్టి, భయపెట్టి, వారిని పోలీసు స్టేషన్లకు రానీయకుండా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. పున్నయ్య కమీషన్ గురించి మనం రోజూ మాట్లాడుతున్నాం . కడప జిల్లా చిట్వేల్ మండలంలోని తుమ్మ చెట్లపల్లి గ్రామానికి చెందిన గిరిజనుల గురించి గడిచిన అసెంబ్లీలో చర్చించిన తరువాత కూడ, మొన్న జరిగిన ఎన్నికల్లో వారిని ఓటు వేసే భాగ్యానికి కూడ నోచుకోకుండా చేశారు. అధ్యక్షా, ఇదేనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. ల పట్ల చూపిస్తున్న అభిమానం అని అడుగుతున్నాను.

అధ్యక్షా, గడిచిన రెండు సంవత్సరాలుగా తెలుగుదేశం, బిజెపి అపవిత్ర కలయిక తరువాత , మైనార్టీ వర్గాల్లో పూర్తిగా అభద్రతా భావం పెరిగిపోయింది. అధ్యక్షా, ఒక గ్లేరింగ్ ఎంగ్జాంపుల్ . ఈ అసెంబ్లీలో ఒక మైనార్టీ వర్గానికి సంబంధించిన ఎం.ఎల్.ఏ.ను రెండు సంవత్సరాల క్రితం చితకబాదితే ఇంతవరకు ఆ కేసు అతీగతీ లేదు. ఇది న్యాయమా అని అడుగుతున్నాను. ఆలోచన చేయమని కోరుతున్నాను. ప్రతి విషయంలో మీరు నైతిక బాధ్యత వహించవలసి ఉంటుంది. అయితే ప్రతి కేసును మిమ్మల్నే వ్రాయమని, మిమ్మల్నే కేసు రిజిస్టర్ చేసి ఎంక్వయిరీ చేయమని చెప్పడం లేదు. కాని మీరు చేస్తున్న కార్యక్రమాలు, మీరు పంపుతున్న సిగ్నల్స్ ఏ విధంగా ఉన్నాయో ఒకసారి దయచేసి గమనించండి.

మీరు క్యాబినెట్‌లోకి కొత్తగా ఇద్దరు మంత్రుల్ని తీసుకున్నారు. ఒక శాసనసభ్యుడు మంత్రివర్గంలోకి చేరే మూడు రోజుల ముందు సి.బి.ఐ. అతనికి క్లీన్ చిట్ ఇచ్చిందని ఒక ప్రముఖ దినపత్రిక వ్రాసింది. తీరా చూస్తే,. క్లీన్ చిట్ కాదు కదా, తప్పకుండా ఆ సభ్యుడిని ప్రాసిక్యూట్ చేయాలని చెప్పి సి.బి.ఐ.. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే, రాష్ట్ర ప్రభుత్వం టెక్నికాలిటీస్‌ను అడ్డం పెట్టుకొని, ఏ కారణం లేకుండానే ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వలేదు. దానిని ఎందుకు ఈ వార్తాపత్రిక లీక్‌లో బయట పెట్టలేదని అడుగుతున్నాను. సి.బి.ఐ. క్లీన్ చిట్ ఇచ్చిందని చెప్పి, అబద్ధాలను, అర్థ సత్యాలను బయటపెట్టడం ప్రజల్ని మోసగించడం కాదా అని అడుగుతున్నాను.

మరొక శాసనసభ్యుడు , రామసుబ్బారెడ్డి షాద్‌నగర్ లోని డబుల్ మర్డర్ కేసులో నిందితుడు. అయితే ఆయనగారు ముద్దాయిగా ఉండవలసిన పనిలేదని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన జి.ఓ. ఇచ్చింది. ఆయన్ని ముద్దాయిగా తీసివేయడం తప్పు అని సెషన్స్ కోర్టుచెప్పింది. ముద్దాయిగా ఉండవలసిందేనని హైకోర్టు కూడ చెప్పింది. అయినా వదలకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. అయితే సుప్రీంకోర్టు కూడ సెషన్స్ కోర్టు , హైకోర్టు ఇచ్చిన తీర్పులనే అప్‌హోల్డ్ చేస్తే, ఇవ్వాళ్టి పరిస్థితి ఏమిటి అధ్యక్షా? రాష్ట్రానికి సంబంధించిన మంత్రి ఖూనీ కేసులో, అదీ డబుల్ మర్డర్ కేసులో ట్రయల్ జరుగుతున్నంత కాలం , కనీసం అంటే 20 రోజులు, నెల రోజుల పాటు ముద్దాయిగా కోర్టు ముందు నిలబడివలసి ఉంటే, ఇవన్నీ తెలిసినప్పటికీ, మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. ఇంత దళసరి చర్మాలు ఉండటం తప్పు కాదా అని అడుగుతున్నాను.

మోరల్‌గా మీకు బాధ్యత లేదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రం ఎంత అన్యాయ పరిస్థితిలో ఉందో ఒకసారి గమనించమని కోరుతున్నాను. ఈ రాష్ట్రం ప్రతి విషయంలోనూ వెనక్కి పోతున్నది.

ఈ రాష్ట్ర ప్రగతి కోసం రాష్ట్రానికి సంబంధించి ఆదాయ వనరులు సరిగ్గా రావడం లేదు అని ఈ శాసనసభలో చర్చిస్తే, కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తుందంటారు. అధ్యక్షా, రాజకీయం చేయడం కాదు. ఈ రాష్ట్రానికి సంబంధించి ఆర్థిక వనరులు రావలసిన చోట రాబట్టకపోవడం తప్పు కాదా అని అడిగితే అది రాజకీయం ఎట్లా అవుతుంది అధ్యక్షా? కాకినాడ పోర్టుకు సంబంధించి ఎల్ అండ్ టి మరికొన్ని సంస్థలు ఒక కన్సార్టియంగా ఏర్పడి పోర్టును తీసుకుంటే, గడిచిన రెండు సంవత్సరాలుగా వారు ఇవ్వవలసిన కనీస గ్యారంటీ వాళ్లు చేస్తున్న వ్యాపారం మేరకు, వారు అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పిన మేరకు రాలేదు.

మ.2.10

అంతకు ముందు వాళ్లు చెప్పిన మేరకు రాలేదు. ప్రతి సంవత్సరం రూ.16 కోట్లు, రూ.17 కోట్లు ఇస్తామని అంటే అది రాలేదు. కాని వాళ్లు చెప్పిన మినిమం గ్యారంటీ, అగ్రిమెంటులో ఎంటరైనట్లు కనీసం రూ.16 లేక 17 కోట్లు ఇవ్వవలసి వుండగా దానిని తక్కువగా వసూలు చేస్తున్నారు. ఈ వేళ ఆ రకంగా తక్కువగా వసూలు చేస్తున్నది కూడా రూ.32 కోట్లు దాటిపోయింది. మీ వద్ద ఉన్న బ్యాంకు గ్యారంటీని కూడ మీరు ఇన్‌వోక్ చేయడం లేదు. రెండు సంవత్సరాల నుంచి ఆలోచన చేస్తామని చెబుతున్నారు. ఆ ఆలోచన చేయాల్సిన అవసరం ఏమిటి? ఇదే 'ఎల్ అండ్ టి ' వేరే ఏదైనా ఒక రాష్ట్రానికి సంబంధించి పని చేసి, ఆ రాష్ట్రం డబ్బు ఇవ్వకపోతే ఊరుకుంటుందా? కోర్టుకు వెళ్లేవారు కారా? వాళ్లు అప్పుడు ముక్కు పిండి వసూలు చేసేవారు కారా? ఆ కార్యక్రమం మీరెందుకు చేయలేదు? ఎల్ అండ్ టి పై ప్రత్యేకమైన ప్రేమ ఎందుకు? రిజర్వు బ్యాంకు డిఫాల్టింగ్ ఇండస్ట్రీస్ అని చెప్పినట్లు వీళ్లను ఎందుకు బ్లాక్ లిస్టు చేయలేదు? మిగిలిన ఇతర రాష్ట్రాలలోను, కేంద్రంలోనూ ఎల్ అండ్ టి పని చేయకూడదని, డిఫాల్ట్ అయినారని ఎందుకు చెప్పలేదు? ఒకరిపై ఒక ప్రేమ, ఇంకొకరిపై ఇంకో ప్రేమ.

ఈ రాష్ట్రంలో ఐఎంఎఫ్ఎల్ ప్రొడ్యూసర్సు ఉన్నారు. ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్‌కు ఈ రాష్ట్రానికి సంబంధించిన హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ ఎ.పి. బివరేజెస్ కార్పొరేషన్‌కు వాళ్లు సరఫరా చేస్తున్నారు. వాళ్లు ఎపి బివరేజెస్ కార్పొరేషనుకు సరఫరా చేస్తున్న ధరలు మన పక్కనున్న రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ లతో పోలిస్తే మనం ప్రతి సంవత్సరానికి రూ.216 కోట్లు అదనంగా పే చేస్తున్నామని ఈ రాష్ట్రంలో విజిలెన్సు కమిషను రిపోర్టు చూస్తే వారు నిర్ద్వంద్వంగా చెబితే, ఈ రాష్ట్ర అసెంబ్లీలో గంటలు కాదు, రోజుల కొద్దీ డిస్‌కస్ చేస్తే ఎందుకు తగ్గించలేదని అడుగుతున్నాను. సంవత్సరానికి రూ.216 కోట్లు అంటే ప్రతి నెలకు దాదాపు రూ.18 కోట్లు. ఇంత పెద్ద ఎత్తున అధికంగా పే చేస్తూ వుంటే ఇది మంచిదా? దీనికి కారణం ఏమిటి? పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు, పెద్ద పెద్ద సారా వ్యాపారస్తులకు అన్ని రకాల మేలు జరుగుతోంది ఈ రాష్ట్రంలో. బలహీన వర్గాలకు, సామాన్య రైతులకు అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్న పేదవారికి సంబంధించిన మోటారు కనెక్షన్నును డిస్‌కనెక్టు చేస్తారు. ఫ్యూజ్ వైర్లు పెరుక్కుపోతారు. ఇది న్యాయమా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రం అన్ని రకాలుగానూ నష్టాల ఊబిలో ఇరుక్కుంది కాబట్టే, ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆదాయ వనరులు తగ్గిపోతున్నాయి. రాష్ట్రానికి సంబంధించి అన్ని రకాల ఇబ్బందులూ పడుతున్నారు.

ఎన్నికలు వచ్చేసరికి తెలుగుదేశం పార్టీ ఎంత చిన్న ఉప ఎన్నికైనా సరే లక్షలూ కోట్లూ ఖర్చు చేయడానికి సిద్ధ పడుతుంది. మరి ఎక్కడ నుంచి వస్తోంది అంత డబ్బు? చంద్రగిరిలో చంద్రబాబు గారి ఎస్టేట్స్ అమ్మితే వస్తోందా? లేక ఐఎంఎఫ్ఎల్ డీలర్సు, కాకినాడ పోర్టు, స్పెక్ట్రం వాళ్ల దగ్గర నుంచి వస్తోందా? ఇంత హైపులు వచ్చినా, మీడియా పబ్లిసిటీ చేసినా ఈవేళ మన రాష్ట్ర

ముఖ్యమంత్రి మరి 'ఇండియా టుడే' లేటెస్టు సర్వే ప్రకారం 16 రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పోలిస్తే 10వ స్థానానికి వచ్చారు . ప్రజలు గమనిస్తున్నారు. వీరి నిర్వాకం, చేతకానితనం, అవినీతి అన్నీ గమనిస్తున్నారు.

మహ్మద్ గజనీ, ఘోరీ భారతదేశం పైన 4 శతాబ్దాల క్రితం దండయాత్ర చేశారు. వారు విదేశాల వారు. ముఖ్యంగా మహ్మద్ గజనీ మన సోమనాథ్ టెంపుల్ పై దాడి చేసి, దోపిడీ చేసి 50 మణుగుల బంగారాన్ని దోచుకునిపోయాడు. అంత బంగారం అంటే ఏనుగుల మీద వేసి తీసుకుపోయివుండాలి. 50 మడుగులు అంటే 500 కేజీలు. ఒక కేజీ అంటే రూ.5 లక్షలా? ఆ దోచుకుపోయినది ఈ రోజు విలువతో చూస్తే రూ.25 కోట్లు ఉంటుంది. కాని ఈవేళ జరుగుతున్న దోపిడీ స్పెక్ట్రమ్, జివికె ఈ రెండిటికీ సంవత్సరానికి రూ.200 కోట్లు. కొండపల్లికి రూ.157 కోట్లు అధికంగా చెల్లించారు. మళ్లీ పైపులైను వేశారు. ఇంకా దోపిడీ జరుగుతోంది. వారికి ఇంకా అడిషనల్గా 95 పైసలు చెల్లించడం జరుగుతోంది. హిందుజాకు, బిపిఎల్కు రూ.6 కోట్లు ప్రతి మెగావాట్టుకూ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఐఎంఎఫ్ఎల్ డీలర్సుకు రూ.216 కోట్లు అధికంగా పే చేస్తోంది. కాకినాడ పోర్టులో ఈపాటికే రూ.34 కోట్లు రావాల్సింది వసూలు చేయడం లేదు. ఇండియా సిమెంటుకు రూ.200 కోట్లు రాయితీ ఇచ్చారు.

మురళీ మనోహర్ జోషి గారు ఈ దేశానికి సంబంధించి చరిత్రలు మార్చడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈవేళ ఇటువంటి దోపిడీ చేస్తున్నది గజనీ, ఘోరీ మహ్మద్లు కాదు, కొండపల్లి, జివికె, హిందుజాస్, బిపిఎల్, ఐఎంఎఫ్ఎల్, కాకినాడ పోర్టు, ఇండియా సిమెంటు వంటివి. వీటిని గురించి దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. ఎన్రాన్ సంస్థ ఇదే విధమైన దోపిడీ మహారాష్ట్రలో చేస్తూ వుంటే, సంవత్సరన్నర కిందట కాంగ్రెసు ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ కేంద్ర ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఉన్నప్పటికీ లెక్క చేయకుండా ఆ అగ్రిమెంటు కాన్సిల్ చేసింది. ఇంటర్నేషనల్ అభిప్రాయాలు కాదు, నేషనల్ అభిప్రాయాలు కాదు, రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండాలని చేసింది. ఆ అవసరం మేరకే ఎన్ని ఎగ్రిమెంట్సునైనా తిరగదోడడానికి సిద్ధంగా ఉన్నాం. అగ్రిమెంటు రాసుకున్నది అన్యాయమైతే, దోపిడీ అయితే దానిని అరికట్టవలిసిన బాధ్యత మీ మీద ఉందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అగ్రిమెంటు కేన్సిల్ చేసే పరిస్థితి అని గడచిన 3 సంవత్సరాలుగా కాగ్ రిపోర్టు చెప్పినప్పటికీ, అసెంబ్లీలో ఘోషించినప్పటికీ, జివికె, స్పెక్ట్రమ్, కొండపల్లి లకు సంబంధించి ఎందుకు ఎగ్రిమెంటు మార్చలేదు? దానికి కారణం ఏమిటి? రాష్ట్ర స్థితిగతులు భయంకరమైన పరిస్థితికి రావడానికి మీ విధానాలు కారణం కాదా? అటువంటి బ్లండరర్స్, దోపిడీదారులతో మీరు మమేకం అయ్యారు. మీకు దానిలో భాగం ఉంది. దానిని ఆపండి. ప్రజల మేలు కాపాడండి. బీద, బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, మైనారిటీలు ఉన్నారు. వాళ్ల ప్రయోజనాలు కాపాడండి. రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడండి. అన్ని రకాలుగా మేలు చేసే కార్యక్రమాలు చేపట్టి ప్రగతి పథంలో ముందుకు పొండని మరొకసారి ఈ సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, గవర్నరు గారు తమ ప్రసంగం ముగింపు చేస్తూ ఒక మంచి సందేశాన్నిచ్చారు. వారిచ్చిన దానిలో చివరి పేరాలో ''ఆర్థిక క్రమశిక్షణ, సక్రమమైన సామాజిక ఆడిట్ లేకుండా ఉత్తమ పరిపాలనను అందించడం సాధ్యం కాదన్న విషయాన్ని మనందరం అంగీకరించాల్సి వుంది'' అని వారు చివరలో చెప్పారు. దానిని ప్రభుత్వం ఎంత వరకూ తమ విధానాలలో ప్రతిబింబింపచేస్తోందీ అనేది ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణకు ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత నిస్తోంది? సోషల్ ఆడిటు అనే భూతద్దం పెట్టి వెదికినా ఎక్కడా కనిపించడం లేదు.

మ . 2 . 20

(శ్రీ కె. హరిబాబు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఇంతకుముందు అనేకసార్లు ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. మనం డబ్బులు తీసుకుని చేస్తున్నాము. ప్రజల నుండి కలక్ట్ చేసిన డబ్బు, డెవలప్మెంట్ పేరుతో ఖర్చు చేస్తున్నాము. సోషల్ సెక్టారులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్టారులో ఖర్చుచేస్తున్నాము. దీనికి మనకు ఏ రకంగా రిటరన్స్ వస్తున్నాయి. మనం ఖర్చు చేసేదాంట్లో ఏరకమైన సోషల్ డెవలప్మెంట్ జరుగుతోంది ? అదే రకంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏ రకంగా డెవలప్ అవుతోంది ? రిటరన్స్ ఈ రకంగా ఎందుకు అనేది ఉదాహరణలతో సహా చెప్పడం జరిగింది. మనం ఇరిగేషన్ సైడ్ ఖర్చు చేశాము. యావ రేజ్ పెరిగిందా లేదా ? ఎడ్యుకేషన్ సైడ్ ఖర్చు చేసినదానికి విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగింది, హాస్పటల్స్ మీద ఖర్చు చేశాము. దీంట్లో ఇంప్రూవ్‌మెంట్ ఎంత జరిగింది, యూనివర్సిటీలలో ఉండే ప్రొఫెసర్స్, సొసైటీలో ఉండే స్కాలర్స్ ఇటువంటి వారిని పెట్టి ఆడిట్ చేయాలనీ దా ంట్లో లబ్ధిపొందితే ఎక్కడనుండి జరిగిందో సరిచేయాలని చెప్పడం జరిగింది. కానీ ఇంతవరకు ఎక్కడా జరిగినట్లు లేదు. మన గవర్నరుగారు ఆ రకంగా జరిగితే తప్ప లాభం లేదని చెప్పడం ఇది చాలా హర్షించదగిన విషయంగా మనవిచేస్తున్నాము.

అధ్యక్షా, మన రాష్ట్రానికి ఉన్న సోర్సెస్‌లో ఇంటర్నల్‌గా ఇక్కడ ఉండే రెవిన్యూ కలక్షన్స్, బయట నుండి మనకు వస్తున్న అప్పులు వాటిని మనం టోటల్‌గా తీసుకునే పరిస్థితి ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక వ్యయం చూస్తే రు 8,713 కోట్లు అని చెప్పారు. ఇక్కడ ఉన్న ఈ సంవత్సరంలో చివరకు దీనిని కుదించి రు 7900 కోట్లు పైచిలుకు మాత్రమే చెప్పారు. రాబోయే సంవత్సరంలో ఈ ప్రభుత్వం బడ్జెట్‌కు కావలసిన పేపర్లు ముందే పబ్లిష్ చేశాయి. సజెషన్స్ అడిగాయి. వాటిలో ఉన్న లెక్కల ప్రకారం చూస్తే కేవలం రు 124 కోట్లు మాత్రమే ప్రణాళిక వ్యయంలో పెరుగుదల కనిపిస్తున్నది. ప్రణాళికేతం వ్యయం ఏదయితే ఉందో రు 1370 దీంట్లో కనిపిస్తున్నది. ఇది ఏ రకమైన ప్రగతిని చూపిస్తుంది అని నేను అడుగుతున్నాను. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం తగ్గాలి. ప్రణాళిక వ్యయం పెరగాలి. అప్పుడు మాత్రమే రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఆరోగ్యకరంగా ఉంటుందని ఇంతకుముందే చెప్పడం జరిగింది. ఈ వ్యయాన్ని అదుపులో పెట్టినపుడు, ఇన్‌కం సోర్స్ పెంపొందించుకోగలిగినప్పుడు మనం సరైన దిశలో పోయినవాళ్లం అవుతాము. ఇంతకుముందు అనేక సందర్భాలలో వ్యయం అదుపు చేస్తామని అనడం తప్ప, ఈ ప్రభుత్వం ఏ మాత్రం ఖర్చు అదుపు చేయడంలేదనీ, ఖర్చు తగ్గించడంలో పూర్తిగా విఫలం అయిందని చెప్పి నేను మనవిచేస్తున్నాను. అదే రకంగా రెవిన్యూ కలక్షన్స్ చూద్దామని అంటే అందులో కూడా ఏ మాత్రం ఇంప్రూవ్‌మెంట్ లేదు. టార్గెట్స్ రీచ్ కాలేదు. అది రీచ్ కావాలంటే ట్యాక్సెస్ పెంచమని చెప్పడంలేదు. ఉన్న ట్యాక్సులలో మనం వసూలు చేయవలసింది సక్రమంగా వసూలు చేస్తున్నామా ? బకాయిలు సక్రమంగా వసూలు చేస్తున్నామా అనేది ఒకసారి చూడాలి. ఈనాడు వేల కోట్ల రూపాయల బకాయి పేరుకుపోయింది. మనం వసూలు చేయడంలేదు. కొన్ని చోట్ల, కొన్ని సందర్భాలలో కనీసం దీనిపై చర్య కూడా ఇనీషియేట్ చేయడంలేదు. ఈ బకాయిలు సక్రమంగా వసూలు చేస్తే అప్పులకు పోయే అవసరం పడదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అప్పుడు మాత్రమే ఈ ఆర్థిక సంక్షోభం నుండి బయటపడగలుగుతామని విశ్వసిస్తున్నాను. అదే రకంగా ఖర్చు అదుపు చేయడానికి సలహా సంఘాలను వేస్తామని ఇంతకుముందు చెప్పారు. ఆ సలహాసంఘాలు రిపోర్టు ఇవ్వడం జరిగిందా ? వాటిని ప్రభుత్వం ఎంతవరకు అమలు చేసింది తెలపాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రం ఆర్థికంగా బలపడాలంటే ఆదాయ వనరులు పెరగాలి. ఆ విధంగా కావాలంటే పర్ క్యాపిటా ఇన్‌కం ఓవరాల్‌గా రాష్ట్రంలో జనరల్ ఎకానమీ పెరిగినప్పుడు ఆటోమ్యాటిక్‌గా రాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. ఆ రకంగా జనరల్ ఎకానమీ పెరగాలంటే వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం కాబట్టి వ్యవసాయాన్ని పెంచవలసిన అవసరం ఉంది. వ్యవసాయానికి సంబంధించిన విషయం ఎనలైజ్ చేస్తే, దీనిపై రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన స్టాటిస్టిక్స్ చూస్తే ఒకవైపు సాగుబడి చేసే భూమి తగ్గుతోంది. దిగుబడి కూడా ఏ రంగంలో చూచినా తగ్గినట్లుగానే స్టాటిస్టిక్స్ కనిపిస్తున్నాయి. 82 లక్షల

ఎకరాలు ఇంతకుముందు సేద్యంలో ఉంటే అది 69 లక్షలకు దిగిపోయింది . పంటల దిగుబడి 138 లక్షల టన్నులు ఉంటే అది 133 లక్షల టన్నులకు తగ్గిపోయింది . నూనెగింజలు చూస్తే 20 లక్షల టన్నులు ఇదివరకు దిగుబడి చేసేవారం ఈరోజు 15 లక్షల టన్నులకు తగ్గింది . దీనిని పెంచడానికి మనం అగ్రికల్చర్ సైడ్ ఎటువంటి చర్యలు తీసుకుంటున్నాము . వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులను గమనించితే వ్యవసాయశాఖ వారు పర్ ఏకర్ దిగుబడి పెంచే పరిస్థితి చేపట్టలేదు . పండించే పంటలకు మార్కెట్ ఉందా లేదా చూడడంలేదు . ఈ రోజు ప్రపంచదేశాలలో ఎక్కడ డాట్ వస్తుంది . ఏ పంటలు దెబ్బతిన్నాయనే విషయం ముందుగా రైతులకు తెలియజేయాలి . ఏ పంటలు వేస్తే రైతులకు లాభదాయకంగా వుంటుంది, ఆర్థిక లబ్ధిని పొందుతారనే విషయాన్ని ఎడ్యుకేట్ చేసే సిస్టం మన దగ్గర లేదని మనవిచేస్తున్నాను . మన దగ్గర వున్న వ్యవసాయాధికారులు ఏ పంటలు ఎగుమతి చేయాలో, ఎప్పుడు పైరు వేయాలి, దాని విత్తనాలు ఏ రకంగా దొరుకుతాయి దాని ప్రకారం చేయాలనే విషయం వ్యవసాయ శాఖ ప్రతి సంవత్సరం అగ్రికల్చర్ యాన్యుయల్ ప్లాన్ పబ్లిష్ చేస్తాము . కాని ఆలోచించ తగిన విషయం ఏమిటంటే, మొదటి సీజన్ ప్రారంభం అయిన తరువాత ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో గానీ ఈ అగ్రికల్చర్ యాక్షన్ ప్లాన్ డిక్లేర్ చేయరు .

మ.2.30

అనేక సందర్భాలలో ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. అగ్రికల్చర్ యాక్షన్ ప్లాన్ మార్చిలోనే రిలీజ్ కావాలి. నెక్స్ట్ ఇయర్ మనం ఏమేమి చేయబోతున్నాము, ఏ విత్తనాలు వేయబోతున్నాము, ఆ విత్తనాలను ప్రొక్యూర్ చేసామా లేదా అనేది ఆలోచించాలి. గత 2 సంవత్సరాలుగా చూస్తే, సీజన్ మొదలైన తరువాత వేరుసెనగ విత్తనాలు లేవని, ప్రత్తి విత్తనాలు లేవని, అప్పటికప్పుడు అసెంబ్లీలో మాట్లాడి బయటకు పరుగెత్తి పనులు చేస్తున్నాము. దాని వల్ల బయట మార్కెట్‌లో విత్తనాలను అమ్మేవారు నకిలీ విత్తనాలను ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారు. ఆ రకంగా జరగకుండా వుండాలంటే మనం ముందుగానే మార్చిలో యాక్షన్ ప్లాన్ డిక్లేర్ చేసి, దానికి అనుగుణంగా డబ్బులు ఖర్చు పెట్టి కావలసిన ప్రొక్యూర్‌మెంట్‌ను అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేయాలి.

అదే సందర్భంలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను ఎడ్యుకేట్ చేయడం, రైతు క్లబ్బుల ద్వారా రైతులను ఎడ్యుకేట్ చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టినపుడు మాత్రమే కమర్షియల్ క్రాప్స్‌లో అధిక దిగుబడి రావడానికి అవకాశం వుంటుంది. అలాగే, మనకున్న వనరులలో దిగుబడిని పెంచడమే కాకుండా యాకరేజ్ పెరగాలి. అది పెరగాలంటే, మనకు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న ఒకే ఒక సోర్స్, వున్న వాటర్‌ను యుటిలైజేషన్‌లోకి తీసుకురావడం. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న మొత్తం వాటర్ సోర్సెస్ చూస్తే, గోదావరిలో మాత్రం ఎక్కువ వాటర్ వుంది. దానిని సద్వినియోగం చేసుకోవాలని అనేక సందర్భాలలో మాట్లాడాము. ఈ రోజు 800 టి.ఎం.సి.ల వాటర్ వృధాగా సముద్రంలో కలుస్తోంది. దానిని మనం యుటిలైజ్ చేసుకోవాలి.

గోదావరి అథారిటీ ఒకటి పెట్టారు. గత సంవత్సరం దాని మీద లిఫ్ట్ ఇరిగేషన్ పెడుతున్నామని చెప్పి దేవాదుల ప్రాజక్ట్‌ను జూన్ 15 నాడు శంకుస్థాపన చేసారు. కాని బాధతో కూడిన విషయం ఏమిటంటే, అదే సంవత్సరం మొత్తం ఇరిగేషన్‌కు రు.473.00 కోట్లను మొట్టమొదట బడ్జెట్‌లో కేటాయించి, చివరకు వచ్చేసరికి దానిని రు.427.00 కోట్లుగా రివైజ్ చేయడం జరిగింది. ఈ రోజు గోదావరిలో వుండే 800 టి.ఎం.సి.ల నీటిని యుటిలైజ్ చేసుకోవాలంటే, ఎన్ని కోట్ల రూపాయలు కావాలో ఆలోచించాలి. ఈ రోజు గవర్నరుగారి ప్రసంగంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని జిల్లాలలో వుండే ప్రతి నది, ప్రతి ప్రాజక్ట్‌ను కూడా మనం ఇందులో చూపించాము. ఇవన్నీ చేయాలని అనుకున్నాము. ఇప్పుడు మనం చేస్తున్నవి, చేయబోయేవి అన్నీ అత్యవసరం. కాని దానివలన యుటిలిటీ ఏమిటి?

ఇవన్నీ చేస్తున్నామని గవర్నరుగారి ప్రసంగంలో చెబుతూ, గత సంవత్సరం కేటాయించిన రు.473.00 కోట్లలో రు.50.00 కోట్లను తగ్గించిన పరిస్థితి వుంటే, మనం రాబోయే రోజులలో ఏ రకంగా వీటిని పూర్తి చేస్తామని అడుగుతున్నాను. ఇది ప్రజలను మభ్య పెట్టడం కాదా అని అడుగుతున్నాను. దేవాదుల ప్రాజక్ట్‌కు జూన్ 15 వ తారీఖు నాడు శంకుస్థాపన చేసి, దాని డిటెయిల్డ్ ప్రాజక్ట్ రిపోర్ట్ తయారు చేయడం కోసం, ఒక కన్‌సల్టెన్సీని ఫిక్స్ చేయవలసి వస్తే, అందుకు 8 నెలల టైమ్ తీసుకున్నాము. దానిని మనం 3 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పాము. ఆ విధంగా అక్కడ వున్న ప్రజలకు వాగ్దానం చేసాము. 3 సంవత్సరాలలో కేవలం కన్‌సల్టెన్సీ ప్రాజక్ట్ రిపోర్ట్ తయారు చేయడానికి 8 నెలల సమయం కేటాయిస్తే, ప్రాజక్ట్ రిపోర్ట్ ఎప్పుడు వస్తుంది, దాని మీద డబ్బులు ఎప్పుడు ఎలాట్ చేస్తారు, ఆ తరువాత దానిని ఎప్పుడు పూర్తి చేస్తారని అడుగుతున్నాను.

కాబట్టి ఈ రకంగా ఇన్ని ప్రాజక్ట్‌లను చూపించి, డబ్బులు కేటాయించకుండా గవర్నరు గారి ప్రసంగంలో అన్నీ తీసుకుంటామని చెప్పడమనేది కేవలం లిప్ సింపతీ తప్ప ఇంకొకటి కాదు. గోదావరి నీటికి ఒక సమగ్రమైన ప్రణాళిక వేసి ఇప్పటి నుంచి కనుక మనం యుటిలైజ్ చేసుకోనట్లయితే, ఆ నీటిపై మనకు వుండే హక్కు పోతుంది. ఉదాహరణకు శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ వుంది. దానిని 40 సంవత్సరాల క్రితం ప్రారంభించాము. 1970లో దానిని పూర్తి చేసి నీటిని కూడా ఒదిలాము. చెరువులలో నీరుంది, పంటలకు ఆ నీరు కావాలి. కాని మధ్యలో కాల్వలు లేనందువల్ల గత 30 సంవత్సరాల నుంచి కొన్ని లక్షల ఎకరాల భూమిని సాగులోకి తెచ్చుకోలేకపోతున్నాము. కనీసం ఒక సంవత్సరం ఒక పంటను సాగు చేసుకున్నట్లయితే అదనంగా ఒక్కొక్క ఎకరానికి, ఒక్కొక్క పంటకు రు.10,000/- లబ్ధి పొందేవారము. ఆ రకంగా ప్రతి ఎకరానికి, ప్రతి సంవత్సరం మనం మాన్ డేస్‌ను లెక్క వేసుకున్నట్లయితే, గత 30 సంవత్సరాలలో ఎన్ని వేల కోట్ల రూపాయలు నష్టపోయామో ఆలోచించాలి. అది కూడా సిల్లీ రీజన్స్‌తో.

నేను కాకతీయ కెనాల్ ఫేజ్-2 ను మొన్ననే చూసి వచ్చాను. దాని క్రింద వున్న మెయిన్ డిస్ట్రిబ్యూటరీ కెనాన్స్ ఏవైతే వున్నాయో వాటి పరిస్థితిని చూసినపుడు, పరకాల దగ్గర వుండే కెనాల్ క్రింద 28,000 ఎకరాలు సాగులోకి రావాలి. అన్నీ రెడీ చేయబడి వున్నాయి. మధ్యలో ఒక రైతు తనకు వున్న 30 కుంటల భూమిలో మునగ చెట్లున్నాయి, దానికి కొంత నష్టపరిహారం కావాలి, అప్పుడు మాత్రమే దానిని నేను అలౌ చేస్తానని చెప్పినందున 28,000 ఎకరాల భూమి గత 3 సంవత్సరాల నుంచి సాగులోకి రాకుండా వుండిపోయింది. ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అడుగుతున్నాను. కేవలం 30 కుంటల భూమి వున్న రైతు అడ్డు పడినందుకు 3 సంవత్సరాల నుంచి 28,000 ఎకరాల భూమిని సాగులోకి తీసుకురాలేకపోయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా అని అడుగుతున్నాను.

ఇంకొక డిస్ట్రిబ్యూటరీ కెనాల్ క్రింద వుండే రైతులు కూడా అడ్డుపడ్డారు. అయ్యా ఎందుకు అడ్డు పడుతున్నారంటె, మాకు బి-ఫార్మ్ పట్టాలు ఇచ్చారు, మేము బావులు తవ్వుకున్నాము, భూమిని వ్యవసాయానికి అనుగుణంగా చేసుకున్నాము కాబట్టి మాకు కంపెన్సేషన్ ఇవ్వకపోతే కాలువ మా వైపునుంచి పోవడానికి వీలు లేదని అడ్డు పడ్డారు. ఈ రకమైన చిన్న చిన్న విషయాలను ప్రభుత్వం తరపున సమర్ధవంతంగా టాకిల్ చేయనందుకు కొన్ని వేల ఎకరాల భూములను రైతులు నష్టపోతున్నారు కాబట్టి ఈ రకమైన సిల్లీ రీజన్స్‌ను వెంటనే టాకిల్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను.

ఈ రోజు నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద వుండే చివరి భూములకు ఈ రోజుకీ నీరు రావడం లేదు. అది ఎందుకంటే, కాల్వలను సక్రమంగా మెయిన్టెయిన్ చేయడం లేదు కాబట్టి చివరి భూములకు నీరు రావడం లేదు. కొన్ని ప్లేసెస్‌లో కాల్వలకు పూడికలు తీయలేదు. కొన్ని ప్లేసెస్‌లో ప్లానింగ్ సక్రమంగా లేదు. కాబట్టి వున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలి. సక్రమంగా వినియోగించుకున్నపుడు మాత్రమే యాకరేజ్ పెరుగుతుంది. అప్పుడే రాష్ట్రంలో దిగుబడి పెరుగుతుందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కృష్ణా వాటర్స్‌కు సంబంధించిన ఇష్యూలో కర్ణాటక ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను ఎపాయింట్ చేయాలని కోరుతున్నట్లుగా పేపర్లలో చూసాము. అదనపు జలాల విషయంలో ఇప్పటికే ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ విషయంలో ప్రభుత్వం దాని విధానాన్ని స్పష్టం చేస్తుందని ఆశించాము. గవర్నరుగారి ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించి వుండవలసిందని నేను భావిస్తున్నాను. అది కనీసం రిప్లయ్‌లో అయినా చెబుతారని ఆశిస్తున్నాను. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలలో ఒరిస్సా రాష్ట్రానికి, మనకు వున్న బోర్డర్ దగ్గర నేరడి, జంఝావతి అనే రెండు నదులున్నాయి.
మ.2.40

ఈ రెండు నదులు ఒరిస్సాతో లింక్ ఉన్నాయి. ఈ రెండు నదుల డిస్‌ప్యూట్ విషయంలో వెంటనే ఒరిస్సా ప్రభుత్వంతో మాట్లాడి ఆ ఇష్యూను సెటిల్ చేయవలసిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే వెనకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలో మనం ప్రాజెక్ట్స్‌పెట్టుకోవడానికి వీలుంటుంది. అదే విధంగా ఈ క్యాలామిటిస్ నుండి అగ్రికల్చర్ క్వాలిటేటివ్ ఎకరేజ్‌ను పెంచేదానిలో ఇరిగేషన్ తరువాత మన ముందు ఉండే ఉపాయం ఒకటే. అది పవర్. గత రెండు, మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కూడా మనం ఎకరేజ్ పెంచడం కోసం అగ్రికల్చర్‌వారికి కనెక్షన్స రిలీజు చేస్తున్నాము. 50,000 కనెక్షన్స్ ఇస్తున్నాము. పెండింగ్ అప్లికేషన్స్ లేకుండా చూస్తున్నాము. 9 గంటలు అన్‌ఇంటరప్‌టెడ్ పవర్ ఇస్తున్నామని చెబుతున్నాము. ఈనాడు చాలా స్థలాలలో ఈ కరెంటు గురించి 9 గంటలు వారు ఒక వైపు ఉంటే, అప్లికేషన్స్ పెట్టుకున్నా కరెంటు ఇవ్వనందువల్ల గ్రామాలలో అనేక మంది రైతులు బోర్‌వెల్స్ వేసుకొని ఇంకా ఎదురుచూస్తున్నారు. కొన్ని స్థలాలలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, ఎస్.సి కార్పొరేషన్ నుండి హరిజన, గిరిజనులు వేసుకున్న బోర్‌వెల్స్‌కు ఈనాటికి కనెక్షన్స్ రాలేదు. కాబట్టి రూరల్ ఏరియాల్లో ఎప్పుడయితే కరెక్ట్‌గా ఈ అగ్రికల్చర్‌కి కరెంటు సరఫరా చేస్తామో, తద్వారా ఇరిగేషన్ ఎకరేజ్ దిగుబడి పెరుగుతుంది. అదేవిధంగా, రూరల్ ఏరియాస్‌లో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దొరుకుతాయి.

ఈ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ని మెరుగుపరుస్తున్నాము, దీనిని విస్తరించి దీని కోసం ప్రత్యేకమయిన శ్రద్ధ చూపిస్తున్నా మని మన గవర్నర్‌గారి ప్రసంగంలోచెప్పారు. ఉన్న 9 గంటలను మెరుగైన విద్యుత్‌తో 24 గంటలకూ సరఫరా చేస్తారని చెప్పారు. కానీ పేపర్లో మళ్లీ విద్యుత్ రేట్లు పెంచబోతున్నారనే విషయాన్ని ప్రజలు చూసి భయపడుతున్నారని మనవిచేస్తున్నాను. క్రితం సంవత్సరం మనం ఈ రేట్లు పెంచవద్దని, విద్యుత్ వినియోగదార్లను ఆదుకుంటామని రు.1,700 కోట్ల సబ్సిడిని ఇచ్చాము. ఈనాలుగు కంపెనీలకు చెందినవారు మనకు కొన్ని వాగ్దానాలను చేశారు. మేము ఇప్పుడున్న కరెంటు చౌర్యాన్ని అరికడతాము, ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ని తగ్గిస్తాము, రావలసిన బకాయిలను వసూలు చేస్తామని చెప్పారు. కానీ మళ్లీ సంవత్సరం తిరగగమునుపే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. మళ్లీ పెరిగింది. ఇంకొకవైపు కొత్తగా కేసులు పెట్టాము. వసూళ్లు పెరిగాయని అంటూనే ఈ ట్రాన్స్‌మిషన్ లాసెస్, తెఫ్ట్ అదే విధంగా వసూళ్లూ ఏ మాత్రమూ పెంచుకోలేకపోయారు. క్రితంసారి రెగ్యులేటరీ కమీషన్ ప్రభుత్వానికి ఇచ్చిన వాగ్దానాలు ఏమిటి? వాటిని నిలబెట్టుకోలేదు. ఉదాహరణకు చూసినట్లయితే అధికారులు ఎవరయితే ఉన్నారో వారిని అకౌంటబిలిటి చేయాలి. ఒక్కో సబ్ స్టేషన్ నుండి డిఇఇ, ఏఇఇని కాని వారి ఏరియాలో సప్లయి అవుతున్న కరెంటుకి సక్రమమయిన అకౌంటబిలిటి ఫిక్స్ చేస్తామన్నారు. ఇంతవరకూ అటువంటిది తీసుకోలేదు. ఎక్కడా కనిపించలేదు. ఈ టార్గెట్స్ సాధించడంలో ఎలక్ట్రిసిటి బోర్డ్ పూర్తిగా విఫలమయ్యిందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈ ట్రాన్స్‌కో దీనిని చేపట్టి ఈ రాష్ట్రం ఇంకా అప్పుల ఊబిలోకి పోతోంది.

వాస్తవ పరిస్థితులు ఈ విధంగా ఉంటే, గవర్నర్‌గారి ప్రసంగంలో మేలయిన విద్యుత్‌ను 9 గంటలు ఇస్తామని అన్నదానిని 24 గంటలు చేస్తామని చెప్పారు. అలా అయితే సంతోషించేవాడిని నేను. ముందు 9 గంటలను రెగ్యులరైజ్ చేయమనండి.

దానిని 12,14,16 గంటలకు పెంచమనండి. కాదని అనడం లేదు. కాని 24 గంటలని చెప్పి ఎక్కడ అవకాశం ఉందో, ఎవరికి అవకాశం ఉందో అక్కడే ఇస్తున్నారు. కొందరికి అసలు ఇవ్వని పరిస్థితి తేవద్దు. అదేవిధంగా, ఈ నాలుగు కంపెనీలు చెప్పిన తరువాత కూడా, డివైడ్ చేసిన తరువాత కూడా జరిగిన ఇంప్రూవ్‌మెంట్ లేదని దానికి ఒక కారణం ఇంతకుముందున్నవారు, ఇప్పుడు ఉన్నవారు ఒకే స్టాఫ్ కాబట్టి వారి మైండ్‌సెటప్ మారలేదని చెబుతున్నాను. కాబట్టి ఎలక్ట్రిసిటి మీద టారిఫ్ పెరిగకూడదు, పెంచకూడదనే నిర్ణయం చెబుతూనే దీనికి బాధ్యులయిన వారి మీద అకౌంటబిలిటి ఫిక్స్‌చేసి ఎక్కడెక్కడ లాసెస్, తెఫ్ట్స్, బకాయిలు ఉన్నాయో, వాటిని వెంటనే ఇంప్రూవ్ చేయాలని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి జరిగే విషయంలో ఎలక్ట్రిసిటి, ఇరిగేషన్, అగ్రికల్చర్ తరువాత ముఖ్యమయినది విద్య. విద్యవిషయంలో రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం అనేక పథకాలు పెట్టారు. ఆ విషయాలు గవర్నర్‌గారి ప్రసంగంలోచెప్పారు. ప్రతి కి.మీకు ప్రాథిక, మాధ్యమిక ఉన్నత పాఠశాల పెడతామన్నారు. 3,5 కి.మీ.కు ఒకటి పెడతామన్నారు. ఆ విధంగా పెడితే సంతోషించేవారిలో మేము మొదటివారము. వాస్తవంగా ఇది సాధించగలమా, ఒక్కసారి ఆలోచించాలి. ఏ విధంగా పెట్టగలము, ఏ విధంగా సాధించగలమో చెబితే బాగుంటుంది. ఏ విధంగా జరుగుతుందో ఆలోచించాలి. చెప్పేదానికి, చేసేదానికి వ్యత్యాసం ఉండరాదనేది నా అభిప్రాయము. ఈ ప్రభుత్వం కి.మీ చొప్పున అన్నట్లు లెక్కకడితే అది ప్రాపర్‌గా కాదని నాకు అనిపిస్తుంది. ఉదాహరణకు నా నియోజకవర్గం ఈ హైదరాబాదు సిటి క్యాపిటల్‌కి ప్రక్కన ఉన్నది. సరూర్‌నగర్‌లోరేణుకాపురం విలేజ్ ఉంది. అందులో కేవలం రెండు ఇళ్లు ఉన్నాయి. ఆ గ్రామానికి చుట్టూ రెండు కి.మీల వరకూ ఏ ఊరూ లేదు. వారు చెప్పిన దాని ప్రకారంగా ఆ రెండు ఇళ్లకు ఒక స్కూల్ పెడతారా? కొన్ని గ్రామాలలో ఒక ఊళ్లోఒకే కుటుంబం ఉంటుంది. ఒక కుటుంబానికి ఒక స్కూల్ పెడతారా? జనాభా శాతాన్ని పరిగణించాలి. అంతగా ఉంటే అక్కడున్న విద్యార్థులను తీసుకువచ్చి రెసిడెన్షియల్ స్కూల్‌లో వేయమనండి. అప్పుడు ఖర్చు కూడా తక్కువ. అందరికి విద్యను ఇప్పించమనండి. ఆ విధంగా చేయమనండి. కానీ టేప్ పెట్టుకుని కి.మీ. పద్ధతి అనేది కరెక్ట్‌కాదు.

జూనియర్, డిగ్రీ కాలేజీలు, టెక్నికల్ కాలేజ్ విషయం గురించి చెప్పారు. ప్రతి మండలానికి జూనియర్ కాలేజ్, టెక్నికల్ కాలేజ్ ఇస్తామని, ప్రతి నియోజకవర్గానికి ఐటిఐ ఇస్తామని, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజ్, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఇస్తామని అన్నారు. కాలేజీలు రావాలని కోరుకునేవారిలో నేను ఒకడిని. కాని మనం వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకోవడం లేదు. ఆ దిశలో ఆలోచన చేయడం లేదు. గత బడ్జట్ సమావేశంలో చెప్పారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు పెంచడం కాదు. ఆ కాలేజీల్లో ఫ్యాకల్టీ మెంబర్స్ లేరు. లెక్చరర్లు లేరు. ఎందుకు లేరంటే, ఈ రోజు ఇంజనీరింగ్ చదివేవారికి అంటే బి.ఇ. చదివేవారికి బి.ఇవారే చదువు చెబుతున్నారు. పాలిటెక్నిక్ చదివేవారికి పాలిటెక్నిక్ చదివేవారే లెక్చరర్లుగా ఉన్నారు. పి.జి.వారు ఎక్కడా లేరు. మెడికల్ కాలేజీలకు సంబంధించి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నుండి ఇక్కడకు వచ్చిఇక్కడుండే కాలేజీలలో అన్ని వసతులు ఉన్నాయా, లేవా, లెక్చరర్లు మొదలయిన విషయంలో ఇన్స్‌పెక్షన్ చేయడానికి వచ్చారు.

మ.2.50

మనం, వారు ఇన్స్‌పెక్షన్‌కి వస్తున్నారని, విశాఖపట్టణం నుంచి గుంటూరుకి తెచ్చి, గుంటూరు వార్ని కర్నూలుకి పంపి చూపిస్తున్నాము. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఒక రోజు కోసం అని ట్రాన్స్‌ఫర్స్ చేసి, కమిటి వచ్చి చూసి వెళ్లిన తరువాత తిరిగి రీపాట్రియేట్ చేస్తున్నారు. ఇది వాస్తవం కాదా.

(అంతరాయం)

ఈ రోజు ఇంజనీరింగ్ కాలేజీలో క్వాలిటేటీవ్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని అంటున్నాను. ఆంధ్రప్రదేశ్ లొ ఉండే ఇంజనీర్స్‌కి ప్రపంచంలో మంచి విలువ ఉంది. ఆ రకమైన విద్యార్థులను డీగ్రేడ్ చేసే పద్ధతిలో మనం ముందుకు వెళ్ల వద్దని కోరుతున్నాను. యూనివర్శిటీ కాలేజీల్లో పీజీ కోర్సులను పెంచి, సీట్లను పెంచాలని కోరుతున్నాను. మెడికల్ కాలేజీలకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ చదివిన వారి ఇన్స్‌టిట్యూషన్స్‌కి ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ రికగ్నిషన్ చేయలేదు. ఎందుకు రికగ్నిషన్ చేయలేందంటే, వారు ఫీజు కట్టాల్సి వస్తుందని, అసలు వారు అప్లికేషనే చేసుకోలేదు. దీనికి కారణం ఇక్కడున్నా వారు బయట పనిచేసుకొంటన్నారని ఆలోచన చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్‌కి మన దగ్గర కెపాసిటి ఉంది. కాబట్టి పిజి. సీట్లను పెంచాలి వారిని రికగ్నైజ్ చేసి, ఫ్యాకల్టీలను పెంచినప్పుడు క్వాలిటేటీవ్ ఎడ్యుకేషన్ ఇవ్వగల్గుతామని తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

ఈ మధ్య గ్రామల్లో గ్రామ సచివాలయాలను కొత్తగా ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శులను ఏర్పాటు చేసినప్పుడు అనేక ఇబ్బందులు వస్తాయని మేము ఇదివరకే అనేక సందర్భాల్లో చెప్పాము. ఈ 29వేల గ్రామాలకు సంబంధించిన మౌలికమైన వ్యవస్థను మార్పు చేసేప్పుడు, మనం ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. మనం చేసే మార్పు సరిగా ఉంటుందా, లేదా, ఎటువంటి సమస్యలు వస్తాయని ముందుగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకని ఎక్స్‌పరిమెంటల్‌గా జిల్లాలోని ఒక మండలంలోని కొన్ని గ్రామాలను ఎంపికచేసుకొని కొంత కాలం ఎక్స్‌పరిమెంట్ చేసి, గ్రామ పంచాయితీ, పంచాయితీరాజ్ ఇన్స్‌టిట్యుషన్స్‌కి సంబంధించిన ఎక్స్‌పర్ట్స్‌తో రెవ్యు చేసి, తప్పు ఒప్పులను రెవ్యూ చేసుకొన్న తరువాత దీనిని యింప్లిమెంట్ చేస్తే బాగుంటుందని చెప్పాము. కానీ, ప్రభుత్వంకి ఒక ఫ్యాన్సి ఐడియా వచ్చింది కాబట్టి దాన్ని యింప్లిమెంట్ చేద్దామని వెళ్లారు. గత సమావేశాల్లో ఆల్ పార్టీ మీటింగ్స్‌లో చెప్పాము. కేరళ తదితర రాష్ట్రాలో బాగా అమలౌతున్న మంచి వ్యవస్థ అని, దీనిని అమలు చేద్దామని చేశారు. కేరళలో ఉన్న వ్యవస్థకి, మన దగ్గర ఉన్న వ్యవస్థకి చాలా వ్యత్యాసం ఉంది. కేరళలో అనేక గ్రామాలు కలిసి ఒక గ్రామం క్రింద ఎన్నుకొంటారు. అక్కడ పవర్స్ వేరే ఉన్నాయి. ఇద్దరు, ముగ్గురు ఆఫీసర్సు ఉంటారు. మిగతా మిషనరీ వారి కంట్రోల్‌లో ఉంటుంది. ఇక్కడ ఆ రకంగా కాకుండా రెవెన్యూ వారిని సర్‌ప్లస్ స్టాఫ్ ఎవరైతే ఉన్నారో వారిని తీసుకువెళ్లి గ్రామాల్లో వేయడం వల్ల, గ్రామాల్లో ఈ రెవెన్యూకి సంబంధించిన వారు సర్పంచ్ క్రింద ఉంటే, రెవెన్యూ వారు ఆ గ్రామంలో ఉండే ల్యాండ్ రికార్డులను ఛేంజ్ చేస్తే ఆ గొడవలకు ఎవరు కారణమౌతారు. పంచాయితీరాజ్ వారికి, రెవెన్యూ వారికి మధ్య విభేధాలు ఉన్నాయి. మీరు ఫార్మాలిటీలు, బాధ్యతలను ఫైనలైజ్ చేయలేదు. వారికి జీతాలు కూడా రావడం లేదు. పంచాయితీరాజ్ యూనియన్, రెవెన్యూ యూనియన్‌లు గొడవ పడుతున్నాయి. అక్కడ సర్పంచులు రికార్డులు ఇవ్వడం లేదు. చెక్‌బుక్‌లు ఇవ్వడం లేదు. అక్కడున్న ఫైనాన్షియల్ ఇన్‌కం కూడా వారు చూపించడం లేదు. ఈ రకమైన పరిస్థితులుంటే గ్రామీణాభివృద్ధి ఏ విధంగా సాధ్యమౌతుంది. రూరల్ డెవలప్‌మెంట్ విషయంలో ఏ విధంగా ముందుకు పోతామని అడుగుతున్నాను. ఇప్పటికైనా గ్రమాలలో ఉండే వాటిని మీరు కూర్చొని వెంటనే సాల్వు చేయకపోతే, గ్రామీణాభివృద్ధి వెనుకబడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడు:- మీ లీడర్‌ని మీరు (ప్యానల్ స్పీకర్) కంట్రోల్ చేయకపోతే చాలా కష్టం.

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మీరక్కడ ఉండి ఇంకొకర్ని కుర్చోపెట్టండి సరిపోతుంది. అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలో సెప్టెంబరు 13వ తేదీన అమేరికాలో జరిగిన సంఘటనను, పార్లమెంట్ పై జరిగిన దాడిని, కోల్‌కతా లో జరిగిన సంఘటనలో అరస్ట్ అయిన వారు, నిజామాబాద్‌లో అరెస్ట్ అయిన వారు, వీరంతా పాకిస్థాన్ ఇంటెలిజన్స్ ఐ.ఎస్.ఐ.కి సంబంధించిన మనుషులు. ప్రతి వారు హైదరాబాద్‌ని ఒక బేస్‌గా చేసుకొని, స్థావరాలు ఏర్పాటు చేసుకొని అరాచకాలు సృష్టించడానికి ప్రయత్నం

చేస్తున్నారు. నీటి విషయమై గవర్నరు గారు రెండు మూడు వాక్యాలు ప్రస్తావించారు. శాంతి భద్రతల విషయంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రధాన మైన సమస్యల విషయంలో ఇంకో రెండు మూడు వివరాలక్కు వగా చెప్పి ఉంటే బాగుండేది. ప్రజలలో ఆత్మ విశ్వాసం పెరిగేది. కోల్‌కతలో కిడ్నాప్ చేసిన దగ్గర నుంచి రోజు రోజుకి పేపర్‌లో క్రొత్త విషయాలు వస్తున్నాయి. ఇక్కడ నుండి నేపాల్‌కి లింకు, నేపాల్‌లో హవాలా ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయడం తదితరాలు జరుగుతున్నాయి. పాకిస్థాన్‌తో జరిగిన ప్రతి ఇన్‌సిడెంట్‌తో అనేక సందర్భాలలో అక్కడికి ఇక్కడికి వెళ్లిన వారు ఉంటున్నారు. కొంత మంది జైళ్లలో తయారైతే, మరి కొంత మంది హైదరాబాద్ సిటిలో తయారౌతున్నారు. కొంత మంది మిగతా ప్లేసెస్‌లో అడ్డాలు తయారు చేసుకొని స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. దీని విషయంలో మనం చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్ర ప్రజలకు దీని విషయంలో ఈ ప్రభుత్వం సీరియస్‌గా ఉండాలి. దీని కోసం ఇంటెలిజన్స్, కౌంటర్ ఇంటెలిజన్స్ తయారు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే దీనని అరికట్టగల్గుతామని మనవి చేస్తున్నాను.
మ.3.00

అధ్యక్షా, దీన్‌దార్ అంజుమాన్ ఇక్కడ వుండే క్రిస్టియన్ చర్చిల మీద ఏరకంగా అరాచకాలు సృష్టించిందీ మీకు తెలుసు. అజాం గోరీ కరీంనగర్, నల్గొండ మిగతా ప్లేసెస్‌లో ఏవిధంగా చేసిందీ తెలుసు. అదే విధంగా నిజామాబాద్‌లో మన రక్షణ సంస్థకు సంబంధించిన ఇంపార్టెం ట్ డాక్యుమెంట్స్‌ను పాకిస్తానుకు ఏ విధంగా చేరవేస్తున్నారో మనకు తెలుసు. కాబట్టి అటువంటి దేశ వ్యతిరేక శక్తులను మనం వెంటనే అరికట్టవలసిన అవసరం వుంది . ఈ ప్రమాదాన్ని మనం నిరోధించాలని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన విషయాలు ముఖ్యంగా ఈ వెనుకబడిన జిల్లాలలో గత సంవత్సరం ముఖ్యంగా డ్రౌట్ రావడం వల్ల అనేక మంది ఉపాధిని కోల్పోయారు. దానిని కవర్ చేయడం కొరకు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామును ఇంట్రడ్యూస్ చేసి, దేశం మొత్తంలో మన రాష్ట్రానికే అత్యధికంగా పదహారున్నర లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్రం వారు కేటాయించారు. కనీసం రూ. వేయి కోట్లు విలువైన బియ్యాన్ని వర్క్ లేని వారికి , ఈ రోజు రూరల్ ఏరియాలలో పని లేని వారికి పనిని కల్పించే పద్ధతిలో ఇంట్రడ్యూస్ చేసిన స్కీము ఇది. This is the best scheme అని చెప్ప వచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత మంచి స్కీము ఇంకోటి రాలేదని మనవి చేస్తున్నాను. అయితే ఈ స్కీము విషయంలో గవర్నరుగారి ప్రసంగంలో పదహారున్నర లక్షల టన్నుల బియ్యానికి తోడుగా రూ. 923 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. కాబట్టి మంత్రి ఈ రూ. 923 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనంగా యిస్తున్నారా? లేకపోతే పదహారున్నర లక్ష ల టన్నుల బియ్యం దీని విలువ రూ 923 కోట్లుగా చెబితే బాగుంటుంది. ఎందుకంటే గ్రామాలలో కేవలం బియ్యం మాత్రమే వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రూ. 923 కోట్లు అదనంగా యిస్తున్నట్లు ఏదయితే చెప్పారో దానిని క్లారిఫై చేయాలని , ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో కొన్ని విషయాలు వచ్చి వుంటే ఇంకా బాగుండేది .

ఉదాహరణకు మన ముఖ్య మంత్రి గారు మొన్న అమెరికా వెళ్లి వచ్చారు. ఈ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తామని చెప్పి ఇండస్ట్రీస్‌ను తీసుకు వస్తామని చెప్పారు. అక్కడ వున్నటువంటి నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్ ఎవరయితే వున్నారో వారు, ఇక్కడి నుంచి వెళ్లి అక్కడ సెటిల్ అయిన వారు, అలాగే ప్రభుత్వం నుంచి వెళ్లి ఇండస్ట్రియలిస్ట్స్‌తో మాట్లాడి తీసుకు వస్తామని వెళ్లినట్లుగా మాకు వున్న అవగాహన. కాబట్టి అక్కడి నుంచి వచ్చిన తరువాత ఈ విధమైన డెవలప్‌మెంట్స్, ఈ విధమైన కామెంట్స్ వచ్చాయని చెప్పి ఈ ఉపన్యాసంలో చెప్పి వుంటే బాగుండేది.

అలాగే ఈ రాష్ట్రంలో రోజు రోజుకూ లైఫ్ ఏజ్ పెరుగుతున్నది. అంటే ఆరోగ్య పరంగా మనుషుల ఆరోగ్యం ద్వారా వారి సరాసరి వయసు పెరుగుతున్నది. దీనివల్ల సీనియర్ సిటిజన్స్ పెరుగుతున్నారు. వారి విషయంలో ఇంతకు ముందు రెండు

మూడు సార్లు మాట్లాడటం జరిగింది. మనం ప్రత్యేకంగా ఈ సీనియర్ సిటిజన్స్ విషయంలో శ్రద్ధ వహించాలని, వారికి కావలసిన అవసరాలను తీర్చాలని, వారికి వున్న సమస్యలను అవగాహన చేసుకోవడానికి, వారి సమస్యలను దూరం చేయడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని , ఆ కార్యక్రమాన్ని రూపొందించాలని , ఆ విధంగా ఏర్పాటు చేయడంలో కనీస పెట్టుబడి ఈ బడ్జెటులో అయినా ఆ విధమైన కార్యక్రమంతో వస్తారని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఈ సెంట్రల్ స్కీమ్స్ ఏం వున్నాయి? దాని ఇంప్లిమెంటేషన్, దాని ఫలితాలు, అలాగే మన రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలు , వాటి ఫలితాలు చెప్పి వుంటే బాగుండేది. ప్రభుత్వం యొక్క ఫలితాలు ఈ రోజు ప్రజలకు తెలుపవలసిన అవసరం వుంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రెండు విషయాలు వున్నాయి. మన రాష్ట్రంలో అనేక ఇండస్ట్రీస్ మూతపడుతున్నాయి. అలా మూత పడే వాటిలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ 95 శాతం వున్నాయి. ఇందులోని ఉద్యోగులంతా చాలా వరకు అంటే దాదాపు 70 నుంచి 80 శాతం వరకూ రూరల్ ఏరియాల నుండి వచ్చిన వారు. రూరల్ ఏరియాలలో వున్నటువంటి వారు. కాబట్టి ఈ ఇండస్ట్రీస్‌ని మళ్లీ రివైవ్ చేయడానికి మనం ఏవిధమైన చర్యలు తీసుకున్నాము అనేది గవర్నరు గారి ప్రసంగంలో లేదు. వాటి వివరాలు చెప్పాలని నేను ఆశిస్తున్నాను.

ఇక విజన్ 2020 సంగతి ఇంతకు ముందు ప్రతి సంవత్సరం చెపుతూ వచ్చారు. ఇంతకు ముందు దానిని ఇంట్రడ్యూస్ చేసినపుడు గత బడ్జెటు సమావేశంలో 4 మిషన్స్ పెట్టారు. దీని ద్వారా ఇంతమందికి ఎంప్లాయ్‌మెంట్ కల్పిస్తామని లక్షలాది మందికి ఎంప్లాయ్‌మెంట్ వస్తుందని చెప్పారు. కాబట్టి ఏవిధంగా ఇది ఇంట్రడ్యూస్ చేశారు? ఏవిధంగా ఎంత ఇంప్లిమెంట్ చేశారు? ఎంత మందికి ఎంప్లాయ్‌మెంట్ వచ్చింది? ఆ విషయాలు చెప్పాలి మాకు ఈనాడు తెలిసిన ఇన్ఫర్మేషన్ ప్రకారం దానిలో చాలా వెనుకబడి వున్నామని తెలుస్తున్నది. రామకృష్ణుడు గారు ఫైనాన్స్ మినిష్టరు గారు ఇక్కడే వున్నారు. గత బడ్జెటు సమావేశంలోనే నేను చెప్పాను. అయ్యా, కనీసం బడ్జెటు పుస్తకాలు యిచ్చేప్పుడైనా అందులో తప్పులు లేకుండా చూడమని. అదే ఈ సంవత్సరం కూడా జరిగింది. ఈ సంవత్సరం జరిగినటువంటిది ఏమంటే వారు రిలీజ్ చేసిన బడ్జెటు పుస్తకాలను నేను ఒకటి కాదు, నాలుగు పుస్తకాలు తెప్పించుకుని చూశాను. అన్నిటిలోనూ అదే తప్పు వుంది. అన్నిటి లోనూ ఉల్టా పడింది . అవీ చక్కగా లేవు. పుస్తకాలు రివర్స్‌లో పెట్టారు. ' వార్షిక ఆర్థిక కార్యక్రమాలు ' అని వున్నాయి.

(అంతరాయం )

మన కాంగ్రెసు నాయకులు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ, టిడిపి, బిజెపి అపవిత్రం అయిన కలయిక అని చెప్పారు. ఇది మీకు అపవిత్రం అయింది. మీకు కన్వీనియంట్‌గా వుంటే అన్నీ వినబడతాయి. కానీ మిగతావి వినపడవు. అన్నీ రికార్డ్స్‌లో వుంటాయి. అది ప్రాణం లేనిది. అది కరెక్టుగా పోతుంది. నిన్న వారి నాయకుడు వచ్చారు. ఇదే విషయాన్ని మాట్లాడి పోయారు. వారికి అపవిత్రం, పవిత్రం అన్నదానికి ముందు డిఫరెన్సు తెలుసా? వారికి నిన్న వచ్చి మాట్లాడిన నాయకులకే తెలియాలి.

అధ్యక్షా, టిడిపి, బిజెపి గానీ మొదటి నుంచి యాంటీ కాంగ్రెసు పార్టీలు. టిడిపి యాంటీ కాంగ్రెసు స్టాండ్ తీసుకుంది. అదే విధంగా బిజెపి కూడా. ఎన్నికల ముందూ అంతే, తరువాతా అంతే. మేము ఎన్నికల ముందే కలిశాము. ఎన్నికలలో కలసి పోటీ చేశాము. గెలిచాము. ఒకసారి కాదు అనేక సార్లు ఎలక్షన్స్‌లో పోటీ చేసి గెలిచాము. మీకు వున్న కడుపు బాధ అంతా అదే. ఈ రోజు మునిగి పోతున్న పార్టీ మీది. మీరు మునిగిపోయినటువంటి నాయకులు. నిన్న మాట్లాడిపోయిన మీ ప్రతినిధి కూడా మునిగి పోతున్నారు. ఆయనకు ఒక పడవ లో నుంచి మరొక పడవలోకి పోయే పద్ధతి వుంది.

(అంతరాయం )

మీ అధికార ప్రతినిధి ఇప్పటికి ఎన్ని పార్టీలు మారారు? ఎక్కడెక్కడికి పోయారు? అపవిత్రమని మీ నాయకుడు మాట్లాడారు. మహబూబ్ నగర్ నుంచి మిర్యాలగూడా పోవలసిన అవసరం ఏమివచ్చింది? కాంగ్రెసులోనుంచి బయటకు వచ్చి జనతాలో చేరారు. అక్కడ నుండి మళ్లీ గ్రూపులు మారారు. అలా చేయడం మీకు అలవాటు. మరి ఆయన చెప్పారు. ఆయన అపవిత్రం అన్నారు. మీ నాయకుడే చెప్పారు. మరి ఈ రోజు ఎమ్ఐఎమ్ కాంగ్రెసు కలిసింది. అది ఏమి కలయిక? ఈ రోజు కేరళలో కాంగ్రెసు పార్టీ వారు ఎవరితో కలసి కాపురం చేస్తున్నట్లు? ఇది వారికి అపవిత్ర కలయిక కాదు. కాంగ్రెసు నుంచి మాకు నేర్చుకోవలసిన అవసరం లేదు. కాంగ్రెసు ఏ రకమైన కార్యక్రమాలు చేస్తున్నదో వాటికి, ఈ దేశంలో వున్నటువంటి అన్ని అపవిత్రమైన కార్యక్రమాలకు ఈ కాంగ్రెసు పార్టీ లీడరే కారణం. కాంగ్రెసు పార్టీ మునిగి పోతున్న పడవ. వాళ్ల నుంచి నేర్చుకోవలసిన అవసరం మాకు లేదని తెలియజేస్తున్నాను. కాబట్టి ఏదయినా రెక్టిఫై చేసుకోవాలంటే ఆయనకు చెప్పమనండి.

( అంతరాయం )

అధ్యక్షా , భాష వచ్చుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం కాదు. భాషను రైడ్ చేయడం కాదు. వారి ఇష్టం వచ్చిన ట్లు మాట్లాడటం కాదు. మైకు వుందని, మైకు లేదని మైకులో పోతోంది అని మాట్లాడటం కాదు. చెప్పండి ఎమ్ఐఎమ్‌తో మీరు ఏ విధంగా పొత్తు పెట్టుకున్నారు? కాంగ్రెసు కమ్యూనిస్ట్‌లతో డైరెక్ట్‌గా పొత్తు పెట్టుకుని మిగతా అక్కడ వున్న వాళ్లతో ఏ విధంగా పొత్తు పెట్టుకున్నారు? కాబట్టి ఆ సెక్యులరిజం అప్పుడు ఎలక్షన్స్‌లో లేదు, మిగతా అప్పుడు వస్తుంది. కాబట్టి ఈ కాంగ్రెసు నుండి మాకు నేర్చుకో వలసిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను.

మ. 3.10

అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినటువంటి ఆర్థిక క్రమశిక్షణ, సోషల్ ఆడిట్ ఆచరణలో చూపిస్తే సత్ఫలితాలు వుంటాయని చెప్పి, ఆ దిశలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని చెప్పి , నాకు సమయం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్, జై భారత్.

SRI ASADUDDIN OWAISI: Chairman Sir, when the motion of thanks on the Governor's Address was moved by the Hon'ble Member from Warangal District viz., Sri R. Prakash Reddy, I had expected that the Hon'ble Member who at the same time was grateful to the Governor in thanking him would also apologise on behalf of the Government for causing disrespect and dishonour to the Governor. Because there was no power for some time in this august House when the Governor was addressing the House. The Hon'ble Member should have apologised on behalf of the Government because there was disrespect to the Constitutional post of Governor. Let the Member respond as to whether they are going to apologise or not.

(Interruptions from treasury benches)

The vicarious responsibility falls on this Government. Are they going to apologise or not? If they do not want to apologise, I apologise on behalf of our party to the Hon'ble Governor for the misdeeds of this Government.

In the Governor's Address, there is a talk of second phase of reforms, labour laws, providing of infrastructure and development. How can we have second phase of reforms? In which way we are moving?

This Government has given higher targets of sales tax. The world trade is getting crippled. When the Government talks about the liberalisation they should substantiate as to what is meant by liberalisation.

It was stated that the labour laws would be changed. First of all, in the employment exchanges there is no scope for private placements. More over, this Government is taking up recruitment in police, health and education departments only. Our party objects to the change in the labour laws if they facilitate hire and fire system. Recently, the central government has formulated one EXIM Policy, in which " hire and fire " system was set up, which would facilitate lock out and it will be easy to retrench the employees.

There is talk of developing infrastructure. What has happened in power sector? The Hinduja Power Plant at Visakhapatnam, GVK and Krishnapatnam power plants have not yet been set up. Similarly, the port privatisation has not yet started. The private parties at Kakinada port are seeking more concessions. After this privatisation more problems have been created.

Regarding education we welcome the initiative of the Government. The Government wants to achieve 95% literacy rate by the year 2005. However, our party has strong objections regarding opening of engineering colleges in every revenue division. More over, the Government has set a target of having 95% literacy rate by the year 2005. No doubt, it is a very good target but who had stopped them to improve the present Government Schools? The Hon'ble Chief Minister should take out some time and visit the Government Schools. He has avoided visiting two places viz., one is the police station and the other one is the Government Schools. Let him go to the Government Schools and see for himself in what conditions they are functioning. There are no black boards, they have no proper facilities for drinking water and there are a large number of vacancies of Teacher posts. Despite this, the Government did not want to improve the Government Schools. Still the Government is expecting to achieve 95% literacy rate by the year 2005.

We strongly oppose the opening of any more engineering colleges in revenue divisions because the new engineering colleges sanctioned by the Government in the last four years are not sticking to the norms set up by the All India Council for Technical Education. These colleges are not having the Lecturers of postgraduate and despite that this Government is going ahead for sanctioning of new engineering colleges. So we oppose the opening of any more engineering colleges in every revenue division.

